తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-2-2019 మంగళవారం సంపుటి : 25 సంచిక : 5 పేజీలు :16 వెల : 6.50

'కొండపల్లి'కి 100 కోట్లు

కోట అభివృద్ధికి ప్రత్యేక అథారిటీ

అమరావతికి ఇది మణిహారం

కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం, ఐకాన్ బ్రిడ్జ్‌లతో ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాంతం



సోమవారం కొండపల్లి కోటలో జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి దేవినేని

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కొండపల్లిఖిల్లాను గొప్పపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కొండపల్లి ఫోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కొండపల్లి ఉత్సవాలలో సోమవారం ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిఎం మాట్లాడుతూ కొండచుట్టూఉన్న ప్రాకారంత్రి లింగదేశానికిచిహ్నంగా పేర్కొన్నారు. కోట పనురుద్ధరణకు ఇప్పటికే రు.10.93 కోట్లు ఖర్చుచేశామని, ఖిల్లాపైకి వచ్చే రహదారిని అభివృద్ధి చేసేందుకు రు.9 కోట్లు కేటాయించామని చెప్పారు నూతన రాజధానిలోని ఎంతో చారిత్రక ప్రాధాన్యతగల ఈ కోటను రాన్ను 5 ఏళ్లలో రు.100 కోట్లతో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకొంటామని హామీఇచ్చారు. ఆహ్లాదకరమైన చెట్లు కొండలు మధ్య ఎతైన కొండపై ఉన్న ఈకోటను చూడాలని ఎంతో ఆసక్తితో అడ్డంకులను అధిగమించి వచ్చానని ఇది చూసినతరువాత తాను తప్పకుండా రాష్ట్రంలో అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకొన్నానని అన్నారు.

ఒకపక్కన అమరావతి,శాఖమూరు పార్కు, కృష్ణా గోదావరి పవిత్రసంగమం,ఐకాన్ బ్రిడ్జిలతో ఈ ప్రాంతం చాలాప్రాధాన్యత గలిగిన ప్రాంతంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. కొండపల్లి ఉత్సవాలను పురావస్తు, పర్యాటక సాంస్కృతిక శాఖలు ఎంతో శ్రమించి బాగా నిర్వహించారని మంచి స్పందన లభించిందన్నారు. ఆయా శాఖల సిబ్బందికి అభినందనలు తెలిపారు. కొండపల్లి వైపు నుంచి ఖిల్లాపైకి వచ్చే రహ దారిని, మెట్ల దారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులను సి.ఎం.ఆదేశించారు. కొండపల్లి అనగానే కొయ్యబొమ్మలు గుర్తుకు వస్తాయని బొమ్మలు తయారీలో ఎంతో సహనం, నిపుణత అవసరమని, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బొమ్మల తయారీలో ఉపయోగించే అతి తేలికగా ఉండే తెల్లపొణికి కర్రను అందుబాటులోకి తెచ్చేందుకు,ఇక్కడి అటవీప్రాంతంలో విస్తా రంగా పెంచేందుకు చర్యలు తీసుకొంటామన్నారు.దీనితోపాటు కోటపరిసరాలలోఉన్న 2,500 ఎకరాలలో మొక్కలను,

≫2



కోల్‌కతాలో సత్యాగ్రహ దీక్షలో కూర్చునికూడా విధులు నిర్వహిస్తున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

మమత సత్యాగ్రహం

కోల్‌కతాలో సిబిఐ దురుసు వైఖరికి నిరసనగా దీక్ష చేస్తున్న ముఖ్యమంత్రి

8వ తేదీదాకా దీక్షలోనే.. కేజ్రీవాల్, చంద్రబాబు, అఖిలేష్ ప్రభృతుల సంఘీభావం

పార్లమెంట్ ఉభయసభల్లో రభస, వాయిదా.. నేడు 'సుప్రీం'లో విచారణ

కోల్‌కతా, ఫిబ్రవరి 4: పశ్చిమబెంగాల్‌ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం దమననీతిని అనుసరిస్తున్నదని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తనదీక్షను ఈనెల 8వ తేదీ వరకూ కొనసాగిస్తానని ప్రకటించారు. తన నిరసన రాజకీయం కాదని, దేశాన్ని రక్షించండిఅన్న నినాదంతోనే తాను దీక్షచేసానని, తనపార్టీ పేరుకూడా ఉదహరించలేదని అన్నారు. రాజకీయంగా దుమారం రేపిన నగరకమిషనర్‌ను సిబిఐ అధికారులు ప్రశ్నించేందుకువెళ్లిన వ్యవహారం రాష్ట్ర

≫2



కేంద్రంపై పోరాటానికి 23 పార్టీలు చేతులు కలిపాం: చంద్రబాబు

2లో



రాష్ట్రంలో టిడిపి లక్షల్లో నకిలీ ఓట్లు సృష్టించింది

డిజిపి, ఐబి, డిఐజిలను వెంటనే బదలీ చేయాలి: జగన్

3లో

ఎపిలో దోపిడీ పాలన!

టిడిపి, వైఎస్సార్సీ రెండూ అవినీతి పార్టీలే!

విభజన హామీలు చాలా నెరవేర్చాం

బాబుకు బుద్ధిచెప్పండి


ఉత్తరాంధ్ర సదస్సులో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా



సోమవారం విజయనగరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా

విజయనగరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం అవినీతి అక్రమాలతో పాటు దోపిడీ పాలన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా అన్నారు. సోమవారం విజయనగరం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రాల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ళ పాలన ఏ విధంగా సాగిందో ప్రజలు గమనిస్తున్నారని ఎవరినీ రానున్న ఎన్నికల్లో గెలిపించాలో ప్రజలకు తెలుసన్నారు. చంద్రబాబు భారతీయ జనతాపార్టీపై దుష్ప్రచారానికి త్వరలో దీటైన జవాబు ఇవ్వడం జరుగుతుందని షా స్పష్టం చేశారు. బాబు రాజకీయ జీవితం కాంగ్రెస్‌తో ఆరంభమైందని ఎన్టీఆర్‌ని మోసం చేసి తెలుగుదేశంపార్టీని చేజిక్కించుకున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం ఎన్డీఎతో జతకట్టారన్నారు. కేవలం అవకాశవాద రాజకీయాలకు నిలువెత్తు రూపం చంద్రబాబు అని ఆయన ఎద్దేవాచేశారు. చంద్రబాబు తిరిగి ఎన్డీఎ ప్రభుత్వంలో చేరాలని బిజెపి తలుపులు మూసివేశామన్నారు. రాష్ట్రానికి ఎంతో అభివృద్ధి చేశామని తిరిగి చంద్రబాబు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రచారం చేయడం తగదన్నారు. దాదాపుగా 5.56 లక్షల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందని అమిత్‌షా గుర్తు చేశారు. అంతేకాకుండా విభజన బిల్లులో పొందుపరిచిన 14 అంశాల్లో పది అంశాలను తమ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. దీనిపై బాబు బహిరంగ సవాల్‌కు సిద్ధమేనా అని ప్రశ్నించారు.

≫2



ఇవిఎంలు వద్దు బ్యాలట్టే కావాలి

సిఇసిని కోరిన 21 ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో వెల్లడి అయిన ఓట్ల ఫలితాలను 50శాతం వివిపాట్ కౌంటర్ స్లిప్‌లతో పోల్చి చూడాలని 21 ప్రతిపక్ష పార్టీల నాయకులు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి విజ్ఞప్తిచేసారు. ఇవిఎంల తారుమారుచేసే ప్రమాదం ఉందన్న ప్రతిపక్షాలు ప్రస్తుతం వెల్లడి అయిన ఫలితాలనువివిపాట్ స్లిప్‌లతో బేరీజువేయాలని పట్టుబట్టాయి. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇదేవిధానం అనుసరించాలని వారు ఎన్నికల ప్రధాన కమిషనర్‌నుకోరారు. రానున్న లోక్

≫2

జయరామ్‌ను చంపింది నేనే

నేరం అంగీకరించిన రాకేష్ రెడ్డి.. శిఖా చౌదరీ నిందితురాలే!

నేడు పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం



రాకేష్

నందిగామ,ఫిబ్రవరి4, ప్రభాతవార్త: వాణిజ్య వేత్త చిగురుపాటి జయరామ్ హత్యకేసులో ఎట్టకేలకు గుట్టురట్టయ్యింది.ఇప్పటి వరకు జయరామ్‌ను ఎవ్వరు చంపారు,ఏలా చంపారు అనే సందేహాలకు తెరతీస్తూ నిందితుడు ఉన్నత శ్రేణి దళారి రాకేష్‌రెడ్డి తానే హంతకుడినని అంగీకరించారు.ముందునుంచి అనుమాన పడుతున్నట్లుగానే జయరామ్ వత్తిడిలోనయి గుండెపోటుతో మరణించారనే విషయం స్పష్టమయ్యింది. తాను జయరామ్‌ను డబ్బుకోసం వత్తిడి చేసే క్రమంలో అతని చేయి చేసుకున్న వెంటనే గుండెపోటు గురై చనిపోయినట్లు నిందితుడు రాకేష్ రెడ్డి స్వయంగా పోలీసులకు విచారణ సమయంలో ఇచ్చిన వాంగ్మూలంలో అంగీకరించాడు.ఈకేసుకు సంబంధించి విచారణ దాదాపుగా పూర్తయ్యిందని మంగళవారం మధ్యాహ్నానికి పూర్తి వివరాలు వెల్లడిస్తామని నందిగామ డిఎస్పీ ఎసిబోస్ సోమవారం విలేకరులకు తెలిపారు.ఈ హత్యకు వాస్తవాలను వెల్లడించే విషయంలో పోలీసులు తీవ్ర తాత్సర్యం చేస్తున్న తీరు పలు అనుమానాలకు దారి తీస్తుంది.ఈ కేసులో తొలుత కీలక నిందితురాలిగా,హతునితో సహజీవనం చేసినట్లుగా ప్రచారంలోకి వచ్చిన అతని మేనకోడలు శిఖా చౌదరితో నేరానికి ప్రత్యక్ష సంబంధం ఉందని పోలీసులు అభి ప్రాయాలు వ్యక్తంచేసారు.తరువాత ఆమెకు నేరంతో సంబంధం లేదనేరీతిలో మాట్లాడుతూ వచ్చారు. కేవలం వాస్తవాలను తెలుసుకోవటానికి మాత్రమే ఆమెను విచారించి పంపించామని వాదించారు. హత్యకు రాకేష్‌రెడ్డి మాత్రమే బాధ్యుడని వెల్లడించే క్రమంలో తిరిగి నేరంలో శిఖా భాగస్వామ్య లేదని చెప్పలేమంటున్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రస్తుతం పూర్తిగోప్యతను పాటిస్తున్నారు. దర్యాప్తులో పాలు

≫2

100 కోట్లు

≫ ప్రసిద్ధి చెందిన ఔషధమొక్కలను పెంచేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన అనంతరం,కోటను పాలిం చిన రాజుల చిత్రాలతో కూడిన 3డి ప్రొజెక్షన్ మ్యాపింగ్‌ను సి.ఎం.ప్రారంభించారు. ఈ కోటను రెడ్డిరాజులు, చాళుక్యులు, గజపతి రా జులు,కృష్ణదేవ రాయలు,ఔరంగజేబు,కుతుబ్‌షాహి రాజులు పాలించారని,ఆ తరువాత బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకున్నారని అన్నారు.వారిపాలనకు నిద ర్శనంగా కొండపైకి ఏనుగులు,గుర్రాలు రాకపోకలు సాగించేందుకు రహదారులను నిర్మించారని అన్నారు. రాజులకాలం నాటి మాదిరిగా దర్బారు హాలును,గజశాల మొదలైన వాటిని విద్యుత్ దీపాలతో సుందరంగా మలిచారన్నారు.తొలుత ముఖ్యమంత్రికి ఖిల్లావద్ద పర్యాటక శాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ ముకేష్ మీనా,పురావస్తుశాఖ కమీషనర్ జి.వాణీమోహన్‌లు స్వాగతం పసలికారు. ప్రవేశద్వారం వద్ద యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆప్ ఇండియా విజయవాడ శాఖ అధ్యక్షులు విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించిన జిమోరింగ్, రాక్ క్లైంబింగ్, ర్యాప్‌లింక్,జిప్‌లైన్,జొరాబిక్ కార్యక్ర మాలను సి.ఎం. తిలకించారు.ఈ యూనిట్‌లో పాల్గొన్న మహారాష్ట్రకు సుబేదా,తెలంగాణాకు చెందిన రెహానా,ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షణ్ముఖంలను అభినందించి ప్రశంసా పత్రాలను అందిం చారు.ఖిల్లాపై వెలసిన హజరత్ గాలిబ్ షహీద్ దర్గాను సి.ఎం సందర్శించగా ముఖ్యమంత్రి త రఫున మతపెద్దలు అల్తాఫ్ రజా,మొయిన్‌లు పాతెహాలు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముఖ్యమంత్రి నడకమార్గంలో తోట్లవల్లూరు,గరికపర్రులకు చెందిన డప్పు కళాకారులు,వాసు తీన్ మార్ బృందం,పులి ఎలుగుబంటి వంటి పగటివేషాలుతో కోలాహలంగా స్వాగతం పలికారు. సి.ఎం.తో పాటు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,జిల్లాకలెక్టర్ బి. లక్ష్మీకాంతం,నగర పోలీస్ కమీషనర్ ద్వారకా తిరుమలరావు,పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జున్, సాంస్కృతిక శాఖ అధికారులు విజయశాస్కర్, చరిత్రకారులు డా.శివనాగిరెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శజవనాగిరెడ్డి రచించిన కొండపల్లి చరిత్ర పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతునాయకులు జంపాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎపిలో దోపిడీ పాలన!

≫ తిరుపతిలో ఐఐటి, ఐఎం, తాడేపల్లి గూడెంలో ఎన్ఐటి, గుంటూరులో ఎయిమ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. విశాఖపట్నంలో పెట్రోలియం యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగిందన్నారు. వైద్య విద్యకు సంబంధించి 900 మెడికల్ సీట్లు ఎపికి ఇవ్వడం జరిగిందన్నారు. జాతీయస్థాయి 20 సంస్థలను బిజెపి ప్రభుత్వం ఎపిలో నెలకొల్పిందన్నారు. సాగర్‌మాలకు 40 కోట్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఇంత అభివృద్ధి చేసినా చంద్రబాబుకు బిజెపి కన్నా కాంగ్రెస్ ముద్దుగా కనిపిస్తుందన్నారు. బిజెపిని ఎందుకు వదిలారో బాబు సమా ధానం చెప్పాలని అమిత్‌షా డిమాండ్ చేశారు. అవినీతికి, బాబుకి అవినా భావ సంబంధం ఉందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశంపార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు పార్టీలు అవినీతి పార్టీలేనని అలాంటి పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బాబు రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి రాష్ట్రంలో మంచి మెజారిటీ ఇవ్వాలని, మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని షా పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన కేంద్ర ఎన్నికల బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సమానంగా కేటాయింపులు జరిగాయని ప్రదానంగా రైతులకు ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎం.పి.కంభంపాటి హరిబాబు, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ మాధవ్, జిల్లా బిజెపి అద్యక్షులు పెద్దింటి జగన్మోహనరావు, జిల్లా నాయకులు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, పాకలపాటి మురళి, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన బిజెపినాయకులు పాల్గొన్నారు.

మాల్యాను భారత్‌కు అప్పగిస్తామన్న బ్రిటన్

లండన్,ఫిబ్రవరి 4: ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా ముద్రపడి బ్రిటన్‌లో నివసిస్తున్న పారిశ్రామిక వేత్త విజయ్‌మాల్యాను ద్వైపాక్షిక ఒప్పందాలపరిధిలో భారత్‌కే అప్పగించాలని బ్రిటన్ హోంశాఖ మంత్రి ఉత్తర్వులు జారీచేసారు. ఈఉత్తర్వులపైమాల్యా అప్పీలుచేసుకునేందుకు 14 రోజుల వ్యవధి ఉంది. బ్రిటిష్ హోంశాఖ కార్యదర్శి సాజిద్ జావిత్ మాల్యాను నేరస్తుల అప్పగింత కార్యక్రమంద ఉత్తర్వులపై సంతకాలుచేసారు. గత ఏడాది డిసెంబరు పదవ తేదీ జారీ అయిన ఉత్తర్వులకు అనుగుణంగా బ్రిటన్ హోంశాఖ జారీచేసిన ఉత్తర్వులు ఇపుడు మాల్యాను భారత్‌కు రప్పించేందుకు మార్గం సులువుచేసాయి. భారతవరంగా బ్యాంకర్ల కూటమికి తొమ్మిదివేల కోట్ల బకాయిలుపడి మనీలాండరింగ్ అభియోగాలను ఎదుర్కొంటున్నందున విచారణసంస్థల విజ్ఞప్తి, భారత్‌విజ్ఞప్తులమేరకు మాల్యాను భారత్‌కు అప్పగించేందుకు అన్ని చట్టాలను పరిశీలించిన దరిమిలా మాల్యాను ఆదేశానికి పంపించాల్సిందేనని అన్నారు.

జగన్ కేసులో మరో ఐఏఎస్ అధికారికి ఊరట

విజయవాడ క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై వున్న అక్రమాస్తుల కేసులో ఐఏఎస్ అధికారి ఆదిత్యనాథ్‌కు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో సోమవారం ఊరట లభించింది. ఆదిత్యనాథ్‌పై సిబిఐ మోపిన అభియోగాలను కోర్టు కొట్టివేసింది. ఆదిత్యనాథ్‌ను సిబిఐ విచారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించలేదు. ఆదిత్యనాథ్ 2004-2009 మధ్య కాలంలో ఇరిగేషన్ సెక్రటరీగా వున్నారు. ఆయన ఇండియా సిమెంట్స్‌కు అనుకూలంగా వ్యవహరించారని సిబిఐ అభియోగాలను మోపింది. ఓవైపు జగన్ ఢిల్లీలో మాజీ అధికారికి ఊరట లభించిందని, జగన్ ఆస్తుల కేసులో అధికారులకు ఊరటలపై టిడిపి పలు ప్రశ్నలను సంధిస్తోంది.

చంపింది నేనే

≫ పంచుకుంటున్న సుమారు 20మంది అధికారులు,కానిస్టేబుల్స్‌ఫోన్‌లు స్విచ్ఛాఫ్‌లో ఉంచుతున్నారు.కేసులో అనుమానితురాలిగా వున్న శిఖా ఛాయాచిత్రాన్ని మీడియాకి అందించారనే అభియోగంపై లక్ష్మీనారాయణ అనే పోలీసు ఉద్యోగిపై ఎస్పీ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.ఈ కేసుకు సంబంధించి ఆయా వర్గాలనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి.జయరాం తన వ్యాపార సంస్థల్లో మేనకోడలిని కీలకస్థానాల్లో ఉంచటమే కాకుండా,ఆమె పేరిట కొన్ని బినామీ ఆస్తులు ఏర్పాటు చేసాడు.ప్రత్యేకించి జయరామ్ దగ్గర హతుడు కొనుగోలు చేసిన ఓ స్థలం విషయంలో శిఖాకు అతని బేధాభిప్రాయాలు పొడసూపాయి. ఇక ఇతర ఆస్తులకు సంబంధించిన వివరాలు అంతేకాకుండా హతుడు శిఖాకు వెల్లడించ లేదు. దీంతో జయరామ్‌భారీగా అప్పులు చేసారనే విషయంప్రచారంలోకి వచ్చింది.

వారం - వర్జ్యం

5-2-2019 మంగళవారం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
పాడ్యమి రా.తె. 5.15
ధనిష్ఠ పూర్తి
వ. ఉ. 10.33ల 12-22వ
రా. మ. 3.00-4.30
యమ ఉ.9.00-10.30

వార్తాఫలం

మేషం: ఈ రోజంతా అధిక శాతం సుఖ సంతోషాలతో గడుపుతూ లాభాలు పొందుతారు.

వృషభం: ఆలోచన మెరుగుపడుతుంది. స్థల మార్పుల ఆలోచనలు. ఆత్మీయ సహకారం ఉంది.

మిథునం: మీరు చేపట్టిన కార్యాలు విజయవంతమవుతాయి. ధన లాభం లభించి పొందుతారు.

కర్కాటకం: ఈ రోజంతా అధిక శాతం సుఖ సంతోషం, లాభాలు పొందుతారు.

సింహం: ఉన్నతమైన గౌరవం లభిస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుట. సంతోషంగా ఉంటారు.

కన్య: ఈ రోజంతా అధిక శాతం సుఖ సంతోషం, లాభాలు పొందుతారు.

తుల: స్థల మార్పులు జరిగే అవకాశాలున్నాయి. వృత్తిరీత్యా ప్రమోషన్లు రావచ్చును.

వృశ్చికం: ఈ రోజంతా అధిక శాతం సుఖ సంతోషాలతో గడుపుతూ లాభాలు పొందుతారు.

ధనుస్సు: స్థల మార్పులు జరిగే అవకాశమున్నాయి. వృత్తిరీత్యా ప్రమోషన్లు రావచ్చును.

మకరం: ఈ రోజంతా అధిక శాతం సుఖ సంతోషం, లాభాలు పొందుతారు.

కుంభం: స్థల మార్పులు జరిగే అవకాశాలున్నాయి. వృత్తిరీత్యా ప్రమోషన్లు రావచ్చును.

మీనం: విశ్రాంతి విషయాలలో శ్రద్ధ తీసుకోవాలి. ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రయత్నములు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY : Draw No:191 DrawDate on:04/02/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 622950
2nd Prize Rs.7,000/- 09840
3rd Prize Rs.3,500/-
03359 11718 25379 34763 46735
63078 64945 73278 82494 82555
4th Prize Rs.200/-
0028 0663 0778 0792 3055 4484 6007
7020 8622 9241
5th Prize Rs.100/-
0417 2302 2744 3250 5523 5580 6273
7687 9539 9622
6th Prize Rs.50/-
0104 1586 2832 4530 5926 7202 8816
0322 1639 2884 4950 5971 7248 8884
0408 1677 2963 4972 5983 7313 8905
0469 1892 2997 5050 6052 7443 9006
0520 1922 3058 5146 6117 7541 9082
0558 2090 3183 5159 6269 7552 9163
0570 2095 3400 5252 6471 7603 9376
0649 2106 3546 5378 6651 7794 9772
0701 2181 3653 5439 6666 8229 9892
0800 2516 3986 5457 6858 8328 9926
1158 2620 4129 5545 6907 8569
1332 2625 4292 5558 6969 8633
1383 2731 4404 5570 7133 8759
1430 2751 4427 5825 7152 8773
1476 2810 4516 5871 7177 8784

KUIL SERIES
1st Prize Rs.50,000/- 313288
2nd Prize Rs.7,000/- 76148
3rd Prize Rs.3,500/-
24919 40519 56754 66138 75802
79084 80981 85336 88838 92881
4th Prize Rs.200/-
1262 3952 5009 5632 6125 6826 7095
8212 8718 9556
5th Prize Rs.100/-
0661 1309 2289 3673 4126 5203 5760
6903 7403 7669
6th Prize Rs.50/-
0003 1092 2806 4866 6094 7630 8982
0067 1165 2920 4880 6232 7677 8995
0072 1251 2935 4952 6317 7808 9087
0137 1504 3035 4974 6340 7845 9204
0159 1529 3039 5028 6464 7872 9313
0229 1569 3409 5258 6494 8015 9320
0435 1601 3493 5353 6521 8026 9379
0483 1614 3715 5402 6910 8150 9480
0494 1749 4067 5463 7033 8178 9861
0605 1821 4348 5612 7115 8355 9938
0757 1897 4363 5780 7129 8546
0808 1903 4420 5788 7178 8634
0893 2087 4624 5850 7228 8709
0940 2305 4695 5988 7279 8720
1019 2491 4697 6046 7569 8933

ROSA DEER ROYAL MONDAY : Draw No:191 DrawDate on:04/02/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 664843
2nd Prize Rs.7,000/- 06664
3rd Prize Rs.3,500/-
03188 26671 42445 47353 62877
74511 79572 84190 86669 93405
4th Prize Rs.200/-
1245 1343 2222 2315 4635 4908 5098
7017 8850 9632
5th Prize Rs.100/-
2234 2416 2745 3807 3877 4670 9362
9537 9713 9729
6th Prize Rs.50/-
0327 1806 3088 5042 6391 7877 9194
0467 1921 3365 5060 6613 7947 9240
0572 1945 3508 5181 6818 8030 9254
0583 1965 3588 5266 6978 8111 9352
1039 2074 3668 5306 6994 8125 9392
1067 2235 3684 5406 7139 8157 9398
1102 2245 4122 5408 7182 8237 9458
1134 2275 4328 5488 7258 8381 9647
1203 2588 4354 5496 7374 8399 9670
1313 2632 4365 5544 7602 8489 9922
1380 2823 4621 5707 7618 8611
1432 2882 4824 6055 7646 8651
1467 2981 4878 6144 7697 8915
1528 3016 4900 6228 7796 8919
1717 3076 5040 6369 7867 9051

DEER SERIES
1st Prize Rs.50,000/- 111378
2nd Prize Rs.7,000/- 83346
3rd Prize Rs.3,500/-
08441 18674 26253 38496 50388
54547 60265 77849 84311 95906
4th Prize Rs.200/-
0954 1244 4368 5317 6180 6542 6945
7480 7869 9837
5th Prize Rs.100/-
1235 1511 1771 2617 3326 4663 5364
5895 9142 9267
6th Prize Rs.50/-
0046 1446 3224 4357 6483 7649 9038
0109 1475 3332 4400 6501 7668 9343
0277 1515 3543 4528 6564 7801 9475
0344 1531 3591 4655 6574 7934 9576
0349 2145 3678 4820 6614 7942 9578
0362 2162 3681 4976 6893 8240 9583
0461 2218 3759 5342 6961 8519 9728
0464 2390 3824 5759 6976 8532 9774
0638 2557 3956 5841 7058 8734 9833
0904 2872 3983 5892 7103 8738 9908
0926 2932 4004 5960 7219 8867
1014 2951 4047 6011 7309 8976
1124 2965 4087 6105 7382 9005
1296 3001 4105 6131 7537 9019
1412 3042 4127 6460 7637 9020

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:191 DrawDate on:04/02/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 371029
2nd Prize Rs.7,000/- 98667
3rd Prize Rs.3,500/-
10418 13329 21892 30493 55631
73044 78540 79632 92339 95397
4th Prize Rs.200/-
1457 1509 2035 2558 3809 3973 4928
6367 6897 8985
5th Prize Rs.100/-
1620 2798 3805 4445 5323 6064 6167
6882 9119 9464
6th Prize Rs.50/-
0008 1357 3389 5079 6746 8017 9079
0139 1461 3414 5298 6874 8043 9161
0196 1462 3469 5325 6925 8067 9229
0222 1468 3495 5487 6980 8130 9433
0243 1964 3550 5805 6985 8169 9483
0457 2099 3698 5924 7002 8227 9593
0510 2102 3906 6053 7385 8258 9621
0646 2310 4022 6199 7428 8273 9763
0872 2508 4115 6270 7501 8295 9951
1021 2542 4169 6272 7531 8401 9967
1086 2570 4216 6421 7706 8426
1115 2675 4461 6497 7904 8683
1237 2701 4579 6523 7910 8744
1260 2726 4709 6557 7972 8752
1287 2915 4923 6682 8014 8938

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 276568
2nd Prize Rs.7,000/- 86561
3rd Prize Rs.3,500/-
04758 18348 25088 31717 33786
40127 63049 64092 66290 91329
4th Prize Rs.200/-
0594 2580 2775 4179 4240 5076 5878
7067 7900 9682
5th Prize Rs.100/-
0016 3018 3464 3526 6406 7238 7698
8002 8155 8239
6th Prize Rs.50/-
0298 2056 3576 4964 6127 8105 9083
0364 2088 3579 5052 6190 8228 9091
0516 2151 3691 5056 6239 8298 9292
0751 2153 3703 5179 6267 8316 9337
0797 2402 3864 5277 6396 8323 9447
0915 2447 3942 5280 6422 8396 9533
0933 2462 4256 5519 6458 8507 9616
1004 2622 4324 5662 6817 8578 9847
1062 2684 4370 5664 6902 8787 9890
1214 2715 4642 5731 7349 8798 9900
1258 3062 4648 5807 7432 8847
1356 3114 4659 5882 7544 8855
1598 3163 4725 5989 7582 8860
1809 3338 4830 5993 8016 8899
1961 3378 4872 6065 8061 9027

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:191 DrawDate on:04/02/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 969565
2nd Prize Rs.7,000/- 57126
3rd Prize Rs.3,500/-
13601 15493 51300 51405 54173
73566 78216 83599 89478 98772
4th Prize Rs.200/-
0711 1378 1520 3027 4366 4727 5309
6009 6768 8717
5th Prize Rs.100/-
0961 1079 1433 1578 1894 1911 2535
7932 9130 9983
6th Prize Rs.50/-
0245 2457 3777 5263 6609 7858 9127
0268 2626 3933 5437 6689 7939 9217
0499 2644 3965 5547 6795 7948 9266
0723 2672 4048 5595 6890 7973 9289
0838 2710 4109 5637 6936 7974 9375
0862 2720 4124 5820 7091 8099 9573
0874 2852 4466 5859 7138 8149 9651
1254 2857 4509 5864 7153 8264 9719
1516 2931 4515 6089 7253 8292 9720
1859 2976 4578 6128 7322 8461 9766
1864 3181 4626 6156 7430 8621
1971 3248 4649 6166 7484 8767
2023 3339 4711 6176 7690 8897
2154 3547 4965 6295 7791 8972
2290 3586 5026 6416 7804 9093

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 658295
2nd Prize Rs.7,000/- 71594
3rd Prize Rs.3,500/-
01160 09589 12852 13915 22524
33353 35254 59961 71553 85546
4th Prize Rs.200/-
1173 1387 3510 5445 5561 5861 5870
6120 8431 9931
5th Prize Rs.100/-
0988 4790 4877 5626 5934 6315 6424
9225 9626 9797
6th Prize Rs.50/-
0056 1399 3676 4744 6722 7901 9359
0276 1448 3774 4985 6861 7993 9562
0430 1795 3788 4986 6879 8050 9614
0503 1948 3853 5261 6908 8135 9730
0531 2046 3900 5275 6928 8320 9737
0686 2160 4030 5967 6971 8361 9767
0690 2342 4123 5976 7151 8392 9793
0791 2433 4157 6000 7196 8440 9818
0869 2755 4167 6034 7339 8660 9882
0871 2927 4251 6401 7397 8672 9960
0901 3178 4323 6435 7645 8946
0905 3196 4329 6502 7784 9039
1040 3232 4353 6637 7814 9121
1104 3457 4457 6702 7846 9275
1365 3649 4617 6712 7852 9340

SWARNALAXMI PEARL MONDAY
Draw No:191 DrawDate on:04/02/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 653781
2nd Prize Rs.7,000/- 81727
3rd Prize Rs.3,500/-
02885 03533 09682 20725 20996
31007 35149 50672 51441 72010
4th Prize Rs.200/-
1557 2784 3577 6329 6842
7647 7748 9010 9134 9367
5th Prize Rs.100/-
1144 1145 2779 3760 4596
4916 5816 5996 7040 9124
6th Prize Rs.50/-
0011 0688 1186 2300 3158 3558 4430 5233 5536 6560 7368 7848 8421 8910 9855
0079 0790 1369 2652 3159 3708 4443 5334 5625 6577 7447 8013 8563 8947 9899
0406 0807 1435 2695 3222 3710 4641 5358 5720 6650 7497 8086 8657 9193
0437 0886 1779 2785 3384 3785 4943 5365 5853 6706 7500 8110 8749 9248
0441 0909 1863 2855 3412 3832 4971 5398 5886 7000 7547 8185 8820 9310
0451 0971 1925 3050 3474 3992 4989 5428 6285 7174 7575 8260 8840 9487
0515 1020 2196 3145 3477 4392 5097 5514 6439 7305 7762 8366 8907 9854

కేంద్రంపై పోరాటానికి 23 పార్టీలు
చేతులు కలిపాం: చంద్రబాబు



సోమవారం న్యూఢిల్లీలో శరద్‌పవార్, పలువురు జాతీయ నేతలతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రంపై పోరాటం చేయడానికి జాతీయ స్థాయిలో 23 పార్టీలు ఏకమయ్యామని ఇంకా బిజెపి దాడులను సమర్థంగా ఎదుర్కొంటామని రాష్ట్రాల హక్కుల గురించి మాట్లాడితే దాడులు చేయిస్తున్నారని సిఎం చంద్రబాబు నాయుడు కేంద్రంపై నిప్పులు చెరిగారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన సంఘటనపై బాబు జాతీయ స్థాయిలో విపక్ష పార్టీలో సోమవారం సాయంత్రం సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను అణగదొక్కడడానికే ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆయన ఢిల్లీలో ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్‌కేజ్రీవాల్, సీనియర్ లీడర్లు శరద్‌పవార్, ఫరూఖ్ అబ్దుల్లా, గులాంనబీ అజాద్, తదితరులతో కలిసి ఆదివారం పశ్చిమ బెంగాల్లో జరిగిన సంఘటనపై నేతలతో చర్చించారు. ఈవిఎంల ద్వారా ఎన్నికల్లో అన్యాయం జరుగుతుందని తాము ఫిర్యాదు చేయడానికి కేంద్ర ఎన్నికల కమీషనర్‌ను కలవాలనుకుంటుండగా ఏపి ప్రతిపక్షపార్టీ అధినేత వైఎస్సార్సీ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ఇసినికలిసి సైకోలాగా వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తనమంత్రివర్గ స్థానంలో అన్ని కులాలు, మతాలకు పెద్దపీట వేశామని, మతాల, కులాల రాజకీయాలు నడిపేది వైసిపినేనని బాబు ధ్వజమెత్తారు. మోడీ ముసుగులో బిజెపి ప్రోద్బలంతో జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ఎన్నికల కమీషన్‌ను కలిశారని బాబు గుర్తు చేశారు. ఈవిఎంల ద్వారా టాంపరింగ్ జరుగుతున్నదని, బ్యాలెట్‌పత్రాలవల్ల ఎవరికి నష్టం లేదని, కేవలం బిజెపి తమ స్వార్ధ ప్రయోజనం కోసం కేంద్రం సంస్థలను ఉపయోగించుకుంటోందని ఆయన ఆరోపించారు. కేంద్రం బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలపై అవలంభిస్తున్న తీరుతెన్నులపై విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి చర్చిస్తునా న్నమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కేంద్రంపై ఎదురుతిరిగిన సంబంధిత రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రశ్నిస్తున్నా మాయావతి, అఖిలేష్ యాదవ్, మమతా బెనర్జీలపై కేంద్ర సంస్థలతోదాడులు చేయిస్తున్నారని బాబు ఆరోపించారు. కేవలం బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను లేకుండా చేయడానికే నరేంద్ర మోడీ చర్యలు తీసుకుంటున్నారని వాటిని తాము సమర్థంగా ఎదుర్కొంటామని బాబు పేర్కొన్నారు. ఇప్పటికే బిజెపిపై పోరాటానికి సమాయత్తమయ్యామని, రేపో, మాపో బిజెపికి వ్యతిరేకంగా ఆందోలన కార్యక్రమాలను చేపట్టే విధివిధానాలను నిర్ణయిస్తామని బాబు పేర్కొన్నారు. మంగళవారం ఓటాన్ బడ్జెట్ కార్యక్రమం అనంతరం పశ్చిమ బెంగాల్‌కు వెళ్ళి మమతా బెనర్జీని పరామర్శించి వస్తామని బాబు స్పష్టం చేశారు. అలాగే బిజెపి తీరుతో విసిగిపోయి పలువురు తమతో వచ్చేందుకు పలువురు సిద్దపడుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈసిని కలిసి ఈవిఎంల స్థానంలో బ్యాలెట్‌పత్రాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తామని బాబు పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమై బిజెపిని ఇంటికి పంపడమే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నట్లు బాబు స్పష్టం చేశారు. బాబుతోపాటు శరద్‌పవార్, ఫరూఖ్‌అబ్దుల్లా, క్రేజీవాల్, ప్రతిపక్షాలన్నీ ఏకం కావడానికి కృషి చేస్తున్నామని కేంద్రంపై మూకుమ్మడిగా పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు బిజెపియేతర రాష్ట్రాల్లో కేంద్రం వ్యవహరించిన తీరుతెన్నులపై బాబుతో కలిసి చర్చించారు. భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించిన తరువాతనే పోరాటం తప్పదని బాబు పేర్కొన్నారు.

బ్యాలట్టే కావాలి

≫ సభ ఎన్నికల్లో ఇవిఎం ఫలితాలను 50శాతం వివిపాట్ స్లిప్‌లతో బేరీజువేసి ఆ తర్వాత మాత్రమే ప్రకటించాలనికోరారు. బ్యాలట్ పత్రాలనే నిర్వహించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. అయితే ఎన్నికలసంఘం మాత్రం ఎలాంటి అవకాశం లేదని, పాతపద్ధతిని ప్రవేశపెట్టలేమని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. దీనితో ప్రతిపక్షాలుసైతం తమ వ్యూహాన్ని మార్చుకుని 50శాతం ఇవిఎం ఫలితాలను ముందు వివిపాట్ స్లిప్‌లతో బేరీజువేసిన తర్వాతనే పలితాలుప్రకటించాలనికోరారు. అంతకుముందు పార్లమెంటులో నాయకులు కలుసుకుని ఈ అంశంపై చర్చలుజరిపారు. ఈ ప్రతినిధిబృందంలో కాంగ్రెస్ పార్టీనుంచి గులామ్‌నబీ ఆజాద్, మల్లిఖార్జున్‌ఖర్గే, అహ్మద్‌పటేల్, ఆనంద్‌వర్మలు కాంగ్రెస్ పార్టీనుంచి రాగా, టిడిపినుంచి చంద్రబాబునాయుడు, ఎన్‌సిపినుంచి మాజిద్ మీనన్, టిఎంసినుంచి డెరెక్ ఒబ్రెయిన్, ఎస్‌పినుంచి రామ్‌గోపాల్ యాదవ్, బిఎస్‌పినుంచి సతీష్‌చంద్రమిశ్రా, ఎన్‌సి నుంచి ఓమర్ అబ్దుల్లా, సిపిఐఎంనుంచి మహ్మద్ సలీమ్, టికెరంగరాజన్, ఆర్‌జెడినుంచి మనోజ్ ఝా, ఆప్‌నుంచి సంజయ్‌సింగ్, సిపిఐనుంచి డి.రాజా, జెడిఎస్‌నుంచి డ్యానిష్ ఆలీ, ఆర్‌ఎస్‌పినుంచి ఎన్‌కెప్రేమ్‌చంద్రన్, ఎఐయుడిఎఫ్‌నుంచి బద్రుద్దీన్ అజమ్మల్, ఎన్‌పిఎఫ్‌నుంచి కెజి కెన్యేలు ఎన్నికలసంఘాన్ని కలిసిన వారిలో ఉన్నారు. అంతకుముందు ఈనెల ఒకటవ తేదీనే ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్‌క్లబ్‌లో కలుసుకని ఇవిఎంలపై తమ భవిష్యత్ వ్యూహం వైఖరిపట్ల విస్తృత చర్చలుజరిపారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికలకుగాను బ్యాలెట్‌పత్రాలకే రావాలనినిర్ణయించారు. వ్యవధి తక్కువ ఉన్నందున కొత్తగా 50శాతం వివిపాట్‌స్లిప్‌లను ఇవిఎం ఫలితాలతో బేరీజువేసి ఆ తర్వాతమాత్రమే ప్రకటించాలనికోరారు. సిఇసి సునీల్ అరోరాతోపాటు ఇతర ప్యానెల్‌సభ్యులందరినీ ప్రతిపక్ష నేతలు కలుసుకున్నారు.

మమత సత్యాగ్రహం

≫ లపై సిబిఐ సాయంతో కేంద్రం కక్షపెత్తనంచేస్తోందన్నవిమర్శలకు దారితీసాయి. ఆదివారం రాత్రినుంచి దీక్ష చేస్తున్న మమతా బెనర్జీ ఎలాంటి అన్నపానీయాలను తీసుకునేందుకునిరాకరించారు. దేశవ్యాప్తంగా మొత్తం ప్రతిపక్ష పార్టీల మద్దతును పొందిన మమతా బెనర్జీ దీక్ష పార్లమెంటును సైతం కుదిపివేసింది. టిఎంసి సభ్యులు నిరసనలు హోరెత్తించడంతో పార్లమెంటు ఉభయ సభలు వాయిదాపడ్డాయి.మరోవైపు కోల్‌కత్తాపోలీసులు జోనల్ సిబిఐ డైరెక్టర్ శ్రీవాస్తవకు నోటీసులు జారీచేసి పోలీస్‌స్టేషన్‌కు రావాలని చెప్పడంతో ఈవ్యవహారం అటు హోంమంత్రిత్వశాఖకు, ఇటు సిబిఐపరంగా సుప్రీంకోర్టుకుసైతం పాకింది. పలు రాష్ట్ర రాజధానుల్లోసైతం మమతకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. బిజెపి వ్యతిరేకపక్షాలన్నీ ఐక్యంగా నిలిచాయి.రానున్న సార్వత్రిక ఎన్నికలకోసమే బిజెపి సిబిఐను వినియోగించి రాష్ట్రాలపై దమననీతినిఅనుసరిస్తోందని దుయ్యబట్టారు. దేశాన్నిరక్షించేంతవరకూ తాను సత్యాగ్రహంచేస్తానని మమతా బెనర్జీ ప్రకటించారు. నిరసన వేదికనుంచే ఆమె ఫైళ్లను పరిశీలించి సంతకాలుచేసారు. పక్కనే మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించి కీలక నిర్ణయాలను ప్రకటించారు. మెట్రోఛానల్ వద్ద ధర్నావేదికవద్దనే మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ క ఏబినెట్‌సమావేశం జరిగింది. పార్టీ ఎమ్మెల్యేలు మొత్తం నిరసన వేదికవద్దనుంచి వెళ్లిపోవాలని, బడ్జెట్‌సమావేశాల్లో పాల్గొనాలని అభ్యర్థించారు. ఆర్థిక మంత్రి అమిత్‌మిత్రా బడ్జెట్‌ను అసెంబ్లీలోప్రతిపాదిస్తారని, ముఖ్యమంత్రి లేకపోవడంతో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడతారని అన్నారు. అంతేకాకుండా ధర్నావేదికపైనుంచే కొన్ని అవార్డులనుసైతం పోలీసులకు బహుకరించారు. కోల్‌కత్తా నగరం మొత్తంగా టిఎంసి కార్యకర్తలు వీధుల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించి ప్రధానిమోడీ, బిజెపి అమిత్‌షా, కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ల దిష్టిబొమ్మలను దగ్ధంచేసారు. ప్రముఖ కవి జోయ్‌గోస్వామి కూడా మమత నిరసనలకు మద్దతుప్రకటించారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అయిన గోస్వామి ముఖ్యమంత్రిని కలిసి మద్దతుపలికారు. రాజ్యాంగ ఉల్లంఘనకే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. ఈపరిస్థితిపై రాజ్‌నాథ్‌సింగ్‌పార్లమెంటులో మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో అయినా అసాధారణ పరిస్థితులు నెలకొన్న పక్షంలో కేంద్రం జోక్యంచేసుకుని సరిదిద్దే అధికారాలు ఉన్నాయని పేర్కొనడాన్ని మరింత రెచ్చగొట్టినట్లయింది. కోల్‌కత్తాలో ఆదివారం చోటుచేసుకున్న సంఘటనలు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడతమేనని ఆయన అన్నారు. ఇక దీక్షకొనసాగిస్తున్న మమతా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే తన పోరాటమని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, దేశాన్ని కాపాడటమే మన విది అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి నాయకత్వాన్ని ఆమె ధనుమాడారు. జాతీయభద్రతాసలహాదారు కూడా వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారని అందువల్లనే తాను దీక్షకు దిగాల్సి వచ్చిందన్నారు. అవసరమైతే తాను అసెంబ్లీ బడ్జెట్‌స మావేశాలకు సైతం హాజరుకాబోనని అన్నారు. నిరసన వేదికవద్దనే మమతా బెనర్జీ మంత్రివర్గ సమావేశాన్ని కొనసాగించారు. టిఎంసి మాజీ ఎంపి ముకుల్‌రాయ్ మాట్లాడుతూ సిబిఐని తన పని తనను చేసుకోనివ్వాలని మమతకు సలహా ఇచ్చారు. ఒకప్పుడు సీఎంకు విదేయుడుగా ఉన్న బిజెపినేత ముకుల్‌రాయ్ చిట్‌పండ్ కుంభ కోణంలో సిబిఐ వైఖరినిసమర్థించారు. లక్షలాదిమంది ప్రజలసొమ్మును దోపిడీచేసారని విమర్శించారు. ఒకప్పుడు సీబిఐ కూడా తనపై బురద చల్లేందుకు ప్రయత్నించి విఫలం అయిందన్నారు. రాష్ట్రం మొత్తం టిఎంసి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. రైల్లరాకపోకలను నిలిపివేసారు. జాతీయ రహదారులను దిగ్బంధంచేసారు. హౌరా, హుగ్లీ, బంకురా జిల్లాల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. సిబిఐకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నిరసన నినాదాలుచేసారు. పార్టీయంత్రాంగాన్ని సోమవారం మధ్యాహ్నం రెండు నాలుగుగంటలమధ్యలో నిరసన నిర్వహించాలని, ర్యాలీలు చేయాలని ఆదేశాలు జారీచేయడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చారు.

సిబిఐని నివేదిక కోరిన కోల్‌కత్తా పోలీసులు

ఇదిలా ఉంటే కోల్‌కత్తాపోలీసులు సిబిఐ విచారణ ప్రనాళికను ముందుగా ఇవ్వాలని కోరారు. సిబిఐ అధికారులను కొద్ది గంటలపాటు సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఉంచిన పోలీసులు పూర్తి విచారణ ప్రనాళిక కావాలని కోరారు. సిబిఐ అధికారులు మాట్లాడుతూ స్థానిక పోలీసులు తమకు సహకరించేందుకునిరాకరించారని కోల్‌కత్తాపోలీస్ కమిషనర్‌నివాసం వద్దనే తమనుప్రతిఘటించారని పేర్కొన్నారు. దీనిపై నగరపోలీసులు షేక్స్పియర్ సరాయ్‌పోలీస్‌స్టేషన్‌కు తీసుకునివెళ్లిన సిబిఐ అధికారులను విచారణ వివరాలుఇవ్వాలని బలవంతంచేసారని పేర్కొన్నారు. దౌర్జన్యపూరితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఒకప్పుడు సిట్‌లో ప్రత్యేక విచారణాధికారిగా ఉన్న రాజీవ్‌కుమార్‌ను హాజరుకావాలని మూడుసార్లు కోరిందని అయితే ఆయన నిరారకరించారని వెల్లడించింది. మొట్టమొదటిసారి 2017 అక్టోబరు 18వ తేదీ నోటీస్ ఇస్తే పండగసందర్భంగా డ్యూటీ ఉందని రాలేదని, రెండోసారి అదేనెల 23వ తేదీ జారీచేసామని, మూడోసారి డిసెంబరు 8వ తేదీ నోటీస్‌జారీచేసామని అయినప్పటికీ రాలేదని సిబిఐ అధికారులు చెపుతున్నారు.



దీక్షలో ఉన్న సిఎం మమతా బెనర్జీతో భేటీ అయిన పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ తదితరులు

పరిస్థితిపై బెంగాల్‌గవర్నర్‌నివేదిక

పశ్చిమబెంగాల్ రాజధానిలోనెలకొన్న పరిస్థితులపై గవర్నర్ కెఎన్‌త్రిపాఠి రహస్యనివేదికను హోంమంత్రిత్వశాఖకు అందచేసినట్లు తేలింది. అంతకుముందు హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ గవర్నర్‌తో ఫోన్‌లో సంభాషించారు. త్రిపాఠి, సింగ్‌లు రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి, డైరెక్టర్‌జనరల్ ఆఫ్‌పోలీస్‌లను తక్షణ కార్యాచరణను చేపట్టిన పరిస్థితిని సర్దుబాటుచేయాలని కోరినట్లు రాజ్‌భవన్ వర్గాలుతెలిపాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర సెకండరీ బోర్డు పరీక్షలు ఈనెల 12వ తేదీనుంచి ప్రారంభించాల్సి ఉంది. దీనితో నాలుగురోజులపాటు పరీక్షలదృష్ట్యా మైక్రోఫోన్లు, స్పీకర్లు ఎక్కడా వినియోగించవద్దన్న ఆంక్షలు కూడా అమలులో ఉన్నాయి.

జాతీయపార్టీలనేతల మద్దతు

నిరసన దీక్షను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వివిద పార్టీల నాయకులు మద్దతుప్రకటించారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు, యుపి మాజీ ముఖ్యమంత్రి అఖిలేస్ యాదవ్,మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీలు మమతా ఆందోళనకు మద్దతుప్రకటించారు. సోమవారం ఉదయమేనేతలందరూ మమతను ఫోన్‌లోనే పలకరించి మద్దతునుప్రకటించారు. ఆర్‌జెడి నాయకుడు తేజస్వియాదవ్, డిఎంకె నాయకురాలు కణిమోజిలు కూడా మమతా నిరసనదీక్షలో పాల్గొనేందుకు కోల్‌కత్తాకు సోమవారం సాయంత్రమే చేరుకున్నారు. మంగళవారం వీరు దీక్షల్లో పాల్గొంటారని సమాచారం. మమత వేదికవద్దనే తమ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ శాంతియుతంగా నిర్వహించాలని, దిష్టిబొమ్మలను దగ్ధంచేయవద్దనికోరారు.

నేడు విచారించనున్న సుప్రీంకోర్టు...

శారదా చిట్‌ఫండ్ కుంభకోణం కేసులో బెంగాల్ సర్కార్ తీరును నిరసిస్తూ సిబిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దర్యాప్తును మమతా బెనర్జీ రాజకీయ కుట్రతో అడ్డుకుంటున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. శారదా స్కాంలో దర్యాప్తు కొనసాగించేలా బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని సిబిఐ కోరింది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు...దీనిపై మంగళవారం విచారణ జరుపుతామని తెలిపింది. మరోవైపు బెంగాల్‌లో ఏం జరుగుతుందో పూర్తి వివరాలతో తక్షణమే రిపోర్ట్ ఇవ్వాలని కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్...బెంగాల్ గవర్నర్‌ను, డిజిపిని కోరారు. శారదా కుంభకోణం దర్యాప్తు నేపథ్యంలో కోల్‌కతాలో ఆదివారం రాత్రి నుంచి అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దర్యాప్తులో భాగంగా కోల్‌కతా పోలీస్ కమీషనర్ రాజీవ్ కుమార్‌ను ప్రశ్నించేందుకు సిబిఐ అధికారులు ఆయన నివాసానికి వెళ్లగా...వారిని పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో తాజా పరిణామాలపై సిబిఐ అధికారులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

ఎపిలో లక్షల్లో నకిలీ ఓట్లను సృష్టించారు

- రకరకాల సర్వేల పేరుతో వైఎస్సార్సీ సానుభూతిపరుల ఓట్లు తొలగించారు
- ఎన్నికలు సజావుగా జరగాలంటే డిజిపి ఠాగూర్, ఐబి వెంకటేశ్వరరావు, డిఐజి శ్రీనివాస్‌లను బదలీ చేయాలి
- కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారికి వైఎస్సార్సీ అధినేత జగన్ ఫిర్యాదు

అమరావతి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో లక్షల్లో నకిలీ ఓట్లను సృష్టించారని వైసిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించారని, త్వరలో జరగనున్న ఎన్నికలు సజావుగా జరగాలంటే డిజిపి ఆర్‌పి ఠాగూర్, ఇంటలిజెన్సీ ఐజి వెంకటేశ్వరరావు, డిఐజి శ్రీనివాస్‌లను బదిలీ చేయాలని సోమవారం ప్రతిపక్ష నేత వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి సునీల్ ఆరోరాకు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని, అధికార యంత్రాంగాన్ని పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేశారని, కొన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం 59.18 లక్షల నకిలీ ఓట్లున్నాయని ఆయన కేంద్ర ఎన్నికల ప్రధానాధికారికి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని, కేవలం ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడడానికి ఒకే సామాజిక వర్గానికి చెందిన 37మంది సిఐలు, డిఎస్‌పిలకు పదోన్నతులు కల్పించారని జగన్ మోహన్‌రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ, ఏపిల్లో వున్న తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లను ఏపిలో కూడా సృష్టించారని, 2018 సెప్టెంబర్ నాటికి 52లక్షల 67వేల నకిలీ ఓట్లు చేర్చారని, దీంతోనకిలీ ఓట్ల సంఖ్య 59.18లక్షలకు చేరిందని జగన్ ఫిర్యాదు చేశారు. 3కోట్ల 69లక్షల ఓట్లల్లో 59లక్షల మంది నకిలీ ఓటర్లున్నారని ప్రజాసాధికార సర్వే, రియల్‌టైం గవర్నెన్స్ సొసైటీ, డేటా బేస్, పరిష్కార వేదిక, పిరియాడిక్ సర్వేల పేరుతో వివరాలను తెలుసుకుని వైసిపి సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల వైసిపి సాను భూతిపరుల ఓట్లను తొలగించారని, ఈ తొలగింపుకోసం ఒక యాప్‌ను కూడా రూపొందించారని, ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డులను లింక్‌చేస్తూ ఓట్లను తొలగించారని, నిబంధనలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ తన అధికారిక వెబ్‌సైట్లో ఫోటోలతో కూడిన మొత్తం ఓటర్ల లిస్టును వుంచారని, రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం ఇచ్చే అధికారిక ఓటరు జాబితాలలో కూడా ఓటర్ల ఫోటోలుండవని, టిడిపి మాత్రం అనైతికంగా ఓటర్ల ఫోటోలుంచిందని, ఓటర్ల జాబితాను వెబ్‌సైట్లో వుంచి ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్నికూడా భంగం కలిగిస్తున్నారని, పోలీస్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేస్తున్నారని, ఓటర్లకు డబ్బులు పంపే ఏర్పాటు టిడిపి చేసిందని, ఈ ఆరోపణలన్నింటిపై కేంద్ర హోంశాఖకు, రాష్ట్ర గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో బాబు అవినీతిపై పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు కేవలం 1శాతం ఓట్లతోనే గెలుపొందారని, అప్పుడు కూడా ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగాయని మేము అనుకోవాలా అని ప్రశ్నించారు. ఇటీవలే 4 రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగా 3 రాష్ట్రాల్లో బిజెపి ఓటమిచవిచూసిందని, అక్కడ కూడా ఇవిఎంల ట్యాంపరింగ్‌జరిగే అవకాశముంటే బిజెపి అధికారం చేజిక్కించుకోకపోయినా, చంద్రబాబు ఇవిఎంలు అయితే ఓడిపోతానని లాజిక్‌లేకుండా మాట్లాడుతున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాపై పూర్తిస్థాయిలో విచారించాలని, జగన్ డిమాండ్ చేశారు. జగన్‌తోపాటు పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసిపి ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిలు వైవి సుబ్బారెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, డా వరప్రసాద్, మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్ర ప్రసాద్ తదితరులు జగన్‌తో కలిసివెళ్లారు.



సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న ప్రతిపక్షనేత వైఎస్ జగన్

లోక్‌సభ ఎన్నికలకు దరఖాస్తులు పంపిణీ షురూ!

ఒక్కొక్క దరఖాస్తుతో రూ.25 వేలు ఫీజు

చెన్నై,ఫిబ్రవరి 4: లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకోసం ఇప్పటి నుంచే దరఖాస్తులను పంపిణీచేసేందుకు తమిళనాడులోని అధికారపార్టీ ఎఐఎడిఎంకె శ్రీకారంచుట్టింది. ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలనుంచి పోటీచేసే ఔత్సాహిక అభ్యర్థులకు దరఖాస్తుఫారాలను పంపిణీచేయడం ప్రారంభించింది. రెండు రాష్ట్రాల్లోను మొత్తం 40 వరకూ లోక్‌సభ ఎంపి స్థానాలున్నాయి. ఈ దరఖాస్తులు ఒక్కొక్కటి రూ. 25 వేలు ఫీజు నిర్ణయించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ ముఖ్యమంత్రి ఒ. పన్నీర్‌సెల్వం, ముఖ్యమంత్రి కె.పళనిస్వామిల సమక్షంలో దరఖాస్తుల పంపిణీని ప్రారంభించారు. ఎఐఎడిఎంకె భావ సారూప్యం కలిగిన పార్టీలతో రాష్ట్రంలోను, కేంద్రంలోను పొత్తుపెట్టుకుంటుందని పన్నీర్‌సెల్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన వివిధ పార్టీలతో ఇప్పటికే సంప్రదింపులు ప్రారంభించినామని, చర్చలసారాంశం పార్టీపరమైన క్రమశిక్షణకు కట్టుబడి వెల్లడించడం జరుగుతుందని అన్నారు. తమిళనాడులో రాజకీయాలు ఇప్పటినుంచే ఊపందుకున్నాయి. డిఎంకెపార్టీ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో పొత్తులు పెట్టుకుంది. కమ్యూనిస్టు పార్టీలుసైతం డిఎంకెతో కలిసి కొనసాగేందుకు నిర్ణయించాయి. ఎఐఎడిఎంకె పరంగాచూస్తే డిఎండికె, పిఎంకె పార్టీలను ఎన్నికల్లో మిత్రపక్షాలుగా కలుపుకునేందుకు ఇప్పటినుంచే చర్చలు ప్రారంభించినట్లు పార్టీ ప్రతినిధులు వెల్లడించారు.

అగస్టాకేసులో ఇడి కస్టడీకి దుబాయి వ్యాపారి సక్సేనా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: అగస్టా వెస్ ల్యాండ్‌కేసులో ఢిల్లీకోర్టు ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారుల అభ్యర్థనను అనుమతించింది. ప్రస్తుతం ఇడి అధుపులోనే ఉన్న నిందితుడు రాజీవ్ సక్సేనాను మరో నాలుగురోజులపాటు ఇడి కస్టడీకి అనుమతించింది. గతనెల 31వ తేదీనే ఢిల్లీలోని పాటియాలాకోర్టు సక్సేనాకు నాలుగురోజులపాటు గడువును పొడిగించిన సంగతి తెలిసిందే. అంతకుముందు గతనెల 30వ తేదీనే దుబాయి అధికారులు రాజీవ షంషేర్ బహాదుర్ సక్సేనాను అగస్టా వెస్ట్‌ల్యాండ్‌కేసుకు సంబంధించి అదుపులోనికి తీసుకుని భారత్‌కు అప్పగించారు. రూ.3600 కోట్ల మేరకు ఉనన అగస్టావెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ కుంభకోణంలో మనీ లాండరింగ్ అభియోగాలపై సక్సేనాను ఇడి అధికారులు అదుపులోనికి తీసుకుని విచారిస్తున్నారు. దుబాయి అధికారులు సక్సేనాను అంతకు ముందే భారత్ అధికారులకు అప్పగించారు. దుబాయి కేంద్రంగాఉన్న వ్యాపారవేత్త రాజీవ్‌సక్సనాను హెలికాప్టర్ కుంభకోణం కేసులో రెండో నిందితునిగా ఇడి అధికారులు విచారిస్తున్నారు. తాజాగా సక్సేనాను నాలుగురోజులపాటు ఇడి కస్టడీకి అనుమతించడంతో ఈ కేసులోమరిన్ని ఆధారాలు సాధించేందుకు ఇడి భావిస్తున్నది. అంతకుముందు ఎనిమిది రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరిన ఇడి అధికారుల అభ్యర్థనను పరిగణన లోనికి తీసుకున్న కోర్టు నాలుగురోజులు కస్టడీకి అనుమతించింది.

ఎన్నికల ఏజెంట్‌గా సిబిఐ

యుపి సీఎం అఖిలేష్

లక్నో,ఫిబ్రవరి 4: కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం బిజెపి పార్టీలు కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐని ఎన్నికల ఏజెంట్‌గా వినియోగించుకుంటున్నాయని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఃలేష్ యాదవ్ దుయ్యబట్టారు. సిబిఐ కోల్‌కత్తా పోలీస్ కమిషనర్ రాజీవ్‌కుమార్‌ను అదుపులోనికి తీసుకునేందుకు వచ్చిన సందర్భంలోనే మమతా బెనర్జీ చేసిన తిరుగుబాటుకు ఆయన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. చిట్‌ఫండ్ కుంభకోణాలపై సాక్ష్యాలను తారుమారుచేసారన్న అభియోగాలపై సిబిఐ ఆయన్ను అదుపులోనికి తీసుకునేందుకు వచ్చింది. దీనిపై అఃలేష్ యాదవ్ తీవ్రంగా స్పందిస్తూ బిజెపి ఎట్టిపరిస్థితుల్లో అయినా అధికారంలో కొనసాగాలన్న పదవీకాంక్షతో రగిలిపోతున్నదని, సార్వత్రిక ఎన్నికల్లోసైతం నష్టపోతామన్న భయం వారిని వెంటాడుతోందని అందుకోసమే సిబిఐ లాంటి కేంద్ర సంస్థలను ఎన్నికల ఏజెంట్‌గా వినియోగిస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్‌డిఎ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రాజకీయ ఒత్తిళ్లకు సిబిఐని ఒక వస్తువుగా వినియోగించుకోకూడదని అఃలేష్ దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికలకోసం మమతా బెనర్జీ ఆధ్వర్యంలోనే మొత్తం 29 పార్టీల నేతలతో కోల్‌కత్తాలో గతనెల 16వ తేదీ నిర్వహించిన భారీ ర్యాలీతోనే బిజెపి మమతాదీదీపై కక్షకట్టిందని మాజీ సీఎం ఆరోపించారు. మమతకు అన్ని పార్టీల మద్దతు కొనసాగుతుందని ఇలాంటి బెదిరింపులకు ప్రతిపక్షాలు లొంగబోవని అన్నారు.

తుపాకితో తల్లిని కాల్చి చంపిన నాలుగేళ్ల బాలుడు

వాషింగ్టన్, ఫిబ్రవరి 4: అమెరికాలో నాలుగేళ్ల బాలుడు తన తల్లిని తుపాకీతో కాల్చి చంపిన ఘటన చోటుచేసుకుంది. వాషింగ్టన్‌కు చెందిన ఓ నాలుగేళ్ల కుర్రాడు గర్భవతియైన తన తల్లి (27)ని తుపాకీతో కాల్చి చంపాడు. తండ్రి తలగడ కింద నుంచి తీసుకున్న తుపాకీతో ఈ దారుణానికి పాల్పడ్డాడు. బాలుడి తండ్రి తన తుపాకీని తలగడ కింద పెట్టి టివి చూస్తున్నాడు. తుపాకీని బుల్లెట్లతో లోడ్ చేసి పెట్టాడు. నాలుగేళ్ల బాలుడు ఆడుకుంటూ తలగడ కింద ఉన్న తుపానీ చూశాడు. వెంటనే తుపానీ తీసుకుని సినిమా తరహాలో తల్లిపైకి గురిపెట్టాడు. అనంతరం ట్రిగ్గర్ నొక్కాడు. వెంటనే తల్లి శరీరంలోకి తూటా చొచ్చుకుపోయింది. ఆవిడ పెద్దఎత్తున అరుస్తూ నేలకూలింది. శబ్దం విన్న తండ్రి తన గదిలోకి వచ్చి చూసే సరికి భార్య రక్తపు మడుగులో నేలపై పడి ఉంది. వెంటనే ఆవిడను ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స చాలకపోవడంతో మరో ఆస్పత్రికి తరలించారు. అయినప్పటికీ ఏంలాభం లేకుండాపోయింది. చికిత్స పొందుతూ తనువు చాలించింది. ఆవిడ ఎనిమిది నెలల గర్భవతి అని వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ చేసింది. తుపాకీని సరైన రక్షణ ప్రదేశంలో దాచనందుకు యజమానిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం కేసు విచారణలో ఉందని స్థానిక పోలీసులు తెలిపారని స్థానిక మీడియా పేర్కొంది.

పార్లమెంటులో బెంగాల్ రభస

- ఉభయ సభలు నేటికి వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: పశ్చిమబెంగాల్‌లో మమతాబెనర్జీ చేపట్టిన నిరసన ధర్నాల వ్యవహారంతో పార్లమెంటు సమావేశాల్లో టిఎంసి సభ్యులు తీవ్ర నిరసనను వ్యక్తం చేసారు. లోక్‌సభలో కూడా సభ్యులు పెద్ద ఎత్తున పైకిలేచి నిరసనలు వ్యక్తం చేయడంతో సభను వాయిదావేసారు. కేంద్ర ప్రభుత్వం సిబిఐని దుర్వినియోగం చేస్తోందని టిఎంసి ఎంపిలు పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. సోమవారం రాజ్యసభలో కూడా ఇదే తీరుకొనసాగింది. టిఎంసి సభ్యులు సిబిఐ కేంద్రం పంజరంలోని పక్షిగా వ్యవహరిస్తోందన్న విమర్శలుచేసారు. రెండు సభల్లోను ఇదే నిరసన పెద్దఎత్తున కొనసాగడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్, ఛైర్మన్ వెంకయ్య నాయుడులు సభను మరుసటి రోజుకు వాయిదావేసారు. అంతకుముందు లోక్‌సభ సమావేశాన్ని రెండుసార్లు వాయిదా వేసారు. అయినప్పటికీ టిఎంసి నిరసన ఉవ్వెత్తున కొనసాగింది. రాజ్యసభలో కూడా మధ్యాహ్నం రెండు గంటలవకూ వాయిదాపడింది. టిఎంసి సభ్యులు కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సభా కార్యక్రమాలు స్తంభించాయి. టిఎంసి నాయకుడు డెరెక్ ఓబ్రెయిన్ ఛైర్మన్‌ను బెంగాల్ సమస్యపై తానిచ్చిన నోటీసును చర్చకు అనుమతించాలని పట్టుబట్టారు. అయితే జీరో అవర్‌లో మాత్రమే ప్రస్తావించాలని, రాష్ట్రపతి పార్లమెంటు ప్రసంగానికి ధన్యావాదాలుచెప్పే తీర్మానం ప్రతిపాదించాల్సి ఉందని, మీ రాష్ట్రానికి సంబంధించిన ఇతర సమస్యలు, బెంగాల్‌లో మమతా నిరసన వంటి వాటిని తర్వాత మాత్రమే లేవనెత్తాలని ప్రత్యేకించి జీరో అవర్‌లో లేవదీయవచ్చని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. దీనితో టిఎంసి, సమాజ్‌వాదిపార్టీ సభ్యులు వెల్‌లోనికి దూసుకుని వచ్చి నినాదాలు చేసారు. ఛైర్మన్ జోక్యంచేసుకుని మీకు చర్చ అవసరం లేదా, రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పనవసరంలేదా అని ప్రశ్నించారు. టిఎంసి సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో నాయుడు సభను మరుసటి రోజుకు వాయిదావేసారు. ఇక లోక్‌సభ విషయానికి వస్తే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదాపడింది. తర్వాత మధ్యాహ్నం రెండు గంట లకు వాయిదాపడింది. తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు మళ్లీ వెల్‌లోనికి దూసుకునివచ్చి నినాదాలుచేసారు. జీరో అవర్‌లో స్పీకర్ టిఎంసి సభ్యుడు సుగతారాయ్‌ను కోల్‌కత్తాలో సిబిఐ, కోల్‌కత్తాపోలీసులమధ్య జరిగిన సంఘటనలపై మాట్లాడేందుకు అనుమతించారు.

బిజెపి నేత బి.మెహతాబ్, కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్‌ఖర్గే, వామపక్షాలు, ఎస్‌పి, ఎన్‌సిపి, ఆర్‌జెడిల ఎంపిలు జీరో అవర్‌లో బెంగాల్‌పై కేంద్రం వైఖరిని దుయ్యబట్టారు. టిఎంసి టికెట్‌పై గెలిచిఇటీవలే బిజెపిలో చేరిన సౌమిత్రా ఖాన్ అధికారపక్ష స్థానంనుంచి టిఎంసికి వ్యతిరేకంగా మాట్లాడారు. హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడు తూ ముందురోజు బెంగాల్‌లోజరిగిన సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నా రు. టిఎంసి సభ్యులు వెల్‌లోనికి దూసుకువచ్చి పెద్దపెట్టున నినాదాలు చేస్తున్న సమయంలోనే హోంమంత్రి తన వివరణ ఇచ్చారు. పంజరంలో చిలుక సిబిఐ అని సభ్యులు పెద్ద పెట్టున నినాదాలుచేసారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి నరేంద్రసింగ్ తోమర్ మాట్లాడుతూ సభ్యులు తమతమ స్థానాలకు వెళ్లాలని, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానమని పదేపదే హెచ్చరించారు. నినాదాలు చేస్తూనే టిఎంసి సభ్యులు తమ నిరసన ను కొనసాగించడంతో విధిలేక సభను వాయిదావేసారు.

గడ్కరీ ఒక్కడే దమ్మున్న బిజెపినేత: రాహుల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: కేంద్ర కేబినెట్‌లో నితిన్ గడ్కరీ ఒక్కడే దమ్మున్న న్యాకుడని కేంద్ర మంత్రి అని ఆయన ఒక్కరే రాఫెల్ డీల్‌పై నిజాలు వెల్లడించగలరని, రైతుల్లో అసహనం, రాజ్యాంగసంస్థల నిర్వీర్యం వంటి అంశాలపై ఆయన మాత్రమేమాట్లాడగలరని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీపేర్కొన్నారు. గడ్కరీ నాగ్‌పూర్‌లోజరిగిన సమావేశంలో కుటుంబాన్ని సక్రమంగా చూసుకోలేనివారు దేశాన్నేం ఉద్ధరిస్తారన్న వ్యాఖ్యలపై రాహుల్ స్పందించారు. బిజెపిలో దమ్మున్న నాయకుడు గడ్కరీ మాత్రమేనని పేర్కొన్నారు. అలాగే రాఫెల్ కుంభకోణం, అనిల్ అంబాని, రైతుల్లో అసహనం, సంస్థల నిర్వీర్యం వంటి అంశాలపై కూడా మాట్లాడాలని ఆయన తన ట్విట్టర్‌లో వ్యాఖ్యానించారు. ఇతర కాంగ్రెస్ నాయకులుసైతం కేంద్ర మంత్రిని ప్రశంసిస్తూప్రకటనలు చేసిన వెనువెంటనే రాహుల్‌సైతం తన ట్విట్టర్ హ్యాండిల్‌పై స్పందించారు. కాంగ్రెస్‌ప్రతినిది మనీష్ తివారి మాట్లాడుతూ గడ్కరీ కళ్లు ఇపుడు ప్రధాని పీఠంపైనే ఉన్నాయని, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిన నాయకులను ప్రజలే బుద్ధిచెపుతారని, అదే సమయంలో ఆయన లక్ష్యంకూడా ప్రధాని పీఠంపైనే ఉందని అన్నారు. డిసెంబరులోనే పూణెలో జరిగిన సదస్సులో గడ్కరీ మాట్లాడుతూ నాయకత్వం జయాపజయాలను సమానంగా స్వీకరించే వైఖరిని కలిగి ఉండాలని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు రాజస్థాన్,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటమిని పరిగణనలోనికి తీసుకుని చేసినవేనని పార్టీనేతలు అప్పట్లో పేర్కొన్నారు. ఇదేక్రమంలో రాహుల్‌సైతం గడ్కరీ వ్యాఖ్యల తరహాలోనే ఆయన కూడా ప్రధానిపై విమర్శలు సంధిస్తూనే ఉన్నారు. వీటికితోడు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్‌పథ్‌లో గడ్కరీ పక్కనే ఆయన ఆసీనులు కావడం కూడా రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. రాహుల్ వ్యాఖ్యలపై గడ్కరీ కూడా స్పందించి ఆయనకు రాహుల్ ప్రశంసలు అవసరం లేదని పేర్కొన్నారు. ధైర్యసాహసాలపై రాహుల్‌సర్టిఫికేట్ తనకు అవసరం లేదన్నారు. ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడు అయి ఉండి కూడా మీడియా ట్విస్ట్‌చేసిన వార్తల ఆధారంగా మా ప్రభుత్వంపై దాడులు చేయడమేమిటని ఆయన పేర్కొన్నారు. మీరు మీ పార్టీ ఇతర పార్టీల మద్దతు, ఆ పార్టీ భుజాలపై వేలాడాల్సిన పరిస్థితి వచ్చిందంటే బిజెపి ఆ పార్టీ అధ్యక్షుడు, మా పార్టీ ప్రధాని సత్తా ఏమిటో మీకు తెలిసే ఉంటుందని వెల్లడించారు.

వెనిజులా తాత్కాలిక అధ్యక్షునికి యూరోపియన్ దేశాల మద్దతు



ప్యారిస్(ఫ్రాన్స్),ఫిబ్రవరి 4: యూరోపియన్ కూటమిలోని పెద్దదేశాలన్నీ వెనిజులా ప్రతిపక్షనేత తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటించుకున్న జువాన్‌గ్వైడోను గుర్తిస్తున్నట్లు ప్రకటించాయి. ఫ్రాన్స్, బ్రిటన్, స్పెయిన్, ఆస్ట్రియా, స్వీడెన్, డెన్మార్క్ దేశాలు సోమవారం ప్రతిపక్ష నేత గ్వైడోను తాత్కాలిక అధ్యక్షునిగా గుర్తిస్తున్నట్లు ప్రకటించాయి. వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మాద్యురోకు ఇచ్చిన ఎనిమిదిరోజుల గడువు తీరిపోవడంతో కొత్త ఓటింగ్‌నిర్వహించడంలో విఫలం అయినందున తాత్కాలిక అధ్యక్షుణ్ణే గుర్తించినట్లు వెల్లడించారు. తాతాల్కి అధ్యక్షుడికే ఎన్నికల ప్రక్రియన నిర్వహించే అధికారం ఉందని అన్నారు. ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ యెవ్స్‌లీడ్రెయిన్‌మాట్లాడుతూ అధ్యక్షుడు మాద్యురో అధ్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు తిరస్కరించడంతో ప్రస్తుతం వెనిజులాలో పరిస్థితి అనిశ్చితితో ఉందని ఆయన పేర్కొన్నారు. అందువల్లనే తాత్కాలిక అధ్యక్షుడు గ్వైడోకు ఎన్నికలు నిర్వహించే సమర్థత ఉందని గుర్తించినట్లు వెల్లడించారు. అదే తీరును బ్రిటన్‌కూడా వ్యక్తం చేసింది. నికోలాస్ మాద్యురో ఎనిమిది రోజుల్లోపు ఎన్నికలు నిర్వహించేందుకు ఎలాంటి పిలుపు ఇవ్వలేదని, తామిచ్చిన గడువు పూర్తి అయినందున తాత్కాలికఅ ధ్యక్షుడినే గుర్తిస్తున్నట్లు బ్రిటన్ విదేశాంగశాఖ కార్యదర్శి జెర్మి హంట్ వెల్లడించారు. ఎన్నికలు నిర్వహించేంతవరకూ వెనిజులాలో తాత్కాలిక అధ్యక్షుడినే రాజ్యాంగబద్ధ ప్రతినిధిగా గుర్తిస్తున్నట్లు బ్రిటన్ యూరోపియన్ కూటమిపరంగా మద్దతు తెలిపింది. స్పెయిన్ ప్రధాని పెడ్రోసాంచెజ్ మాట్లాడుతూ వెనిజులాలో పూర్తి ప్రజాస్వామ్యం వచ్చేంతవరకూ తాత్కాలిక అధ్యక్షుడినే గుర్తి స్తున్నట్లు వెల్లడించారు. మానవహక్కుల ఉల్లంఘన జరుగు తోందని, ఇకపై వెనిజులాలో రాజకీయ ఖైదీలు ఉండకూడ దని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఆస్ట్రియా ఛాన్సరల్ సెబాస్టియన్ కుర్జ్ మాట్లాడుతూ వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కట్టుబడి ఉందని వెల్లడించారు. స్వీడెన్ విదేశాంగమంత్రి మార్గట్ వాల్‌స్టార్మ్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత ఎన్నికలకే కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. డెన్మార్క్ విదేశాంగ మంత్రి ఆండ్రెస్ సామ్యూల్‌సన్ మాట్లాడుతూ వెనిజులాలో ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకనేందుకు మద్దతు ఇస్తుందని అన్నారు. సోమవారం యూరోపియన్ కూటమి వెనిజులాలో మొత్తం మళీ లోటింగ్ జరగాలని అల్టిమేటమ్ ఇచ్చింది. ఒపెక్‌దేశాలకూటమిలో ఒకటిగా ఉన్న వెనిజులాలలో నియంతృత్వం నడుస్తోందని ఆయన ఆరోపించారు. ఆదేశ జాతీయ అసెంబ్లీకి గ్వైడో తనకు తానుగా తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారు. గతనెల 23వ తేదీనే ఆయన చేసిన తిరుగుబాటుతో ప్రపంచ దేశాల్లో సైతం వెనిజులాపట్ల విభజన వచ్చింది. రష్యా,చైనా దేశాలు రెండూ కూడా ఒపెక్ దేశంలో బిలియన్లకొద్దీ డాలర్లను పెట్టు బడులు, రుణాలుగా ఇచ్చాయి. ఈ రెండుదేశాలు మాద్యురోను సమర్థిస్తున్నాయి.

స్కూల్‌బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థిని మృతి

నారాయణరాజుపేటలో మిన్నంటిన రోదనలు

అట్లూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: అభం శుభం తెలియని చిన్నారిని స్కూల్ బస్సు రూపంలో మృత్యువు కబళించింది. కష్టాలను దిగమింగి చిన్నారుల ఆలనా పాలనా చూసుకుంటూ సంతోషపడే తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలింది. రోజు మాదిరిగా తమ కూతురిని ఎంతో మురిపెంగా పాపకు బొట్టు, కాటుక దిద్ది అందంగా తయారుచేసి బడికి పంపి మురిసిపోయిన ఆ తల్లిదం డ్రులకు తీరని విషాధం మిగిలింది. వివరాలలోకి వెళితే, మండలంలోని నారాయణరాజుపేట గ్రామంలో సోమవారం సాయం త్రం బద్వేలు పట్టణానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన ఏపి04 ఎక్స్ 3336 నెంబరు గల స్కూల్ బస్సు కింద పడి విద్యార్థిని మృతిచెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చింతంరెడ్డి నాగేశ్వరరెడ్డి, వసు దేవిలకు ఇద్దరు కుమార్తెలు. ఇద్దరు కుమార్తెలు బద్వేలులోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుకుంటున్నారు. వీరిలో స్వాతి 1వ తరగతి, నాగలక్ష్మి (4) అనే మరో కూతురు నర్సరీ చదువుతున్నారు. ప్రతి రోజూ లాగానే స్కూల్ ముగించుకొని ఇంటికి చేరవలసిన పిల్లలు మృత్యు ఒడిలోకి వెళ్లడంతో తల్లిదండ్రులు జీర్ణించుకోలేక పోయారు. ఉదయాన్నే పిల్లలిద్దరికీ భోజనం చేసి స్కూల్ పంపారు. సాయంత్రం తిరిగి ఇంటికి వస్తారని వెయ్యి కళ్లతో ఎదురుచూసిన తల్లిదండ్రులకు విధి వంచించి మృత్యువాత పడిన విషయం విషాదం నింపింది. సాయంత్రం గ్రామానికి సమీపంలో చిన్నారి నాగలక్ష్మి (4) బస్సు దిగి ఇంటికి వెళుదామని రోడ్డు దాటుతుండగా డ్రైవర్ చూసుకోకుండా ముందుకు వెళ్లిపోవడంతో ముందు వైపున వెళుతున్న చిన్నారి నాగలక్ష్మి బస్సుకు ఆహుతైంది.

పరారీలో ఉన్న డ్రైవర్: విద్యార్థిని నాగలక్ష్మి మృతికి కారణమైన స్కూల్ బస్సు డ్రైవర్ రఘునాథరెడ్డి సంఘటన జరిగిన వెంటనే బస్సును వదిలి పరారీ అయ్యాడు.

కొత్తపాలెంలో పరువు హత్య

కన్న కుతుర్నే హత్యచేసిన తండ్రి

తాళ్లూరు, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త: మండలంలోని కొత్త పాలెం గ్రామంలో పరువు హత్య జరిగింది. గ్రామానికి చెందిన కోటా వెంకటరెడ్డి కుమార్తె కోటా వైష్ణవి (20) ఒంగోలులోని శ్రీహర్షిణీ డిగ్రీ కళాశాలలో 2వ సంవత్సరం డిగ్రీ చదువుతుంది. కుమార్తె వైష్ణవి తనమాట వినడంలేదని, కుమార్తె ప్రవర్తన కూడా సరిగ్గా లేదనే కోపంతో పరువుకోసం గోంతు నులిపి హత్య చేసిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి 1గంట సమయంలో జరిగింది. విషయం తెలుసుకొన్న దర్శి సి.ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. వీఆర్వో యల్లమంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

దక్షిణమధ్య రైల్వే జీఎంగా గజానన్‌మాల్యా



గుంతకల్లురైల్వే, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: దక్షిణమధ్య జనరల్ మేనేజర్‌గా గజ నన్ మాల్యాను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం సోమవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం బీహార్‌లోని జమాల్‌పూర్‌లో భారతీయ రైల్వే మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్న మాల్యా 1984 మార్చి 6న ఇండియన్‌రైల్వే మెకానికల్ సర్వీసెస్ అధికారిగా రైల్వేలో ప్రవేశించారు. కాలక్రమేణా చెన్నైలోని ఐసిఎఫ్‌లో సిపిఎంగా, జమాల్‌పూర్‌లో ఐఆర్ఐఎంఇఇలో సీనియర్ ప్రొఫెసర్‌గా, సదరన్‌రైల్వేలో జీఎం సెక్రటరీగా డీజిల్ విభాగపు సిఎంఇగా, మధురై సీనియర్ డీఎం ఇగా, డిప్యూటీ సిఎంఇగా, ఎస్‌ఎపిఐఇ డిప్యూటీ సిఎంఇగా, దక్షిణమధ్య రైల్వేలో హుబ్లీ వర్క్‌షాపు ప్రొడక్షన్ ఇంజనీర్, ఖాజీపేట్ ఎంఇఇ డీజిల్‌గా, రామగుండం ఎంఇఇగా పనిచేశారు. 2011 ఆగస్టు నుండి 2014 జనవరి వరకు రాంచీ డిఆర్ఎంగా, 2014 జనవరి 23 నుండి 2016 నవంబర్ 8 వరకు దక్షిణమధ్యరైల్వే ఎస్‌డిజిఎంగా పనిచేశారు. అనంతరం 2016 నవంబర్ 10 నుండి జమాల్‌పూర్‌లోని ఐఆర్ఐఎంఇఇ డైరెక్టర్‌గా కొనసాగు తున్నారు. గజానన్‌మాల్యా బ్రిటన్‌లోని యుకె కౌన్సిల్ ఫర్ ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూషన్స్‌లో మెకానికల్ ఇంజనీరింగ్, భారత ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజ నీర్స్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ముంబాయిలోని ఎన్ఐటిఐఇలో ఇండ్రస్టియల్ ఇంజనీరింగ్‌లో పోస్టుగ్రాజేషన్ డిప్లమా పూర్తి చేశారు. మాల్యాకు రైల్వేబోర్డు ఛైర్మన్, రైట్స్ ఎండి, సిఎంఇ, జీఎం, నాయ ర్, డిజి అవార్డులతో పాటు అనేక అవార్డులను కైవశం చేసుకున్నారు. ప్రస్తు తం ఆయనను దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

సిబిఐ వర్సెస్ కోల్‌కతా లోకల్‌పోలీస్

సిబిఐజెడికి పోలీస్ సమన్లు

కోల్‌కత్తా, ఫిబ్రవరి 4: రాజధానిలో సిబిఐ, స్థానిక పోలీస్‌లమధ్య వివాదం రాజుకుంది. కోల్‌కత్తా పోలీసులు తాజాగా సిబిఐ జాయింట్ డైరెక్టర్ పంకజ్ శ్రీవాస్తవను భవానిపూర్‌పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని సమన్లు జారీచేసారు. 1992 బ్యాచ్ ఐపిఎస్ అధికారి మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన పంకజ్‌ను ఈ వివాదంపై ప్రశ్నించాలని నిర్ణయించినట్లుపోలీసులు తెలిపారు. కోల్‌కత్తాపోలీస్ కమిషనర్ రాజీవ్‌కుమార్‌ను అదుపులోనికి తీసుకని శారదా చిట్‌పండ్, రోజ్‌వ్యాలీ చిట్‌ఫండ్ స్కాంలపై ప్రశ్నించాలనినిర్ణయించిన సిబిఐ అధికారులకు చుక్కెదురయిన సంగతి తెలిసిందే. కోల్‌కత్తా జోన్ సిబిఐ జాయింట్‌డైరెక్టర్ పంకజ్ శ్రీవాస్తవ కార్యాలయానికి స్థానిక పోలీస్ బృందం వెళ్ళి సమన్లు అందచేయడంతో రెండుదర్యాప్తు సంస్థలమధ్య అంతరాలు మరింతపెరిగాయి. సోమవారంమధ్యాహ్నమే భవానిపూర్‌స్టేషన్‌కు చెందిన ముగ్గురు అధికారులు దక్షిణ కోల్‌కత్తాలోనినిజామ్‌పేలస్‌లో 16వ అంతస్తులో ఉన్న సిబిఐ జెడి కార్యాలయానికి వెళ్లిన అధికారులు సిఆర్‌పిసి సెక్షన్ 160 ప్రకారం నోటీసులు అందచేసారు. ఒక పాతకేసులో రూ.45 లక్షలు మోసంచేసిన కేసుకుసంబంధించి ఆయన్ను సాక్షిగా హాజరుకావాలని కోరారు. హౌరాలోని సిబిఐ కస్టడీనుంచి ఒక నిందితుడు పరారీ అయిన కేసుకు సంబంధించి ఈ నోటీసులు జారీచేసారు. ఈ ఉదంతంపై జెడి శ్రీవాస్తవ మాట్లాడుతూ తనకు నోటీసులు వచ్చాయని, న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అన్ని ఆధారాలు, సాక్ష్యాలు, దస్త్రాలు ఉండి దక్షిణ కోల్‌కత్తాలోని పోలీస్ కమిషనర్‌ను అదుపులోనికి తీసుకునేందుకు వెళ్లిన సిబిఐ అధికారులను దూషించడమేకాకుండా భౌతికంగా కూడా దౌర్జన్యంచేసారన్న అభియోగాలు స్థానిక పోలీసులపై ఉన్నాయి. శ్రీవాస్తవ టార్గెట్ ఇదేమీ కొత్తకాదు. సిబిఐ టీమ్ పోలీస్ కమిషనర్ రాజీవ్‌కుమార్ నివాసానికి వెళ్లినవెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు శ్రీవాస్తవ నివాసానికి దూసుకుని వచ్చారు. సాల్ట్‌లేక్‌లోని సిజిఒ కాంప్లెక్స్‌లో ఉన్న సిబిఐ కార్యాలయం కాంప్లెక్స్‌లోనే శ్రీవాస్తవ నివాసం ఉంది. ఇపుడు ఎజెసిబోస్ రోడ్డులో ఉన్న నిజామ్‌పేలస్ ప్రవేశద్వారాన్ని మూసివేసారు. అయితే సిఆర్‌పిఎఫ్ సిబ్బంది మొత్తం ఈప్రాంతంలో రక్షణకు నియమితులయ్యారు. సెక్యూరిటీ కవర్ కింద పెద్దఎత్తున సిబ్బంది హోం మంత్రిత్వశాఖ ఆదేశాలతో ఈ కాంప్లెక్స్‌ను చుట్టుముట్టారు. సోమవారం మరికొన్ని సిఆర్‌పిఎఫ్ బృందాలు సిజిఒ కాంప్లెక్స్‌కు సెక్యూరిటీ నిమిత్తంచేరుకున్నాయి.

వైఎస్సార్సీ నేత షర్మిలపై అసభ్య పోస్టింగుల కేసులో నిందితులకు రెండు వారాల రిమాండు

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: వైకాపా నేత వై.ఎస్ షర్మిలపై వాట్సాప్, యూట్యూబ్‌లో అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెట్టిన ఇద్దరు నిందితులకు నాంపల్లి కోర్టు సోమవారం రెండు వారాల రిమాండు విధించింది. వీరిని అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. తనపై వాట్సాప్, యూట్యూబ్‌లలో వస్తున్న అసభ్యకరమైన పోస్టింగ్‌లపై షర్మిల నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్‌కు ఫిర్యాదు చేయడం తెలిసిందే. దీనిపై విచారించిన సిసిఎస్ పోలీసులు ఈ పోస్టింగులు చేసిన ఇద్దరిలో ఒకరిని ఎపిలోని ప్రకాశం జిల్లాకు చెందిన పెద్దిశెట్టి వెంకటేశ్వరరావుగానూ, మరో వ్యక్తిని మంచిర్యాల జిల్లా రాంనగర్‌కు చెందిన అద్దూరి నవీన్‌గా గుర్తించారు. ఇందులో వెంకటేశ్వరరావును శనివారం నాడు, నవీన్‌ను ఆదివారంనాడు అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులు వీరిని సోమవారం నాంపల్లి కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ఇద్దరికి రెండు వారాల రిమాండు విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇద్దరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి ఆధార్ తప్పనిసరి

మొదటి విడత రైతు ఖాతాల్లో నగదు జమకు మాత్రం ఆధార్‌కు మినహాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: చిన్న,సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం అందజేయడమే లక్ష్యం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ సమ్మాన్ నిధి పథకం లబ్ధిదారులకు ఆధార్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈపథకం కింద ఏడాదికి రూ.6వేలు అందజేస్తారు. మూడు విడతల్లో లబ్ధిదారలకు ఈ నగదు అందనుంది. ఈ లబ్ధి చేకూరాలంటే రైతులు ఆధార్‌ను తప్పనిసరిగా ఉండాలి. గుర్తింపు నిరూపించుకునేందుకు రైతులు ఆధార్ నంబర్ ఇవ్వాల్సి ఉంది. డిసెంబర్ 2018-మార్చి 2019వరకు తొలి విడత కింద రూ.2వేలను రైతుల ఖాతాల్లో జమచేసేందుకు ఆధార్ నెంబర్‌ను ఆప్షనల్‌గా ఇచ్చారు. కానీ రెండో విడత నగదును బ్యాంకు ఖాతాల్లో వేయాలంటే అందుకు ఆధార్ నెంబర్ తప్పనిసరని కేంద్ర వ్యవసాయశాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొదట విడత నగదు పొందేందుకు ఆధార్‌కు బదులుగా డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డు, ఎన్‌ఆర్‌ఈజీఏ జాబ్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డులు ఏమైనా ఉన్న సరిపోతుంది. రెండో విడత నగదు పొందాలంటే మాత్రం తప్పనిసరిగా ఆధార్ నంబర్‌ను అధికారులు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది. అర్హులైన రైతులకు నేరుగా లబ్ధి చేకూరేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అర్హులైనన రైతుల జాబితాను వీలైనంత త్వరగా రూపొందించిన కేంద్రానికి పంపించాల్సిందిగా సూచించారు. రైతు పేరు, లింగం, ఎస్‌సి/ఎస్‌టి కిందకు వస్తారా లేదా..? వారి బ్యాంకు ఖాతా నెంబర్, మొబైల్ నంబర్ వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సూచించారు. ఈ పథకం కింద 2హెక్టార్ల దాకా సాగుభూమి ఉండే రైతులకు ఏడాదికి రూ.6వేలు అందజేస్తారు. ఈమొత్తాన్ని నేరుగా లబ్ధిదారులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకే బదిలీ చేస్తారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికశాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

మహిళల అభ్యున్నతికి సిఎం నిరంతర కృషి: ఎమ్మెల్యే పీతల సుజాత

జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త: మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, చింతలపూడి శాసనసభ్యురాలు పీతల సుజాత అన్నారు. సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుండి శ్రీనివాసపురం రోడ్‌లోని రాజాన రాములమ్మ స్థలం వద్దకు 5 వేల మందికి పైగా డ్వాక్రా మహిళలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే సుజాత పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసపురం రోడ్ డ్వాక్రా మహిళలతో నిండి పోయింది. మహిళలపై ముఖ్యమంత్రికి ఉన్న అభిమానం వెల కట్టలేని దని, అందుకు కృతజ్ఞతతో, ఉత్సాహంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మహిళలు తెలియజేశారు. ఈ ర్యాలీలో భాగంగా లక్ష్మీనారాయణ థియేటర్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే సుజాత పాలాభిషేకం చేశారు.

వార్త

మోసం చేయడం కంటే ఓటమిని పొందడమే గౌరవమైన విషయం.

-అబ్రహాం లింకన్

మసకబారుతున్న దర్యాప్తుసంస్థల ప్రతిష్ట!

రాజకీయంగా, పార్టీలపరంగా ఏర్పడే అభిప్రాయబేధాలు రాజకీయంగానే పరిష్కరించుకోవాలి. అసలు రాజకీయ పార్టీల వివాదాలు, ఎన్నికల సందర్భంలో జరిగే పోరాటాలు, వాదులాటలు అన్నీ ఎన్నికల వరకే పరిమితం కావాలి. ఎన్నికల తర్వాత అన్ని పార్టీలు కలిసికట్టుగా ప్రజాసంక్షేమం, అభివృద్ధివైపు నడవాలి. ప్రజలను నడిపించాలి. అదే నిజమైన ప్రజాస్వామ్యం. కానీ దురదృష్టవశాత్తు అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో అందుకు విరుద్ధంగా రాజకీయనేతలు వ్యవహరిస్తున్నారు. ఇది రానురాను పెరిగిపోతుండటంతో అసలు ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థకంగా మారుతున్నదని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తమ కక్ష్యలు తీర్చుకునేందుకు ప్రత్యర్థిపార్టీల నేతలను ఇబ్బందులకు గురి చేసేందుకు కొందరునేతలు తమ పరిధులు దాటి వ్యవహరిస్తుండటంతో పరిస్థితి చేయిదాటిపోతున్నది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మధ్య పార్టీపరంగా ఏర్పడిన వివాదాలు చిలికిచిలికి గాలివానగా మారాయి. ఇప్పుడది కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐకి రాష్ట్ర పోలీసుల మధ్య వివాదంగా రూపాంతరం చెందింది. మరోమాటలో చెప్పాలంటే కేంద్రం, రాష్ట్రాల మధ్య దూరాన్ని పెంచు తున్నది. గత రెండు రోజులుగా కోల్‌కతాలో జరుగు తున్న సంఘటనలు ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి. ఒకనాడు దేశంలో అత్యున్నత దర్యాప్తు సంస్థగా ప్రజాభిమానాన్ని చూరగొన్న (కేంద్ర దర్యాప్తు సంస్థ) సిబిఐ నేడు అనేక వివాదాల సుడిగుండంలో కొట్టుకుమిట్లాడుతున్నది. గతంలో సిబిఐకి ఎంతో గౌరవప్రతిష్టలు ఉండేవి. ప్రజలకు కూడా అపార విశ్వాసం ఉండేది. స్థానిక పోలీసులపై నమ్మకాలు సన్నగిల్లినప్పుడు ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. అందరూ సిబిఐ దర్యాప్తు కావాలని డిమాండ్ చేసేవారు. ఇప్పుడు రానురాను పరిస్థితి మారిపోయింది. అన్నింటికంటే ఇటీవల సిబిఐలోని ఇద్దరు ఉన్నతాధికా రుల మధ్య ఏర్పడిన వివాదాలు న్యాయస్థానాలకెక్కి సిబిఐ ప్రతిష్టను దారుణంగా దెబ్బతిన్నది. తాజాగా శారదా కుంభకోణం దర్యాప్తు చేస్తున్న సిబిఐ అధికారులు ఆదివారం కోల్‌కతాలోని పోలీసు కమిషనర్ రాజీవ్‌కుమార్‌ను ప్రశ్నించేందుకు నేరుగా ఆయన ఇంటికి వెళ్లే ప్రయత్నం చేశారు. తక్షణం అప్రమత్తమైన స్థానిక పోలీసులు సిబిఐ అధికారులను ఆయన నివాసం వెలుపలనే అడ్డుకున్నారు. పోలీసు కమిషనర్ పరారీలో ఉన్నందున తాము ఈ చర్యలకు దిగాల్సి వచ్చిందని సిబిఐ అధికారులు స్థానిక పోలీసులతో వాదనకు దిగారు. దీంతో స్థానిక పోలీసులను వారిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి కొందరిని అరెస్టు చేసి ఆ తర్వాత వదిలిపెట్టారు.

అక్కడికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆ రాత్రికి చేరుకున్నారు. పోలీసు శాఖతో పాటు అన్ని వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని కేంద్రం ప్రయత్నిస్తుందని, తమ పాలనాయంత్రాంగంపై కేంద్ర బలగాలను పంపిస్తున్నారని తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించారు. రాత్రికి రాత్రే ఆమె సత్యాగ్రహం చేపట్టారు. వాస్తవంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ శారదా కుంభకోణానికి సంబంధించి కేసును సిబిఐ దర్యాప్తు చేస్తున్నది. పశ్చిమ బెంగాల్‌లో దాదాపు రెండువందల మందికిపైగా ప్రైవేట్ వ్యక్తులు శారదా గ్రూప్ పేరిట కంపెనీని స్థాపించి గొలుసుకట్టు ఆర్థిక పథకాల పేరుతో దాదాపు పదిలక్షలమందికిపైగా ప్రజల కష్టార్జితాన్ని దోచుకున్నారు. పదివేల కోట్ల రూపాయలకుపైగా ప్రజా ధనాన్ని కొల్లగొట్టినట్లు 2013 ఏప్రిల్‌లో వెలుగు చూసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు ఆరంభించి ఐదువందల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసికశ్మీర్‌లో తలదాచుకున్న కంపెనీ ఛైర్మన్ సుదీప్‌సేన్‌తోపాటుకంపెనీ ప్రముఖులను 2013 ఏప్రిల్ 23న అరెస్టు చేశారు. దీంట్లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలకు సంబంధం ఉందని, పశ్చిమబెంగాల్ మాజీ డిజిపికి ముడుపులు అందాయని ఆరోపణలు వినిపించాయి. కుంభకోణంలో పెద్దల హస్తం ఉందని ఆరోపణల దృష్ట్యా సెబి, ఆర్‌బిఐ, ఆదాయపు పన్నుశాఖ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తోపాటు సిబిఐ కూడా రంగం లోకి దిగింది. ఈ కేసుకు సంబంధించి ప్రస్తుత కోల్‌కతా పోలీసు కమిషనర్‌రాజీవ్ కుమార్‌ను ప్రశ్నించేందుకు సిబిఐ అధికారులు నాలుగు పదుల సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో వివాదం రేగింది. రాష్ట్ర పోలీసుల మధ్య, సిబిఐ అధికారుల మధ్య తోపులాటలవరకు వెళ్లింది. సోమవారం సిబిఐ ఈ విషయంలో సర్వోన్నతన్యాయ స్థానం తలుపుతట్టింది. ఇటు స్థానిక పోలీసు వ్యవస్థ కానీ, అటు కేంద్ర దర్యాప్తు సంస్థ కానీ రెండూ రాజ్యాంగ పరంగా ఏర్పడిన సంస్థలే. ఎవరి పరిధులు వారికి ఉన్నాయి. తాము ఇచ్చిన నోటీసులకు స్పందించకుండా విచారణకు రాకపోవడం వల్లనే తాము ఇలాంటి చర్యలకు ఒడిగట్టాల్సి వచ్చిందని సిబిఐ వాదిస్తున్నది. అయితే పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ గతనెల 31వతేదీ తప్పమిగిలిన అన్ని రోజులు డ్యూటీలో ఉన్న వ్యక్తినిపరారీలో ఉన్నాడని సిబిఐ ఎలా నమోదు చేసుకుంటుందనే ప్రశ్నకు జవాబు దొరకడం లేదు. ఇరువైపులా రాజకీయ ఒత్తిడిలకు అనుగుణంగానే ప్రభుత్వయంత్రాంగాలు తలవొగ్గి పనిచేస్తున్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి. ఏదిఏమైనా ఇప్పటికే మసకబారిన సిబిఐ గౌరవ ప్రతిష్టలు ఇలాంటి చర్యలతో మరింత దిగజారుతాయి. రాజకీయ నాయకుల పనిముట్లుగా ఈ యంత్రాంగాలు వ్యవహరిస్తున్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి.

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌ల్లో ఉన్న భరతమాత బిడ్డల కోసమే పౌరసత్వ బిల్లు తీసుకొచ్చాం.



నరేంద్రమోడీ

ప్రధానమంత్రి


రాహుల్ గాంధీ ఇంకా ఎదగాల్సి ఉంది. ఆయన పోటీ చేయబోయేది జాతీయ ఎన్నికల్లో తప్ప కళాశాల ఎన్నికల్లో కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.



అరుణ్‌జైట్లీ

కేంద్ర మంత్రి

ప్రజావాక్కు



ఇవిఎంల పనితీరుపై అనుమానాలు

ఇటీవలి తెలంగాణా శాసనసభ ఎన్నికలఫలితాల తర్వాత ఈవిఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓడిపోయిన రాజకీయ పార్టీల నాయకులు భవిష్యత్ ఎన్నికల్లో ఈవిఎంలస్థానంలో బ్యాలెట్ పేపర్ ఉపయోగించాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ఎన్నికల సంఘం అధికారులు మాత్రం బ్యాలెట్ పేపర్ ఉపయోగించేది లేదని తేల్చి చెప్తున్నారు. ఈ వివాదంఇప్పుడే మొదలైంది కాదు. గతంలో ఎన్నికల్లో ఓడిపోయిన చంద్రబాబునాయుడు, చిరంజీవి, గులాంనబి ఆజాద్ తదితరులు ఓటింగ్ యంత్రాల్లో మోసం జరుగుతోందని ఆరోపించారు. ఈ ఆరోపణల ఫలితంగానే ఈవిఎంల మీటనొక్కగానే ఓటు ఎవరికిపడుతుందో ఓటరు తెలుసుకోవడానికి వివిప్యాట్ యంత్రాన్ని అదనంగా ప్రవేశపెట్టారు. ఇటీవలి తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో వివిప్యాట్ ద్వారా ఓట్లు తప్పుడు మార్గంలో పడ్డట్లు ఓటర్ల ద్వారా ఎక్కడా ఫిర్యాదు రాలేదు.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

లింగనిర్ధారణ పరీక్షలను నిషేధించాలి

బేటి బచావో బేటి పడావో అనే కేంద్ర ప్రభుత్వం నినాదానికి తూట్లు పొడుస్తున్నారు. అమ్మాయిలే ఇంటికి దైవాలని ఆడపిల్లలనుకడుపులో ఉండగానే హత్యచేయరాదని ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేసినా రాష్ట్రంలో యధేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. మగ, ఆడ, సమాన నిష్పత్తిలో ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు పొడుస్తున్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడానికి వైద్యులు చేస్తున్న స్కానింగ్ పరీక్షలు తప్పటడుగుకు నాంది వేస్తున్నాయి. ఏయే రోజు ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏయే ప్రభుత్వఆస్పత్రుల్లో ఎందరికి స్కానింగ్ టెస్టులు నిర్వహించారు అనే వివరాలను రోజువారీగా నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

-రావుల రాజేశం, హైదరాబాద్

పౌరసత్వ బిల్లుతో సమస్యలు

పౌరసత్వ సవరణ బిల్లు కారణంగా ఈశాన్య భారత వాసుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగదని కేంద్ర ప్రభుత్వం హామీఇస్తున్నా ఈశాన్య రాష్ట్రాలలో నిరసనోద్యమ ఉధృతి తగ్గడం లేదు. భారీ ఎత్తున వలసదారులకు అధికారికంగా భారత పౌరసత్వం దాఖలుపడితే స్థానిక భాషలు, సంస్కృతి, ఆర్థిక సామాజిక రంగాలు ఛిద్రమైపోతాయని లక్షలాది ఈశాన్య వాసులు ఉధృంగా నిరసనలు చేపడుతూ శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారు..

-ఎన్.రాకేశ్, విజయవాడ

వ్యవసాయ రుణమాఫీ

వ్యవసాయ రుణమాఫీ ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపైపలు భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. రుణమాఫీపై వివిధ రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వడం, కొన్ని రాష్ట్రాలలో అధికారంలోనికి వచ్చాక యధతథంగా అమలు చేస్తే తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు గత నాలుగేళ్లలో చేతులెత్తాశాయి. ప్రజల పన్నుల సొమ్ము వివిధ సంక్షేమ, అభివృద్ధిపథకాలకు వెచ్చించకుండా రైతులకు ధారపోయడమేమిటన్న విమర్శలు కూడా ఊపందుకుంటున్నాయి. ఇందువలన చిన్న రైతులు, కౌలుదారులు కాకుండా పెద్దరైతులు మాత్రమే లాభపడుతున్నారు. ఈ పరిస్థితులలో రైతులను ఎలా ఆదుకోవాలి అనే అంశంపై దేశవ్యాప్తంగా మేధావులతో చర్చలు జరిపి పరిష్కార మార్గాలను అన్వేషించాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

సిబిఐలో గందరగోళం

గత కొంత కాలంగా కేంద్ర దర్యాప్తు సంస్థలో చోటు చేసుకుంటున్న నాటకీయ పరిణామాలు ఆ సంస్థ విశ్వసనీయత, నిబద్ధత, సమర్థత, అవినీతి అక్రమాలకు అతీతంగా పనిచేసే విధానంపై పలుఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనుచిత విధానాల వలన ఆ సంస్థకు చాలా చెడ్డపేరు వచ్చిందని, దేశంలో అక్రమార్కులకు ఊతం ఇచ్చే విధంగా ఉందని సామాజిక మాధ్యమాలలో అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. సంస్థ అధిపతి, సీనియర్ అధికారులపై ఆరోపణలు, వారిమధ్య విబేధాలు సంస్థ ప్రతిష్టను దిగజార్చే స్తున్నాయి. కొత్త డైరెక్టర్‌ను తమకు అనుకూలంగా వ్యవహరించే వారినే నియమించారని, సిబిఐను అడ్డంపెట్టుకొని రాజకీయ సాధింపులకు కేంద్రం పాల్పడిందన్న విమర్శలు హోరెత్తుతున్నాయి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

నిధులు లేక నీరసిస్తున్న పథకాలు

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ పథకంలో చేరిన ఆడబిడ్డకు పుట్టినప్పటి నుండి గ్రాడ్యుయేట్ పూర్తి చేసి పెళ్లి చేసేవరకు ప్రభుత్వం ఆర్థిక చేయూత నిచ్చేవిధంగా చట్టం చేసింది. కానీ ప్రభుత ్వం కొత్త పథకాలు సృష్టిస్తూ మహిళా సాధికారతకు పాటుపడుతున్నాం అని చెపుతున్నారని లబ్ధిదారులు పెదవి విరుస్తున్నారు. ఉన్న పథకాలకే నిధులు లేకుంటే ప్రభుత్వం కొత్త కొత్త పథకాలను పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నది.

-ఎస్. శంకరాంజినేయులు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వలసపోతున్న నిరుద్యోగులు.. పట్టించుకోని ప్రభుత్వాలు

భారతదేశ విదేశీ నిధుల రాబడిలో గల్ఫ్ దేశాలలో ఏమాత్రం నైపుణ్యం, శిక్షణ లేని నిరుపేద యువత సంపాదనే 53 శాతానికన్నా ఎక్కువగా ఉందంటే ఆశ్చర్య కలగకమానదు. అయినా ఈ అరబ్ దేశాల నుండి ఎన్నో కష్టాలను అనుభవించి పంపే డబ్బుతో మన విదేశీ చెల్లింపులు చేసుకొంటున్న ప్రభు త్వాలు ఏమాత్రం వీరి గురించి పట్టించుకోలేకపోవడం విచారకరం. బిజెపి ప్రభుత్వం తన ఐదేళ్ల పాలన కాలంలో చివరిదైన బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెడుతున్నప్పుడు ఈ వలస కార్మికులు ఎన్నో ఆశలతో తమ గురించి ఒక మంచి మాటైనా చెపుతారేమో అని ఎదురుచూశారు.



సి.హెచ్.వి ప్రభాకర్‌రావు

సీనియర్ జర్నలిస్టు

దేశంలో నెలకొన్న ప్రచ్ఛన్న నిరుద్యోగులు ఎంతో మంది నైపుణ్యం, శిక్షణలేని యువత ఉద్యోగాల వేటలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లుతూ, ఎన్నో కష్టాలను అనుభవిస్తున్నా, దేశ ఆర్థిక ప్రగతికి ఎంతో కృషి చేస్తున్నారు. దేశం తమకేమి చేసిందనే కాకుండా వారే దేశానికి విదేశీ నిధులను ఆర్జించి పెడుతున్నారు. అయినా ప్రభుత్వాలు వీరి గురించి అంతగా పట్టించుకొంటున్న దాఖలాలు లేవు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారు కావడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. భారతదేశ విదేశీ నిధుల రాబడిలో గల్ఫ్ దేశాలలో ఏమాత్రం నైపుణ్యం, శిక్షణ లేని నిరుపేద యువత సంపాదనే 53 శాతానికన్నా ఎక్కువగా ఉందంటే ఆశ్చర్య కలగకమానదు. అయినా ఈ అరబ్ దేశాల నుండి ఎన్నో కష్టాలను అనుభవించి పంపే డబ్బుతో మన విదేశీ చెల్లింపులు చేసుకొంటున్న ప్రభు త్వాలు ఏమాత్రం వీరి గురించి పట్టించుకోలేకపోవడం విచారకరం. బిజెపి ప్రభుత్వం తన ఐదేళ్ల పాలన కాలంలో చివరిదైన బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెడుతున్నప్పుడు ఈ వలస కార్మికులు ఎన్నో ఆశలతో తమ గురించి ఒక మంచి మాటైనా చెపుతారేమో అని ఎదురుచూశారు. కానీ గల్ఫ్ దేశాలలో కనీస హక్కులు, వసతులు లేకుండానే బిలియన్ల కొద్ది విదేశీ మారక ద్రవ్యాన్ని భారతదేశానికి పంపుతున్న కార్మికుల ఆశాలన్నీ ఆడియాశలే అయ్యాయి. వివిధ దశలలో ప్రభుత్వాలు చేయాలను కొన్న మంచి కూడా ఆయా గల్ఫ్ దేశాలలో అష్టకష్టాలు అనుభవి స్తున్న, జైళ్లలో మగ్గుతున్న వారికి ఏ మాత్రం ఉపశమనం కలిగించ లేకపోతున్నాయి. భారతదేశ ఆర్థిక, ఉపాధి కల్పనలో వ్యవస్థలో వ్యవసాయానిదే నేటికి ప్రధాన పాత్ర. వ్యవసాయంలో నెలకొన్న ప్రచ్ఛన్న నిరుద్యోగిత, గ్రామీణప్రజలలో నెలకొన్న నిరాశలు, వారిని ఉద్యోగాల వేటలో పట్టణాలకు అక్కడి నుండి విదేశాలకు తరమివేస్తున్నాయి. విదేశాలలో ముఖ్యంగా నైపుణ్యం లేని, నిరక్ష రాస్యులైన గ్రామీణ యువతకు గల్ఫ్ దేశాలలో లభించే ఉద్యోగాలే దిక్కవుతున్నాయి. గల్ఫ్‌దేశాలలో పెట్రోల్ ధరలు పెరుగుదల వల్ల వచ్చిన నిధులను ఉపయోగించి అక్కడి ప్రభుత్వాలు పెద్దఎత్తున అభివృద్ధి పనులను, మరీ ముఖ్యంగా నిర్మాణరంగంలో ఎక్కువ పెట్టుబడులు పెట్టడం వల్ల అక్కడ కూలీల అవసరం పెరిగిపో వడం, మనలాంటి అభివృద్ధిచెందుతున్న దేశాలకు వరంలా మారింది. 1970 దశకం నుండి మనదేశం నుండి లక్షల మంది నిరక్షరాస్యులు, నిరుపేద కుటుంబాలకు చెందిన నైపుణ్యం లేని విద్యావంతులు కూలీలుగా పనిచేయడానికి గల్ఫ్‌దేశాలకు వెళ్లడం ప్రారంభమైంది. భారతదేశం నుండి గల్ఫ్ దేశాలలో, ప్రధానంగా గల్ఫ్ సహకార దేశాలైన బెహ్రైన్, ఖతార్, కువైట్, ఒమన్, సౌదీ అరేబియా, అరబ్ యునైటెడ్ ఏమిరేట్స్‌లలో దాదాపు ఎనభై లక్షల మంది భారతీయ కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 90 శాతం మంది కార్మికులు నైపుణ్యం లేని కూలీలే. గతంలో కన్నా ఈ రెండుమూడు సంవత్సరాలలో అక్కడి ఆర్థికరంగంలో వచ్చిన మార్పుల కారణంగా కార్మికుల జీవితాలు అల్లకల్లోలం అవుతున్నాయి. గల్ఫ్‌మోసాలు, చావులకు సంబంధించిన వార్తలు ప్రతిరోజు వింటూనే ఉన్నాం. గల్ఫ్ ఏడారులకు వలస వెళ్లుతున్న ప్రజలలో 95 శాతం కార్మికులు బడుగు, బలహీన, మైనారిటీలకు చెందినవారే. వారి మాటకు ఇక్కడ దేశంలో కానీ, అక్కడ పనిచేసే ప్రదేశంలో కానీ సరైన గుర్తింపు లేదు. వలస కార్మికుల వల్ల భారతదేశానికి వస్తున్న విదేశీ నిధుల గురించి ఎవరు పట్టించుకోవడంలేదు. ఆయా దేశాలలో వీరు పడే కష్టాల గురించి ఏదో మాటవరుసగా స్పందించే ప్రభుత్వాలు మాత్రంవారు పంపే నిధులను ఎంతో గర్వంగా వాడుకొంటారు. భారతదేశానికి 2017 సంవత్సరంలో వచ్చిన విదేశీ మారకం 69 బిలియన్ల డాలర్లు. అందులో దాదాపు 37 బిలియన్ డాలర్లు ఈ గల్ఫ్ దేశాల నుండి వలస కార్మికులు పంపిన డబ్బే. నిజంగా ఇక్కడి కార్మికులు తమ చెమటోడ్చిన డబ్బునే పంపకుంటే లేదా అక్కడి పరిస్థితులు తారుమారై, గల్ఫ్ దేశాల నుండి డబ్బులు మనదేశానికి రాకుంటే మన బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ పరిస్థితి గందరగోళంలో పడేదనే విషయాన్ని అందరూ ఆర్థికవేత్తలు అంగీకరిస్తున్నారు. ఈ నిధులు గత ఆర్థిక సంవత్సరం అంటే 2016లో కంటే 9 శాతం పెరిగాయి. ప్రతి సంవత్సరం గల్ఫ్ కార్మికులు పంపే డబ్బులు మన ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయి. ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడిన రోజుల్లో పెట్రో ధరలు తగ్గిన 2014-15 సంవత్సరాలలో తప్ప మిగతా అన్నీ సంవత్సరాలలో నిధుల రాబడి పెరుగుతూనే ఉంది. ప్రపంచంలోనే అత్యధికంగా విదేశీ నిధులు పొందుతున్న దేశాలలో భారత దేశం ప్రథమ స్థానంలో ఉంటుంది. 2013లో ఈ దేశాల నుండి వచ్చిన మొత్తం మన దేశానికి విదేశాల నుండి వచ్చిన నిధులలో 50 శాతం ఉండగా అది 2017లో 53 శాతానికి పెరగడం విశేషం. ప్రపంచ దేశాలలో ఒక దేశానికి తమ ప్రవాస ప్రజల నుండి వచ్చే నిధులలో దాదాపు 12 శాతం నిధులు ఒక్క భారత దేశానికే వస్తున్నాయంటే భారత వలస కార్మికుల శ్రమ ఎంతో అర్థం చేసుకోవచ్చు. ఎంతో గొప్పగా చెప్పుకొనే అమెరికా, ఇంగ్లాండ్ దేశాల నుండి అక్కడి ప్రవాస భారతీయులు భారత దేశానికి పంపే డబ్బు, ప్రతి సంవత్సరం విదేశాలలో ఉన్న భారతీయులు పంపే డబ్బులో 10-15 శాతానికి మించడం లేదు. కానీఅమెరికా, ఇంగ్లాండ్ దేశాలలో చీమ చిటుక్కుమన్నా, అక్కడి విద్యావంతులైన, ఉన్నత మధ్యతరగతి ప్రవాసులకు చిన్న కష్టం వచ్చినా, అదే భారత దేశ ప్రధాన సమస్యగా ఇక్కడి మీడియా నెత్తిన పెట్టుకొని మరీ ఊదరగొడతారు. ఆర్థికంగా భారతదేశాన్ని ఆదుకొంటున్న ఈ పేద వలస కార్మికుల పట్ల భారత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి కారణం ఈ కార్మిక కుటుంబాల ప్రజలు ప్రభుత్వాలపై తమ ఒత్తిడి తెగల మధ్యతరగతివారో, లేక అంతకు మించిన స్థాయి వారో కాకపోవడమే. భారతదేశ ప్రభుత్వాలకు అక్కడి కార్మికులు పంపే డబ్బుపై ఉన్న ప్రేమ వారి స్థితిగతులు బాగు చేయడానికి అక్కడి ప్రభుత్వాలతోసంప్రదింపులు చేయాలనిమాత్రం ఉన్నట్లు లేదు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం విదేశీ మంత్రిత్వ శాఖలో ప్రవాస భారతీయుల వ్యవహారాల మంత్రిత్వశాఖను ప్రారంభించారు. అది కూడా ఏమంత ఉపయోగకరంగా లేదని, దీనివల్ల ఒరిగేదేమీలేదని, బిజెపి ప్రభుత్వం దీన్ని సాధారణ విదేశీ మంత్రిత్వశాఖలో విలీనం చేసింది. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో కూడా ప్రత్యేక విభాగం అంటూ ఆర్భాటంగా సచివాలయంలో ఒక కార్యాలయాన్ని ప్రారంభించారు. అక్కడ కేంద్రంలో కానీ రాష్ట్రంలో కానీ తగిన సిబ్బందిని కేటాయించకపోవడం వల్ల ఈ కార్యాలయాలు అక్కడి నుండి అప్పుడో ఇప్పుడో చనిపోయిన కార్మికుల శవాలను తేవడానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి. ప్రపంచదేశాల, మానవ హక్కుల సంఘాల ఒత్తిడి వల్ల 2015లో సౌదీలో 36 కార్మికచట్టాలను అమలులోకి తెచ్చారు. దీనివల్ల కార్మికుల పాస్‌పోర్టులను యాజమాన్యాలు స్వాధీనపర్చుకోవడం తగ్గినా, పూర్తి స్వేచ్ఛ, కార్మిక సంఘాలను ఏర్పరుచుకొనే హక్కులు మాత్రం కార్మికులకు దొరకలేదు. భారతప్రభుత్వ విదేశీ విధానంలో పేద గల్ఫ్‌కార్మికుల జీవన పరిస్థితులను మార్చగల నూతన విధానాలు రావాల్సిన అవసరం ఉంది. అక్కడి అభివృద్ధికి ఇక్కడి కార్మికుల అవసరం ఎంతైనా ఉంది. కానీ దాన్నిఆసరాగా చేసుకొని, ఆదేశాలపై ఒత్తిడి తెస్తే, మనకన్నా చౌకగా దొరికే చైనా, బంగ్లాదేశ్, శ్రీలంక, వెనుకబడిన ఆఫ్రికా లాంటి ఇతర దేశాల కార్మికులవైపు ఆ దేశాలు మొగ్గుతాయనే భయాన్ని కూడా కొంత మంది వ్యక్తపరుస్తున్నారు. కానీ అక్కడి వాతావరణానికి అలవాటైన మన కార్మికుల పనివారల లాగా ఇతర దేశాల కార్మికులు పనిచేయలేరనే భావన అక్కడి యాజమాన్యాలలో ఉందనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వాలు అక్కడి ప్రభుత్వాలతో చర్చలు కొనసాగించాలని వలస జీవుల కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ●

ప్రపంచ మేధావి డాక్టర్. బిఆర్ అంబేద్కర్



కాళంరాజువేణుగోపాల్

సాంప్రదాయవాదులు, అగ్రకులస్తులు, ధనవంతులకే సాధ్యంకాని చదువులను నిమ్నకులంలో, అతి పేదిరకంలో 14వవాడుగా జన్మించి కులం, మతం, ఆర్థికసంపద, పలుకుబడులు ఏమీలేకున్నా, స్వతంత్రంగా ఆత్మగౌరవంతో, నిజాయితీతో నిజమైన నాయకుడిగా ఎదిగి, చనిపోయిన 60 సంవత్సరాల తర్వాత అగ్రదేశం అమెరికా అధ్యక్షుడితో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది, పేరెన్నికగన్నఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, కొలంబియా విశ్వవిద్యాలయాల్లో పరిశోధన విద్యార్థులకే కొలమానంగా మారి, ఆయన జన్మదినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితిలో జరుపుకునే విధంగా అభివృద్ధి చెందిన ఘనత కేవలం అంబేద్కర్‌కు చెందుతుంది. లండన్‌లోని ఇండియన్ హౌస్‌లో ఆయన విగ్రహం ప్రతిష్టించారు. చైనా, టిబెట్, థాయ్‌లాండ్ దేశాల్లో ఆయన బౌద్ధసూత్రాలు ప్రచారంలో ఉన్నాయి. భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలు తమతమ అవసరాల మేరకు అంబేద్కర్‌ను కొనియాడుతున్నారు. ఐక్యరాజ్యసమితికూడా అంబేద్కర్ గొప్పతనాన్ని ఆమోదించి ఆయన జయంతిని ఘనంగా జరుపతలపెట్టింది. అంటే ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు అంబేద్కర్ మార్గమే పరిష్కారమని తేటతెల్లమైంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891లో మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబవాడలో పుట్టారు. ఆయన వారి తల్లిదండ్రులకు 14వ సంతానంగా జన్మించాడు. అంబేద్కర్ తండ్రి మిలట్రి రెజిమెంట్‌లో పనిచేశాడు. అంబేద్కర్ తల్లి రమాబాయి చిన్ననాడే మరణించింది. బరోడా మహారాజు ఆర్థిక సహకారంతో 1913లో అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్‌కి వెళ్లాడు. న్యూయార్క్‌లో ఉన్న కొలంబియా యూనివర్శిటీలో ఆయన చేరాడు. అమెరికా విశ్వవిద్యాలయంలో ఉన్న స్వేచ్ఛా సౌభ్రాత ృతకు ఆయన ఉత్తేజితుడయ్యాడు. కులం పునాదుల మీద అప్పుడే ఆయన పరిశోధన ప్రారంభించాడు. చిన్నతనంలోనే అసమాన కుల వ్యవస్థ వికృతరూపం ఫలితాలనుచవిచూశాడు. బ్యాలంలో అస్పృశ్యత, అంటరానితనం, వివక్షల మూలంగా జరిగిన అనుమానాలు అంబేద్కర్‌ను అధైర్యపరచలేదు. మనిషిని మనిషిగా చూడ నిరాకరిస్తూ, వివక్షకు, అణిచివేతకు గురి చేస్తున్న కులవ్యవస్థను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాడు. చిన్నతనంలోనే ప్రశ్నించడం అలవర్చుకున్నాడు. 21 సంవత్సరాల వయస్సులోనే దేశంలోని కుల సమస్యను సమగ్రంగా అధ్యయనం చేశాడు. ప్రపంచంలోని అతిపెద్దదైన లండన్ మ్యూజియం లైబ్రరీని అపోసన పట్టిన మేధవి అంబేద్కర్. అంటరానితనానికి వ్యతిరేకంగా ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహించిన విప్లవకారుడు ఆయన. మేధో సంపత్తికి, కృషికి, పట్టుదలకు, దేశభక్తికి, బాధ్యతకు నిదర్శనం ఆయన నేతృత్వంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం. చరిత్ర, ఆర్థికశాస్త్రం, రాజనీతిశాస్త్రం, తత్వశాస్త్రం, హిందూ తాత్వికతకు మూలమైన వేదాలు, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, ఖురాన్, బైబిల్, ఇతర సామాజికక గ్రంథాలు క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. వాటిలోని మంచి చెడులను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి లక్షల పేజీల పుస్తకాలు రాశారు. జ్ఞానవంతుడు తాను తెలుసుకున్న విషయాలను ఇతరులకు చెప్పకపోతే మూర్ఖుడవుతాడు అంటారు సోక్రటీస్. ఈ వెలుగులో సత్యాన్ని సత్యంగాను, అసత్యంగాను, అసత్యాన్ని అసత్యంగా ప్రకటించిన మేధో ధీశాలి అంబేద్కర్. చిన్న రాష్ట్రాల ఏర్పాటు అవశ్యకతను, అనివార్యతను ప్రకటించిన జ్ఞాని అంబేద్కర్. ఎక్కడ ఆయనకు ఆటంకాలు వస్తున్నాయో అక్కడ ఆయన ఎదురుతిరిగి పోరాడి విజయాన్ని సాధించాడు. కృంగిపోవడం, నిద్రాణమైయిపోవడం, అశక్తులమే అని ఆలోచించడం ఆయనకు లేదు. నేటి విద్యార్థిలోకం ఆయన నుంచి నేర్చుకోవలసింది ఈ సంకల్ప బలమే. అంబేద్కర్ లండన్‌లో చేసిన పరిశోధనా పత్రం పేరు ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపీ. ఇది 1923కి పూర్తి అయింది. దీని ద్వారా ప్రపంచంలో ప్రమాణబద్ధమైన ఆర్థికవేత్తగా మారాడు. ఐక్యరాజ్యసమితి బాబాసాహేబ్ జన్మదినం అయిన ఏప్రిల్ 14ను విశ్వవిజ్ఞాన దివస్‌గా జరుపుకోవాలని ప్రకటించింది. ఇది భారతీయులందరికి గౌరవప్రదమైన విషయం. ప్రపంచంలో అందరికంటే ఎక్కువ విద్యను ఆర్జించిన అంబేద్కర్‌ను ప్రపంచంలోనే అత్యధిక విద్యాసంపన్నునిగా ప్రకటించారు. బాబాసాహేబ్ వద్ద 16 డిగ్రీలు అవికూడా మామూలు అల్లాటప్పావికాదు. వివిధ దేశాలు, ప్రపంచ ప్రసిద్ధ యూనివర్శిటీలు. అలాంటి డిగ్రీలు ఇప్పటికీ ఎవరి వద్ద లేవు. సమీప భవిష్యత్తులో వచ్చే అవకాశం లేదు. ఆయన వద్ద సమాచారం లేని రంగమంటూ ఏదీ లేదు అంటే అతిశయోక్తి కాదు. ఆయన న్యూయార్క్‌లో 2000వేల ప్రాచీన గ్రంథాలను కొన్నారు. ఆయన జీవిత కాలంలో మూడు లక్షలకుపైగా పేజీలను రచించాడు. లండన్‌లో రెండవ రౌండ్ టేబుల్ సమావేశాల సందర్భంగా ఆయన కొన్ని పుస్తకాలు 32పెట్టెలలో అమర్చి తీసుకొచ్చారు. అంతేకాదు లండన్ గ్రంథాలయంలో 1000 రోజులలో 16వేల పుస్తకాలు చదివిన రికార్డు ఆయన పేరు మీదనే ఉన్నది. రాజ్యాంగ రచన కోసం అనేక దేశాలు పర్యటించి వాటి రాజ్యాంగాలను, అనేక పుస్తకాలను చదివిన తెలివి ఆయన సొంతం.

ప్రభుత్వంపై పెరుగుతున్న నమ్మకం



సురేష్‌కాలేరు

రాష్ట్ర సహాధ్యక్షులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల నమ్మకం విశ్వాసం రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దానికి నిదర్శనమే మొన్నటి అసెంబ్లీ నేటి గ్రామ పంచాయతీ ఫలితాలు. గ్రామాల్లో టిఆర్ఎస్‌కు పట్టులేదన్న విమర్శలు గ్రామపంచాయతీ ఫలి తాలతో పంటాపంచలైపోయాయి. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాదరణతో మళ్లీ టిఆర్ఎస్ రెండో ప్రభుత్వం ఏర్పడింది. మరోవైపు పార్లమెంటు ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఒనగూరే ప్రయోజనాలు ఏమిటో మొదటి దఫా ప్రభుత్వం నిరూపించింది. ప్రతి ఎన్నికల్లో ప్రజల ఆదరణతో అఖండ మెజారిటీతో గెలుస్తున్న టిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ ప్రభుత్వంపై ప్రజల ఆకాంక్షలు, ఆశలు రెట్టింపు అవుతు న్నాయి. ఈ సందర్భంలో గత అయిదేళ్లలో పరిష్కారం కాని సమస్యలు ఇంకా నెరవేరని ఉద్యమ ఆకాంక్షల పట్ల వడివడిగా ఈ దఫా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం కొత్తలో కొన్ని ఒడిదొడుకులు ఎదుర్కొన్నా దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే అన్ని విషయాల్లో వడివడిగా అడుగులు వేస్తున్నది. రాష్ట్రం కోసం ఉద్యమించిన కెసిఆర్‌కు ఉద్యమ సమయంలో వివిధ రంగాల సమస్యలపై పరిష్కార మార్గాలపై ఆయన చేసిన అధ్యయనం అవగాహన మొదటి దఫా సుపరి పాలనకు దోహదం చేసింది. మరోసారి ప్రభుత్వం ఏర్పాటు ప్రజా విశ్వాసాన్ని పొందగలిగేలా చేసింది. తెలంగాణ ప్రాంతం పట్ల సమస్యలు, సామాజిక అంశాలు పరిష్కారమార్గాల పట్ల ఆయనకున్న అవగాహన వర్తమాన రాజకీయ నాయకులెవరికి లేదన్నది వాస్తవం. ఉద్యోగుల విభజన ఇంకా కొలిక్కి రాలేదు. ఉద్యమానికి నియామకాల అంశం ఎంతో దోహదం చేసిందో అందరికి తెలుసు. పార్లమెంట్ విభజన చట్టంలోనే అనేక లోపాలు న్నాయి. పార్లమెంట్ చట్టం రాష్ట్ర విభజన ఆస్తులు అప్పులతో పాటు ఉద్యోగుల పంపిణీ 58: 42 నిష్పత్తి ప్రకారం జరగాలని చెబుతున్నది. రాష్ట్ర విభజన నాటికి అన్ని క్యాడర్‌లలో 42 శాతం నిజమైన తెలంగాణా వాళ్లు లేరన్నది వాస్తవం. 9,10 షెడ్యూల్‌లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలలో ఏ ఒక్క ప్రభుత్వరంగ సంస్థలలో ఇప్పటిదాకా ఏ ఒక్కసంస్థలో పూర్తిస్థాయిలో ఆస్తుల పంపకం కాని ఉద్యోగుల విభజన కాని జరగలేదు. కమల్‌నాథ్ కమిషన్, షిలా బిడే కమిటీలు తూతూ మంత్రంగా పనిచేసాయి. ఉద్యోగుల విభజన పట్ల శాశ్వత పరిష్కారం లభించే విధంగా తెలంగాణా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఫెడరల్ ఫ్రంట్ ద్వారా కేంద్రంలో కీలక పాత్ర పోషించాలనుకుంటున్న టిఆర్ఎస్ వచ్చే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థను తొలగిస్తామని, తెలంగాణా రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థ ఉండబోదని, టిఆర్ఎస్ పార్టీ తన విధాన నిర్ణయాన్ని పలు వేదికలపై ప్రకటించి తెలంగాణా రాష్ట్ర తొలి క్యాబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరగకపోవడంవల్ల ఆ ఉద్యోగుల్లో ఆందో ళన పెరిగిపోతుంది. ఇటీవల ఎన్నికల ప్రసంగాలలో కూడా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందిస్తామని కెసిఆర్ ప్రకటించారు. వెంటనే ఈ సమస్యకు తప్పనిసరి పరిష్కారం చూపాలి. పదవి విరమణ వయస్సును 58 నుండి 61 సంవత్సరాల వరకు పెంచుతామని టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ప్రకటించింది. విరమణకు దగ్గరవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులు దీనిపట్ల ఆశతో ఎదురు చూస్తున్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారు కాబట్టి సహజంగానే ఆశలు పెంచు కుంటారు. కెజి టు పిజి ఉచిత విద్య కూడా నినాదంగానే మిగిలి పోతుంది. ఒకవైపు గురుకులాల ఏర్పాటు ప్రభుత్వ పాఠశాలల కళాశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా ఫలితాలు వేగవంతంగా అందడం లేదు. ఇంజినీరింగ్, కళాశాలల ఫీజులు సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో లేని పరిస్థితి. ఇంజినీరింగ్ కళాశాల విద్యావ్యాపారం యధేచ్ఛగా కొనసాగుతుంది. ఈ విధానాన్ని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ విషయంలో కెసిఆర్‌పై వారికి ఎంతో నమ్మకం ఉంది. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ పటిష్టం కావాలని గ్రామీణ పేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందా లని కార్పొరేట్ ఆస్పత్రుల బారినపడకుండా సగటు మానవుల బతుకులు సాఫీగా సాగాలని తెలంగాణ ప్రజానీకం కోరుకుంటుంది. ముల్కీరూల్స్‌ను పునరుద్ధరించాలనే ఇక్కడి భూమి పుత్రులకే అవకాశాలు దక్కేలా నిబంధనలు రూపొందించాలనే డిమాండ్‌ను గమనంలో తీసుకోవాలి. ఇది చాలా ముఖ్యమైన తెలంగాణ భూమి పుత్రులకు సంబంధించి కీలకమైన అంశం. నిజమైన నిఖార్సైన తెలంగాణ బిడ్డలకు అవకాశాలు దక్కకుంటే తెచ్చుకున్న తెలంగాణా కు అర్థం ఉండదు. ఈ అయిదేళ్లలో తెలంగాణా సాధించిన విజయాలు తక్కువేమి కాదు. చిన్నరాష్ట్రమైనా కొత్త రాష్ట్రమైనా తనదైన ముద్రవేసే దిశగా వెళ్తుంది. రైతుబంధు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలు అద్భుత ఫలితాన్ని ఇస్తున్నాయనడానికి మొన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ●

వాచీల వయ్యారం




కాలేజీ అమ్మాయిలు డ్రస్‌లతోపాటు ఆభరణాలను సరికొత్తగా ఉండాలని కోరుకుంటారు. ఇప్పుడు వాచీలపై వారి మనసు తిరుగుతున్నది. మోడర్న్ డ్రెస్‌కు తగ్గట్టు మోడర్న్ వాచీలను తయారుచేస్తున్నారు నిపుణులు. మీ కాలేజీ డ్రెస్ మీదకు నప్పే కొన్ని లేటెస్ట్ ట్రెండ్ వాచీల వెరైటీలు మీకోసం...











కుమ్ము వంకాయ



కావలసినవి: మంచి వంకాయలు-150గ్రా, కారం-2 చెంచాలు

వెల్లుల్లి-4రెబ్బలు, ఉప్పు-తగినంత,

నూనె, నెయ్యి-4చెంచాలు

కొత్తిమీర -సన్నగా కోసింది.

తయారుచేసే విధానం

వంకాయలు మంచివి, లావుగా ఉన్నవి చూసి నూనె రాసి కుక్కరు గిన్నెలో అమర్చి కొంచెం నీళ్ల చిలకరించి మూతపెట్టి ఒక విజిల్ రాగానే దింపేయాలి. అలాకాక బొగ్గుల పొయ్యి ఉన్నవాళ్లు అయితే నూనె పూసిన వంకాయలు బొగ్గుల మీద జాగ్రత్తగా కాల్చాలి. లేదా గిన్నెలో పెట్టి వంకాయలు మగ్గనివ్వాలి. వెల్లుల్లి, కారం, ఉప్పు కలిపి ముద్దగా నూరుకోవాలి. ఇప్పుడు వంకాయలు పొడుగ్గా కోసి, రెండుగా చీల్చి వెల్లుల్లి కారం పెట్టి దానిమీద వేడిచేసిన నెయ్యిగాని, నూనె గాని పోసి వడ్డించండి. వేడివేడి అన్నంలో చాలా రుచిగా ఉంటుంది. ❒

పొడిచర్మానికి సంరక్షణ!

ఇప్పుడు మనం ఫిబ్రవరి మాసంలో ఉన్నాం. చలి కాస్త తగ్గినా, చర్మ సమస్యలు తగ్గడం లేదు. ఎంత కోల్డుక్రీము రాసుకున్నా, పెదాలూ, చర్మం చిట్లి చిటపటలాడిపోతోంది. ఇదే చర్మ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ మాయిశ్చరైజ్ కొరత చర్మంతో పాటు శరీరం మొత్తమే కాదు జుట్టుపై కూడా ప్రభావం చూపుతుంది. చర్మం పొడిబారిపోయి, చాలా అసౌకర్యంగా ఉంటుంది. ముఖ్యంగా స్నానం చేసిన తరువాత మరీ ఇబ్బందిగా చర్మం చిటపటలాడుతుంది. వీటి నుంచి బయటపడటానికి ఈ నియమాలు పాటించాలంటున్నారు చర్మ సౌందర్య నిపుణులు.



ప్రతిరోజూ శరీరం మొత్తాన్ని జెల్ లేదా ఆయిల్‌తో తప్పనిసరిగా మాయిశ్చరైజ్ చేసుకోవాలి. ముఖ్యంగా పొడిచర్మం కలవారు ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ కనబరచకూడదు. డిటర్జంట్‌లు, ఎక్కువ గాఢత కల్గిన సబ్బులు వాడకుండా వీలైనంత వరకు సహజసిద్ధమైన వనరులతో తయారైనవి వాడితే మంచిది. అలాగే రాత్రి నిద్రపోయే ముందు కూడా క్రమం తప్పకుండా నైట్‌క్రీమ్‌తో ముఖం, శరీరం మొత్తం మాయిశ్చరైజ్ చేసుకోవాలి. కళ్ల చుట్టూ ఉండే చర్మాన్ని కూడా వదిలిపెట్టకూడదు. ఈ క్రమంలో చేతులు, పాదాల కోసం ప్రత్యేకమైన హ్యాండ్స్, నెయిల్ క్రీమ్‌ను వాడవచ్చు. ఎక్కువసేపు స్నానం చేయడం మంచిది కాదు. ముఖ్యంగా వేడినీళ్ల స్నానమైతే మరింత కచ్చితంగా ఈ నియమం పాటించాలి. అలా షవర్ల కింద సమయం గడిపే సరదాకు కాస్త దూరం కావాలి. లేదంటే చర్మం మరింత పొడిబారిపోతుంది. స్నానం చేసే నీటిలో ఐదు చుక్కలు లావెండర్ ఆయిల్‌ను కలుపుకుంటే చాలా వరకు చర్మం పొడిబారకుండా చూస్తుంది.

పసుపు, బాదం పేస్ట్, పాలమీగడతో తయారైన ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖచర్మం చక్కని మెరుపును సంతరించుకుని ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే బొప్పాయిపండు గుజ్జును ముఖం, చేతులు, పాదాలకు రాస్తే చర్మ సంరక్షణకు మంచిది. కళ్ల కింద చర్మాన్ని రోజూ కొబ్బరినూనెతో రెండు నిమిషాల పాటు మసాజ్ చేస్తే కళ్లకింద నలుపు మటుమాయమవుతుంది. అంతేకాకుండా పెసరపిండి, పాలు, నిమ్మరసం, శనగపిండి, రోజ్‌వాటర్ తదితరాలతో క్రమం తప్పకుండా ప్యాక్‌లు పెట్టుకుంటే ముఖం తేటుగా, కోమలంగా ఉంటుంది. వారానికి ఒకసారి శరీరాన్ని బ్రష్‌తో బాగా రుద్దుకుని స్నానం చేయాలి. దీనివల్ల మృతకణాలు తొలగిపోయి, చర్మం తాజాగా ఉంటుంది.

పెదాలు

పగిలిపోవడం, పొరలుగా ఏర్పడటం వంటి సమస్యలు పెదాలకు రాకుండా ఉండేందుకు నిద్రపోయే ముందు లిప్‌క్రీమ్‌తో మసాజ్ చేసుకోవాలి. లిప్‌స్టిక్ వేసుకున్న తరువాత వేజలిన్ రాసినా పెదాల చర్మాన్ని అది సంరక్షిస్తుంది. పెదాలు పగిలి నల్లగా ఉంటే ఒక చుక్క గ్లిజరిన్ వేలుమీద వేసుకొని పెదాలపై మసాజ్ చేస్తుంటే క్రమేణా పగుళ్ల తగ్గి గులాబీలాగా మారతాయి.

పెదాలు నల్లగా ఉంటే పడుకోబోయే ముందు కొత్తిమీరను పేస్ట్‌గా చేసి పెదాలపై మసాజ్ చేస్తే నలుపుదనం పోతుంది.

సన్‌స్క్రీన్ లోషన్

బయటకు వెళ్లడానికి అరగంట ముందే సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటే రోజంతా సూర్యుని ప్రతాపం నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చు.

చేతుల అందానికి

ఒక స్పూన్ రోజ్‌వాటర్‌లో రెండు చుక్కలు గ్లిజరిన్ కలిపి స్నానం చేసిన తర్వాత చేతులకు మర్దనా చేసుకుంటే నలుపుపోయి నున్నగా మారడమే కాకుండా మృదువుగా కూడా తయారవుతాయి.

శిరోజాలకు సంబంధించి అత్యధిక సమస్యలు తెచ్చిపెట్టే సమయం కూడా ఇదే. ఎక్కువగా కనిపించే సమస్య జుట్టు పొడిగా, నిర్జీవంగా ఉండటం, చిట్లిపోవటం. వీటినుంచి బయటపడటానికి ముందుగా బాగా వేడిగా ఉన్న నీళ్ల స్నానానికి వాడకూడదు. హెయిర్ డీప్ కండిషనింగ్ ట్రీట్‌మెంట్ కూడా మంచి ఫలితాన్ని స్తుంది. ఎగ్‌ప్యాక్, హాట్ టవల్ ట్రీట్‌మెం ట్‌లను ఉపయో గించుకోవచ్చు. గోరువెచ్చని నీళ్లతో స్నానం చేసినా ముగింపు మాత్రం చల్లటి నీళ్లతో చేస్తే జుట్టుకే కాదు, ఆరోగ్యానికీ ఎంతో మంచిది. ❒



డైటింగ్‌కూ నియమాలుంటాయి!



◆ మీరు అధిక బరువుతో బాధపడుతూ డైటింగ్ చేయాలనుకుంటున్నపుడు ముందుగా డైటీషియన్‌ను కలవండి. అనుభవజ్ఞులైనవారు ఇచ్చిన సూచనల మేరకు డైటింగ్‌ను ప్రారంభించండి. డైటింగ్ మొదలు పెడుతున్నారు అంటే అప్పటి వరకు మీరు ఎంతో ఇష్టంగా భుజిస్తున్న చాలా రుచు లకు దూరం కావాల్సి ఉంటుంది. అలా మీకిష్టమైనవి మీరూ రోజూ అపరిమితంగా తినేవి, అలవాటుగా భోజనంతో పాటు లేదా భోజనానికి బదులు తీసుకునేవి ఏంటో జాబితా రాసుకోండి. ముందుగా వాటికి దూరంగా ఉండడానికి మానసికంగా సిద్ధంకండి. ముందుగానే ఇవి తినడం వల్లే నేను ఇలా తయారవుతున్నాననే వ్యతిరేకభావనకు రండి. అప్పుడే మీరు వాటికి దూరంగా ఉండగలుగుతారు. ఆ తరువాత ఆహార నియంత్రణ చేయటం చాలా సులభం.

◆ లావుగా ఉన్నంత మాత్రాన మీరు అధికశక్తి మంతులు కాదు అనే విషయం గుర్తుపెట్టుకోండి. అలాగే ఆరోగ్యం విషయంలో కూడా. అందుకే డైటింగ్ ప్రారం భానికి ముందు మీ శారీరక, మానసిక సామర్థ్యాల స్థితిని అంచనా వేసుకోండి. దానికి సంబంధించి అవసరమైతే డాక్టరును సంప్రదించండి.

◆ మీ మొత్తం శరీరాకృతిని నిలువు టద్దం ముందు చూసుకోండి. ఏ ప్రదేశం మీ అందమైన శరీరాకృతికి భంగం కలిగిస్తుందో గుర్తించండి. అది సరైన ఆకృతిలోకి రావాలంటే డైటింగ్ తప్పనిసరని భావించండి. పదే పదే మీరు ఇలా చేయటం, కొద్దిరోజులకే వచ్చే మార్పును గమనించి చూసుకోవటం చేస్తే ఇంకా అందంగా నాజూగ్గా తయారవ్వా లన్న ఉత్సాహం కలుగుతుంది. డైటింగ్ కచ్చితంగా అమలు చేయాలన్న పట్టుదలా ఏర్పడుతుంది. ఇవి చాలు మిమ్మల్ని క్రమం తప్పకుండా ఆహార నియమాలు పాటించేలా చేయడానికి.



◆ డైటింగ్‌ను మీకొక శిక్షగా భావించకండి. అది మీకు శక్తినిస్తూ, మిమ్మల్ని అందంగా, ఆరోగ్యంగా, నాజూకుగా తయారు చేసే ఒక సాధనంగా అనుకోండి. అలాగే నవ్వుతూ, ఆనందంగానే పూర్తి ఇష్టంతోనే అవసరమైన ఆహార నియమాలు పాటించండి. అప్పుడే మీరు నిజమైన ఫలితాలు పొందగలుగుతారు.

◆ సరైన ఆహార నియమాలు పాటించడంతో పాటు ప్రాణా యామం, యోగా వంటివి క్రమం తప్పకుండా చేస్తే అవి మరింత శక్తిని మీకందించటంలో తోడ్పడతాయి.

◆ మీకిష్టమైన వంటలను కూడా డైటింగ్‌కు అనుకూలంగా తయారుచేసుకోవచ్చు. ఇలా చేస్తే డైటింగ్ కూడా బావుందని పిస్తుంది. తినే సమయంలో తప్ప మిగతా సమయాలలో కిచెన్‌కు దూరంగా ఉండటం అలవాటు చేసుకుంటే మంచిది. ఇలాచేస్తే అస్తమానూ ఏదొకటి తినే అలవాటు కూడా దూరమౌతుంది. ఒత్తిడికి దూరంగా ఉండాలి, మరీముఖ్యంగా మానసిక ఒత్తిడి బారిన పడకుండా అవసరమైన టెక్నిక్స్ పాటిస్తూ ఉత్సాహంగా డైటింగ్ కొనసాగిస్తే మీరు కోరుకున్న మార్పులన్నీ మీసొంతం. ❒

అపర పితృప్రేమ

జన్మనెత్తిన ప్రతిజీవికి ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులే. మాతృదేవోభవ, పితృదేవోభవ తరువాతే ఆచార్యదేవోభవ అంటారు. సంతానం కోసం పరితపించి, వారి క్షేమం అనుక్షణం కాంక్షిస్తూ, వారికోసం ప్రాణాలను పణం పెట్టే అమ్మానాన్నల రుణం తీర్చుకోలేనిది. తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుండు పుట్టనేమి వారు గిట్టనేమివారు. వారు పుట్టిగిట్టే చెదలవంటివారని, వేమన పేర్కొన్నారు. పురాణకాలంలో శ్రవణుడు గుడ్డివారైన తల్లిదండ్రుల సేవలో అసువులు బాసితే, తొలిపూజలందు కునే వినాయకుడు మాతాపితరులైన పార్వతీ పరమేశ్వరుల చుట్టూ, ప్రదక్షిణతో భూప్రదక్షిణ ఫలితాన్ని పొంది, గణాధిపతి స్థానాన్ని దక్కించుకున్నాడు.

ఇక మహాభారతంలో, మహోన్నతుడు భీష్ముడికథ. పితృప్రేమ ప్రధానంగా ఉంటుంది. శాపగ్రస్తులుగా, భూలోకంలో గంగాపుత్రులైన అష్టవస్తువులలో, ఆఖరివాడుగా జన్మించి, దేవవ్రతుడనే పేరుతో సకల విద్యల పారంగతుడై తండ్రికి మించిన తనయుడిగా శంతన మహారాజుని, మెప్పించిన పరశురాముడి శిష్యుడు భీష్ముడు. వేదవేదాంగవిద్యలు, ధర్మశాస్త్రాలను, వసిష్ట మహర్షి వద్ద అభ్యసించిన, విలువిద్యా నిపుణుడు. పూర్వాశ్రమంలో యోజనగంధిగా, పరాశర మహర్షి వల్ల కృష్ణ ద్వైపాయనుడికి జన్మనిచ్చిన, సత్యవతి, బెస్త నాయకుడు దాశరాజు చిన్న కుమార్తె వేటకొచ్చిన శంతనమహారాజు, కంటబడినప్పుడు, ఆమెను వివాహం చేసుకోదలచి శంతనుడు, దాశరాజు అనుమతికోరగా, సత్యవతి సంతానమే రాజ్యం ఏలాలని, షరతుపెట్టి, అలా అయితే తనకు అభ్యంతరం లేదని చెబుతాడు. చింతాక్రాంతుడైన తండ్రి మనోవాంఛను గ్రహించిన, గాంగేయుడు, దాశరాజు వద్దకు వెళ్లి తనకు రాజ్యం వద్దని సత్యవతిని, శంతనుడికిచ్చి వివాహం చేయమని కోరగా, నీవు తండ్రి కోసం రాజ్యం త్యజించావు. కానీ నీకు జన్మించే పుత్రులు రాజ్యాధికారం కోరరా? అని ప్రశ్నించిన దాశరాజుకి, సమాధానంగా జీవితాంతం తాను వివాహం చేసుకోనని, భీషణమైన ప్రతిజ్ఞ చేసి తండ్రి కోరికను తీర్చిన దేవవ్రతుడు, భీష్ముడిగా మహాభారతంలో, పితృభక్తికి, అగ్రగణ్యుడిగా పేరుగాంచాడు.

అంబ, అంబిక, అంబాలికలతో అంబ ఆగ్రహానికి గురై, శిఖండిగా మహాభారత సంగ్రామంలో ఎదురుగా నిల్చినప్పుడు అస్త్రసన్యాసం చేసి, యుద్ధ విరమణ గావించిన పుణ్యచరితుడు భీష్ముడు. స్వచ్ఛంద మరణ వరాన్ని తండ్రిచే పొంది, అంపశయ్యపై ఉత్తరాయణ పుణ్యకాలం సమీపించే వరకూ శయనించి, మాతృమూర్తి గంగను స్మరించి, తనువును చాలించిన దీక్షాపరుడు. భీష్ముడు లేనిదే భారతం లేదు. యుద్ధ వ్యూహాలలో సిద్ధహస్తుడు. భీష్మచరిత్ర విన్నా, చదివినా, జన్మచరితార్థం. భీష్మ ఏకాదశి పర్వదినంగా, సర్వులూ ఆయనను తలచుకొని, ధన్యులవుతుంటారు. కలియుగంలో జననీ జనకులను భగవంతుడి స్వరూపాలుగా భావిస్తూ ఆరాధించేవారికి భీష్ముడే ఆదర్శం.

న్యూ ఫొటోలుక్ హసీన్‌మస్తాన్ మిర్జా



సచిన్ మంచి నటుడు

సచిన్‌జోషి హీరోగా వైకింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ బేనర్‌పై 1920 ఈవిల్ రిటర్న్స్ , రాగిని యంయంఎస్, ఆలోన్ లాంటి సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు భూషన్ పటేల్ దర్శకత్వంలో రైనా సచిన్‌జోషి, దీపెన్‌ఆమిన్ నిర్మాణంలో నర్గీస్‌ఫక్రీ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం అమావాస్య.. ఈసినిమాఈనెల 8న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ గ్రాండ్ ప్రీరిలీజ్ ఏర్పాటుచేశారు. ప్రముఖనిర్మాత సి.కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. సచిన్ మాట్లాడుతూ తాను చాలా కాలంగా హారర్ జోనర్ ఓసినిమా చేయాలని ఎదురుచూస్తున్నానని అలాంటి సమయంలో భూషణ్ ఈస్క్రిప్టు చెప్పారని తెలిపారు. తన గత చిత్రాలకు ఇది పూర్తిభిన్నమైన సినిమా అన్నారు. అమావాస్య ఓ క్లాసిక్ హారర్ మూవీ అన్నారు. తెలుగులో హారర్ చిత్రాలకు మంచి ఆదరణ దొరుకుతున్న సమయంలో మంచి కాన్సెప్ట్‌తో సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు.ఫిబ్రవరి 8న తెలుగు, హిందీ



బిగ్‌సిడిని , ఆడియో సిడిలను విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, తనకు హారర్ జోనర్ చిత్రాలంటే ఇష్టమని, ఇప్పటివరకు నేను చాలా హారర్ సినిమాలు నిర్మించానని అన్నారు. హారర్ జోనర్ ఎపుడూ విజయంసాధిస్తుందన్నారు. ఈసినిమాలో సచిన్ చాలా బాగా కనబడతాడన్నారు. సచిన్ మంచి నటుడు అని, తనకు చాలా వ్యాపారాలు ఉన్నా సినిమాపై ఉన్న ప్యాషన్‌తో నటిస్తున్నాడని అన్నారు. ఆయన భార్య రైనా సచిన్ జోషిగారు నిర్మాతగా మంచి విజయాన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నామన్నారు.. దర్శకుడు భూషన్ మాట్లాడుతూ, ఈసినిమాలో కథతోపాటు విఎఫ్ఎక్స్‌కు చాలా ప్రాధాన్యముందని అన్నారు. ఇప్పటివరకూ ఉపయోగించి సాంకేతికతను ఇందులో ఉపయోగాంచామన్నారు.. క్లైమాక్స్ అందరినీ ఆశ్చర్యపరిచేలా ఉంటుందన్నారు. సచిన్‌తో చాలా కాలంగా సినిమా చేయాలని అనుకుంటున్నానని తెలిపారు.. అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.. కార్యక్రమంలో నటుడు ఆలీ, ఫైట్‌మాస్టర్ విజయ్ తదితరులు మాట్లాడారు.



అర్జున్ సురవరం

యంగ్ హీరో నిఖిల్, లావణ్యత్రిపాఠి జంటగా నటిస్తున్న చిత్రం అర్జున్ సురవరం.. ఈచిత్రానికి ముందుగా ముద్ర టైటిల్ ఖరారు చేసినా...ఇపుడు ఆ టైటిల్‌ను అర్జున్ సురవరంగా మార్చారు.. తాజాగా చిత్రం టైటిల్ లోగోను విడుదల చేశారు. ఈ టైటిల్ లాంచ్ కార్యక్రమంలో హీరో నిఖిల్, హీరోయిన్ లావణ్యత్రిపాఠి, దర్శకుడు సంతోష్, నిర్మాతలు పాల్గొఆన్నరు. యూరప్ లో చివరి పాట చిత్రీకరణతో షూటింగ్ పూర్తిచేసుకుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఈచిత్రం బిజీగా ఉంది.. మార్చి 29న ఈచిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ప్రకటించారు.. నిఖిల్ ఇందులో జర్నలిస్టుగా నటిస్తున్నారు. .స్యామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. వెన్నెలకిషోర్, పోసాని, నాగినీడు, ప్రగతి, సత్య, తరుణ్ ఆరోరా , రాజా రవీంద్ర ఈచిత్రంలో సహాయ పాత్రల్లో నటిస్తున్నారు.. ఔరా సినిమాస్ పివిటి, మూవీ డైనమిక్ ఎల్ఎల్పి బ్యానర్స్‌పై కావ్య వేణుగోపాల్, రాజుకుమార్ నిర్మిస్తున్నారు. బి.మధు అర్జున్ సురవరం చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

'అక్కడొకడుంటాడు'

అక్కడొకడుంటాడు..ఈచిత్రానికి చక్కటి ప్రేక్షకాదరణ లభిస్తోందని యూనిట్ చెబుతోంది.. శివ కంఠంనేని టైటిల్ పాత్రలో రామ్ కార్తీక్, శివహరీష్, ఆలేఖ్య ,రసజ్ఞదీపిక హీరో హీరోయిన్లుగా శ్రీపాద విశ్వక్ దర్శకత్వంలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కె.శివశంకరరావు , రావుల వెంకటేశ్వరరావు నిర్మించారు.. ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే.ఈనేపథ్యంలో ఫిలించాంబర్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు.. శివ కంఠంనేని మాట్లాడూత, ఈచిత్రానికి రివ్యూస్ రేటింగ్ చాటా



బాగా రావటం ఆనందాన్నికల్గిసోత ందన్నారు. చిన్న సినిమా, పెద్దసినిమా అని కాదని బావున్న సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారన్నారు. చిత్రం విడుదలైన రెండు రోజులు కలెక్షన్లు సాధారణంగా ఉన్నా మౌత్‌టాక్‌తో ఆదివారం నుంచి కలెక్షన్లు పెరిగాయన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, కొత్తదానికి పట్టంకడుతున్న నేటిప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా తీసిన చిత్రమన్నారు. చివరిదాకా సస్పెన్స్‌కొనసాగుతూ ప్రేక్షకులకు థ్రిల్‌ను కల్గిస్తోందన్నారు. రావుల మాట్లాడుతూ తమ బ్యానర్‌లో చేసిన తొలి ప్రయత్నవ ఎన్నారు.. కార్యక్రమంలో హీరో శివహరీష్, అలేఖ్య, రసజ్ఞదీపిక, చిత్ర నిర్వాహకుడు ఘంటా శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.



లాక్మే ఫ్యాషన్‌వీక్ 4వవారంలో భామల ఒయ్యారాలు

వాల్మీకి.లో తెలుగు భామ

యంగ్ డైరెక్టర్ హరీశ్శంకర్ కోలీవుడ్ సూపర్ మూవీ జిగర్తండాను తెలుగులోరీమేక్ చేయనున్న సంగతి తెలిసిందే.. వాల్మీకి పేరుతో రానున్న ఈచిత్రం ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. బాబీ సింహా పోషించిన పాత్రలో వరుణ్‌తేజ్ నటించనుం డగా, సిద్ధార్థ పాత్రలో శ్రీవిష్ణు నటించనున్నాడని సమాచారం.. ఇక ఈచిత్రంలో హీరోయిన్‌గా తెలుగు అమ్మాయి ఇషా రెబ్బా ను తీసుకోవాల నుకుంటున్నారని తెలిసింది. కన్నడ బ్యూటీ రష్మిక కూడ హీరోయిన్‌గా నటించ నుందని తెలిసింది.. మరి ఈ ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేస్తారో వేచిచూడాల్సిందే.. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌లో నిర్మించనున్న ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం





న్యూ ఫొటోషూట్ అక్షిత


ప్రమోషన్ వచ్చినట్టుగా భావిస్తున్నా

యాంగ్రీ స్టార్ రాజశేఖర్ హీరోగా శివాని శివాత్మిక సమర్పణలో హ్యాపీ మూవీస్ పతాకంపై డైనమిక్ ప్రొడ్యూసర్ సి.కళ్యాణ్ నిర్మిస్తున్న చిత్రం కల్కి.. ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి దర్శకత్వ వహిస్తున్నారు. సోమవారం రాజశేఖర్ పుట్టినరోజు కానుగా ఈసినిమా టీజర్‌ను విడుదల చేశ్వారు రాజశేఖర్ మాట్లాడుతూ, సినిమా గురించి విడుదలైన తర్వాత మాట్లాడతానని అన్నారు. గరుడవేగ సమయంలో సినిమా విడుదల తర్వాత మాట్లాడతానని చెప్పానని, ఇపుడు అంతే అన్నారు. గరుడ వేగ తర్వాత ఆరేడు కథలు చూశామని, అపడే కథ ఓకే చేశామన్నారు.. కల్కికి ప్రశాంత్



వర్మతో పనిచేసేటపుడు కొత్తగా ఫీల్ అవుతున్నా, చాలా రోజుల విరామం తర్వాత సి.కల్యాణ్‌గారి సంస్థలో తాను నటిస్తున్న చిత్రమన్నారు..నాకు ప్రమోషన్ వచ్చినట్టుగా భావిస్తున్నానని తెలిపారు.. నిర్మాత కల్యాణ్ మాట్లాడుతూ, మా హీరో రాజశేఖర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ తెలిపారు.. డిఫరెంట్ సినిమా చేయాలనే ఉద్దేశ్యంతో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో చేస్తున్న చిత్రమన్నారు.. 1980 నేపథ్యంలో కథ సాగుతుందన్నారు.ఇంకా 30శాతం షూటింగ్ బ్యాలెన్స్ ఉందన్నారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో మిగతా షూటింగ్ పూర్తిచేసే పనిలో ఉన్నామన్నారు.. మంచి తేదీ చూసి చిత్రాన్నివిడుదల చేయనున్నామని తెలిపారు.. దర్శకుడు మాట్లాడుతూ, రాజశేఖర్‌గారితోపనిచేయటం అద్భుతమైన అనుభూతి అన్నారు. తన అభిమాననటుడు రాజశేఖర్‌గారికి ఈ పుట్టినరోజు కానుకగా తాను యాంగ్రీ స్టార్ అనే బిరుదును ఇస్తున్నాన్నారు.. కార్యక్రమంలో జీవిత రాజశేఖర్, శివాపీ. శివాత్మిక .దాశరధి శివేంద్ర, నాగేంద్ తదితరులు మాట్లాడారు..ఆదాశర్మ, నందితా శ్వేత , స్కార్లెట్ విల్సన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు..

మనీష్‌బాబు సక్సెస్ కావాలి



నటుడు, నిర్మాత , దర్శకుడు పి.సత్యారెడ్డి తనయుడు మనీష్‌బాబును హీరోగా పరిచయంచేస్తూ రాజీ వన్నెంరెడ్డి దర్శకత్వంలో జనం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం ప్రశ్నిస్తా.. ఈచిత్రం లోగో లాంచ్‌ను ప్రసాద్‌ల్యాబ్‌లో నిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు బెల్లంకొండ సురేష్, సి.కల్యాణ్, టి.ప్రసన్నకుమార్,దాసరి కిరణ్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, అభిషేక్ అగర్వాల్, హీరో మనీష్‌బాబు, హీరోయిన్‌అక్షిత , హసీనా మస్తాన్ మీర్జా, దర్శకుడు రాజు వన్నెంరెడ్డి తదితరులు హాజరయ్యారు.. బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, సత్యారెడ్డి నిర్మాతగా మంచి సినిమాలు తీశారని, వారి అబ్బాయని మనీష్‌ను హీరోగా పరిచయం చేస్తూ ప్రశ్నిస్తా చిత్రాన్ని నిర్మించారన్నారు. ఈచిత్రం విజయం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. నిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ, మంచి కథతో అద్భుతమైన సినిమా చేశారని, సమాజంలో జరుగుతునన అన్యాయం, అక్రమాలు, ప్రభుత్వ పాలసీల మీద ఒక స్టూడెంట్ లీడర్ ఏవిధంగా పోరాడారు ఎలా ప్రశ్నించాడు అనేది కథగా చెప్పారు.. తన కుమారుడిని, ఈచిత్రానిన సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో రాజా వన్నెంరెడ్డి, హీరో మనీష్‌బాబు, తదితరులు మాట్లాడారు.









వార్త, హైదరాబాద్, మంగళవారం ఫిబ్రవరి 5 2019

భీముని పాద జలపాతం

పర్యాటకులకు స్వర్గధామం వరంగల్ జిల్లా. స్మార్ట్ సిటీగా ఎంపికైన వరంగల్ త్వరలో దేశంలోనే అతి పెద్ద పర్యాటక కేంద్రంగా నిలవనుంది. చాలా మంది పర్యాటకులకు ఈ ప్రదేశం గురించి తెలియకపోయినా, ప్రచారం లేకపోయినా ఆశ్చర్యపోయేంత ప్రకృతి సౌందర్యం ఈ ప్రదేశం సొంతం. చుట్టూ దట్టమైన అడవి. పచ్చని కొండలు. వాటి మీద నుండి దూకే జలపాతం ఎంత ఆహ్లాదకరమైన ప్రదేశమో.



ఈ ప్రదేశం ప్రకృతి సౌందర్యం నడుమ ఆధ్యాత్మిక వాతావరణం, చారిత్రక ఘట్టాలు ఇవన్నీ సమాహారంగా కనబడుతూ కనువిందు చేస్తున్న క్షేత్రమే 'భీముని పాదం'. ఈ జలపాతం చూడటానికి చిన్నగా కనిపించినా, చుట్టూ ఉన్న అడవి పర్యాటకుల్ని మైమరపిస్తుంది. ఈ జలపాతాన్ని చూడగానే మంత్రముగ్ధులను చేస్తూ మనస్సుని ప్రశాంతపరిచే ఈ భీముని పాద జలపాతం వరంగల్ జిల్లా గూడూరు మండలం, సీతానగరంలో అలరారుతోంది. భీముని పాదం జలపాతానికి ఆ పేరు ఎలా వచ్చిందంటే ఒకప్పుడు యాదవరాజు మేడగుట్ట ప్రాంతాన్ని పరిపాలించేవారట. ఆయనకు ఇద్దరు భార్యలు, పెద్ద భార్యని, ఆమె కుమార్తెని చంపాలని చిన్నభార్య కుట్ర పని, అందుకోసం ఓ లక్కమేడ కట్టించి అందులో వాళ్లు ఉండగా నిప్పు పెట్టిస్తుంది. పాండవులు అరణ్యవాసం చేస్తూ ఈ ప్రదేశానికి రాగా ఆ సమయంలో ఈ కుటుంబం మంటల్లో చిక్కుకుని కేకలు వేస్తుండగా అజ్ఞాతవాసంలో ఉన్న భీముడు అటుగా వెళుతూ ఆ దృశ్యాన్ని చూసి జలపాతంలోని నీళ్లు చల్లి ఆ మంటలను ఆర్పేసి వారిని రక్షిస్తాడు. అందుకు నిదర్శనంగా ఇక్కడ కనబడే అతి పెద్ద పాదముద్ర ఆయనదేనని చెపుతారు. ఈ ప్రదేశంలో ఉన్న ఆ కొండరాయి ఒక పాదం ఆకారంలో ఉండటం వల్ల ఆ పాదముద్రపై నుండి జలపాతం కిందికి జలజల దూకుతుంటుంది. ఆ కారణంగానే ఈ క్షేత్రానికి భీముని పాదం అనే పేరు వచ్చింది. మరో కథనం ప్రకారం రెండు గుట్టల మధ్య ఉండే ఈ ప్రాంతంలో యాదవులు ఎక్కువగా ఉండేవారని, ఎండాకాలంలో వేడికి కాలిపోతున్న తమ నివాసాలను చూసి ఆర్తనాదాలు విన్న భీముడు వారిని రక్షించినట్లు కథలుగా చెబుతారు. భీముడు అడుగువేయడంతో వచ్చిన నీటితో అక్కడ జలపాతంగా మారిందంటారు.



అలా భీముడి పాదంగా పేరు వచ్చింది. కొండల్లో నుంచి దూకే ఈ జలపాతం కేవలం ఆహ్లాదకరమైన ప్రకృతి దృశ్యం మాత్రమే కాదు, మూడు చెరువులు నిండేలా చేస్తుంది. ఇలా నిండిన చెరువుల నీటితో పరిసర ప్రాంతాల గ్రామస్తులు వ్యవసాయం చేస్తారు. ఈ ప్రదేశంలో ఉన్న స్థానికులు ప్రతియేటా వ్యవసాయ పనులు ప్రారంభించే ముందు ఇక్కడికి వచ్చి ఈ జలపాతంలో స్నానాలు చేసి, ఆ పక్కనే ఉన్న శివలింగాన్ని, నాగదేవత విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. అక్కడే వంట చేసి స్వామివారికి నైవేద్యంగా పెట్టి, ప్రసాదంగా స్వీకరిస్తారు. సహజ సిద్ధంగా ఏర్పడిన ఈ భీముని పాద జలపాతం జలధారలతో అలరిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తుంటుంది. అయితే ఈ జలపాతానికి నీరు ఎక్కడి నుండి వస్తుందో అంతుపట్టని రహస్యంగానే ఉంది. 70 అడుగుల ఎత్తు నుండి జాలువారే జలధార పర్యాటకుల్ని ఉల్లాసపరుస్తుంది. ఈ జలపాతం పక్కనే ఒక గుహ ఉంది. ఇక్కడికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్లకొండ ఆలయం వరకూ ఈ గుహ మార్గం ఉందని స్థానికులు చెబుతారు.

పూర్వం అక్కడ తపస్సు చేసే రుషులు ఈ గుహమార్గంలో ఇక్కడికి వచ్చి స్నానాలు ఆచరించే వారని చెబుతారు. ఆధ్యాత్మిక ప్రభావం సంగతి అటుంచితే, ఇక్కడి ప్రకృతి సౌందర్యం చూసి తరించడానికి వివిధ ప్రాంతాల నుండి ఎంతో మంది పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. జలపాతం కింద స్నానాలు చేసి మానసికపరమైన ఒత్తిడి నుంచి విముక్తులవుతుంటారు.



ఆకాశంలో పక్షుల్లా!

పక్షిలా గాల్లో తేలిపోవాలని కలలు కనని వారె వరుంటారు. అరేబియా సముద్రం అందాలూ, ఆకాశ హర్మ్యాల ఆర్భాటాలూ ఒకదానితో ఒకటి పోటీపడే దుబాయి మెరీనా ప్రాంతంలో ఆ కల నిజమైతే ఇంకా బావుంటుందని అనిపిస్తుంది. దుబాయి ఎక్స్‌లన్ సంస్థ ఆకాశంలో విహరించేందుకు ఆహ్వానిస్తోంది. ఇనుప తీగలకు వేలాడుతూ సముద్రమట్టనికి 170 మీటర్ల ఎత్తు నుంచి కిలోమీటరు దూరంలోని 20 మీటర్ల ఎతు_్తన్న మరో భవనం మీదకు రయ్‌మని వెళ్లడమే జిప్‌లైన్ ప్రత్యేకత. మెరీనా మాల్ భవనం 42వ అంతస్తు నుండి మరో భవనం టెర్రస్ మీదకు తీగలు కట్టి ఉంటాయి. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ఇక్కడ ప్రయాణిస్తారు. అంటే నిమిషంలోపే ప్రయాణం ముగుస్తుంది. అంతలోపే బుర్జ్ ఖలీఫాతో పాటు చుట్టుపక్కల పదుల సంఖ్యలో ఉండే ఎత్తైన భవన సముదాయాల్ని, పామ్ జుమేరానీ, మెరానీ తీరంలో నిలిపి ఉన్న పడవల్నీ, ఇంకా వంతెనల్ని రహదారుల్ని చూడవచ్చు. ఆ ఒక్క నిమిషం జిప్‌లైన్ ప్రయాణం చేస్తున్నప్పుడూ చేశాక కూడా ఇది కలా, నిజమా అనిపిస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ జిప్‌లైన్ ప్రయాణం చేయడానికి సాహసికులు తెగ పోటీపడుతుంటారు.

హోమ్ స్టే


హోమ్ స్టేలకు కేరళలోనే కాదు భారత్ అంతటా గిరాకీ పెరుగుతోంది. భారత్‌లో పర్యాటక ప్రదేశాలకు కొదువ లేదు. పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే వసతి కూడా కీలకమే. హోటళ్లకు తోడుగా ప్రత్నామ్నాయంగా గృహ వసతికి ప్రాధాన్యం ఇస్తున్నది పర్యాటక రంగం. ముఖ్యంగా విదేశీ పర్యాటకులకు సంస్కృతిని దగ్గరగా పరిశీలించేందుకు అవకాశం ఇచ్చే హోమ్ స్టేలను ఏర్పాటు చేస్తున్నారు. భారత్ విభిన్న సంస్కృతుల, సంప్రదాయాల మేళవింపు అన్న సంగతి తెలిసిందే. దీనిని దగ్గరగా చూడాలంటే వసతి సావకాశంగా ఉండాలి. ముఖ్యంగా మధురలో హోలీ సంబరాలు, చూడాలన్నా, పంజాబీ ఇళ్లలో పరాఠాల రుచి చూడాలన్నా.. దక్షిణ భారత ఇడ్లీ, సాంబారు కావాలన్నా హోమ్‌స్టేలో అయితే మరింత ఆసక్తిగా, అద్భుతంగా ఉంటుంది. స్థానికంగా ఉండే కొత్త ప్రదేశాలను వెతకాల్సిన అవసరం ఉండదు. ఆతిథ్యం వచ్చినవారు చక్కగా వివరిస్తారు. కావాలంటే దగ్గరుండి చూపిస్తారు కూడా. ఎంతైనా స్థానికులకు తెలిసినంతగా ఎవరికి తెలుస్తుంది. స్థానిక సంప్రదాయాలే కాదు, స్థానిన వంటల రుచి చూడడానికి ఇవి అవకాశాన్ని కల్పిస్తాయి. కొత్త భాషను నేర్చుకోవడానికి కూడా ఇవి ఉపకరిస్తాయి. కనీసం ఎక్కువగా వాడే పదాలు పర్యటన పూర్తయినా గుర్తుండిపోతాయి. అన్నిటికి మించి అతిధి తేవో భవకు అర్ధంగా అతిథేయులు వారిని చూస్తుకుంటారు. వసతి, భోజనం, గైడ్ తదితరాలకు అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ. అనుభూతి మాత్రం ఎక్కువ.





సువిశాలమైన కోట చిత్తోడ్‌గఢ్

చిత్తోడ్‌గఢ్ కోట సుమారు 12 కిలోమీటర్ల పొడవు, 6 కిలోమీటర్ల వెడల్పు కలిగిన సువిశాలమైన కోట అది. మహ్మద్ ఖిల్జీపై సాధించిన విజయానికి గుర్తుగా 9 అంతస్తుల ఎత్తులో మహారాణా కుంభా నిర్మించిన భవనం ఇది. 1303లో రాణా రతన్‌సింగ్ అందాల రాణి పద్మినితో సహా 13 వేల మంది అంతఃపుర స్త్రీలు ఆత్మాహుతి చేసుకున్నది ఈ కోటలోనే. ఆమె కోసం అల్లావుద్దీన్ ఖిల్జీ ఆరునెలలపాటు కోట బయటే కాచుకున్నాడట. ప్రాణం కన్నా మానం గొప్పదిగా నమ్మిన రాజపుత్ర స్త్రీలు గత్యంతరం లేక మంటల్లో ఆత్మాహుతి చేసుకున్నారట. ఆ కోపంతో సుల్తాన్ చిత్తోడ్‌గఢ్ కోటను చాలా వరకు నాశనం చేశాడంటారు. తరువాత బహదూర్ షా ఈ కోటను స్వాధీనం చేసుకున్నాడు. తరువాత పాలనలోకొచ్చిన రాజా ఉదయ్‌సింగ్ రాజధాని నగరం కోసం పిఛోలా నదీసమీపంలో ఉదయపూర్ నిర్మాణాన్ని చేపట్టాడు. ఆ సమయంలోనే అక్బర్ మరోసారి ఈ కోటమీద దాడి చేసి 30 వేల మంది ప్రజలను పొట్టపెట్టుకోగా రాజపుత్ర స్త్రీలు మరోసారి అగ్నికి ఆహుతయ్యారు. ఆ తరువాత రాజపుత్ర కుటుంబీకులెవ్వరూ ఈ కోటలో నివసించే సాహసం చేయలేదు.



పహాల్గాం .. ఇండియాలోని మినీ స్విట్జర్లాండ్

ఎత్తైన ఫైన్ వృక్షాలు, ముట్టుకుంటే నరాలు జివ్వుమనే చన్నీటితో పరవళ్లు తొకుతున్న నదీ జలపాతాలు. అకుపచ్చని మైదానాలు, హిమాలయాల చెంతన కనిపించే ఈ సౌందర్య దృశ్యం ఇండియన్ స్టేట్ ఆఫ్ జమ్ము- కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహాల్గాంలో కనిపిస్తుంది. పహాల్గాం ఒక పర్యాటక ప్రదేశం. పహాల్గాం ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతమే గాక హిల్‌స్టేషన్. పహాల్గాం ప్రకృతి అందాలు పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తాయి. అమర్‌నాథ్ యాత్ర మొదలయ్యేది ఇక్కడి నుండే. శివుడు తనను అడ్డుకున్న వినాయకుడి తలను ఖండించిన ప్రదేశం ఇదేనని ప్రతీతి. ఇండియాలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన ఈ పర్యాటక ప్రదేశం సంవత్సరంలో వేల సంఖ్యల మందిని ఆకర్షిస్తుంది. ముఖ్యంగా సంవత్సరంలో ఒకసారి ఇక్కడి నుండి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం అవుతుంది. పహాల్గాం నుండి సుమారు 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న చందన్వారి నుండి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం అవుతుంది. పర్యాటకులను ఏ మాత్రం నిరుత్సాహపరచకుండా పహాల్గాం రాఫ్టింగ్, ట్రెక్కింగ్, ఫిషింగ్‌లో సంతోషంగా ఉల్లాసంగా వెళ్లి రావాల్సిన ప్రదేశం. ఇక్కడి అందాలు చూడటానికి వారం రోజుల సమయం సరిపోదు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరున్న పహాల్గాం చుట్టు చూడాల్సినవి మరెన్నో చక్కని ప్రదేశాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేసే ప్రదేశాలు చాలానే ఉన్నాయి.



బేతాబ్ వ్యాలీ : బేతాబ్ వాలీ ఇక్కడ ఉండే సుందర దృశ్యాలకు పెట్టింది పేరు. ఫైన్ వృక్షాలు, మంచు పర్వతాలతో ఆహ్లాదరకరమైన వాతావరణం ఉంటుంది. ఇక్కడ అనేక సినిమా షూటింగులు జరుగుతాయి. ఈ ప్రదేశం పహాల్గాం నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీనినే శేషానాగ్ సరస్సు యొక్క నోటి భాగంగా పిలుస్తుంటారు. బాలీవుడ్ మూవీ బేతాబ్‌ను ఇక్కడే చిత్రీకరించారు. అప్పటి నుండి ఈ ప్రదేవానికి బేతాబ్ వ్యాలీ అనే పేరు స్థిరపడింది. అంతకుముందు హగల్ వ్యాలీ అని పిలిచేవారు. పిర్ పంజల్, జన్‌స్కర్ అనే రెండు పర్వత శ్రేణుల మధ్య ఉండే బేతాబ్ వ్యాలీని ట్రెక్కింగ్‌కు బేస్‌గా భావిస్తుంటారు.

ఆరువ్యాలీ : ఆరువ్యాలీ పెహాల్గాంకు సుమారు 11 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 240 మీటర్ల ఎత్తున ఉంది. ప్రకృతి ప్రేమికులు బాగా ఇష్టపడే ప్రదేశం ఇది. ఇక్కడి సుందర దృశ్యాలు మొత్తం కాశ్మీర్‌కే ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి. పొగమంచు ముద్దాడుతున్న పర్వతాలు, అతి పొడవైన ఫైన్ వృక్షాలతో వ్యాలీ ముగ్ధ మనోహరంగా ఉంటుంది. కొల్హాయి గ్లేసియర్‌కు ఇది బేస్ క్యాంప్‌గా ఉంటుంది. ఎక్కువ మంది పర్యాటకులు రాత్రుళ్లు ఇక్కడ బస చేయడానికి ఇష్టపడతారు. హార్స్‌రైడింగ్, ట్రెక్కింగ్ ఎంజాయ్ చేయవచ్చు. సోనామార్గ్‌కు మూడు రోజుల ట్రెక్కింగ్‌లో చేరవచ్చు.

బైసరన్ : బైసరన్ ప్రదేశం సముద్ర మట్టానికి సుమారు 2500 మీటర్ల ఎత్తున ఉంది. ఇది పహాల్గాంకు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ అద్భుతమైన దృశ్యాలు, దట్టమైన వృక్షాలు, పచ్చని మైదాన ప్రాంతాలు ఎక్కువగా ఆకర్షించడం వల్ల ఈ ప్రాంతానికి మినీ స్విట్జర్లాండ్ ఆఫ్ ఇండియా అని పేరు. కొండలపై నుండి లిడ్డర్ రివర్‌వాలీ, పహాల్గాం వాలీలు చూడవచ్చు. టులియన్ లేక్‌ను సందర్శించాలనుకునే ట్రెక్కర్స్‌కి ఈ ప్రదేశం బేస్‌గా ఉపయోగపడుతుంది. ఫొటోగ్రఫీని ఇష్టపడేవారు తమ కెమెరాలకు ఇక్కడ పనిచెప్పొచ్చు. ఇక్కడ దొరికే టీ రుచిని రుచి చూడాల్సిందే.

చందన్‌వారి : చందన్ వారి ప్రదేశం పహాల్గాంకు సుమారు 16 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సముద్ర మట్టానికి సుమారు మూడు వేల మీటర్ల ఎత్తులో ఉంటుంది. ంచుతో కప్పబడిన శిఖరాలు, సుందర దృశ్యాలు పర్యాటకులకు విస్మయం కలిగిస్తాయి. హిందువుల యాత్రాస్థలం అమర్‌నాథ్ యాత్రకు బయలుదేరే భక్తులు ఇక్కడ నుండే ప్రయాణం ప్రారంభిస్తారు. ఇది పిక్నిక్ స్పాట్‌గానూ పేరొందింది. అడ్వెంచర్‌ను కోరుకునే వారికి ఇది బెస్ట్‌స్పాట్. మంచుతో వాతావరణం ఆహ్లాదంగా ఉంటుంది. స్థానికంగా ఉండే స్టాల్స్‌లో గమ్ బూట్స్ అద్దెకు దొరుకుతాయి. స్థానికులు స్లెడ్డింగ్ క్యాంప్స్ నిర్వహిస్తుంటారు. రోడ్డు మార్గం నుంచి ఇక్కడికి సులువుగా చేరుకోవచ్చు.



మామ్లేశ్వర్ టెంపుల్ : మమలేశ్వర్ టెంపుల్ వినాశనానికి హిందువుల దేవుడు, శివ, పవిత్రమైన స్థలాలలో ఇది ఒకటి. ఇది 12 శతాబ్దం, జయసింహా రాజుల కాలంలోని కట్టడం. ఈ గుడి లిడ్డర్ నది ఒడ్డున, పహాల్గాం నుండి 1 కిలోమీటర్ దూరంలో ఉంది. ఇది పూర్తిగా రాతి కట్టడం. ఈ గుడిలో ఒక పీఠంతో పాటుగా శివలింగం ఒక నీటి బుగ్గలో కవర్ చేయబడి ఉంటుంది. పార్వతీదేవి స్నానానికి వెళుతూ వినాయకుణ్ణి ద్వారం దగ్గర కాపలా ఉంచుతుంది. ఆ సమయంలో అక్కడికి వచ్చిన పరమేశ్వరుడిని లోపలకు వెళ్లకుండా వినాయకుడు అడ్డుకుంటాడు. అప్పుడే శివుడు, వినాయకుడి తలను ఖండిస్తాడు. ఈ కథ తెలిసిందే కదా. ఆ సంఘటన జరిగింది ఇక్కడేనని చెబుతారు.

శేషనాగ్ లేక్ : శేషనాగ్ లేక్ పహాల్గాంకు 23 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది సముద్ర మట్టానికి 3658 అడుగుల ఎత్తున ఉంది. ఈ ప్రదేశం ఏడు శిఖరాలతో ఉంటుంది. కాశ్మీర్‌లోని పర్యాటక ప్రదేశం ఇది. ఈ లేక్‌లోని స్వచ్ఛమైన నీటిలో చుట్టుపక్కల ప్రదేశం ప్రతిబింబిస్తుంది. ఈ దృశ్యం అత్యంత మనోహరంగా ఉంటుంది. చలికాలంలో ఈ ప్రదేశం మొత్తం మంచుతో గడ్డకట్టుకుపోతుంది. హిందూ పురాణాలలో ఏడు తలల పాము పేరుతో దీనికి ఈ పేరు పెట్టడం జరిగింది. ఈ సరస్సును దేవుడే నిర్మించాడని అక్కడ ప్రజలు విశ్వసిస్తారు.

రోడ్డుమార్గం నంఉడి శ్రీనగర, జమ్ము నుంచి బస్సులు సర్వీసులుంటాయి. అనంతనాగ్ నుంచి రెగ్యులర్ బస్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. జమ్ముతావీ రైల్వే స్టేషన్ పహాల్గాంకు 157 కిలోమీటర్ల దూరంలో ఉంది. విమానమార్గం పహాల్గాంకు 95 కిలోమీటర్ల దూరంలో ఉంది.

పన్ను ఆదా చేయడానికి ఈ ఐదు సూత్రాలు



ముంబై, ఫిబ్రవరి 4: ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ ఫైల్ చేయడమనేది ఒక పెద్ద పజిల్‌ను సాల్వ్ చేయడం లాంటిది. ఆదాయపు పన్ను శాఖ ఇచ్చే మినహాయింపుల్ని జాగ్రత్తగా వాడుకొని వీలైనంత వరకు పన్ను ఆదా చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగులు. సెక్షన్ 80సి కింది ఇచ్చే రూ.1.5లక్షల మినహాయింపు మాత్రమే కీలకంగా చూస్తారు. సెక్షన్ 80సి లిమిట్ మొత్తం వాడేసిన తర్వాత చేతులెత్తేస్తారు. పన్ను మినహాయింపులు పొందేందుకు సెక్షన్ 80సి ఒక్కటే మార్గం కాదు. మరిన్ని సెక్షన్లు ఉన్నాయి. వాటిని అర్థం చేసుకుంటే పన్ను చాలా వరకు ఆదా చేయొచ్చు. అవి.

నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్): పన్ను ఆదా చేయడానికి ఎన్‌పిఎస్ ఓ మంచి అవకాశం. అయితే ఇందులో దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మీకు 60 ఏళ్లు నిండిన తర్వాతే డబ్బులు వెనక్కి వస్తాయి. మధ్యలో డబ్బులు తీసుకోవాలంటే కేవలం 20 శాతం వరకే అనుమతి ఉంటుంది. సెక్షన్ 80 కింద మీరు ఎన్‌పిఎస్‌లో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.50వేల వరకూ పెట్టుబడి పెట్టి పన్ను మినహాయింపు పొందవచ్చు. సెక్షన్ 80సితో కలిపితే మొత్తం రూ.రెండు లక్షల వరకు మినహాంపు లభించినట్లే. ఎడ్యుకేషన్ లోన్‌పై వడ్డీ: మీరు మీ పిల్లలు, కుటుంబు సభ్యులు, మీ కోసం ఎడ్యుకేషన్ లోన్ తీసుకుంటే ఆ రుణంపై చెల్లించే వడ్డీకి 80ఈ కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. దీనికి గరిష్ట పరిమితి లేదు. ఆరోగ్య బీమా: మీరు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారా సెక్షన్ 80డి కింద రూ.25వేల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. ఇంటి రుణంపై వడ్డీ: ఇంటి రుణంపై చెల్లించే వడ్డీకి సెక్షన్ 80ఇఇ కింద రూ.రెండు లక్షల వరకూ మినహాయింపు పొందవచ్చు. ఇది వడ్డీకి మాత్రమే పరిమితం. హౌస్ రెంట్ అలవెన్స్: సెక్షన్ 80జిజి కింద హౌస్ రెంట్ అలవెన్స్ పొందవచ్చు. పరిమితి ఎంత అన్నది మీరు నివసించే ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది.



దివీస్ షేర్ల జోష్

ముంబై, ఫిబ్రవరి 4: ప్రముఖ ఫార్మా దిగ్గజమైన దివీస్ లాబ్స్ ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక పనితీరులో నెట్ ప్రాఫిట్ రూ.379కోట్లుగా వెల్లడించడంతో ఆ షేర్లు 5 శాతం పుంజుకున్నాయి. బిఎస్ఇలో ఈ షేరు గత సంవత్సరం గరిష్టానికి చేరింది రూ.1,617వద్ద ట్రేడవుతోంది. తమ త్రైమాసిక ఫలితాల్లో నెట్ ప్రాఫిట్ దాదాపు 69శాతం పెరగడంతో ఈ షేర్లు ర్యాలీ తీస్తున్నాయి. నిర్వాహక ఆదాయ 29శాతం పెరిగి రూ.1343 కోట్లకు చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో ఇది రూ.1038కోట్లుగా ఉంది. ఈ డిసెంబరు త్రైమాసికంలో అధిక గ్రాస్ మార్జిన్లు సాధించడంతో ఈ షేరు సోమవారం మార్కెట్లో కళకళలాడాయి. గత రెండు త్రైమాసిక ఫలితాల కంటే, ఈ డిసెంబరు త్రైమాసిక ఫలితాలు బలంగా ఉండటంతో పలు బ్రోకింగ్, రేటింగ్ సంస్థలు ఈ స్టాక్స్‌పై అంచనాలను పెంచేశాయి. దివీస్ లాబ్స్ షేర్ల మీద 2020-2021 ఆర్థిక సంవత్సరాలకు గానూ ఇపిఎస్ ఎస్టిమేట్స్‌ను 15 నుంచి 20శాతానికి పెంచాయి బ్రోకరేజ్ సంస్థలు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి



దివీస్ మరింత ప్రాఫిట్‌ను అందించనుందని ప్రముఖ బ్రోకింగ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

జి గ్రూప్, దివాన్ హౌసింగ్ పతనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: గత వారం విక్రయాలతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేరు మరోసారి కుదేలైంది. మొదట ఎన్ఎస్ఇలో 7శాతం తగ్గి 319వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. ప్రస్తుతం నష్టాలను పూడ్చుకుని



దాదాపు యథాతథంగా రూ.355వద్ద ట్రేడవుతోంది. కాగా గ్రూప్‌లోని ఇతర షేరు జీ మీడియా కార్పొరేషన్ 4శాతం క్షీణించి రూ.13కు చేరగా, జీ లెర్న్ 4 శాతం తగ్గి రూ.27దిగువన ట్రేడవుతోంది. ఇక డిష్‌టివి కూడా 2.5శాతం నీరసించి రూ.24కు చేరింది. ఇదే విధంగా ఎస్సెల్ ప్రొప్యాక్ రెండు శాతం క్షీణించి రూ.106వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.104వరకూ డీలాపడింది. దివాన్ హౌసింగ్ షేరు కోబ్రాపోస్ట్ ఆరోపణల కారణంగా ఈ మధ్యకాలంలో ఈ షేరు డీలా పడుతోంది. దీంతో మొదట ఎన్ఎస్ఇలో ఈ షేరు 13శాతం క్షీణించింది. రూ.97దిగువన ఐదేళ్ల కనిష్టానికి చేరింది. తర్వాత కంపెనీ యాజమాన్యం మరోసారి వివరణ ఇవ్వడంతో కోలుకుంది. ప్రస్తుతం 2.6శాతం క్షీణించి రూ.108వద్ద ట్రేడవుతోంది. గత ఆరు నష్టాల బాటలోనే ట్రేడవడం విశేషం. కాగా, షెల్ కంపెనీలకు నిధులను మళ్లించడం ద్వారా ఆస్తుల కొనుగోలు చేపట్టినట్లు దివాన్ హౌసింగ్‌పై కోబ్రాపోస్ట్ ఆరోపణలు చేయగా, కంపెనీ ప్రతిష్టను కొల్లగొట్టేందుకు చేసిన కుట్రగా వీటిని దివాన్ హౌసింగ్ యాజమాన్యం పేర్కొన్న సంగతి విదితమే.

2020లో ఆర్థిక మాంద్యం లేనట్లే: జెపి మోర్గాన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: అంతర్జాతీయ పారిశ్రామిక రంగాన్ని ఆర్థిక మాంద్యం భయాలు వెన్నాడుతున్న వేళ ప్రపంచ ప్రసిద్ధి రేటింగ్ సంస్థ జెపి మోర్గాన్ గుడ్‌న్యూస్ అందించింది. ఇప్పట్లో ప్రపంచ ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశం లేదని అంచనా వేసింది. 202 సంవత్సరంలో ఆర్థిక మాంద్యం ఉండకపోవచ్చన జెపి మోర్గాన్ వెల్లడించింది. ఫెడరల్ రిజర్వ్ వైఖరిలో మార్పురావడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని, ఇప్పట్లో ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఉండకపోవచ్చని అంచనా వేసింది. ఇన్వెస్టర్లకు ఆర్థిక మాంద్యం భయాల నుంచి ఇక విముక్తి లభించనున్నట్లు జెపి మోర్గాన్ అంచనా వేసింది. తాజా అంచనాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లోకి పెట్టుబడులు పెరిగే అవకాశముంది. 2019 ద్వితీయార్థం నుంచి పెట్టుబడులు భారీగా పెరిగే అవకాశముందని అంచనా. ఫెడరల్



రిజర్వ్ చర్చల మేరకు ఉపాధి కల్పన మెరుగవడం, ద్రవ్యోల్బణం కట్టడిలో ఉండడం జరిగితే 2020లో ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశం లేదని జెపి మోర్గాన్ తేల్చి చెప్పింది.

టైటాన్ అప్, బెర్జర్ డౌన్

ముంబై, ఫిబ్రవరి 4: ఈ ఆర్థిక సంవత్సరంలో టైటాన్ సంస్థ నికర లాభం 43శాతం పెరిగి రూ.416కోట్లకు చేరింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నికర విక్రయాలు 34శాతం పుంజుకొని



రూ.5872కోట్లకు చేరింది. నిర్వహణ లాభం 31శాతం పెరిగి రూ.585 కోట్లకు చేరింది. ఇబిటా మార్జిన్లు 10.5శాతం నుంచి 10.3 శాతానికి స్వల్పంగా క్షీణించాయి. కాగా ఫలితాల కారణంగా సిఎల్ఎస్ఎ, మెక్వారీ, ఎడిల్వీజ్ తదితర బ్రోకింగ్ సంస్థలు టైటాన్ షేర్లు ఔట్‌ఫెర్ఫార్మ్ రేటింగ్‌ను ప్రకటించాయి. షేరుకి రూ.1100నుంచి 1185స్థాయిలో టార్గెట్ ధరను ప్రకటించాయి. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 5శాతం పెరిగి రూ.1040వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.1050 వరకూ పెరిగింది. అదేవిధంగా బెర్జర్ పెయింట్స్ కూడా కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో బెర్జర్ పెయింట్స్ నికర లాభం స్వల్పంగా 2.5శాతం పెరిగి రూ.134 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం మాత్రం 21శాతం పెరిగి రూ.1632 కోట్లకు చేరింది. అయితే వ్యయాలు 23శాతంపైగా పెరిగి రూ.1427 కోట్లుగా నమోదయ్యాయి. కాగా, నిర్వహణ లాభం దాదాపు 8శాతం పెరిగి రూ.251కోట్లకు చేరింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 5.3శాతం క్షీణించి రూ.308 వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.319 నుంచి 298మధ్య హెచ్చుతగ్గులను చవిచూసింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
బాటాఇండియా	1185.65	3.65
ఒఎన్‌జిసి	246.25	3.14
యాక్సిస్‌బ్యాంకు	720.50	0.45
బ్రిటానియా	3266.00	0.46
శ్రీసిమెంట్	15906.90	0.79
ఇండియన్ హోటల్స్	144.90	0.80
భెల్	64.95	0.93
టిసిఎస్	2050.25	1.00
బజాజ్‌ఆటో	2642.50	1.53
హెచ్‌సిఎల్	1044.80	0.09
మారుతిసుజుకి	6988.20	0.37

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

అదానీపవర్	39.75	-10.07
అపోలోటైర్స్	200.15	-3.70
గ్లెన్‌మార్క్	646.30	-2.35
లూపిన్	855.90	-3.08
హిండాల్కో	204.20	-3.41
బయోకాన్	652.45	-2.07
ఐటిసి	277.10	-1.34
నాట్కోఫార్మా	681.60	-1.42
భారతీఎయిర్‌టెల్	306.55	-1.70
డాబర్‌ఇండియా	447.45	-0.97
పిఎన్‌బి	73.15	-1.01

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్ 395 Hyderabad
నెక్ రేట్లు (5 - 2 - 2019) NECC RATES
(రిటైల్ ధర రూ4.55 (Retail Price Rs.4.55)

విజయవాడ	395	Vijayawada
గోదావరి	395	Godavari
విశాఖపట్నం	395	Visakha
వరంగల్	397	Warangal
చిత్తూరు	428	Chittoor
చెన్నై	435	Chennai
ముంబయి	450	Mumbai
న్యూఢిల్లీ	412	New Delhi
కోల్‌కతా	426	Kolkata
బెంగళూరు	425	Bangalore
నమక్కల్	425	Namakkal

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఫిబ్రవరి 4: దేశీయ స్టాక్ మార్కెట్లు ప్రారంభంలో నీరసంగానే మొదలయ్యాయి. చివర్లో కొంత కోలుకున్నాయి. మధ్యాహ్న ట్రేడింగ్‌లో యూరోపియన్ మార్కెట్లు ఫ్లాట్‌గా ప్రారంభమైన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా కొంత సమయం అటూ ఇటుగా ట్రేడయ్యాయి. ఆసియాలో చైనా సహా పలు మార్కెట్లకు సెలవు కాగా, వారాంతాన అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. కాగా, లాభనష్టాల మధ్య కన్సాలిడేటెడ్ అయిన సెన్సెక్స్ ఆఖరికి 113పాయింట్లు పుంజుకొని 36,583వద్ద స్థిరపడింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ నిఫ్టీ కూడా 19పాయింట్లు పెరిగి 10.912వద్ద స్థిరపడింది. కాగా ఇంట్రాడేలో సెన్సెక్స్ 36623నుంచి 36,225మధ్య ఊగిసలాడగా, నిఫ్టీ 10.928వద్ద గరిష్టాన్ని, 10,814వద్ద కనిష్టానికి చేరింది. ఎన్ఎస్ఇలో ఫార్మా 1.8శాతం, మీడియా, రియల్టీ, మెటల్, పిఎస్‌యు బ్యాంకులు, ఆటో రంగాలు 1.4శాతం నుంచి 0.5శాతం మధ్య నీరసించాయి. ప్రైవేట్ బ్యాంకులు 0.4శాతం పెరిగాయి. నిఫ్టీ దిగ్గజాలలో టైటాన్, ఒఎన్‌జిసి, ఆర్ఐఎల్, ఐషర్ ఇండియా, బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా



బ్యాంకు, టిసిఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి, మారుతి సుజుకి 3.4శాతం నుంచి 0.6శాతం మధ్య పెరిగాయి. అయితే ఐబి హౌసింగ్, హిండాల్కో, ఎస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్, సిప్లా, ఎన్‌టిపిసి, జీ, ఎంఅండ్ ఎం, డాక్టర్ రెడ్డీస్ 4.2శాతం నుంచి 2 శాతం మధ్య డీలాపడ్డాయి. మార్కెట్లు కోలుకున్నప్పటికీ చిన్న షేర్లలో అమ్మకాలు కొనసాగాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్సులు ఒక శాతం స్థాయిలో నీరసించాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1771నష్టపోగా, 787 మాత్రమే పుంజుకున్నాయి. రియల్టీ షేర్లలో ఫీనిక్స్, ఇండియా బుల్స్, యూనిటెక్, బ్రిగేడ్, డిఎల్ఎఫ్ 5.3శాతం నుంచి 1.3శాతం మధ్య క్షీణించాయి. ఫార్మా షేర్లలో అరబిందో ఫార్మా, లూపిన్, గ్లెన్‌మార్క్, బయోకాన్, పిరమల్ 5.2శాతం నుంచి 2.25శాతం మధ్య క్షీణించాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	74
డ్రెస్స్‌డ్	(Dressed)	96
విత్ స్కిన్	(with skin)	139
స్కిన్‌లెస్	(Skinless)	158

బులియన్ ధరలు

	4 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

మార్కెట్లోకి రెనాల్ట్ క్విడ్


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: భారత ఆటోమొబైల్ దిగ్గజం రెనాల్ట్ కొత్త కారును లాంచ్‌చేసింది. తన ఎంట్రీ లెవల్ కారు రెనాల్ట్ క్విడ్‌లో కొత్త కారును సోమవారం భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. దీని ధర రూ.2.67లక్షల నుంచి 4.63లక్షలుగా నిర్ణయించింది. మెరుగైన భద్రతా ఫీచర్స్‌తో దీన్ని భారతీయ కస్టమర్లకు అందుబాటులోకి వచ్చింది. 0.8లీటర్, ఒక లీటరు పెట్రోల్ ఇంజిన్లలో మాన్యువల్, ఆటోమేటెడ్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లలో కొత్త క్విడ్ లభించనుంది. అత్యాధునిక భద్రత నిబంధనలతోపాటు, పాదచారుల భద్రతకు అనుగుణంగా తమ కొత్త ఆకరు ఉంటుందనీ, ముఖ్యంగా ఎబిఎస్‌తో ఎలక్ట్రానిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ లాంటి ఫీచర్లను ఇందులో కలిపినట్లు కంపెనీ తెలిపింది. అలాగే స్పీడ్, ఎయిర్‌బ్యాగ్ రిమైండర్ ఫీచర్, 17.64సెం.మీ టచ్ స్క్రీన్ మీడియా, నావిగేషన్ సిస్టం, కెపాసిటివ్ టచ్‌స్క్రీన్‌తోపాటు ఆండ్రాయిడ్, ఆపిల్ కారు ప్లేలకు అనుగుణంగా పుష్ టు టాక ఫీచర్ అందించినట్లు తెలిపింది. కాగా, 2.75కు పైగా యూనిట్ల అమ్మకాలతో



భారత్ మార్కెట్లో రెనాల్ట్‌కు క్విడ్ విజయవంతమైన కారుగా నిలిచింది.

హెచ్‌జి ఇన్‌ఫ్రా, పరాగ్ మిల్క్ పైపైకి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో హెచ్‌జి ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ నికర



లాభం 88శాతం పెరిగి రూ.35 కోట్లను దాటింది. మొత్తం ఆదాయం కూడా 71శాతం పెరిగి రూ.554 కోట్లకు చేరింది. కంపెనీలో ప్రమోటర్లకు 73.74శాతం వాటా ఉంది. కాగా, ఫలితాల వల్ల ప్రస్తుతం ఎన్ఎస్ఇలో హెచ్‌జి ఇన్‌ఫ్రా షేరు 3.7శాతం పెరిగి రూ.209వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.216 వరకూ పెరిగింది. అదేవిధంగా పరాగ్ మిల్క్‌ఫుడ్స్ షేరు కూడా ఈ ఏడాది ఆర్థిక ఫలితాల్లో మూడవ త్రైమాసిక ఫలితాల్లో నికర లాభం 21శాతం పెరిగి రూ.31కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా 15శాతం పెరిగి రూ.601కోట్లను దాటింది. స్టాండెలోన్ ప్రాతిపదికన కూడా నికర లాభం 28శాతం పెరిగి రూ.30.6కోట్లకు చేరింది. కంపెనీలో ప్రమోటర్లకు 45.96శాతం వాటా ఉంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 2.3శాతం పుంజుకొని రూ.209 వద్ద ట్రేడవుతోంది.

కుప్పకూలిన అడాగ్ షేర్లు

ముంబై, ఫిబ్రవరి 4: రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) దివాళా పిటిషన్ దాఖలు చేయనున్నట్లు వెలువడ్డ వార్తలు అనిల్ ధీరుభాయ్ అంబానీ గ్రూప్ (అడాగ్)లోని ఇతర షేర్లు కూడా షాక్‌నిచ్చింది. ఇన్వెస్టర్లు విక్రయాలకు మొగ్గు చూపడంతో ఈ షేర్లనీ పతనమవుతున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఆర్‌కామ్ షేరు 42శాతం క్షీణించింది. క్రితం ముగింపు రూ.11.60కాగా, రూ.6.75వద్ద ప్రస్తుతం ట్రేడవుతోంది. ఈ దారిలోనే రిలయన్స‌ కేపిటల్ 12.5శాతం డీలాపడి రూ.166దిగువన ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.157వద్ద 52వారాల కనిష్టానికి చేరింది. ఎన్ఎస్ఇలో అడాగ్ గ్రూప్‌లోని రిలయన్స‌ పవర్ కూడా 13శాతంపైగా క్షీణించాయి. రూ.23వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.22.65వద్ద సరికొత్త కనిష్టానికి చేరింది. ఇదే విధంగా రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేరు 9.5శాతం డీలాపడి రూ.242వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.237 వద్ద ఏడాది కనిష్టానికి చేరింది. ఇక రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ 9.5శాతం క్షీణించి రూ.31.5వద్ద ట్రేడవుతోంది. రిలయన్స్ నావల్ 13శాతం క్షీణించి రూ.1025వద్ద 52వారాల కనిష్టానికి చేరింది. రిలయన్స్ నిప్పన్ లైఫ్ కూడా 1.5శాతం పతనమై రూ.134కు చేరింది. సుమారు రూ.40వేలకోట్ల మేర అప్పుల్లో కూరుకుపోయి ఆర్‌కామ్ దివాళా పిటిషన్ వేసేందుకు నిర్ణయించుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. రుణ పరిష్కారాలకు సంబంధించిన అంశంలో 40 రుణదాత సంస్థల నుంచి సంపూర్ణ అనుమతి లభించకపోవడంతో ఆర్‌కామ్‌తాజా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గత 18 నెలలుగా ఆస్తుల అమ్మకాల ద్వారా రుణ చెల్లింపులకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రుణ పరిష్కార అంశం ముందుకు సాగలేదని ఆర్‌కామ్ తెలియచేసింది.



ఫుడ్ ప్రాసెసింగ్‌లో ముందడుగు

రూ.1,145 కోట్లతో 11,182 యూనిట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీని కూడా ఏర్పాటు చేసింది. రైతులు పండించిన పంటలను మహిళా సంఘాలు నేరుగా కొనుగోలు చేసి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో వాటిని ప్రాసెస్ చేసి దేశ, విదేశాలకు ఎగుమతి చేయాలని నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించే వివిధ ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు, డ్వాక్రా మహిళలకు ఉపాధి పెరుగనుంది. ఈవిధంగా మహిళా సంఘాలను బలోపేతం చేయడంతోపాటు, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో పండిన పంటల ఉత్పత్తులను విదేశాలకు మార్కెటింగ్ చేసి రైతులకు మంచి ధరలు వచ్చేలా బృహత్ ప్రణాళికలను వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. ఈ ప్రణాళికను అతి త్వరలో రాష్ట్రంలో అమలు చేసే ప్రక్రియ ప్రారంభమైనట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో 2019-20 సంవత్సరంలో 11,182 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని నాబార్డు లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 1,145 కోట్ల రూపాయలను రుణాలుగా బ్యాంకులు సమకూర్చనున్నాయి. కాగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ విషయమై అధికారులు పలు అంశాలపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తున్నారు. మహిళా సంఘాలు ఇప్పటి వరకూ చేపట్టిన చిరు వ్యాపారాలు, వాటి ఆర్థిక ప్రకగతిని, అందులో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులతోపాటు, మార్కెటింగ్ వ్యవస్థను పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకూ గుర్తించిన అంశాలతో మంగళవారం ఉన్నత స్థాయి సమావేశాన్ని కూడా నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలు అత్యధిక సభ్యులు, రుణాల చెల్లింపులో రికార్డులు సాధించాయి. రాష్ట్రంలో మొత్తం 30 జిల్లా సమాఖ్యలు, 553 మండల సమాఖ్యలు, 17,750 గ్రామ సమాఖ్యలు ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద 4,12,455 మహిళా సంఘాలు ఉండగా వాటిలో 45,09,414 మంది సభ్యులుగా ఉన్నారు. సహకార చట్టం కింద ఇంత పెద్ద మొత్తంలో నమోదైన సంఘాలు రాష్ట్రంలో ఉండడం విశేషం. మహిళా సంఘాలు 99.01 శాతం మేర అప్పులను చెల్లిస్తూ మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2014-18 మధ్య దాదాపు 25 వేల కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకున్న మహిళా సంఘాలు వాటిని తిరిగి చెల్లించారు. పేదరిక నిర్మూలనా సంస్థ సర్వే ప్రకారం రుణాలు తీసుకుంటున్న మహిళల్లో దాదాపు 15,618 మంది మహిళలు చిరు వ్యాపారాలు, కుటీర పరిశ్రమలను నిర్వహిస్తున్నారు. పాపడ్, స్నాక్స్, మక్క అటుకులు, పచ్చళ్లు, సీతాఫలాల గుజ్జు, మామిడి గుజ్జు వంటి వాటిని ఉత్పత్తి చేస్తున్నారు. అయితే చాలా మంది మార్కెటింగ్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయలేక, స్థానికంగా అమ్ముకుంటున్నారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రత్యమ్నాయ మార్గాల వంటి వాటిపై సెర్ప్ అధికారులు ఒక నివేదికను కూడా సిద్ధం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు అనుగుణంగా చిరు ధాన్యాల పరిశ్రమలను రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నారు. ఉత్పత్తులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు చేరిన తర్వాత మహిళా సంఘాల సభ్యులు ప్రాసెసింగ్, మార్కెటింగ్ చేస్తారు. ఈ ప్రక్రియకు మూడు నెలల కాలం పట్టినా, మళ్లీ కొత్త పంట రావడానికి మరో మూడు నెలలు ఖాళీగా ఉండాల్సి వస్తుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ సమయంలో వారికి ఉపాధి, అదనపు ఆదాయం కల్పించేందుకు చిరు ధాన్యాల పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నారు. కాగా చిరు ధాన్యాలు, పప్పు దినుసులను పండించేందుకు అనువైన భూములను గుర్తించి రైతులను ఆ పంటల వైపు మళ్లించనున్నారు. ఈనేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు జాతీయ వ్యవసాయ బ్యాంకు (నాబార్డు) పచ్చ జెండా ఊపినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని బ్యాంకర్లకు ఇప్పటికే నాబార్డు దిశానిర్దేశం చేసింది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమపై దృష్టిసారించడం ద్వారా వ్యవసాయ పంట ఉత్పత్తుల్లో వృధాను అరికట్టడం, విలువ ఆధారిత అదనపు ఉత్పత్తులను మహిళా సంఘాలు తయారు చేసి అధిక లాభాలాను ఆర్జించడానికి వీలవుతుందని నాబార్డు అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగానే ఈ ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యత కల్పించింది. జిల్లాల నుండి సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ప్రాసెసింగ్ యూనిట్లు, వాటికి రుణాలను ఖరారు కూడా చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నాబార్డు రూపొందించిన ప్రతిపాదనల్లో 667 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు, 899 డెయిరీ ఉత్పత్తి యూనిట్లు, 482 రైస్ మిల్లులు, 345 ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. వీటితోపాటు 22 కాటన్ సీడ్ ఆయిల్ యూనిట్లు, 74 దాల్ మిల్లులు, 180 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 84 మసాలా గ్రైం డింగ్ యూనిట్లు, 14 మీట్ ప్రాసెసింగ్ యూనిట్లు, 3వేల నూనె మిల్లులు ఉన్నాయి. ఈ ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లకు అవసరమైన ధా న్యాలు, పప్పులు, నూనె గింజలు, పండ్లు, కూరగాయలు, పాలు, మాంసం, కోళ్లు, చేపలు వంటి వాటిని పంట కాలనీల ద్వారా నిర్దేశిత ప్రాంతాల నుండి సేకరి స్తారు. వీటిని మహిళా సంఘాలు ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ చేయనున్నాయి.

మసకబారుతున్న పిచయ్ ప్రతిభా పాటవాలు?


వాషింగ్టన్, ఫిబ్రవరి 4: ప్రపంచంలోని ఇంటర్ నెట్ కంపెనీ అయిన, అత్యధిక లాభాలు గడిస్తున్న గూగుల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సుందర్ పిచాయ్ ఆ సంస్థకు చెందిన ఉద్యోగుల నమ్మకం, ఆయన నాయకత్వంపై ఉన్న ఉత్సాహం క్రమంగా తగ్గిపోతున్నదా? గతంలో వున్న పట్టు క్రమంగా కోల్పోతున్నారా? ఈ సందేహానికి కారణం ఇటీవల విడుదలైన ఒక సర్వేలో పాల్గొన్న గూగుల్ ఉద్యోగులు ఇచ్చిన సమాదానాలు చాలావరకు పిచాయ్ నాయకత్వానికి వ్యతిరేకంగా వుండటంతో ఈ అనుమానం తలెత్తుతుంది. ప్రతీ ఏటా సంస్థ ఉద్యోగుల్లోని వారి అభిప్రాయాలను ఒక సర్వేలో నమోదుచేస్తారు. వాటిల్లో నాయకత్వం వహిస్తున్న పిచాయ్‌పై పలు ప్రశ్నలు సందించారు. వాటికి వచ్చిన సమాదానాల్లో చాలా వరకు అయనకు అనుకూలంగా లేకపోవడం ఒక విశేషం. గత సంవత్సరంతో పోల్చితే అయన పని తీరుపట్ల అసంతృప్తి వ్యక్తం అయ్యింది. గత సంవత్సరం 78శాతం అను కూలంగా వచ్చినా, సమాధానాలు ఈ సంవ త్సరం మరో 10శాతం పడిపోయాయి. పిచెయ్ నాయకత్వంపైన, ఆయన టీంపైన వున్న నమ్మకాన్ని వెలువరిస్తూ 18 శాతం మంది వ్యతిరేకంగా సమాదానం చేప్పారు. అయితే గూగుల్ సంస్థ ప్రతినిధులు ఈ సర్వేపై వ్యాఖ్యానించడానికి నిరా కరించారు. గూగుల్ సంస్థ అధిక జీతాలకు, విలాసవంతమైన పని పరిస్థితులకు పెట్టింది పేరు. క్రమంగా పరిస్థితు



లు దిగజారుతున్నాయని సర్వేలో సందేహాలు వ్యక్తమయ్యాయి. కొంత మంది సాంకేతిక నిపుణులు ఇతర కంపెనీలకు తరలిపోతున్నారని కూడా సర్వేలో పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సంవత్సరం మేనేజిమెంట్‌కు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడినది. ఇక పిచేయ్‌కు సంబంధించి గత సంవత్సరంతో పోల్చితే 75శాతం అనుకూలంగానూ, 13శాతం ప్రతికూలంగానూ సమాధానాలు చెప్పారు.

దూసుకుపోతున్న టి సిరీస్

ముంబై, ఫిబ్రవరి 4: ప్రముఖ గాయకుడు టి-సిరీస్ అధినేత కుల్షన్‌కుమార్ ప్రారంభించిన టి-సిరీస్ కంపెనీ సంచలనం కలగజేస్తున్నది. ఈ కంపెనీ విడుదలచేసిన వీడియోలు చూస్తున్న వారి సంఖ్య నానాటికి పెరుగుతుంది. స్విడన్‌కు చెందిన యూట్యూబ్ కూడా అదికమించి దానిని ఓడించే దిశగా టి-సిరీస్ ముందుకు సాగుతుంది. ప్రపంచంలో అత్యధికంగా చూసే చానల్‌గా టి-సిరీస్ రికార్డును నెలకోల్పంది. టి-సిరిస్ పోస్ట్ చేసిన వీడియోలను 60 బిలియన్లను మంది వీక్షించారు. 2000లో భూషన్ కుయార్ టి-సిరీస్‌ను డిజిటల్ వేదికపై అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. బాలీవుడ్ నీడన టి-సిరీస్ దాదాపు 101 మిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా ఎదిగింది. టాప్‌స్టార్ సినిమాల మ్యూజిక్‌లను ఈ క ంపెనీ విడుదల చేసింది. గురు రంధ్వా వంటి పాప్‌స్టార్లతో ఒప్పందాలను చేసుకుని ఆల్బంలను విడుదల చేసింది. గతి మర్చిన జియో: 2000 లో వెబ్ ప్లాట్‌ఫామ్‌కి పైకి వచ్చేసరికి భారత్‌లో 20మిలియన్ల మంది నెట్ వినియోగదారులు ఉన్నారు. భారత్‌లో వెల్లువెత్తిన స్మార్ట్‌ఫోన్ విప్లవం టి-సిరీస్ దశ దిశను మార్చేసింది గత ఏడాది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్ అవతరించింది. తొలిస్థానంలో చైనా ఉంది. దీనికి తోడు మార్కెట్లోకి రిలయన్స్ జియో రాకతో టి-సిరీస్ జోరు పెరిగిపోయింది. ఇపుడు దేశంలో 560 మిలియన్ల మంది నెట్ వినియోగదారులయ్యారు. ఇది టి-సిరీస్ దశను



మార్చేసింది. గత మూడేళ్లలో ఈ సంస్థకు సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం భారత్‌లో 0.76డాలర్లకే ఒక గిగాబైట్ డేటా లభిస్తోంది. భారత్‌లో నిరక్షరాస్యుల సంఖ్య అధికంగా ఉండటంతో అత్యధిక మంది మ్యూజిక్,సినీపాటలనే చేసేందుకు యూట్యూబ్‌ను వినియోగిస్తున్నారు. ఫలితంగా భారత్‌లో జియోకిందే నెలకు బలియన్ గిగాబైట్ల డేటాను వినియోగిస్తున్నారు. ఇవన్నీ టి-సిరీస్‌కు కలిసొచ్చాయి. దూసుకోస్తున్న టి-సిరీస్‌ను అడ్డుకోవడానికి ప్యూడిపై రకరకాల ఎత్తులు వేస్తోంది. సబ్‌స్క్రైబర్లను పెంచుకోవడానికి ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ మీద ప్యూడిపై మిలియన్ డాలర్లను వెచ్చించి బిల్‌బోర్డును ఏర్పాటు చేసింది. దీనకితోడు బ్రిటన్‌లోని ఒక రాజకీయ పార్టీ కూడా రంగంలోకి దిగి ప్యూడిపైకు అనుకూలంగా ట్వీట్ చేయించింది. చివరికి ప్రఖ్యాత వాల్‌స్ట్రీట్ జర్నల్‌ను హ్యాక్ ఏసి ప్యూడిపైకి అనుకూలంగా పోస్టు పెట్టారు. ప్యూడిపై అభిమాని ఒకరు భారత్ టి-సిరీస్ ఆఫీస్ వద్ద హంగామా సృష్టిం చాడు. కానీ ఏది ఏమైనా ఇపుడు టి-సిరీస్ ప్యూడిపై మధ్య యుద్ధం ఆన్‌లైన్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. టి-సిరీస్ దూకుడు చూస్తుంటే త్వరలోనే ప్యూడిపైను దాటే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

మార్కెట్లో పట్టు కోల్పోతున్న భారతీయ స్మార్ట్‌ఫోన్ కంపెనీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తిలో ఒకప్పుడు సంచలనం కలగజేసిన మైక్రోమ్యాక్స్, లావా, కార్బన్, ఇంటెక్స్ వంటి భారతీయ కంపెనీలు ఇపుడు చైనా పోటీని తట్టుకోలేక అల్లాడిపోతున్నాయి. అటు సాంకేతికంగానూ, నాణ్యతాపరంగానూ చైనా ఉత్పత్తిచేసె ఫోన్‌లతో పోటీచేయలేక వెనక బడిపోతున్నాయి. 2014లో విజృంభించి ఆ రకమైన ఫోన్‌లను అందించి అగ్రస్థానాన్ని పొందింది. అయితే క్రమంగా చైనా ఆధిక్యత సాదించి మైక్రోమ్యాక్‌ను మట్టి కరిపించింది. ఒకపుడు స్మార్ట్‌ఫోన్‌లలో 46శాతం వాటా వున్న చైనా, రెండేళ్ల తిరిగేకాళ్లా 60శాతం మార్కెట సాధించింది. వరుసక్రమంలో మొదటి ఐదు పెద్ద కంపెనీలు చైనావే కావడం బట్టి



భారతీయ స్మార్ట్ ఫోన్‌ల ఉత్పత్తి 50శాతం వుండగా, ఇపుడు మార్కెట్ షేరు 9శాతనికి పడిపోయింది.చైనా బ్రాండ్స్ దాదాపు 60శాతం తమ కైవసం చేసుకున్నాయి. ఒకపుడు చైనాతో పోటీ పడి విజయం సాదించిన కంపెనీ ఇపుడు పోటీలో వెనుకపడిపోయి నామ రూపాలు లేకుండా వెనక్కి వెళ్లిపోయాయి. భారతీయులు మంచి బ్యాటరీ బ్యాకప్స్ వున్న ఫోన్‌లను కొనడం ప్రారంభించినప్పుడు మైక్రోమ్యాక్స్ చూస్తే మన బ్రాండ్లు ఎంత దిగజారిపోయాయో అర్థం అవుతుంది. జియోమి చైనా సంస్థ భారత దేశంలో స్మార్ట్‌ఫోన్‌ల విక్రయాన్ని ప్రారంభించ గానే రాత్రికి రాత్రే పెరుగుదల నమోదు అయ్యింది. ఆతరువాత మర్కెట్లోకి వచ్చిన ఒప్పో, వివో కంపెనీలు కూడా బాగా హిట్‌అయ్యాయి. మంచి ఫీచర్స్‌తో తక్కువ ధరలతో చూడముచ్చటి చైనా ఫోన్‌లు అంతటా దొరకడం చైనా ఆధిక్యానికి కారణం. ఇక హార్డ్‌వేర్ రంగంలోనూ, సాఫ్ట్‌వేర్ రంగంలోనూ చైనా ప్రగతిని సాధించింది. ఎప్పటికప్పుడు కొత్తఫోన్లను మార్కెటుకు విడుదలచేస్తూ చైనా బ్రాండ్లు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నాయి. ఇక భారతీయ కంపెనీల మార్కెట్ పరిస్థితి దిగజారింది. మైక్రోమ్యాక్స్ అమ్మకాలు కేవలం 5శాతం మాత్రమే. లావా అమ్మకాలు 2శాతం మాత్రమే, ఇంటెక్స్ పరిస్థితి మరీ ఘోరం. 6శాతం మాత్రమే. వివో మార్కెట్ షేరు 5శాతం నుంచి 9శాతానికి పెరిగింది. ఓప్పో 5శాతం నుంచి 8శాతానికి పెరిగింది. చైనా బ్రాండ్లన్నీ నూరు శాతం విజయం సాధించాయని చెప్పలేం. లేటకో కంపెనీ అసలు ఇపుడు మార్కెట్లోనే లేదు. జియోనీ కంపెనీ ఇప్పటికీ ఒడిదుడుకుల్లోనే వుంది. స్థానిక మార్కెట్లు అర్థం చేసుకోకుండా తమ ఉత్పత్తులను భారతదేశంలో విడుదల చేసిన చైనా కంపెనీలు అన్ని దెబ్బతిన్నాయి. మైక్రోమ్యాక్స్, లావా కంపెనీలు దిగువస్థాయి స్మార్ట్‌ఫోన్లలో తమ అధిక్యాన్ని నిలబెట్టుకుంటున్నాయి. రిలయన్స్ జియో కూడా చెప్పుకో దగ్గ కంపెనీయే 5వేల రూపాలయలు ఖరీదులో వున్న స్మార్ట్‌ఫోన్ కంపెనీలు పరిస్థితి పరవాలేదు. అవన్నీ ఇండియన్ బ్రాండ్స్ కావడం విశేషం. ఫీచర్ ఫోన్ నుంచి స్మార్ట్‌ఫోన్‌లకు మారే వారంతా చైనాఫోన్‌లను కొంటున్నారు. మూడువేల రూపాయలకు వచ్చే ఫోన్‌లను భారతీయులు చాలా మంది కొంటున్నారు. కొన్ని బారతీయ కంపెనీలు స్మార్ట్‌ఫోన్‌లను, ఫీచర్‌ఫోన్‌లను కలిపి అమ్ముతున్నారు. కొత్తగా ఈ-కామర్స్ రంగంలో వచ్చిన సవరణలు పరిశీలిస్తే డిస్కౌంట్స్ ముందుముందు పెద్దగా లభించకపోవచ్చు. ఆన్‌లైన్ బిజినెస్ కష్టంగా మారే రోజుల్లో రిటైల్ అవుట్‌లెట్స్ తెరిచి ప్రత్యక్ష అమ్మకాలు ప్రారంభిస్తే పరవాలేదు కాని లేకపోతే కష్టమే.

వ్యవసాయ భూములపై 'రియల్' పడగ

- తగ్గుతున్న పంటపొలాలు
- అనధికారిక వెంచర్లతో నష్టపోతున్న కొనుగోలుదారులు
- అక్రమ లేఅవుట్లపై అధికారుల దృష్టి

ప్రభాతవార్త,ప్రతినిధి-వరంగల్ రూరల్: పచ్చని పొలాలు ఇళ్ల ప్లాట్లుగా రూపాంతరం చెందుతున్నాయి. గత దశాబ్ద కాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వ్యవసాయ భూములను ఇళ్ల ప్లాట్లుగా మార్చి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈపరిణామంతో గతంలో వరి పంటలు వేసే భూములు ప్రస్తుతం ఇళ్ల ప్లాట్లుగా మారాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది క్రితం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. దీంతో జిల్లా కేంద్రాలుగా ప్రకటించిన వెంటనే మెయిన్ రోడ్డు సమీపంలోని భూములకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. నిబంధనల ప్రకారం రియల్ ఎస్టేట్లు వ్యాపారం చేసేవారు గ్రీనరీ,ఇతర డెవలప్‌మెంట్ కోసం 10శాతం స్థలాన్ని కేటాయించాల్సి ఉంది. ఇదేగాక మున్నిపాలిటీల నుంచి అనుమతి పొందాలి. అయితే గతంలో గ్రామపంచాయితీల నుంచి అనుమతి పొందారు. పంచాయితీలు నగర పంచాయితీలు,మున్సిపాలిటీలుగా రూపాంతం చెందాయి. కొత్త నిబంధనలకు అనుగుణంగా లే అవుట్లు లేని వాటిని రెవెన్యూ అధికారులు గుర్తించారు. అనధికారికంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటు చేసిన వారికి ఆర్డీఓలు నోటీసులు జారీ చేశారు. ఇందులో వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేటలోనే దాదాపు 56 వెంచర్లు ఉండగా వీటిలో కేవలం అయిదు వెంచర్లుకు మాత్రమే లే అవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇతర ప్రాంతాల్లో వెంచర్లు రూపొందించిన వారు నగరపంచాయితీ నిబంధనలకు అనుగుణంగా లే అవుట్లు ఉండాలని అధికారులు హుకూం జారీ చేశారు. ఈమేరకు ఒక కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ నర్సంపేటలో ఎలాంటి పురోగతి లేదని స్థానికులు వాపోతున్నారు. ఇళ్ల లేనివారు తక్కువ ధరకే లభిస్తుందని అనధికారికంగా రూపొందించిన ఇళ్లపాట్లు కొనుగోలు చేసి అనేక మంది దగా పడిన సంఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. 'తిలాపాపం తలాపిడికెడు' అన్న చందాన రియల్ ఎస్టేట్ దందా వెనుక కొందరు రాజకీయ నేతల హస్తం ఉందనే విమర్శలు బలంగా వినిపిస్తు న్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటు తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరిస్తోంది. ఫలితంగా రెండు పంటలు పండే వ్యవసాయ భూములు సైతం ఇళ్ల ప్లాట్లుగా రూపొందుతున్నాయి. వ్యవసాయ భూములను కమ్మర్షియల్ విధానంకు మార్చాలంటే నాళా ఫీజును చెల్లించాల్సి ఉంది. ఈపరిణామం వల్ల ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడే ముప్పు లేకపోలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యంగా హైదరాబాద్ నేషనల్ హైవే అనుకొని ఉన్న వ్యవసాయ భూములు వందల ఎకరాల్లో వెంచర్లు వెలిశాయి. వ్యవసాయ భూములను ఇళ్ల ప్లాట్లుగా మార్పు చేశారు. జనగాం, రఘునాథపల్లి మండలాల శివారుల్లో ఇటీవల రియల్ వ్యాపారులు వెంచర్లు విస్తరించారు. పంచాయతీలు, నగరపంచాయతీలు, మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ అయిన తర్వాత, కొత్త నిబంధనల ప్రకారం లేఅవుట్లు



ఓ అక్రమ వెంచర్‌లో వేసిన రోడ్డు

కావాల్సి వుంది. ఎలాంటి అనుమతులు లేకుండా రూపొందించే వెంచర్లులో ఇళ్ల ప్లాట్లు కొనుగోలు చేసిన అనేక మంది ఉమ్మడి వరంగల్ జిల్లలో లబోదిబో మంటున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలో ఎలాంటి లే అవుట్లు లేకుండా ఉన్న ఇళ్ల స్థలాలు కొనుగోలు చేయవద్దని ఆర్డీఓ స్థాయి అధికారులు ప్రటకన కూడా చేశారు. వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరు మండలంలోని గూడప్పాడ్ ఏరియా,ఇదేతరహాలో పర్కాల్ కమలాపూర్, ఇతర ప్రధాన రహదా రుల ఇరువైపు ఉన్న వ్యవసాయ భూములు ఇళ్ల నిర్మాణాలకు ప్లాట్లుగా రూపొందు తున్నాయి. వరంగల్ నుంచి నర్సంపేట, ఖమ్మం మార్గాల్లో కూడా వెంచర్లు విస్తరిస్తున్నాయి. నర్సంపేట సమీపంలో రియల్ ఎస్టేట్లు పెరిగాయి. అయితే కొందరు నిబంధ నలు అతిక్రమిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయ భూములను ఇళ్ల ప్లాట్టుకోసం మార్పుకు కొత్తగా అమల్లోకి వచ్చిన (రెరా యాక్టు2016) నిబంధనలను అనేక మంది ఉల్లంఘిస్తున్నట్లు సమాచారం. కొందరు స్వార్ధపరులు అనధికారికంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు చేపట్టినట్లు ఇటీవలే నేషనల్ హైవే లో వెలుస్తున్న బోర్డులే ఇందుకు ఒక తార్కాణం. ఇలావుంటే ఏజెన్సీ ఏరియాగా పేరున్న ములుగును జిల్లాగా ప్రకటించడంతో అతితక్కువ ధరలు ఉన్న ములుగులో ప్రాంతంలో వేలల్లో ధరలు పెరిగినట్లు తెలిసింది. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. కొత్తగా అమల్లోకి వచ్చిన రెరా చట్టం ప్రకారం నిబంధనలు పాటించాల్సి ఉంది. అయితే అనేక చోట్ల ఎలాంటి నిబంధనలు పాటించకుండానే ఎకరాల్లో వ్యవసాయ భూములు కొనుగోలు చేసి సదరు భూముల్లో వివిధ పేర్లతో వెంచర్లు వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రజలను దగా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొందరు బాధితులు కోరుతున్నారు.

అప్పుల ఊబిలో రిలయన్స్ కమ్యూనికేషన్స్

ముంబై, ఫిబ్రవరి 4: భారతీయ వ్యాపార దిగ్గజం ధీరూ బాయి అంబానీ పెద్ద కుమారుడు ముఖేష్ అంబానీ అప్రతిహతంగా దూసుకు పోతుంటే, చిన్న కుమారుడు అనిల్ అంబానీ వేల కోట్ల అప్పుల్లో కూరుకు పోయాడు. దాదాపు దివాళా అంచున నిలబడ్డాడు. రిలయన్స్ కమ్యూనికేషన్స్ అధినేత అనిల్ అంబానీ తనకున్న రూప.49వేల కోట్ల రుణాలను తీర్చేందుకు ఆర్‌కాం కంపెనీ దివాళా పిటిషన్ దాఖలు చేయను న్నారు. ఇంతకీ ఈ వివాదంలో ఎక్కువగా నష్టపో యేది భారతీయ బ్యాంకులే. ఇక మన భారతీయ చట్టాలు, దివాళా చట్టం కూడా గట్టిగా లేకపోవ డం ఇక్కడ విశేషం. పెద్ద కంపెనీలను నమ్మి అప్పులిచ్చే మన బ్యాంకులు తీరా వాటి వసూలు విషయంలో మాత్రం ఉదాసీనంగా ఉండిపోతున్నాయి. మార్చి 2017 నాటికి ఆర్‌కాం అధినేత అనిల్ అంబానీ వేలకోట్ల రుణాల్లో మునిగి ఉంటే, అదే సమయానికి అన్న ముఖేష్ అంబానీ తన 4జి, జియో నెట్‌వర్క్‌లతో ముం దుకు దూసుకెళ్లాడు. 2017 జూన్‌లో అనిల్ అంబానీ తనకున్న రుణాలను కోర్టు బయటే పరిష్కరించుకుందామని రుణదాతలను అభ్యర్థిం చారు. ఇందుకుగానూ, ప్రత్యర్థి కంపెనీ అయిన ఎయిర్‌సెల్ విలీనం, అన్న ముఖేష్ అంబానీకి తన స్పెక్ట్రమ్, టవర్స్ వంటి ఉపకరణాల అమ్మకాలకు రెడీ అయ్యారు. కానీ ఈ రెండు కార్య చరణలో విఫలమయ్యాయి. ఎయిర్‌సెల్ పూర్తిగా కనిపించకపోవడం, ఆర్‌కాం తన టెలికాం వ్యాపా రాన్నే మూసివేయాల్సి వచ్చింది. రుణదాతలు, బ్యాంకులకు చెల్లించాల్సి న రుణాల కోసం అనిల్ అంబానీ తన అన్న ముఖేస్ అంబానీకి అమ్మాలనుకున్న సెల్ టవర్స్, నెట్ వర్క్ స్పెక్ట్రమ్ విషయంలో టెలికాం అధారిటీస అడ్డుకున్నాయి. కొన్ని నియమ నిబంధనలు విదించడంతో ముఖేష్ అంబానీ ఈ డీల్ నుంచి తప్పుకున్నారు. ఈ డీల్‌లో అనిల్ నుంచి కొన్న వ్యాపారానికి కొత్తగా రుసుములు చెల్లించాల్సి ందే నని టెలికాం ఇండియా తెలపడంతో ముఖేష్ ఈ వ్యవహారంపై వెనకడుగు వేశారు. ఇక ప్రముఖ స్వీడిష్ టెలికాం కంపెనీ ఎరిక్‌సన్ తనకు ఇవ్వా ల్సి న రుణ చెల్లింపుల కోసం అనిల్ అంబానీ మీద సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీంతో అనిల్ నేతృత్వంలోని ఆర్‌కాం నేషనల్ కంపెనీకీ లా ట్రిబ్యునల్ వద్ద దివాళా పిటిషన్‌ను దాఖలు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. తన ఆస్తులను అమ్మి రూ.47వేల కోట్ల అప్పులను 270రోజుల్లో చెల్లిస్తానని ముఖేష్ అంబానీ ప్రకటన చేశారు. ఎరిక్ సన్ కంపెనీ అనిల్ అంబానీ వైఖరి తో విసిగిపోయి, ఆయనను అరెస్ట్ చేయాలంటూ, దేశం విడిచి వెళ్ల కుండా చూడా లంటూ సుప్రీంకోర్టు లో పిటిషన్‌కు దాకలు చేసింది. దీంతో ఆర్‌కాం షేర్లు పూర్తిగా క్షీణించడం ప్రారంభించాయి.

ఇన్‌ఫోసిస్ కొత్త వ్యూహం

ముంబై, ఫిబ్రవరి 4: దేశంలో రెండవ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ తన వ్యాపారభివృద్ధి కోసం సరికొత్త వ్యూహన్ని రచించుకోన్నది. ఇపుడున్న వ్యాపారాన్ని వృద్ధిచేయడం కొత్త వ్యాపారం అవకాశా లను అన్వేషించడం క్లైయింట్స్‌కు మరిన్ని సేవలు అందిచటం వంటి పనులకు ఈ కొత్త వ్యూహం తోడ్పడుతుందని భావిస్తుంది. ఇన్ఫోసిస్ లిమి టెడ్ కన్సల్టింగ్ ప్రాక్టిస్‌కు చెందిన ఎగ్జిక్యూటీవ్ లు తమ క్లైయింట్స్ అయిన సంస్థల ఉన్నతాది .కారులతో సంయుక్తంగా పనిచేస్తాయి. గత జనవరిలో సలీల్‌పారేక్ ముఖ్యకార్య నిర్వాహణ అధికారి అయిన తర్వాత ఈ కొత్త వ్యూహానికి శ్రీకారచుట్టారు. గత జనవరిలో పదవీ బాద్యతలు స్వీకరించిన దరిమిలీ పరేక్ వ్యాపారాబివృద్ధికి ఎన్నో మార్గాలను అన్వేషిస్తున్నారు. తమ కంపెనీకి చెందిన 30 ఉన్నత స్థాయి సంస్థలకు చర్యలు జరపిన అనంతరం అయన ఈ కొత్త వ్యూహన్ని రచించారు. డిజిటల్ స్ట్రాటజీస్ట్స్ (వృత్తి నిపుణులు) తమ సర్వీసు సంస్థల ఉన్న తస్థాయి అధికారులతో ఎప్ప టికపుడు సమీక్షలు జరు పుతూ పనిచేస్తారని ఇన్ఫో సిస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫ సర్ యుబి.ప్రవీణ్‌రావు తెలి యజేశారు. 2017-18లోకంటే ఈ సంవత్సరం ఇన్ఫో సిస్‌మరిం త అభివృద్ధి సాధిస్తుందని అంచ నా వేస్తున్నారు. ఇన్ఫోసిస్ డాలర్ రెవిన్యూ 2.2 శాతం. అక్టోబురు డిసెంబరు మధ్య కాలంలో పెరి గింది. 2018-19లో డాలర్ రేవి న్యూ 9శాతం పెరగగలదని భావి స్తున్నారు. 2017-18లో ఇన్ఫో సిస్ ఆదాయం 5.8 శాతం పెరి గింది. ఇన్ఫోసిస్ తమపోటీ దారు లపైన టిసిఎస్ ఇతర సంస్థలతో పోల్చితే మొత్తం వ్యాపార ఆదా యం ప్రదానం గా 25 సంస్థల నుండి లబి .స్తున్నది. కాగ్నిజెంట్ సంస్థఅవలంబిస్తున్న విధానాలను కొన్ని టిని సత్ఫలితాలు ఇస్తున్నం దువల్ల తానుకూడా అమలుచేస్తు న్నది. కన్సల్టింగ్ ప్రాక్టిసెస్‌తో కలిసి ఆదాయాన్ని పంచుకోవడం అనే ప్రక్రియ కాగ్నిజెంట్‌సహా మరే సంస్థ చేయడం లేదు. ఇన్ఫో సిస్ ఈ మార్గాన్ని వలంబిస్తోంది.

నేను సిఎం అయినప్పుడే అమ్మ ఎక్కువ ఆనందించింది : మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4: నేను ఈ దేశానికి ప్రధా నమంత్రి అయినప్పటి కంటే గుజరాత్‌కు ముఖ్యమంత్రిని అయినప్పుడే మా అమ్మ ఎక్కు వగా సంతోషడ్డారు. అని ప్రధాని మోడీ చెప్పారు. హ్యూమన్స్ ఆఫ్ బాంబే అనే ఫేస్‌బుక్ పేజీకి ఇచ్చిన ప్రత్యేక ఇం టర్వ్యూ సందర్భంగా గుజరాత్ సిఎంగా ప్రమాణస్వీకారానికి ముందు రోజు తన తల్లితో గడిపిన క్షణాలను మోడీ గుర్తుచేసు కున్నారు. అది ఆయన మాటల్లోనే మీరు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినపుడు మీ అమ్మగారు ఎలా ఫీలయ్యారు? అని చాలా మంది నన్ను అడుగుతుంటారు. ప్రధానిగా నా పేరు బయటకొచ్చి నపుడు దేశ వ్యాప్తంగా నా ఫోటోలను ప్రచురిం చారు. చాలా మంది ఆనందం వ్యక్తం చేశారు. కానీ నేను ప్రధాని అయినప్పటి కంటే గుజరాత్‌కు సిఎం అయినపుడే మా అమ్మ ఎక్కువగా ఆనందించారు. గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి ముం దు నేను ఢిల్లీలో ఉండేవాణ్ణి. సిఎంగా పేరు ప్రక టిం టచాక నేను అమ్మను కలిసేందుకు నేరుగా అహ్మదాబాద్ వెళ్లాను. అప్ప టికే నేను ముఖ్యమంత్రిని అవుతున్నానన్న విషయం ఆమెకు తెలుసు. ఇంటికి వెళ్లేసరి కి అక్కడంతా సందడి వాతావరణం నెల కొంది. నన్ను చూడగానే మా అమ్మ ఆనం దంతో కౌగిలించుకుని నువ్వు మళ్లీ గుజ రాత్‌కు వచ్చేశావు. అదే నాకు గొప్ప విష యం అని చెప్పారు. తల్లి మనసంటే అదే నేమో తన చుట్టూ ఏం జరుగుతున్నా సరే తన పిల్లలకు దగ్గరగా ఉండాలనే ప్రతి తల్లి కోరుకుంటుంది. ఈ తర్వాత మా అమ్మ నాకో మాట చెప్పారు. నువ్వు ఏం చేస్తావో నాకు తెలియదు, కానీ జీవితంలో ఎపుడూ లంచం తీసుకోనని నాకు మాటివ్వు ఆ పాపాన్ని నువ్వు ఎన్నడూ చేయకు అని అన్నారు. ఆ మాటలు నాపై ఎంతో ప్రభావం చూపాయి. ప్రదాని అయిన తర్వాత కూడా నేను ఆ విలువలను పాటిస్తున్నాను. ప్రధాని అయినా సిఎం అయినా దేశం పట్ల నిజా యితీగా ఉండాలనే అమ్మ ఆకాంక్షిస్తారు అని మోడీ చెప్పుకొచ్చారు.

సిబిఐ వర్సెస్ దీదీ
బెంగాల్ గవర్నర్‌కు రాజ్‌నాథ్ ఫోన్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4: శారదా కుంభకోణం దర్యాప్తు నేపథ్యంలో కోల్‌కత్తాలో చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సమీక్ష చేపట్టింది. ఈ విషయంపై పశ్చిమ బెంగాల్ గవర్నర్ కేసరినాథ్ త్రిపాఠితో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్లో మాట్లాడినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. తాజా పరిస్థితులపై బెంగాల్ చీఫ్ సెక్రటరీ, డిజిపిలు తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.సిబిఐ అధికారులను నిర్బందించడంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్ గవర్నర్‌కు సూచించారు. అయితే ఈ విషయంమై తాను ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజిపిలకు సమన్లు జారీ చేశానని పరిస్థితిని చక్కదిద్దేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు గవర్నర్ త్రిపాఠి తెలిపారు. మరోవైపు సిబిఐ అధికారుల నివాసాలు,కార్యాలయాల వద్ద కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాటుచేయాలని కేంద్రహోంశాఖ నిర్ణయించింది.

ఎన్నికల ప్రచారంలో నిమగ్నుడైన ట్రంప్

న్యూయార్క్, ఫిబ్రవరి 4: అమెరికాలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో రిపబ్లికన్లు ఇచ్చిన సవాల్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారాలను చేపట్టారు. అంతేకాకుండా గత కొన్ని వారాలుగా ప్రచార కార్యక్రమాలపై దృష్టి పెడుతూ, పార్టీ నియమాలలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించారు. అధ్యక్షపదవికి పోటీచేసే ప్రతిపక్షాలను అరికట్టేందుకు ట్రంప్ చాలా ప్రయత్నాలే చేస్తున్నారు. 2016 సంవత్సరంలో రిపబ్లికన్ పార్టీని ఓడించి డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవిని చేపట్టారు. కానీ జిఒపి విషయంలో (గ్రాండ్ ఓల్డ్ పార్టీ) పూర్తిగా ఆధిపత్యాన్ని చేపట్టలేకపోయా రు. తిరిగి ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో ఎన్నికల ప్రచారంలో బలహీనపడటంతో మాజీ అధ్యక్షుడు జార్జి హెచ్.డబ్ల్యు బుష్, జిమ్మి కార్టర్లు ఓడిపోయారని, అలాంటి ఓటమి ఎదురుకాకుండా ఉండే ట్రంప్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. 2020 ఆగస్టులో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రతిపక్షా లను ఓడించేందుకు ట్రంప్ పార్టీ నియ మాల్లో మార్పులు తీసుకురావాలని, స్థానిక పార్టీల పలుకు బడిని వినియోగించుకోవాలని, వారిని తనవైపు తి ప్పు కోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇరాక్‌లో అమె రికా సైన్యాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వాషింగ టన్ ఇరాన్‌పై ఒక కన్నువేసి ఉంచుతుం దని, ఇరాక్ ఒక పెద్ద సమస్య అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.




సిబిఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శుక్లా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: కేంద్ర దర్యాప్తు సంస్థ నూతన డైరెక్టర్‌గా రిషి కుమార్ శుక్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలోక్ వర్మను తపి ్పస్తూ ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత శుక్లాను నూతన డైరెక్టర్‌గా నియమిస్తూ ఇటీవల ఉత_ర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అవినీతి ఆరోపణలపై సిబిఐ డైరెక్టర్‌గా ఆలోక్ వర్మను తప్పించారు. ఆయన స్థానంలో తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం.నాగేశ్వరరావును నియమించారు. నూతన డైరెక్టర్‌ను నియమించేందుకు ఇటీవల సమావేశమైన మోడీ నేతృత్వంలోనే కమిటీ శుక్లాను ఎంపిక చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 1983 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి శుక్లా సిబిఐ డైరెక్టర్‌గా బాధ్యతలు సీ ్వకరించిన తోలి రోజే పశ్చిమ బెంగాల్ సమస్య సవాల్‌గా మారింది. శారదా కుంభకోణం దార్యప్తు నేపథ్యంలో కోల్‌కత్తా కమిషనర్ రాజీవ్ కుమార్‌ను ప్రశ్నించేందుకు సిబిఐ అధికారులు నిన్న ఆయన ఇంటికి వెళ్లగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే సిబిఐ అధికారులను పోలీసులు అదుపులోకి తీసుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో పశ్చిమ బెంగాల్‌లో ఉద్రిక్త పరి స్థితులు నెలకొన్నాయి. దీనిపై సిబిఐ అధికారులు సు ప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించిన విచారణ మంగళవారం జరగనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ సిఎం మమతాబెనర్జీ ,చేపట్టిన సత్యాగ్రహ ధర్నా కొనసాగుతోంది.

భారత రాయబారిగా నియమితులైన నేపాల్ మాజీ మంత్రి నీలాంబర్ ఆచార్య



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: నేపాల్ మాజీ న్యాయశాఖ మంత్రి నీలాంబర్ ఆచార్య భారత రాయబారిగా నియమితులయ్యారు. భారత రాయబారిగా ఉన్న దీపక్‌కుమార్ ఉపాధ్యాయ రాజకీయాల్లోకి వెళ్లాడు. దాంతో గత సంవత్సరం కంటే ఎక్కువగా కాలంగా ఆ స్థానం ఖాళీగా ఉంది. రాష్ట్రపతి భవన్‌లోని శీతల్ నివాస్‌లో అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి నీలాంబర్ ఆచార్యచేత ప్రమాణస్వీకారం చేయించారు. నేపాల్‌కు చాలా సన్నిహితుడైన ఆచార్య రాయబారిగా బాధ్యతలు స్వీకరించడంతో ఆమె ఆయనను అభినందిం చారు. భారత రాయబారిగా నేపాలీ అంబాసిడర్ ఆచార్య కావడం ఇదే మొదటిసారి.మాస్కో యూనివర్శిటీ గ్రాడ్యుయేట్ అయిన ఆచార్య ప్రతి పక్షనాయకుడిగా ఉన్నప్పటికీ తర్వాత నేపాల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1990 సంవత్సరంలోని ప్రభుత్వ హయాంలో ఆయన న్యాయశాఖ మంత్రి గానూ, పార్లమెంటు విదేశాంగ, శ్రామిక, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

ప్రభుత్వసంస్థల స్వయంప్రతిపత్తిని హరిస్తున్న కేంద్రం
డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్

చెన్నై,ఫిబ్రవరి 4: బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రతి ప్రభుత్వసంస్థస్వేచ్ఛనుసైతం హరించివేసిందని, రాజ్యాంగబద్ధమైన సంస్థల స్వయంప్రతిపత్తిని పరిరక్షించాల్సి న అవసరం ఎంతో ఉందని డిఎంకె అధ్యక్షుడు ఎంకెస్టాలిన్ పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ చేస్తున్న సత్యాగ్రహానికి ఆయన సంపూర్ణ మద్దతునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మమతాజీ చేస్తున్న నిరాహారదీక్షకు ఆయన సంసపూర్ణ మద్దతునిచ్చారు. దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించేందుకు మమతాచేస్తున్న నిరసనకు ఆయన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. తమిళనాడు ప్రతిపక్ష నాయకుడుకూడా అయిన స్టాలిన్ గతనెల 19వ తేదీ కోల్‌కత్తాలో జరిగిన మెగార్యాలీలోకూడా పాల్గొన్నారు. సిబిఐ అధికారులతో ఏర్పడిన వాగ్వాదం తదనంతరం కొందరు సిబిఐ అధికారులను స్థానిక పోలీసులు అదుపులోనికి తీసుకుని తదనంతరం విడుదలచేయడం వంటిపరిణామాలనేపథ్యంలో సాక్ష్యాలు తారుమారుచేసారన్న అభియోగాలపై సిబిఐ అధికారులు 40 మంది వరకూ వచ్చి కమిషనర్ రాజీవ్ కుమార్‌ను అదుపులోనికి తీసుకునే యత్నాన్ని మమత తీవ్రంగా ప్రతిఘటించిన సంగతి తెలిసిందే. నేరుగా కమిషనర్ నివాసానికి వెళ్లి రాజీవ్‌కు నైతిక మద్దతునివ్వడంతోపాటు బిజెపి అమిత్‌షా, కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వాలు రాష్ట్రంపై రాజకీయ తిరుగుబాటును ప్రకటిస్తున్నారని, రాజకీయ కక్ష తీర్చుకునేందుకు సిబిఐని వినియోగిస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని ప్రతిపక్ష నాయకులు ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, అరవింద్‌కేజ్రీవాల్, ఇతర వివిద పార్టీల సీనియర్ నాయకులు మమతా బెనర్జీకి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అదేపంథాలో తమిళనాడు డిఎంకె అధ్యక్షుడు స్టాలిన్‌సైతం మమతా ఆందోళనకు మద్దతుపలికారు. మాట వినని పార్టీలను ఆ ప్రభుత్వాలను కూలదోసేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం సిబిఐ ఇతర దర్యాప్తుసంస్థలను వినియోగించి వేధింపులకు గురిచేస్తోందని ప్రతిపక్షాల నాయకులు మండిపడ్డారు.

గల్ఫ్‌దేశాల్లో పోప్ పర్యటన
ముస్లింలు, క్రైస్తవుల సామూహిక ఆరాధన



దుబాయ్, ఫిబ్రవరి 4: వాటికన్ పోప్ ఫ్రాన్సిస్ దుబాయ్, అరబ్ దేశాలను సందర్శించడం చారిత్రాత్మక విషయం. ఆదివారం నుంచి ఆయన అరబ్‌దేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా పోప్ సోమవారం దుబాయ్‌ని సంద˘ర్శించారు. అక్కడ జరిగిన సామూహిక మాస్‌లో దాదాపు 1,35,000 మంది ప్రజలు క్రైస్తవులతోపాటు ఇతర మతస్తులు కూడా ఫ్రాన్సిస్ బోధను వినేందుకు హాజరయ్యారు. ఇందులో ముస్లిం మతపెద్దలు కూడా ఉన్నారు. దాదాపు రెండురోజులు ఇక్క డ పోప్ పర్యటిస్తారు. మంగళవారం అరేబియన్ ద్వీపకల్పంలో ప్రసంగించనున్నారు. ఒక క్రైస్తవ మతాచారి అరబ ˘దేశాల్లో పర్య టించడం విశేషం. అరేబియన్‌లో ఫ్రాన్సి న్ ప్రసంగాన్ని వినేందుకు కూడా దాదాపు 1,35,000 మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇక్కడ పబ్లిక్‌గా క్రైస్తవ ఆరాధన జరగడం ఇదే ప్రధ మం. ఆదివారం ఫ్రాన్సిస్ నేరుగా అబుదాబీకి చేరుకున్నారు. అక్క డి యువరాజు షేక్‌మొహమ్మద్ బిన్ జియాద్ అలి నియాన్‌ను కలిసారు. సోమవారం పనామా అంతర్జాతీయ విమానాశ్రమంలో పనామా అధ్యక్షుడిని కలిసారు. ప్రపంచంలో మానవత్వం సన్నగిల్లిపోతున్నదని, దేశాల మధ్య స్నేహ సంబంధాలు కూడా కరిగిపోయే పరిస్థితులు రావచ్చని, దీనివల్ల దేశాల మధ్య యుద్ధాలకు అవకాశం ఉందని పోప్ పేర్కొన్నారు. దేశాలమధ్య మతవిభేదాలు పెరిగిపోతున్నాయని, ఈ భావన ఉండకూడదని పోప్ అన్నారు.

ప్రత్యేకంగా పిల్లల్ని తల్లిదండ్రులు సరైనవిధానంలో పెంచాలని, వారికి నైతిక విలువలపట్ల అవగాహన కల్పించాలని పోప్ కోరారు. పోప్ పర్యటనలో భాగంగా ముస్లిం, క్రైస్తవులు ఏకంగా హాజరు కావడం వల్ల మాస్ ఆరాధనకు సాధ్యమైంది.

'విమాన భోజనంబు.. బొద్దింక వంటకంబు'.. ఇడ్లీ ఆర్డరిస్తే బొద్దింక వచ్చింది!


ముంబయి, ఫిబ్రవరి 4: బిర్యానీలో బొద్దింక..! వెజ్ రైస్‌లో క్యాటర్ పిల్లర్..! ఇరానీ చాయ్‌లో ఈగ..! ఇలాంటి వార్తలను ఇటీవల ఎక్కువగా వింటున్నాం. స్వచ్ఛతను పట్టించుకోని హోటళ్లు అపరిశుభ్ర వాతావరణంలో ఆహారాన్ని వండుతున్నాయి. కీటకాలు పడినా పట్టించుకోకుండా జనాలకు వడ్డించి అనారోగ్యం పాలు చేస్తున్నాయి. కేవలం హోటళ్లే కాదు రైళ్లు, విమానల్లోనూ ఇదే పరిస్థితి. తాజాగా ఎయిర్ ఇండియా విమానంలో ఓ ప్రయానికుడికి ఇలాంటి అనుభవమే ఎదురైంది. టిఫిన్ ఆర్డర్ చేస్తే ఫుడ్‌తో పాటు బొద్దింకలు కూడా వచ్చాయి. రోహిత్ రాజ్ సింగ చౌహాన్ శనివారం ఎఐ-634 ఎయిరిండియా విమానంలో భోపాల్ నుంచి ముంబైకి వెళ్లాడు. మార్గ మధ్యలో ఆకలేసి టిఫన్ ఆర్డర్ చేశాడు. క్యాటరింగ్ సిబ్బంది టిఫిన్ తీసుకొచ్చి అతనికి అందజేశారు. అయితే అందులో ఇడ్లీలతో పాటు చనిపోయిన బొద్దింక కనిపించింది. తీవ్ర ఆగ్రహానికి గురై రోహిత్.. వెంటనే సిబ్బందికి ఫిర్యాదు చేశాడు. ఇదేం ఆహారమంటూ మండిపడ్డాడు. కానీ విమాన సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోలేదు. తమకేం సంబంధం లేదని ఛత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫుడ్ వచ్చిందని చెప్పారు. తనకు ఎదురైన చేదు అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు రోహిత్. ఎయిరిండియా ఫీడ్‌బ్యాక్ ఫారంలోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. దాంతో ఎట్టకేలకు దిగొచ్చి రోహిత్‌కు సారీ చెపి ్పంది ఎయిర్ ఇండియా యాజమాన్యం. టిఫిన్ వడ్డించే ముందు క్యాటరింగ్ సిబ్బంది సరిగా పరిశీలించలేదని చెప్పుకొచ్చింది. కాగా, గతంలోనూ ఎయిర్ ఇండియా విమానాల్లో ఇలాంటి ఘటనలు జరిగాయి. అయినా, క్యాటరింగ్ సర్వీస్, విమాన సిబ్బంది ప్రవర్తనలో మార్పు రాకపోవడంపై విమాన ప్రయాణికులు మండిపడుతున్నారు.

కాలిఫోర్నియాలో రెండంతస్తుల భవనంపై కూలిన విమానం
అయిదుగురు మృతి, ఇద్దరికి గాయాలు



వాషింగ్టన్, ఫిబ్రవరి 4: అమెరికాలోని కాలిఫోర్నియా పరిసరాల్లో ఒక విమానం కూలి రెండు ఇళ్లు కాలిపోయాయి ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. దక్షిణ కాలిఫోర్నియా ప్రాంతంలోని ఇంటిపై చిన్న విమానం కూలిందని, ఈ ప్రమాదంలో కొంతమంది చనిపోయారని మరికొంత మంది గాయపడ్డారని విమానాయాన సమాఖ్య తెలిపింది. ఇంటిపై విమానం కూలిన ప్రమాదంలో అయిదుగురు చనిపోయారని, ఇద్దరు గాయపడ్డారని ఏవియేషన్ వారు స్పష్టం చేశారు. వర్షం కారణంగా దక్షిణ కాలిఫోర్నియా పొరుగున ఉన్న ఇంటిపై విమానం కూలడంతో ఇంటి వెను కపైపు మంటలు లేచాయని అధికారులు చెప్పారు. రెండు ఇంజన్లున్న విమానం నడుపుతున్న మగ పైలెట్‌తో పాటు యోర్డా లిండా ఇంటిలో ఉన్న నలుగురు కూడా ప్రమాదంలో రగిలిన మంటలతో చని పోయారని ఆరెంజ్ దేశ షెరీఫ్ లెఫ్టినెంట్ కోరీ మా ర్టినో చెప్పారు. ప్రమాదంతో ధ్వంసమైన ఇంట్లో ఇద్దరు మగవారు, ఇద్దరు ఆడవారు ఉన్నారని, వారి పేర్లు, వారు వయసు వివరాలు వెంటనే చెప్ప లేకపోతున్నామన్నారు. సెస్నా 414ఎ విమానం ఫుల్లర్‌టన్ మున్సిపల్ ఎయిర్‌పోర్టు నుండి మెరు పులా 12 మైళ్లు ప్రయాణించి కూలిపోయిందని విమాన సమాఖ్య పాలనాధికారి అలెన్ కెనిట్జర్ చెప్పారు. రెండంతస్తుల భవనంపై పడిన విమానం ప్రధాన క్యాబిన్, ఒక ఇంజన్ చిక్కుకోవడంతో పెద్దగా మంటలు లేచాయి. దాంతో పొరుగుఉన్న ఇళ్లల్లోని వారు భయంతో వీధుల్లోకి పరుగులు తీశారు. విమానంలోని రెండో ఇంజన్ ఊడి వీధిలోకి పడి రోడ్డుపై పెద్ద రంధ్రం ఏర్పడిందని నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ సేఫ్టీ బోర్డుతో పాటు విమానయాన ప్రమాద పరిశీలకుడు ఎల్లియట్ సిమ్‌ప్సన్ వివరించారు.

రాజకీయరంగంలోకి రాను, ఎన్నికల్లో పాల్గొనను: మోహన్‌లాల్



కోచి, ఫిబ్రవరి 4: ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం అందచేసిన పద్మభూషణ్ అవార్డు ను అందు కున్నవారిలో ఒకరైన మళయాలం సూపర్‌స్టార్ మోహన్ లాల్ రాజకీయాలలో పాల్గొనని, ఎన్నికల్లో పోటీ చేయనని వెల్లడించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తిరువనంతపురం నుంచి పోటీచేసేందుకు కేరళ బిజెపి నాయకులు నటుడు మోహన్‌లాల్‌కు టిక్కెట్టు ఇవ్వాలనుకున్న సమ యంలో ఆయన పై విధంగా వెల్లడించారు. 'రాజకీయాలు అనేవి ఒక కప్పు టీ లాంటిది కాదు. నేను ఎప్పుడూ నటుడుగానే ఉండాలనుకుం టున్నాను. ఈ సినీరంగంలో స్వేచ్ఛగా జీవితాన్ని గడుపుతాను.రాజకీయాల్లో ప్రజలంతా మీపై ఆధా రపడతారు. వారిని అదుపు చేయడం చాలా కష్టం. రాజకీయాలు అనేవి నాకు తెలియని సబ్జెక్టు.' అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైద రాబాద్‌లో 'మర్కర్' సినిమా షూటింగ్‌లో ఉన్నా రు. రాజకీయరంగంలోకి నటుడు ప్రవేశిస్తున్నాడన్న పుకార్లు రాజకీయరంగాన్ని బలోపేతం చేస్తుందని బిజెపి ఏకైక ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ శాసనసభలో పేర్కొన్నారు. తిరు వనంతపురం నుంచి పోటీ చేసేందుకు మోహన్ లాల్‌ను పార్టీ బలవంతం పెడుతున్నది. ఆయనకు అభిమానులు ఎక్కువగా ఉండటంతో ఎన్నికల్లో పోటీ చేస్తే తప్పకుండా గెలుస్తారన్న నమ్మకం వారిలో బలంగా ఉంది. 2014లో జరిగిన ఎన్నికల్లో బిజెపి తరపున పోటీచేసిన రాజ్‌గోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శశిథరూన్‌ను 15 వేల ఓట్ల తేడాతో ఓడించి ఏడు సీట్లలో నాలుగు సీట్లను కైవసం చేసుకున్నారు. తిరువనంత పురం చాలాపెద్ద నగరం. అక్క డి నుంచి పోటీ చేస్తే హిందూవుల ఓట్లు ఎక్కువగా పడతాయి. దక్షిణాది రాష్ట్రం నుం చి పోటీ చేసి నెగ్గుతా నని బిజెపి వెల్లడించింది. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ సీనియర్ ప్రచార కార్యకర్తలు మధ్యవర్తిత్వాన్ని ఆపి, పార్టీ విజయానికి కృషి చేయాలని రాష్ట్రంలోని నాయకులను హెచ్చరించారు. బిజెపి- ఆర్ఎస్ఎస్ తో గల సన్నిహిత సం బంధం కారణంగా గత సంవత్సరం సెప్టెం బరు నెలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మోహన్‌లాల్ కలుసుకున్నారు. దాంతో సినీనటుడు రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నాడన్న పుకార్లు వెలువడ్డాయి. సామా జిక చొరవతో విశ్వశాంతి ఫౌండేషన్ గురించి తెలియచేసేందుకు నటు డు ప్రధాన మంత్రి నరేంద్రమోడీని కలుసు కున్నారు. విద్య,ఆరోగ్యరంగాల్లో వెనుకబడి ఉన్న నిరుపేదలను ఆదు కునేందుకు ఈ సంస్థను పనిచేస్తుంది. గత నెలలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డును అందుకున్న వారిలో తను ఒకరని, ఈ నటుడు నిలబడటానికి బిజెపి కారణమని అభి ప్రాయం వ్యక్తం చేశారు.

అపార్ట్‌మెంట్‌లోకి చిరుత.. ఏడుగురిపై దాడి!

మహారాష్ట్ర, ఫిబ్రవరి 4: మహారాష్ట్ర.. పుణెలోని కేశవనగర్‌లో వెర్టికల్ ఇన్‌ఫ్రా సొసైటీ అది. ఎప్పుడూ ప్రజలతో రద్దీగా ఉంటుంది. అక్కడి 14 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మాణంలో ఉంది. చుట్టు పక ్కల అలాంటి చాలా ఇళ్లు ఉన్నాయి. కొన్ని నిర్మాణం పూర్తి గా, కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. అయితే, ఎటు నుంచి వచ్చిందో గానీ ఆ చారుతపులి ఆహారం వెతుకుంటూ అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించంది. వచ్చీ రాగానే.. ఏడేళ్ల పిల్లాడిపై ప్రతాపం చూపింది. పంజాతో దాడి చేసింది. పిల్లాణ్ని రక్షించేందుకు ప్రయత్నించిన ముగ్గురు కార్మికులపైకి ఉరికింది. అంతే.. చుట్టు పక్కల ఒక్క సారిగా కలకలం రేగింది. చుట్టు పక్కల అందరూ తలో దిక్కుకూ పరుగులు తీశారు. పిల్లాణ్ని రక్షించే క్రమంలో ఆ ముగ్గురు కార్మికులు గాయాలపాలయ్యారు. ఈ చిరుతను బంధించాలని అనుకున్న ఎవరికీ సాధ్యపడలేదు. కాస్త దూరంలో వందల మంది పోగై చిరుతను బయంతో చూడసాగారు. కాసేపటికి వాళ్లంతా కర్రలతో ఎంటరయ్యారు. చిరుతను తరిమేందుకు ప్రయత్నించారు. రెండు గంటల పాటు అటూ ఇటూ పరుగులు పెట్టించింది చిరుత.విషయం తెలుసుకున్న ఓ పోలీస్, ఓ అటవీ అధికారి, ఖత్రాజ్ జంతు రక్షణ కేంద్ర సిబ్బంది ఒకరు అక్కడికి వచ్చారు. చిరుతను బంధించేందుకు రకరకాలుగా ప్రయత్నించారు.ఆ క్రమంలో వాళ్లు కూడా గాయాల పాలయ్యారు.

మంకీ ఫీవర్ పంజా!



బెంగుళూరు, ఫిబ్రవరి 4: రాష్ట్రంలో పలు జిల్లాల్లో మంకీ ఫీవర్(కోతి జ్వరం) వ్యాపిస్తోంది. చిక్కమగళూరు, శివమొగ్గ, ఉత్తర కన్నడ తదితర మల్నాడు జిల్లాల్లో విస్తరిస్తున్న ఈ వ్యాధి ఒక విదేశీ పర్యాటక మహిళకు సోకింది. ఇప్పటికే పదిమంది వరకు బలి తీసుకున్న ఈ మంకీ ఫీవర్ ఉత్తర కన్నడ జిల్లా పర్యాటకానికి వచ్చిన నేపాల్ మహిళకు వ్యాపిందించి. ఆమెకు తీవ్ర జ్వరం రావడంతో కుమాటాలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ మంకీ ఫీవర్ లక్షణాలు కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం మణిపాల్‌లోని కెఎంసి ఆస్పత్రికి తరలించారు. పై జిల్లాల్లో ఇప్పటి వరకు 150 మందికి పైగా వైరస్ సోకింది. మరోవైపు మంకీ ఫీవర్ విస్తరించకుండా చిక్కమగళూరు జిల్లాలో పర్యాటకుల రాకపోకలను నిషేధించారు.

మంకీ ఫీవర్ అంటే ఏంటి? గతేడాది డిసెంబర్ నెలలో శివమొగ్గ జిల్లాలో ఈ మంకీ ఫీవర్ వెలుగులోకి వచ్చింది. తొలుత 1957లో ఒక కోతిలో ఈ వైరస్‌ను గుర్తించారు. శివమొగ్గ జిల్లా సొరబ తాలూకాలోని క్యాసనూరు గ్రామంలో తొలుత ఈ మంకీ ఫీవర్‌కు కారణమైన వైరస్‌ను గుర్తించారు. దీంతో ఆ వైరస్‌కు క్యాసనూరు అని పేరు పెట్టారు. ఈ వైరస్ సోకిన కోతి నుంచి మానవులకు అంటుకుంటోంది. కోతుల్లోని ఈ వైరస్ గాలి ద్వారా పశువులకు, మనుషులకు సోకుతుంది. కానీ మనిషి నుంచి మనిషికి ఈ వైరస్ సోకదని నిపుణులు చెబుతున్నారు.

ఈజిప్టులో బయటపడ్డ 50 మమ్మీలు!

కైరో, ఫిబ్రవరి 4: మమ్మీలకు నిలయమైన ఈజిప్టులో తాజాగా మరో 50 మమ్మీలు బయటపడ్డాయి. ఈజిప్టులోని తూర్పు మల్లావిలో టు నా ఎల్ గెబల్ ప్రాంతంలో ఓ భారీ సమాధిని గుర్తించారు. దాదాపు తొమ్మిద మీటర్ల లోతైన గదులున్న ఈ సమాదిలో మొత్తం 50 మమ్మీలను గుర్తించారు. వాటిలో చిన్న పిల్లల శరీరాలను భద్రపరిచిన మమ్మీలు 12 ఉన్నాయని పురాతత్వశాస్త్రవేత్తలు తెలిపారు. రోమన్ లేదా బైజాన్టియన్ కాలం నాటి మామ్మీలుగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 50 మమ్మీల్లో 40 పూర్తిగా వెలికి తీశామని, వాటిపై పరిశోధనలు కరొసాగుతున్నాయని ఈజిప్టు పురావస్తు విభాగం సుప్రీం కౌన్సిల్ సెక్రటరీ జనరల్ ముస్తఫా వజీరీ తెలిపారు. ఈ మమ్మీలను చాలా వరకు కుండల్లో భద్రపర్చారని, కొన్ని మమ్మీలపై నాటి భాషలో రాసిన విశేషాలు ఉన్నాయని, ఈజిప్టియన్ కాలంలో ఈ భాష సాధారణ ప్రజానికంలో వినియోగంలో ఉండేదని చెప్పారు. మిన్యా విశ్వవిద్యాలయం నేతృత్వంలో చేపట్టిన ఈ సంయుక్త కార్యక్రమంలో తొలిసారి ఈ మమ్మీలను కనుగొన్నారు.





Career
విద్య-ఉపాధి-వికాసం



మెదడుకు పదును పెట్టండిలా..

ఆధునిక పోకడలతో, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో పాటుగా మెదడుకుకొంతభారం తగ్గిందనుకుంటున్నారు కదా వాస్తవంగా ఆలోచిస్తే మెదడులో జరగాల్సిన అభివృద్ధి ఆగి పోతుందేమోననే భయం వేస్తుంది. మెదడునుఎంతగా వాడుకుంటే అంతగా దాని పనితనంపెరుగుతుంది. కాని ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా తయారవు తున్నాయి. మనిషి శరీరంలోని ఏదైనా అవయవం పనిచేయకపోతే నొప్పి,బాధ అనిపిస్తుంది. వెంటనే ఆ అవయవం పూర్తిగా బాగు అయ్యేంతవరకు శ్రద్ధ వహిస్తున్నా మనిషి అదే ఉజ్వలమైన భవిష్యత్తును మన కళ్ల ముందుకు తీసుకు వచ్చే ప్రధానమైన అవయవం మెదడును ఎలా వాడుకోవాలో తెలియకనో ఏమో మెదడు పనితీరుపై శ్రద్ధ చూపడంలేదు. ఒకరోజు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉదయాన్నే లేచి ఆఫీసుకు బయలుదేదరుదామని సిద్ధమయ్యాడు. ఆ సమయంలో తీరా చూస్తే టై కనిపించడం లేదని లేదా వెహికిల్ కి కనిపించడం లేదని భార్యపైకి చిందులు వేసే సంఘటనలు కోకొల్లలు. జేబులోనే పెన్ను ఉంటుంది. కాని పెన్ను కోసం వెతికితే వాల్లు కూడా ఉ న్నారు. కిరాణం షాపులోకి వెళ్లి ఏదైనా వస్తు వులు కొ ంటే వెంటనే కాలిక్యులేటర్ తీసుకొని లెక్కచేసి డబ్బులు ఎంత ఇవ్వాలో చెబుతున్నా రు. నోటికి చేయాల్సిన చిన్న చిన్న లెక్కలకు కూడా కాలిక్యులేటర్ ను ఉపయోగిస్తూ తన మెదడు మొద్దుబారే విధంగా తయారు చేసు కుంటున్నారు. ఎందుకిలాజరుగుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి జీవితాలు, జీవన విధానాలలో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచాన్ని అరచేతిలోనే ఫోన్‌లో వీక్షిస్తున్న మనిషికి అప్పుడప్పుడు విచిత్రమైన కష్టాలు తెచ్చి పెడుతున్నాయి. సమయానికి గుర్తుకు రాని యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు, సీక్రెట్ కోడ్‌లతో మతి మరుపు వచ్చిందేమోనని అనుమానాన్ని కూడా మెదడు గుర్తు చేస్తుంది.

నూతన జీవన విధానాలతో మెదడు వాడకం పూర్తిగా తగ్గుతోంది

మెదడును చలాకీలా పనిచేయించుకోవడం మన చేతుల్లోనే ఉంది ఇందుకోసం కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. ఇవి జ్ఞాపకశక్తి మెరుగుపరచుకోవడానికి దోహదం చేస్తాయి. మెదడు సమర్థవంతంగా పనిచేయాలంటే ధ్యానం, యోగా, పోషక విలువలు గల ఆహారం,శారీరక మానసిక వ్యాయామంలు ఎంతో దోహదం చేస్తాయి. ఒకప్పుడు మతిమరుపు అనేది తాతలు, అమ్మమ్మలు, బామ్మలు, నానమ్మలు, వృద్ధులలో ఉండేది. కాని ఇది ప్రస్తుం అందిరినీ వేధిస్తున్న సమస్య. విద్యార్థులకు పరీక్షల లో ప్రశ్నలకు జవాబులు గుర్తు కు రాక వేదనకు గురయ్యేవారెందరో, వాస్తవానికి గత దశాబ్దకాలం నుంచి గమనిస్తే మనం మెదడును పూర్తిస్థా యిలో వాడుకోవడం లేదనే చెప్పాలి. ప్రతి అవసరానికి ఏదో ఒక సాధనం మీద ఆధారపడుతూ మెదడు వాడకాన్ని పూర్తిగా తగ్గించేశాం దీనివల్ల మెదడు పూర్తి స్థాయిలో పనిచేయక డిమెన్షియా, అల్జీమర్స్ వంటి తీవ్ర మతి మరుపు సమస్యల ముప్పు పెరుగుతోంది. 2015 నాటి ప్రపంచ అల్జిమర్స్ నివేదిక ప్రకారం మనదేశంలో 41 లక్షల మంది అల్జీమర్స్‌తో బాధ పడుతున్నారు. 2050 నాటికి ప్రపంచ వ్యాప్తంగా డిమోన్షియాతో బాధపడే వారిలో 50%ఆసియాలోనే ఉంటారని హెచ్చరిస్తున్నారు. కాబట్టి వీలైనంత వరకు మెదడుకు పనిచెప్పడం ఉత్తమం.



పాటించాల్సిన పద్ధతులు

ఒంటికాలు వ్యాయామం:
ఏకపాదాసనం ఒకకాలు పై నిలబడి చేసే వ్యాయామాలు శరీర నియంత్రణకు, తూలి కిందపడకుండా ఉండటానికి జ్ఞాపకశక్తి మెరుగ్గా ఉండటానికి దోహదం చేసే నాడి కణాలను ప్రేరేపిస్తాయి. **మానసిక వ్యాయామం:**
మెదడుకు పదును పెట్టేపదకేళీలు, సుడోకు, లాజికల్ సమస్యల సాధన, పజిల్స్ అబ్రివేషన్స్ గుర్తుకు తెచ్చుకోవడం,ధ్యానం లాంటివి చేస్తూ ఉండాలి.

కొత్తవిషయాలు అన్వేశిస్తూ నేర్చుకోవడం : మెదడులో సమాచార ప్రసారం ఒకనాడీ కణం నుంచి మరోనాడీకణానికి ప్రసరిస్తూఉంటుంది. కొత్త విషయాలతో నాడి కణాల మధ్య కొత్త బంధాలు ఏర్పడతాయి. ఇలాంటి కొత్త బంధాలు మెదడును చురుకుడా తయారు చేస్తుంది. కొత్తభాష, సంగీతం,వంటలు, లాంటివి.

కొత్తవ్యక్తులతో పరిచయాలు:
మనకు మనమే ఏదో ఇక పనిని కల్పించుకొని దానిలో నిమగ్నం కావడం, కొత్త వ్యక్తులను కలవడం,పరిచయాలు, ఆలోచనా విధానాలలో మార్పు చేసుకోవడం, సాధారణండా మనం ఏ వృత్తిలో ఉంటే ఆ వృత్తి వారినే కలుస్తూ ఉంటాం మంచిదే కాని ఇతర వృత్తుల వారినే కలిస్తే వైవిధ్యభరిత ఆలోచనలు వస్తాయి, కొత్త విషయాలు తెలుస్తాయి.

శారీరక వ్యాయామం:
రోజూ కనీసం అరగంటసేపు శారీరక వ్యాయామం చేస్తే శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

నిద్ర : రోజులో ఆరు నుంచి ఏడు గంటల పాటు నిద్రపోవడం వల్లజ్ఞాపకాలు స్థిరపడుతాయి. ఏకాగ్రత కుదురుతుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. మెదడుచురుకుగా పనిచేయడానికి పోషక ఆహారం

విటమిన్‌బి,సి,ఇ,కె:
మెదడు క్షీణతను తగ్గించడానికి, విటమిన్ బి6, బి12, ఫోలిక్‌ఆసిడ్, కలిగిన ఆకుకూరలు, చికెన్, గుడ్లు, వంటి వాటితో ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మ, బత్తాయి, విటమిన్ ఇ, దంపుడుబియ్యం, విటమిన్‌కె అదికండా ఉండే అరటి, గోబి పువ్వు లాంటివి తీసుకోవాలి.

పొట్టుతీయని ధాన్యాలు:
మెదడుకు నిరంతరం శక్తి అందుతేనే ఏకాగ్రత కుదురుతుంది. పొట్టు తీయని ధాన్యాలు తింటే నిధానంగా జీర్ణమవుతూ రక్తంలోకి నెమ్మదిగా గ్లూకోజ్ విడుదల అవుతూ మెదడుకు నిరంతరం శక్తిఅందుతుంది. కాబట్టి దంపుడు బియ్యం రాగులు, సజ్జలు, జొన్న, వంటి ధాన్యాలు తినడం అలవాటు చేసుకోవాలి. చేపలు: మెదడుకు కీలకమైన కొవ్వు ఆమ్లాలు మన శరీరం తయారు చేసుకోలేదు. వీటిని ఆహారం ద్వారానే పొందాలి. చేపలు, అవిసెలు, సోయాబీన్స్ వంటివి తరుచుగా తీసుకోవడం వల్లమెదడు పనితీరు, గుండె పనితీరు మెరుగవుతుంది. వీటితోపాటు జ్ఞాపకశక్తి ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించే జింక్, ఒత్తిడిని తగ్గించే మెగ్నీషియం, మూడ్‌ని ఉత్సాహపరిచే సెరటోనిన్‌అధిక మొత్తంలో లభించే గుమ్మడి గింజుల తీసుకోవాలి. ప్రతీదీచేయలేం. కాని ప్రయత్నిస్తే కష్టంగా అనిపించే వాటిని కూడా పరిష్కరించుకోవచ్చు.



-డా .అట్ల శ్రీనివాస్‌రెడ్డి,
కౌన్సిలింగ్‌సైకాలజిస్ట్

పిఎన్‌బి 325 ఆఫీసర్ పోస్టులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ ఆఫీసర్ (సీనియర్ మేనేజర్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



మొత్తం ఖాళీలు: 325(ఒబిసి-84, ఎస్సీ-51, ఎస్టీ-25)**విభాగాలవారగా ఖాళీలు:** సీనియర్ మేనేజర్(క్రెడిట్)-51 మేనేజర్ (క్రెడిట్)- 26 సీనియర్ మేనేజర్(లా)-55, మేనేజర్ (లా)-55, మేనేజర్(హెచ్‌ఆర్‌డి)-18 ఆఫీసర్(ఐటి) -120 ఖాళీలు ఉన్నాయి. **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ/సంస్థ నుంచి పర్సనల్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ రిలేషన్స్, హెచ్‌ఆర్ /హెచ్‌ఆర్‌డి/హెచ్‌ఆర్‌ఎం, లేబర్ లా విభాగాల్లో పిజి డిగ్రీ లేదా డిప్లొమా, సిఎ/ ఐసిడబ్ల్యూ, ఎంబిఎ, పిజిడిఎం(ఫైనాన్స్), బ్యాచిలర్ డిగ్రీ (లా), బిఇ/బిటెక్(ఇసిఇ,సిఎస్‌ఇ/ఐటి), ఎంసిఎ తోపాటు సంబంధిత విభాగంలో అనుభవం ఉండాలి. **వయోపరిమితి:** ఆఫీసర్ (ఐటి) పోస్టులకు 21 నంచి 28 ఏండ్లు, మేనేజర్(లా) పోస్టులకు 25 నుంచి 32 ఏండ్లు మిగతా పోస్టులకు 25 నుంచి 35 ఏండ్ల మధ్య ఉండాలి. **పేస్కేల్:** సీనియర్ మేనేజర్ (క్రెడిట్/లా) పోస్టులకు రూ.42,020-51,490/-ఆఫీసర్ (ఐటి) పోస్టులకు రూ.23 700-42,020 మిగతా పోస్టులకు రూ,31,705-45,950/-
ఎంపికవిధానం: ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆన్‌లైన్ రాతపరీక్షలో రీజనింగ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్(సంబంధిత పోస్టును బట్టి).
దరఖాస్తువిధానం: ఆన్‌లైన్ లో
దరఖాస్తుఆఖరుతేదీ: ఫిబ్రవరి 15 ఆన్‌లైన్ **పరీక్షతేదీ:** మార్చి 17
వెబ్‌సైట్: www.pnbindia.in

యూనియన్ బ్యాంకులో ఖాళీలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సబార్డినేట్ స్టాఫ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. **పోస్టు:** ఆర్మ్‌డ్ గార్డ్ **అర్హతలు:** పదోతరగతి ఉత్తీర్ణత. ఇంటర్ లేదా ఆపై తరగతులు చదివినవారు దరఖా స్తు చేసుకోకూడదు. రాష్ట్రభాష తప్పనిసరిగా వచ్చి ఉండాలి. **వయోపరిమితి:** 18నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి. గరిష్టంగా 45 ఏండ్లు మించరాదు. **ఎంపికవిధానం:** ఆన్‌లైన్ పరీక్ష ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్ష ద్వారా, ఆన్‌లైన్ పరీక్షకు 70 మార్కులు,ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షకు 30 మార్కులుఉంటాయి. **పరీక్ష కేంద్రాలు :** హైదరాబాద్, కరీంనగర్ **దరఖాస్తువిధానం:** ఆన్‌లైన్‌ద్వారా,**దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి18 , **గమనిక:** ఈ పోస్టులు కేవలం ఎక్స్‌సర్వీస్ మెన్లకు మాత్రమే. **వెబ్‌సైట్:** www.unionbankofindia.co.in

ఆధునీకరణ జోడిస్తేనే అద్భుత అవకాశాలు

నేటి పోటీ ప్రపంచంలో పరిశ్రమలు మీవైపు చూడాలంటే ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి. ఇంజినీరింగ్ డిగ్రీ ఒకటే ఉంటేసరిపోదు.దానితోపాటు తాజా టెక్నాలజీలు తెలుసుకుంటే మంచిది. నేర్చుకోవాల్సిన కోర్సులను చూద్దాం.

యూజర్ ఇంటర్‌ఫేస్ డిజైన్
యాప్స్, ప్రొగ్రామ్‌లు,వెబ్‌సైట్లు రూపకల్పనలో యూజర్ ఇంటర్ ఫేస్ డిజైన్ కీలకం. వీటిని వినియోగదారులు తేలికగా తెలుసుకునేందుకు, వారిని ఆకట్టుకునేందుకు,మంచి అనుభూతిని మిగిల్చేలా చేసేందుకు ఈ యుఐ ప్రధానం. వినియోగదారుల అభిరుచులను అంచనా వేసి, వాటికి అనుగుణంగా ప్రొటోటైప్‌లనుతయారుచేయటంలో,వాటిని మెరుగుపరచటంలో యుఐ నిపుణులు ప్రధానం, దీనికోసం ఫ్రంట్ అండ్ డెవలప్‌మెంట్, గ్రాఫిక్ డిజైన్, కమ్యూనికేషన్ లాంటి నైపుణ్యాలు అవసరం.

మొబైల్ డెవలప్‌మెంట్:
స్మార్ట్‌ఫోన్ల, ట్యాబ్లయిడ్‌ల వాడకం పెరుగుతుంది. ఐవోఎస్, ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్లలో మొబైల్ యాప్స్‌కు గిరాకి బాగా ఉంది. వీటిని తయారుచేసే నిపుణుల్ని కంపెనీలు ఆకర్షిస్తున్నాయి. వినియోగదారులు సులువుగా వినియోగించుకునేందుకు నూతన అప్లికేషన్లనూ, మొబైల్ ఫ్రెండ్లీ వెబ్‌సైట్లనూ రూపొందించటం అవసరం. క్రాస్ ప్లాట్‌పాం డెవలప్‌మెంట్ సామర్థ్యం ఉంటే వివిధ రకాల డివైజ్‌లకోసం యాప్స్‌ను ప్రవేశ పెట్టవచ్చు.ఇంకా యూఎక్స్, యుఐ, ఎజైల్ మెథడాలజీలు వంటి కీలక నైపుణ్యాలను తెలుసుకోవాలి.



డాటా సైన్స్
డాటాసైన్స్ పరిశ్రమ కొన్నేళ్లుగా వేగంగా అభివృద్ధి చెందుతుంది. బిగ్ డాటాకు ప్రాముఖ్యం పెరుగుతోంది. ఎన్నో కంపెనీలు దీనిలో పరిజ్ఞానమున్న సమాచార వెశ్లేషణలో నిష్ణాతులైన ఉద్యోగుల కోసం వెతుకుతున్నాయి. ఆర్-లాంగ్వేజ్‌ను స్టాటిస్టికల్‌విశ్లేషణ, విజువలైజేషన్‌ల్లో విరివిగా ఉపయోగిస్తున్నారు. అనలిటిక్స్‌లో కీలకమైన ప్రొగ్రామింగ్‌లాంగ్వేజ్ ఎస్ఎఎస్‌ను నేర్చుకోవటం ఉత్తమం. కశా ంద్రా డాటాబేసెస్‌పై అవగాహన పెంచుకోవటం లాభదాయకం.

డాటా విజువలైజేషన్
మాటల్లోకాదు, చేతల్లో చూపించండి అనే సామెత సాంకేతిక ప్రపంచానికి వర్తిస్తుంది. డాటా విజవలైజేషన్ అనలిటిక్స్ ఇతర డాటా నైపుణ్యాలతో కలిసి ముందుకు సాగుతుంది. ఒక్కసారి సమాచారాన్ని సేకరించి , అమరిస్తే దాన్ని ప్రతి ఒక్కరికీ అవసరమయ్యే విధంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంటుంది. దీనిలో డాటా విజువలైజేషన్‌ది ప్రముఖపాత్ర. డాటా మోడల్స్‌ను తయారుచేయటానికి బొమ్మలు,టెక్స్ట్,సింబల్స్ ఉపయోగిస్తారు. ఆ రకంగా కష్టతరమైన అంశాలు సులభంగా విజువల్ కమ్యూనికేషన్‌గా మారతాయి.

సైబర్ సెక్యూరిటీ
కంపెనీకి చెందిన సమాచారాన్ని పటిష్టమైన భద్రత తప్పనిసరి. సమాచారం చోరీకి గురైతే అంతిమంగా ఆ సంస్థ తన వినియోగదారుల నమ్మకాన్ని కోల్పోతుంది. ఈ కారణంగా సైబర్ భద్రత ఎవర్‌గ్రీన్‌నైపుణ్యాల్లో ఒకటిగా మారి ంది. అందుకే సైబర్ నిపుణులకుఎల్లప్పుడూమంచి గిరాకీ ఉంటోంది. ఈ రంగంలో ఎదగటానికి జనరల ప్రొగ్రామింగ్‌ఫైర్ వాల్స్ పరిజ్ఞానం, స్క్రిప్టింగ్‌లాంగ్వేజీల్లో ప్రావీణ్యం, నెట్‌వర్కులూ, ఆపరేటింగ్ సిస్టమ్స్‌పై లోతైన అవగాహన ఏర్పరచుకోవాలి.

క్లౌడ్, డిస్ట్రిబ్యూటెడ్‌కంప్యూటింగ్:
గతంలో ఉన్న ఆన్‌డివైజ్ సాఫ్ట్‌వేర్,స్టోరేజ్ వంటివి ఇంకా వినియోగంలో ఉండగానే క్లౌడింగ్‌లో నూతన పద్ధతులుచాలా వచ్చాయి. సమస్యల్ని పరిష్కరించటానికి అనేక కంప్యూటర్లను ఇకదానితో ఒకటి కలిపే డస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ కు దాదాపు అన్ని కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. క్లౌడ్ కంప్యూటింగ్, డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ లకుసంబంధించిన నైపుణ్యాలు. రెండింటిలోనూ తగినంత నైపుణ్యాలున్న ఉద్యోగులను చాలా కంపెనీలు, కోరుకుంటున్నాయి. డాటాబేస్ మేనేజ్‌మెంట్‌లో ఉపయోగించే ఎస్క్యూఎల్‌ను, క్లౌడ్ ఆధారిత అప్లికేషన్ల అభివృద్ధిలో కీలకమైన రుబీ, జావాస్క్రిప్ట్,పైథాన్‌లాంటి ప్రొగ్రామింగ్‌లా ంగ్వేజ్ లను నేర్చుకోవటం ఉత్తమం.

కోచ్ ఫ్యాక్టరీలో అప్రెంటిస్‌లు

చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ (ఏడాదిపాటు) కోసం అర్హులైన అభ్యర్థులు నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



అప్రెంటిస్‌లు మొత్తం ఖాళీల సంఖ్య: 220
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్-100 ఖాళీలు (ఎలక్ట్రికల్ అండ్ ఎంక్ట్రానిక్స్ ఇంజినీరింగ్-30, మెకానికల్ ఇంజినీరింగ్-70) డిప్లొమా అప్రెంటిస్-120 ఖాళీలు (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్-30 మెకానికల్ ఇంజిరింగ్-80)
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటి/ సంస్థ నుంచి సంబంధిత ఇంజినీరింగ్ బ్రాంచీల్లో బిఇ/బిటెక్ లేదా మూడేండ్ల డిప్లొమా లేది తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. **స్టైఫండ్ :** గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లకు రూ.4984/-డిప్లిమా అప్రెంటిస్‌లకు రూ3542/-
వయోపరిమితి: 2017 సెప్టంబర్ 21 నాటికా 15 ఏండ్ల నుంచి 24 ఏండ్ల మధ్య ఉండాలి. **ఎంపికవిధానం:** అకడమిక్ మార్కులు/ఇంటర్వ్యూ ద్వారా, దరఖాస్తు ఆన్‌లైన్‌లో మొదట నేషనల్ వెబ్ పోర్టల్ (www.mhrdnats, gov.in)ayul HkyaH moli jyfear. e skehfs) లో ఎన్‌రోల్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ వెబ్‌సెట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. నేషనల్ వెబ్ పోర్టల్‌కు
దరఖాస్తుఆఖరుతేదీ: ఫిబ్రవరి 6 షార్ట్‌లిస్ట్ **పొందిన అభ్యర్థుల ఫలితాలు:** ఫిబ్రవరి 13
వెబ్‌సైట్:
www.ref.indianrailways.gov.in

పాఠకులకు సూచన :
ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.
చిరునామా:
ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.
Email:
vaarthacareer@gmail.co

ఎయిమ్స్‌లో ఖాళీలు



రాయ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకిఅర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులనుఆహ్వానిస్తున్నది.
ఖాళీలసంఖ్య: 141, **విభాగాలు:** అనాటమీ, బయోకెమిస్ట్రీ, కార్డియాలజీ, డెంటిస్ట్రీ, డెరమటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రోబయాలజీ, నెఫ్రాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, పిడియాట్రిక్స్, ఫిజియాలజి, పల్మనరీ మెడిసిన్, రేడియోడయాగ్నసిస్, యూరాలజీ తదితర విభాగాలు, **పోస్టు:** సీనియర్ రెసిడెంట్, **అర్హతలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సంబంధిత విభాగంలో పిజి మెడికల్ డిగ్రీ / డిప్లొమా, ఎండిఎస్ ఉతీ్ర్ణతతో పాటు అనుభవం ఉండాలి. **వయోపరిమితి:** 37 ఏండ్లకు మించరాదు. **ఎంపికవిధానం:** పర్సనల్ ఇంట ర్వ్యూ ద్వారా, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో **ఇంటర్వ్యూ తేదీలు:** ఫిబ్రవరి7,8 **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి5.
వెబ్‌సైట్: www.aiimsraipur.edu.in

విజయవాడ నుంచి దుబాయికి విమాన సర్వీసు

అమరావతి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: విజయవాడ నుంచి దుబాయ్‌కి విమాన సర్వీసు ప్రక్రియ ఊపందుకుంది, మరో నెల రోజుల్లో దుబాయి సర్వీసు ప్రారంభమయ్యే ఆవకాశం కన్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపిఏడిసిఎల్) ఆధ్వర్యంలో బిడ్లను ఆహ్వానిస్తూ జనవరి 23 న నోటిఫికేషన్‌ను విడుదల చేసి ఫిబ్రవరి 02 వరకూ స్వీకరించారు. అతి తక్కువకు బిడ్లను దాఖలు చేసిన విమానయాన సంస్థకు ఆవకాశం కల్పించనున్నారు. ఫిబ్రవరి 11న విమానయాన సంస్థల ప్రతినిధుల సమక్షంలోనే బిడ్లను తెరచి తక్కువకు కోట్ చేసిన సంస్థను ఎంపిక చేస్తారు. అనంతరం నెల రోజుల వ్యవధిలో దుబాయికి సర్వీసు ఆరంభమయ్యే ఆవకాశం ఉంది. గతంలో సింగపూర్‌కు సర్వీసును నడిపినప్పుడు కూడా ఇలాగే తొలుత బిడ్లనూహ్వానించి ఆనంతరం ఇండిగోను ఎంపిక చేశారు. దుబాయికి సర్వీసును నడిపినప్పుడు కూడా ఇలాగే తొలుత బిడ్లను ఆహ్వానించి ఆనంతరం ఇండిగోనే ఎంపిక చేశారు. దుబాయికి సర్వీసును ఏర్పాటు చేస్తే సింగపూర్ కంటే రద్దీ రెట్టింపు ఉంటుందని ఆధికారులు భావిస్తున్నారు.

దుబాయికి సర్వీసులను నడిపేందుకు ప్రజాభిప్రాయ సేకరణను ఎపిఎడిసిఎల్ చేపట్టింది. గతంలో సింగపూర్‌కు సర్వీసును ఆరంభించే ముందు కూడా ఇలాగే సర్వే చేపట్టారు. తాజాగా దుబాయికి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు మంచి స్పందన వచ్చింది. ఎపిఎడిసిఎల వెబ్‌సైట్తో పాటూ ఈమెయిల్, వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా సర్వేను చేపట్టారు, కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావకి జిల్లాలతో పాటు విదేశాలలో ఉండే ప్రవాసాంధ్రుల నుంచి మద్దతుగా పెద్దఎత్తున స్పందన వచ్చింది. ఎపిఎడిసిఎల వెబసైట్‌లోనే 2,42,594 మంది దుబాయి సర్వీసుకు ఒటేశారు 950 మంది ఈమెయిళ్ల ద్వారా తమ సమ్మతిని తెలిపారు. మరో25 మంది వాట్సాప్, 30 మంది ఎస్ఎంఎస్‌ల ద్వారా ఆసక్తిని తెలియజేశారు. ఫిబ్రవరి 23 వరకకూ వచ్చిన ఈ స్పందనను



చూసిన రాష్ట్ర విమానాశ్రయాల అశివృద్ధి సంస్థ వెంటనే బిడ్లను దికలు చేసిన విమానయాన సంస్థల్లో..వయబులిటి గ్యాప్ ఫండింగ (విజిఎఫ్)ను ఆత్యంత తక్కువకు కోట్ చేసిన వారిని ఎంపిక చేయనున్నారు.

బుధ,శుక్రవారాల్లో ఉండొచ్చు..

దుబాయి సర్వీసును బుధ,శుక్రవారాల్లో వాంంలో రెండు రోజులలు నడపాలని భావిస్తున్నారు. ప్రస్తుతం సింగపూర్‌కు నడుస్తున్న అంతర్జాతీయ సర్వీసులు మంగళ, గురువారాల్లో గన్నవరం నుంచి నడుస్తున్నాయి. అందుకే బుధ, శుక్రవారాల్లో నడపాలని భావిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గన్నవరం విమానశ్రయం నుంచి దుబాయికి సర్వీసును ఆరంభిస్తే. స్పందన భారీగి ఉండబోతోంది. సింగపూర్‌కు విసాల సమస్య ఎదురవుతోంది. దీంతో ఆరంభంలో సర్వీసులు సగం వరకే నిండేవి .ప్రస్తుతం 70 శాతం పైగా నిండుతున్నాయి. దుబాయికి సింగపూర్ మాదిగా వీసా సమస్య లేదు. అమెరికా వీసాలున్నాయి. దీనికితోడు కొత్తగా వీసా ఆవసరమైన వారికి అత్యంత తేలికగా దుబాయి ఆందిస్తోంది. ప్రపంచంలోనే ఆతి పెద్ద వాణిజ్య కేంద్రమైన దుబాయికి వెళ్లి వచ్చేవారు ఈ ప్రాంతం నుంచి భారీగా ఉంటారు. ప్రపంచంలోని ఏ దేశానికైనా ఆత్యంత తేలికగా దుబాయి నుంచి వెళ్లి వచ్చేవారు ఈ ప్రాంతం నుంచి భారీగా ఉంటారు. ప్రపంచంలోని ఏ దేశానాకైని ఆత్యంత తేలికగా దుబాయి నుంచి వెళ్లి పోయేం దుకు వీలుంటుందని, అందుకే ఆరంభం నుంచిఏ రద్దీ ఉండబోతోందని గన్నవరం విమానాశ్రయం ఆభివృద్ధి మండలి సభ్యులు ముత్తవరపు మురళీకృష్ణ వెల్లడించారు. ఇలా వచ్చేవారికి సమయం ఆరేడు గంటలు మిగలబో తోందన్నారు. చెన్నై, హైదరాబాద్‌కు వెళ్లి రావా ల్సిన ఆవసరం లేకుండా నేరుగా గన్నవరంలో దిగిపోవచ్చన్నారు. గన్నవరం నుంచి దుబాయి సర్వీసును ఆరంభించాలంటూ ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ తరుపున చాలాకాలంగా కోర్తుఉన్నామని ఇన్నాళ్ల కు ఆ కల నెరవేరు తుండటంతో ఈ ప్రాంత వాసులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండబోతోందన్నారు.

పానీపూరి తింటున్నారా? జాగ్రత్త

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త: చిన్నా పెద్ద.. అంతా ఇష్టపడే పానీపూరి రోగాలను పంచిపెడుతోంది. చాలామంది వ్యాపారులు కనీస జాగ్రత్తలు పాలించకుండా పానీపూరిని పంపిణీ చేస్తున్నారు. చేతితో పూరిని పట్టుకొని, మధ్యలో వేళ్లతో రంధ్రం చేసి చింతపండు రసంలో ముంచి ఇస్తూ రోగాలను వ్యాప్తి జేస్తున్నారు. గతంలో గాంధీ మెడికల్ కళాశాల కమ్యూనిటి మెడిసిన్ ఆధ్వర్యంలో నగరంలో చేపట్టిన ఆధ్యయనంలోనూ ఈ విషయం తేలింది.

ప్రస్తుతం నగరంలో ఏ విధి చివరన చూసినా పానీపూరి దుకాణాలు, బండ్లు దరశనివిస్తున్నాయి. వ్యాపారం చేసుకోవడం తప్పు లేదు. శుభ్రత పాటించక పోవడంతోనే పలువురు రోగాలకు గురవుతేన్నారు. ముఖ్యంగా నాలాల పక్కన తోపుడు బండ్లపై ఉంచి విక్రయించే ఆహారం మరింత ప్రమాదకరమని అప్పటి అధ్యయనం తేల్చింది. నాలాకు 2 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాల నుంచి సేకరించిన పానీపూరి, ఇతర ఆహారం48,2 శాతం కలుషితమైనట్లు గుర్తించారు అదే 2 మీటర్లకు పైగా దూరంలో ఉన్నదుకాణాల నుంచి సేకరించిన నమూనాల్లో28,6శాతం బ్యాక్టీరి యా కలుషితాలు ఉన్నట్లు తేలింది. వాటిలో ఈ కోలి, సాల్మోనెల్లా అనే బ్యాక్టీరియా అంచనాకు మించి ఉంది. ఈ కోలితో వాంతులు, నీళ్ల విరేచనాలు వస్తాయి. నిర్లక్ష్యం చేస్తేప్రాణాలకే ముప్పు సాల్మోనెల్లాతో టైఫాయిడ జ్వరం వస్తుంది. రోడ్డు పక్కన విక్రియించే పదార్థాల్లో సాల్మోనెల్లా మరి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు.

ఆపరిశుభ్రతతో ప్రమాదం:



రోడ్డు పక్కన చెత_కుప్పలు, దుర్వాసన వేస్తే ప్రదేశాలు, నానాల పక్కన, రద్దీ ఎక్కువగా ఉండి ఆపరిశుభ్రమైన వాతావరణంలో జరిగే వ్యాపారాల వద్ద ఆపరిశుభ్రత తాండవిస్తోంది. ప్రధానంగా ప్లేట్లు, గ్లాసులను కడిగే క్రమంలో ఆవన్ని ఓ టబ్బులో వేసి అందులో ఉన్న నీటితోనే కడగడంతో బ్యాక్టీరియా బయటకు పోవడం లేదు. ఆదే ప్లేటులో నిక్షిప్తమై ఉంటోంది. కొందరు వ్యిపారులు ఇళ్లల్లో ఆపరిశుభ్రమైన వాతావరణంలో అన్నీ సిద్ధం చేసుకుని రోడ్డు మీదకు రావడం, అక్కడా ఆపరిశుభ్రమైన వాతావరణంలోనే విక్రయించడంతో ఎక్కవ కలుషితమవుతున్నాయి. పానీపూరి పంపిణీ చేసేటప్పేడు చాలామంది చేతేలకు తొడుగులు ధరించడం లేదు. ముఖ్యంగా చాలామందికి పెరిగిన చేతొవేళ్ల గోళ్లలో బ్యాక్టీరియా దాగి ఉంటుంది. అదే చేతిని పానీలో ముంచి సరఫరా చేస్తున్నారు.

సాధ్యమైనంత మేరకు చేతిని పానీలో ముంచి ఇచ్చిన పానీపూరిని తినక పోవడమే ఉత్తమం. పరిశుభ్రతతోపాటు గరిటెలు లాంటివి వాడిన చోల పెద్దగా ఇబ్బంది ఉండదు.

ఆహార పదిర్థాలు సరఫరా చేసేప్పుడు చేతి శుభ్రత ప్రధానం, గ్లొజులు లాంటివి ధరించడం ఉత్తమం. గోళ్లు పెరగకుండా ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. మరుగుదొడ్లకు వెళి వచ్చిన వెంటనే యాంటీ బ్యాక్టీరియా లోషన్ లేదంటే సబ్బుతో కాళ్లు, చేతులు కడుక్కోవాలి.

వీధి వ్యాపారం పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటివారిక ఇజిహెచ్ఎంసి, వైద ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఆవగాహన కల్పిం చాలి. కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూజించాలి. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మురుగు కాలువలు ఆపరిశుభ్రత ప్రాంతాల్లో ఈ ఆంగళ్లు పెట్టకుండా ఇలాంటి వ్యాపార్లుకు జిహెచ్ఎంపి ప్రాంతాలను గుర్తించి వారికి తాత్కాలికంగా కేటాయించాలి.

చనిపోయినా బిడ్డను వదలని డాల్ఫిన్

వెల్లింగ్‌టన్(న్యూజిలాండ్),ప్రభాతవార్త: ప్రాణం లేని కన్నబిడ్డను వదల్లేక.. అలాగే వీపున మోసుకుంటూ. ఆలలతాకిడిక జారిపోకుండా కాపాడకుంటూ. సముద్రంలో తిరుగా ప్రాణం లేని తన పిల్లను వదిలేసి కొంతదూరం సాటి డాల్ఫిన్ల బృందంతో ఈదు కుంటూ ముందుకెళ్లేది. ఆ తర్వాత మనసు చిక్కబట్టుకోలేక మళ్లీ తన వీపునెక్కించుకుని పిల్లతో



డుతున్న ఓ అమ్మ డాల్ఫిన్ పరిస్థితి కంటతడి పెట్టించేలా ఉంది. న్యూజిలాండ్‌లోని బే ఆఫ్ ఐలండ్స్ వద్ద వీపు మీద పిల్లడాల్ఫిన్‌ను మోసుకుంటూ ఈదుతున్న అమ్మడాల్ఫిన్ సమాచారం ఆధికారులకు ఆందింది. ఆ తల్లి మధ్యమధ్యలో సహా మళ్లీ నీళ్లలో ప్రయాణం సాగించేది. కన్న బిడ్డను వదల్లేక ఆ అమ్మమనసు పడుతున్న బాధను చూసిన ఆధికారులు ఆ ప్రాంతంలో పడవలను జాగ్రత్తగా నడపాలని సూచించారు.

రోగుల ప్రాణాలతో చెలగాటమే

- ❖ రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత
- ❖ అఫిలియేషన్ ఆసుపత్రుల్లో స్పెషాలిటీ వైద్యులు ఎక్కడ ?
- ❖ నర్సింగ్ విద్యపై ప్రతికూల ప్రభావం

విశాఖపట్నం,ఫిబ్రవరి 4 ప్రభాత వార్త: నర్సింగ్ విద్య గాడి తప్పుతోంది. విద్యాసంస్థల నిర్వహణలో ప్రభుత్వం విధించిన నిబంధనలు పక్కనబెట్టేసి యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. దీని కారణంగా నిర్సింగ్ విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.అఫిలియేషన్ ఆసుపత్రుల లోపాలపై గతంలో కన్నెర్రచేసిన మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆ తర్వాత గమ్మున ఉండిపోయారు. డైరక్షన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధికార వర్గాలు కూడా వీటిపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నా, చర్యలు తీసుకోవడంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారు. వీరందరి వైఖరి కారణంగా నర్సింగ్ విద్యార్థినులు నాణ్యమైన విద్యను పొందలేకపోతున్నారు. వీరి వైద్య సేవలు ప్రజల ప్రాణాలతో ఆటలాడే పరిస్థితులు గోచరిస్తున్నాయి.

వివరాల్లోకి వెళ్తే...

వైద్య వృత్తిలో డాక్టర్లు తర్వాత అంతటి ప్రాధాన్యత లభించేది నర్సులకే. ప్రభుత్వ లేదా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైదు ్యలు తనిఖీ చేసిన తర్వాత రోగులకు విలువైన వైద్య సేవలు అందించేది వారే. అంతటి ప్రాధాన్యత ఉన్నందు వలనే నరి ్సంగ్ స్కూళ్లు, కళాశాలల నిర్వహణ విషయంలో ప్రభుత్వం కఠిన తరమైన నిబంధనలను విధించింది. మౌలిక సదుపాయాలు మొదలుకొని, బోధనా బోధనేతర సిబ్బంది, అఫిలియేషన్ ఆసుపత్రులకు సంబంధించిన సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టంగా పేర్కొంది. అయితే చాలా నర్సింగ్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. స్కూళ్ల ఏర్పాటులో ఉన్న శ్రద్ధ, వాటి నిర్వహణలో నిర్లక్ష్యం చూపిస్తున్నాయి. నిబందనలు కాలరాస్తూ కాలం గడిపేస్తున్నాయి. దీంతో నాణ్యత లేని విద్యను అభ్యసించిన నర్సులు మిడిమిడి జ్ఞానంతో ప్రజల ప్రాణాలతో ఆటలాడేసుకుంటున్నారు.

నర్సింగ్ విద్య విషయానికి వస్తే..బిఎస్సీ నర్సింగ్ విద్యను బోధించే ప్రైవేటు నర్సింగ్ స్కూళ్లు నిబందనలు ప్రకారం స్కూలు, హాస్టలు వేర్వేరుగా ఉండాలి. అయితే చాలా వాటిలో ఈ రెండింటినీ ఒకే భవనంలో నిర్వహించేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఒకే యాజమాన్యానికి రెండు లేదా మూడు స్కూళ్లు ఉన్నాయి. బోధనా



సిబ్బంది నియామకం విషయంలో రెండు స్కూళ్లకీ వేర్వేరు సిబ్బందిని నియమించాలి. అయితే ఒకే సిబ్బందిని రెండు మూడు స్కూళ్లలో బోధనాసిబ్బందిగా నడిపించేస్తున్నారు. అంతేగాక ఒకే భవనంలో రెండు స్కూళ్లను నిర్వహిస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఇదీ కూడా నిబంధనలకు విరుద్ధమనే చెప్పాలి. ఇక అన్నిటికంటే ముఖ్యం అఫిలియేషన్ ఆసుపత్రులు. నిబంధనలు ప్రకారం ప్రతీ ఆసుపత్రిలోనూ జనరల్ మెడిసిన్, సర్జరీ,గైనిక్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్,అనస్థీషియా, ఆప్తా తదితర విభాగాలను కలిగి ఉండాలి. ఆయా విభాగాలలో పొందిన శిక్షణ నర్సింగ్ స్టూడెట్స్‌కు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. భవిష్యత్తులో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది.

ధాన్యం కొనుగోళ్లను నిలిపివేసిన పౌరసరఫరాలశాఖి

మహబూబాబాద్,ఫిబ్రవరి 4 ప్రభాత వార్తు:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతలకు కొంతమేరకు తాత్కాలిక సహాయంకింద రాష్ట్రప్రభుత్వం ఎకరాకు5వేలుగా ఇస్తుండగా కేంద్రప్రభుత్వం కూడా 5ఎకరాలలోపు ఉన్న ప్రతిరైతుకు 6వేలు ఇస్తామని అవ్వికూడా మూడు దఫాలుగా అంటే ప్రతిసారి 2వేల చోప్పున రైతులకు అందజేస్తామని ప్రకటించారు.కాని రైతు పండించిన పంటకు గిట్టుబాటు దర లేకపోవడం ప్రభుత్వాలు కూడా తాము ప్రకటించిన దరకైనా రైతుల వద్ద ఉన్న పూర్తి దాన్యంను కొనుగోలు చేసినా కొంతమేరకైనా ఊరట లబించేది. కాని ఈసారి పంట దిగుబడి అంచనాలకు మించి రావడంతో ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేతులేత్తేసింది.

ఇదే వ్యాపారులకు కలిసి వచ్చిన అదృష్టంగామారింది ఇక తాముఅడిందే అటగా చెప్పిందే దరగా వ్యాపారులు తమ ఇస్టానుసారంగా దరను నిర్ణయించడం రైతుకు మరో దారిలేక పోవడంతో మిల్లుల యజమానులు చెప్పిన రేటుకే దాన్యంను ఇచ్చుకోవాల్సి వచ్చింది. కొనుగోలు కేంద్రాలు కొనసాగిన సమయంలో కూడా తేమశాతం ఎక్కువుందని, నూకఅవుతున్నదని, ముక్కదాన్యమని చెప్పి అప్పుడు కూడా క్వింటాకు వందనుండి రెండువందలదాక రేటు తగ్గించి తీసుకొనే వ్యాపారులు ఇప్పుడుక్వింటాకు 1400వందల నుండి 1500వందలవరకే రేటు ఇస్తున్నారు. దాన్య ందిగుబడి ఈసారి అదికంగా రావడంతో మొదటగా వ్యాపారులు అసలేవద్దని, అటుతర్వాత రేటుతగ్గించి తీసుకోవడం ప్రారంబించారు వీరి దోపిడికి అడ్డుకట్టవేయడంలో ప్రభుత్వం విపలమైందనే చెప్పుకోవాలి. రేటు తక్కువగా తీసుకుం టునా న్నరని, అదికారుల దృష్టికి తీసుకొని పోయినా ఫలితంసున్నా సన్నదాన్యం వద్దని చెప్పడ మేగాక కొనుగోలు కేంద్రాలలో సన్న దాన్యం కొనడమే నిలిపివేయడంఅక్కడి నుండి దాన్యం తీసుకొని పోవాలని చెప్పడం ఈ విషయాన్ని రైతులు ఉన్నతాదికారులకు చెప్పడం చివరిక

అదికారులు కూడా సన్నదాన్యం కొనుగోళ్లని నిలిపివేయ్యాలని చెప్పిన విషయం విదితమే. నీటిలోని చాప ఒడ్డుపై పడితే ఎలా ఉంటుందో రైతుసరిస్థితికూడా అదేవిదంగా ఉంది. మరోమార్గం లేక మిల్లులయజమానులు చెప్పిన రేటుకు తలొగ్గి దాన్యంను అమ్ముకోవాల్సి వచ్చింది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంట్రాంపురం శివారు సంగ్యాతండాకు చెందిన మాలోత్ రామోజి అనే రైతుకు చెందిన సన్నదాన్యం 100క్వింటాళ్లు న్యాయంగా అయితే క్వింటాకు రూ.1770 ఉండాలి కాని 1400వందలకే రైతునుండి తీసుకున్నారు. రైతు తన గ్రామంనుండి బయ్యారంలోని కొనుగోలు కేంద్రాని ట్రాక్టర్ద్వారా తరలించారు ట్రాక్టర్‌లో కేవలం రెండుపుట్లదాన్యం అంటే 12 క్వింటాళ్ల దాన్యంవస్తుంది.

దీనికి కిరాయి రూ.800వందలు. హమాలి చార్చిక్వింటాకు 45రూపాలు. క్వింటాకు 120రూపాయలు ఖర్చులవుతన్నది .రైతకు వ్యాపారి ఇచ్చేది క్వింటాకు1400వందలు ఇందులో 120 పోను రైతు చేతికి క్వింటాకు 1280 రూపాయలు మాత్రమే అందినవి. బయ్యారంకు చెందిన మరోరైతు పుసులూరి సత్యం కూడా స్నదాన్యంను



క్వింటా1500వందలకే అమ్ముకున్నాడు. రైతు పండించిన పంటకు గిటుబాటు దర రాక అప్పుల్లోనే ఉన్నాడు. ఇదిఇలా ఉండగా రైతుకు మరోకష్టం బ్యాంకులనుండి. కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ మ్మకాలు చేసిన రైతులకు సంందించిన డబ్బులు తమ బ్యాంకు ఖాతాలో సివిల్‌సప్టయ్ అదికారులు రైతుఖాతాలో వేశారు.అయితే దాదాపు రైతు ఖాతాలో 15నుంచి 25 రోజులలోపు జమకాగ, అడ బ్బులు తీసుకోవడాని రైతు బ్యాంకు వద్దకు పోయి మేనేజర్‌ను కలిసి తాను అమ్మిన దాన్యం డబ్బులు తన ఖాతాలో జమఅయ్యాయని డబ్బులు ఇవ్వాలని అడిగితే ఇవ్వడం కుదరదు ఎందుకంటే తమ బ్యాంకు న్డుండి వ్యవసా యరుణం తీసుకున్నారని అ అప్పుపోను మిగిలినవి ఇస్తామని చెప్పడంతో రైతులు కంగు తిన్నారు.ప్రభుత్వం రైతులకు లక్షరూపాయలు రుణమాఫీ ఇచ్చిందని అందులోతమ బాకీని జమచేసుకోవాలని కోరితే తమకు ప్రభుత్వం నుండిగాని తమ బ్యాంకు పై అదికారులనుండి ఏలాంటి అదేశాలు రాలేదని అందుకని బాకి కట్టడమే తప్ప మరోమార్గంలేదని బ్యాంకు అదికారులు రైతులకు తేల్చిచెప్పారు.మొత్తాని రైతుకు గిట్టుబాటు దరలేక ఒకవైపు నలుగుతుంటే మరొకవైపు కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మకాలు చేసిన రైతుల సోమ్ము బ్యాంకులో రైతు ఖాతాలో జమ అయ్యితే బ్యాంకు అదికారులు తీసుకున్న రుణం కింద జమచేసుకుంటున్నారు.దీంతో అసలు రుణమాఫీఉంటుందా ఉంటే ఎప్పుడు అమలులోకి వస్తుందోఅనేసందేహంకూడా రైతుల్లో కలుగుతున్నది. వడ్డీతీ సుకుని మిగిలిన సొమ్ముఇవ్వాలని కోరినాకు దరదంటు న్నారు అమ్మకాలు చేసిన రైతుల సోమ్ముబ్యాం కులో రైతు ఖాతాలో జమఅయ్యితే బ్యాంకు అదికా రులు తీసుకున్న రుణంకింద జమచేసుక ంటునా న్నరు.దీంతో అసలు రుణమా ఫీఉంటుం దా ఉంటే ఎప్పుడుఅమలులోకి వస్తుందోఅ నేసందేహం కూడా రైతుల్లో కలుగు తున్నది వడ్డీతీసుకుని మిగిలిన సొమ్ముఇవ్వాలని కోరినా కుదరదంటున్నారు

ప్రభుత్వసంస్థల స్వయంప్రతిపత్తిని హరిస్తున్న కేంద్రం

మెదక్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: పాలకుల నిర్లక్ష్యం... అధికారుల అలసత్వం అన్నికలిసి సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతున్న స్పందించే వారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు. ఏళ్ళ తరబడి సాగుతున్న సంగాయిపేట-దుంపల కుంట రోడ్డు పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

మెదక్ జిల్లాలోని కొల్చారం మండలంలో సాగుతున్న 5న్నర కి.మీల రోడ్డు నత్తకే నడకలు నేర్పుతుంది. 2015లో టెండర్ పూర్తై నిధులు మంజూరు కావడంతో సంగాయి పేట నుండి దుంపల కుంట వరకు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. దీంతో అప్పటి వరకు ఉన్న రోడ్డును పూర్తిగా తవ్వి గుంతలు చేసి మధ్యలోనే వదిలేసి వెళ్ళడు. తరువాత వచ్చిన మరో కాంట్రాక్టర్ ఆ గుంతల పై మట్టి పోసి కంకరపోసి పనులు నిలిపివేశాడు. అప్పటినుండి ఇప్పటివరకు రోడ్డు పనులు చేయక పోవడంతో పూర్తిగా ధ్వసమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరువాత 5సార్లు టెండర్లు పిలిచిన ఏ కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. నిత్యం ఈదారిగుండా సంగారెడ్డి నుండి మెదక్, సిద్దిపేటకు అనేక మంది ప్రయాణిస్తుం టారు. ఇక ద్విచక్రవాహనం పై వెల్లేవారు, బస్సులో ప్రయాణించే వారి పరిస్థితులు మరీ వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆటోలు నడుపుకుంటు జీవనం సాగించే వారు వారు సంపాధించిన దానిలో ఎక్కువ మొత్తం వాహనం మరమత్తులకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారి పై ఓదో ఒక చోట ప్రమాదం జరుగుతున్న పట్టివంచుకునే వారు లేరని ఎన్ని సార్లు ఆందోళనలు నిర్వహించిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారలు కాంట్రాక్టర్ రావడం లేదంటూ తప్పించుకుంటున్నారని కనీసం ప్రజల అవస్థలు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల లేమితోనే కాంట్రాక్టర్లు దూరం

సంగాయి పేట నుండి దుంపలకుంట వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణా పనులకు నిధుల లేమితోనే కాంట్రాక్టర్‌లు ముందుకు రావడం లేదని తెలుస్తుంది. కానీ స్థానిక ప్రజాప్రతినిధులు నిధులు లేమి పై దృష్టి సారఇంచకుండ కాంట్రాక్టర్‌లు రావడం లేదని కుంటి సాకులు చెబుతూ కాలం గడుపుతున్నారు. గతంలో విడుదలైన నిధులు రెగ్యులరైజ్ చేసి వాటిని పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టడం లేదని ప్రజలు, ప్రతిపక్షనేతలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండ రోడ్డు పనులు పూరినత చేయాలని ధర్నా చేసిన ప్రజల పైనే కేసులు పెట్టారు కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు. ఇప్పటకే ఇద్దరు మరణించడమే కాకుండ మరి కొంత మంది తీవ్రగాయాల పాలైయ్యారు. అంతేకాకుండ రోడ్డు పై నుండి వచ్చే దుమ్ముధూళితో రోగాల దారినచపడుతున్నా పట్టించుకునే వారే లేరు.

స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలి...జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి

రోడ్డు నిర్మాణపనులు ఏళ్లతరబడి సాగుతున్నాయి. మధ్యలోనే పనులు ఆపివేయడంతో అనేకమంది అవస్థలు పడుతున్నారు. నిధులలేమి లేకుండాచేసి పనులు వెంటనే ప్రారంభమయ్యేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని రోడ్డు నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇప్పటివరకు ఇక్కడ జరిగిన ప్రమాదంతో ఇద్దరు మరణించారని ఇప్పటికైనా అధికారులు, నేతలు చొరవ తీసుకుని పనులు ప్రారంభించాలని కుల్చారం ఎంపిపి రజనీరమేశ్ కోరారు.

ఆడపడుచుల ఆత్మాభిమానాన్ని పెంచిన చంద్రన్న

పసుపు-కుంకుమ చెక్కుల పంపిణీ సభలో మంత్రి పితాని సత్యనారాయణ



మహిళలకు పసుపు-కుంకుమ చెక్కులు అందిస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ, ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్

ఏలూరు-ప్రభాతవార్త : సమాజంలోని వృద్ధుల్లో ఆత్మాభిమానాన్ని పెంచేందుకే పెన్షన్ మొత్తాన్ని రెట్టింపు చేసామని రాష్ట్ర కార్మిక సంక్షేమం, ఉపాధి కల్పనా శాఖా మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. దెందులూరు మండలం గోపన్నపాలెంలో సోమవారం రెండవ విడత పసుపు-కుంకుమ చెక్కులు, రెట్టింపు పెన్షన్లను లబ్ది దారులకు మంత్రి అందించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఆర్థిక భద్రత లేక కారణంగా నిరుపేద కుటుంబాలలోని వృద్ధులు, దివ్యాం గులకు ఆత్మాభిమానాన్ని చంపుకుని జీవించేవారని, గత ఎన్నికలలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా 200 రూపాయల పెన్షన్‌ను అయిదు రెట్లు పెంచి వెయ్యి రూపాయలు చేసి, వారిలో ఆత్మాభిమానాన్ని పెంచారని, ప్రస్తుతం పెన్షన్ మొత్తాన్ని రెండు వేల రూపాయలు చేసి, వారిలో ఆత్మాభిమానాన్ని రెట్టింపు చేసారన్నారు. పెన్షన్ పెంపుతో వృద్ధులపట్ల సమాజంలోను, ఆయా కుటుం బాలలో మరింత గౌరవం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సమర్థవైన ముఖ్యమంత్రి నాయకత్వంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణాలు పరుగులు పెడుతున్నాయని వాటితోపాటు సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటు వంటి లోపంలేకుండా నూరుశాతం అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనన్నారు. డ్వాక్రా ఉద్యమాన్ని ప్రవేశ పెట్టి, మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి కృషి చేశారన్నారు.

మొదటి విడతలో డ్వాక్రా రుణమాఫీ కార్య క్రమం క్రింద డ్వాక్రా సభ్యులకు అందించిన 10 వేల రూపాయలు మొత్తంతో మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెంది ఎంతగానో సంతోషించారని, వారి కళ్లలో మరింత ఆనందాన్ని చూసేందుకు ముఖ్యమంత్రి పసుపు-కుంకుమ కార్యక్రమం కింద డ్వాక్రా మహిళలకు రెండవ విడత 10 వేల రూపాయలను చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా, ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా సంఘాలకు రుణాలు అంది స్తున్నారన్నారు. డ్వాక్రా సభ్యులకు రెండు విడతలుగా అం దించిన పసుపు-కుంకుమ కానుకలతో మహిళలు మరింత పురోభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మం డల పరిషత్ అధ్యక్షురాలు పి.సుశీల, జడ్పిటిసి సభ్యులు మమ్మిడి సత్యకుమార, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, యంపిటిసీలు పి.లక్ష్మి, బుర్రా వెంకటేశ్వరరావు, తాహశీల్దారు సత్య నారాయణ, యంపిడివో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ బాలుకి మాతృ వియోగం

నెల్లూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త-కల్చరల్ : ప్రముఖ సినీ నేపథ్య గాయ కులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తల్లి శకుంతలమ్మ (89) సోమవారం ఉదయం నెల్లూరులో ఆమె స్వగృహంలో మృతి చెందారు. ఆమె మృతి చెందిన వార్త దావానలంలా వ్యాపించడంతో పలువురు బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు ఓదార్చారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ప్రస్తుతం లండన్‌లో ఉండడంతో ఆయనకు సమాచారం అందించారు. తల్లి మరణవార్త విన్న ఆయన కంటతడిపెట్టి హుటాహుటిన నెల్లూరుకు పయనమయ్యారు. మంగళవారం 10గంటలకు నెల్లూరుకు చేరుకున్న బాలు తన తల్లి పార్థివ దేహాన్ని సందర్శించిన అనంతరం 11గంటలకు శకుంతలమ్మ కర్మకాండలు నిర్వహించనున్నారని కుటుంబసభ్యులు తెలిపారు. అయితే శకుంతలమ్మ మరణించే సమయానికి ఆమె కుమా రైలు ఎస్పీ శైలజ, వసంత, మరో సోదరి నెల్లూరులోనే ఉండడంతో స్నేహితులు, కుటుంబీకుల బంధు మిత్రులు తిప్పరాజు వీధికి చేరుకు న్నారు. నగరానికి చెందిన ప్రముఖులు మురళీకృష్ణ హాజ రత్తయ్య, తంగా శివప్రభాతరెడ్డి వేమగిరీశం, డా.సుబ్రహ్మణ్యం, నాగ దేవి ప్రసాద్ లతో పాటు పెద్దెనుండే శుభలేఖ సుధాకర్ తదితరులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నేటి ఉదయం ఆమె అంత్య క్రియలను పలువురు సినీ రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.



శకుంతలమ్మ మృతదేహంవద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

నేటి రాత్రి జిశాట్ 31 ఉపగ్రహ ప్రయోగం


- ఫ్రెంచిగయానా నుంచి జిశాట్ 31 ప్రయోగం
- ఈ ఉపగ్రహంవల్ల భారత్‌కు బహుళ ప్రయోజనాలు
- ఇస్రో శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) జిశాట్ 31 ఉపగ్రహ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఫ్రెంచి గయానాలోని ఏరియన్‌స్పేస్ అంతరిక్ష సంస్థకు చెందిన కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి భారతీయ జిశాట్ 31 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఏరియన్ 5 (విఎ 247) రాకెట్ ద్వారా బుధవారం తెల్లవారుఝామున 2.31 గంటలకు బహుళ ప్రయోజనకారిగా భావిస్తున్న జిశాట్ 31 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తు న్నారు. భారతీయ కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో ఇది 40వదిగా శాస్త్రవేత్తలు తెలిపారు. సౌదీఅరేబియాకు చెందిన సెల్లాస్ శాట్4తో పాటు జిశాట్ 31 ఉపగ్రహాన్ని ఒకేసారి అంతరిక్షంలో చేర్చడానికి ఏరియన్ స్పేస్ అంతరిక్ష శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఇస్రోతో ముందున్న ఒప్పందం మేరకు జిశాట్ 31 ఉపగ్రహాన్ని ఫ్రెంచిగయానా నుంచి ప్రయోగిస్తున్నట్లు తెలిసింది. గత ఏడాది కూడా ఫ్రెంచిగయానా నుంచి మన శాస్త్రవేత్తలు రూపొందించిన అత్యంత బరువైన జిశాట్ 11 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించగలి గారు. అప్పట్లోనే మరోరెండు ఉపగ్రహాలను ఇస్రో ఫ్రెంచిగయానా నుంచి ప్ర యోగించనున్నట్లు ప్రకటించారు. ఈ ఉపగ్రహ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి బెంగళూరుతో పాటు వివిధ కేంద్రాలకు చెందిన ఇస్రో శాస్త్రవేత్తలు ఫ్రెంచిగయానాకు చేరుకున్నారు.

జిశాట్ 31 వల్ల ఎన్నో ప్రయోజనాలు : భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించే ఉపగ్రహాలలో జిశాట్ సిరీస్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. కమ్యూనికేషన్ రంగంలో ఎప్పటికప్పుడు దేశం అభివృద్ధి చెందడానికి ఈ ఉపగ్రహాల వలన శాస్త్రవేత్తలు ఎంతో సమా చారం సేకరిస్తున్నారు. ఇప్పటికి 39 కమ్యూనికేషన్ ఉప గ్రహాలను ఇస్రో ప్రయోగించి ఉంది. ప్రస్తుతం ఈ శ్రేణిలో 40వ ఉపగ్రహం జిశాట్ 31 ఉపగ్రహం 2536 కిలోల బరువు కలిగి ఉంది. దేశంలోని ఎంపిక చేసిన వివిధ ప్రాంతాలతో పాటు ద్వీపాలను సైతం చిత్రీకరించే సామర్థ్యంతో ఈ ఉప గ్రహంలో ఉపకరణాలు అమర్చి ఉన్నారు. రెండు కెయు బాండ్ ట్రాన్స్‌పాండర్ల ద్వారా బికాన్ డౌన్‌లింక్ సిగ్నల్స్‌ను భూమికి చేరవేసే సామర్థ్యం కలిగి ఉంది.

రాకెట్‌ను ప్రయోగించిన తర్వాత 42 నిమిషాల 27 సెకన్లకు జిశాట్ 31 ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశించిన అంతరిక్ష కక్ష్యకు చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేశారు. భూమికి 250 కిలోమీటర్ల దగ్గర దూరం, 35786 కిలోమీటర్ల ఎక్కువదూరం మధ్యలోని భూస్థిరకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెడతారు.

శాస్త్రవేత్తలు ప్రస్తుతం జిశాట్ 31 ప్రయోగ సన్నాహాల్లో పాల్గొంటున్నారు. ఇస్రోకు సంబంధించి ఈ ఏడాది ఇది రెండవ ప్రయోగం కాగా, భవిష్యత్తులో అనేక కీలకమైన, ప్రతిష్టాత్మకమైన రాకెట్ ప్రయోగాలు ఉన్న కారణంగా జిశాట్ 31ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టి భారతదేశానికి సమాచార సేవలు విస్తృతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.



ఇస్రో ప్రయోగిస్తున్న జిశాట్ 31

తిరుపతిలో నేడు ఆరురాష్ట్రాల డిజిపిల భేటీ

తిరుమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంట్ ఎన్నికలతోబాటు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రసిద్ధపుణ్యక్షేత్రం తిరుపతిలో ఆరురాష్ట్రాల డిజిపిల భేటీలో ఆంతర్యమేమిటనేది పోలీసువర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. శాంతిభద్రతల పరంగా తెలంగాణా,ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తున్నా ఎన్నికలకు ముందు పోలీసు బాస్‌ల సమావేశం మాత్రం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ లో మావోయిస్టుల అలజడి తగ్గుముఖం పట్టింది. అంతేగాక ఎర్ర చందనం స్మగ్లింగ్ కూడా నియంత్రించారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆర్‌పి ఠాకూర్, తెలంగాణా డిజిపి ఎం.మహేంద్రరెడ్డి, తమిళనాడు డిజిపి టికె రాజేంద్రన్, కర్నాటక డిజిపి నీలమణిరాజు, ఒడిశ్శా డిజిపి ఆర్‌పి శర్మ, ఛత్తీస్‌ఘడ్ డిజిపి డిఎం అవంతి, తెలంగాణా హోంకార్యదర్శి రాజీవ్‌త్రివేది, ఆంధ్రప్రదేశ్ హోంకార్యదర్శి ఎఆర్ అను రాధ, పలువిభాగాల అడిషనల్ డిజిలు,రాయలసీమ ఐజి, అనంతపుర ం డిఐజి, చిత్తూరు,తిరుపతి అర్బన్ జిల్లాల ఎస్పీలు ఈ భేటీలో హాజరవుతున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు, అక్రమమద్యం, నేరగాళ్ళ కదలికలపై నిఘా, నగదు అక్రమరవాణా తదితర అంశాలపై ప్రాధాన్యత చర్చలు జరగనున్నాయి. అంతేగాక తెలుగురాష్ట్రాలకు సరిహద్దులో వున్న రాష్ట్రాల పోలీసువిభాగం సమన్వయంతో పని చేసేం దుకు అనుసరించాల్సిన ప్రణాళికలపై చర్చలు జరగనున్నాయి. అనం తరం తిరుమల శ్రీవారిని దర్శించుకునే అవకాశం వుంది. తిరుపతిలో సమావేశంజరిగే హోటల్ మానససరోవర్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

జగన్‌ను ఎదుర్కొన లేక వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు

వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ కుటుం బాన్ని ఎదుర్కొన లేకనే వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ అన్నారు. షర్మిలపై టిడిపి ప్రయత్న పూర్వకంగా పెట్టిన డ్రైవ్ అన్నారు. సంబం ధంలేని అంశాన్ని ఆపాదించి విస్తృతంగా ప్రచారారినిక ఒడిగట్టారు. షర్మిలపై దుష్ప్రచారం వెనుక టిడిపి ఉందని మే చెబితే మా ఇంటా వంటా లేదన్నారు. చంద్రబాబు, మహిళా మంత్రులు, ఇతర నేతలు మాట్లాడారు. మాకేం సంబంధం ఉందన్నారు. సోషల్ మీడియాలో యూట్యూబ్‌లోగానీ, సోషల్ మీడియాలోగానీ అసభ్యకర కామెంట్లు పెట్టించారన్నారు. మీ టిడిపిని అభిమానించే కుటుంబాలలో విద్యర్థులు కూడా సమిధలుగా ఉపయోగించుకున్నారన్నారు. అరెస్టు అయిన వారి వివరాలు చూస్తే టిడిపి వైపు చూపిస్తున్నాయన్నారు. ఉచ్చనీచాలు ఏవీ మీకు లేవని స్పష్టంగా తెలుస్తుందన్నారు. వారి కెరీర్‌కు దెబ్బతగు లుతుందనే భావనకూడా లేకుండా ఇలాంటి వాటికి పాల్పడ్డారన్నారు. మరికొన్ని అరెస్టులు జరిగితే షర్మిలపై ఎంత్ర కుట్ర జరిగిందో నిజాలు బయటకు వస్తాయన్నారు. సంబంధంలేని ప్రచారాలన్ని కూడా అంట గట్టి దుర్మార్గానికి ఒడిగట్టారాన్నరు. రాష్ట్రం విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారన్నారు. తెలుగుదేశంలో పార్టీ వెనుక ఉండి కొంత మంది పిల్లలను ఉపయోగించుకుని ఈ పనికి పాల్పడ్డారన్నారు. రాజకీయంగా ఎదుర్కొలేక ఈ విధమైన చర్యలకు పాల్పడ్డారన్నారు. రాజకీయంగా ఎదుర్కొకలేక ఈ విధమైన చర్యలకు పాల్పడ్డారన్నారు. టిడిపి అను సరిస్తున్న వైఖరి చూస్తే రాజకీయ కుటుంబానికి సంబంధించిన వారిపట్ల వ్యవహరిస్తున్న తీరు అమానవీయం అన్నారు. తెలుగుదేశం పార్టీ వారు ఇలాంటి వాటికి వెనుకేసుకోవద్దన్నారు. ప్రకాశం జిల్లాలో అరెస్టు అయిన వెంకటేష్ తండ్రి శిద్ధారాఘవరావుకు అనుచరుడుగా ఉన్నారు.

ప్రేమ జంటపై దాడి, యువతిపై నలుగురి అత్యాచారం

సూళ్ళూరుపేట(నెల్లూరు) ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: జీవనోపాధి కోసం ఉన్న ఊరిని వదిలి చిరు ఉద్యోగం చేసుకుని తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ యువతి గ్యాంగ్‌రేప్‌కు గురైన ఉదంతం సోమవారం సూళ్ళూరుపేటలో సంచలనంగా మారింది. తన ప్రేమికుడితో కలసి సూళ్ళూరుపేట రైల్వే స్టేషన్‌లో ఫ్లాట్‌ఫాం చివరన కూర్చొని ఉన్న ఆ ప్రేమ జంటపై కామాంధుల కన్ను పడింది. ముందే భంగ్ మత్తుల్లో ఉన్న ఆ కిరాతకులు అభంశుభం తెలియని ఆ జంటపై దాడి చేశారు. నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఒక్క సారిగా దాడిచేసి యువకుడిని కొట్టి అతని వద్ద ఉన్న 5వందల రూపా యలను తీసుకుని పక్కకు వెళ్ళాలని గదమాయించారు. ఇంతటితో ఆగకుండా 20యేళ్ళ వయస్సు గల ఆ యువతిన తమ వెంట రాకపోతూ నీ ప్రియుడ్ని రాళ్ళతో కొట్టి చంపేస్తామని బెదిరించి తమతో పాటు రాత్రి పదకొండు గంటల సమయంలో అక్కంపేట వైపు తీసుకుని వెళ్ళారు. దీనితో ఆ యువతి ప్రియుడు గాయాల పాలై చేసేదేమీలేక నైట్ రౌండ్స్‌లో పెట్రోలింగ్‌కు వచ్చిన ఎస్ఐ విశ్వనాథరెడ్డి, ఆయన సిబ్బంది దృష్టికి తీసుకుని వెళ్ళి బోరున విలపించాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ సిఐ కిశోర్‌బాబుకు సమాచారం అందించడంతో సూళ్ళూరుపేట, తడ పోలీసులు సంయుక్తంగా సూళ్ళూరుపేట రైల్వే స్టేషన్ సమీపంలోని గొల్లలమలువు రైల్వే గేటు నుంచి అక్కంపేట రైల్వే స్టేషన్ వరకు అణువణువునా గాలిస్తూ యువతి కోసం, కిరాతక కామాంధులను వేటాడేందుకు సుమారు 9గంటల పాటు ఈ ప్రాం తంలో జల్లెడ పట్టారు. కానీ ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో తెల్లవారు జాము వరకు ఈ ప్రాంతంలోనే వేచి చూశారు. ఈ నేపథ్యంలో కిరాతకులు అఘాయిత్యానికి గురైన యువతి అక్కంపేట రైల్వే స్టేషన్ నుంచి చెన్నై నుంచి వచ్చే యూనిట్ రైలు ఎక్కి సూళ్ళూరుపేట స్టేషన్‌కు చేరుకుని పోలీసులను ఆశ్రయించింది. అక్కడి నుండి కథ పెద్ద ఎత్తున మలుపు తిరిగింది. వెంటనే రంగంలోకి దిగిన సిఐ కిశోర్‌బాబు, ఎస్ఐ విశ్వనాధరెడ్డిలు తన సిబ్బందితో కలసి నలుగులు కామాంధుల్లో ఇద్దరిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేశాం-గూడూరు డియస్పీ: ప్రస్తుతం సూళ్ళూరుపేటలో యువతిపై జరిగిన గ్యాంగ్ రేప్‌కు సంబంధించి నలుగురు వ్యక్తులపై నిర్భయ కేసును నమోదు చేసినట్లు గూడూరు డియస్పీ జె.బాబు ప్రసాద్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. గ్యాంగ్ రేప్ జరిగింది వాస్తవమేనని, ప్రస్తుతం ఆ యువతిని విచారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాత్రి జరిగిన ఈ సంఘటనను ఆయన నిర్ధారించారు. సిఐ కిశోర్‌బాబు, ఎస్ఐ విశ్వనాధరెడ్డిలు శ్రమించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నప్పటికీ మరో ఇద్దరి వివరాలు తెలినప్పటికీ వారిని పట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారు పరారీలో ఉన్నారని, పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలని స్థానిక సిబ్బందిని ఆదేశిస్తున్నట్లు బాబు ప్రసాద్ తెలిపారు. ఇదిలా ఉండగా సూళ్ళూరుపేట ప్రాంతంలో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతుండడంతో ఇందుకు కేంద్రంగా సూళ్ళూరుపేట రైల్వే స్టేషన్ మారి గంజాయి సేవించే వారు ఇక్కడి నుండే అరాచకాలకు పాల్పడు తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జరిగిన ఈ అరాచక సంఘటన వెనుక గంజా యిబాబుల పాత్ర ఉందని పోలీసులు భావిస్తున్నారు. గతంలో ఇటువంటి చిన్నచిన్న సంఘటనలు జరిగి ఉన్నప్పటికీ అవి పోలీసుల దృష్టికి రాలేదు. కాగా అఘాయిత్యానికి గురైన యువతిది విజయనగరం అని, ఆమె ప్రియుడు కాకినాడకు చెందిన వాడుగా సమాచారం. వీరిద్దరూ తడ ప్రాంతంలో ఉన్న ఓ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటున్నారు. సూళ్ళూరుపేట పట్టణంలో వీరు విడివిడిగా అద్దె గదులు తీసుకుని నివాసం ఉంటున్నట్లు తెలిసింది. మొత్తం మీద సూళ్ళూరుపేట ప్రాంతంలో ఈ అత్యాచార ఘటన సంచలనంగా మారింది.

పోలీసులకు సవాల్‌గా మారిన బంగారు కిరీటాల మాయం కేసు

- కిరీటాల చోరీ కేసులో అనుమానితుడి ఛాయాచిత్రం విడుదల

తిరుపతి, ఫిబ్రవరి 4: తిరుపతి గోవింద రాజస్వామి ఆలయంలో బంగారు కిరీటాల మాయంపై పోలీసులు, విజిలెన్స్ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. తిరుపతిలో గోవిందరాజ స్వామి ఆలయంలో శనివారం సాయం త్రం మాయమైన మూడు ఉత్సవమూర్తుల కిరీటాలు దర్యాప్తులో భాగంగా గోవింద రాజస్వామి ఆలయంలోని ఉపాలయంలోకి భక్తులను నిలిపివేసి తనిఖీలు చేపట్టారు. సిసి కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను పరిశీలించారు. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్న దృశ్యాలను అధికారులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి అనుమానితుడి ఫోటోను విడుదల చేశారు. కిరీటాల మాయం కేసును సీరియస్‌గా తీసుకున్నామని, నేరస్థులను త్వరలోనే పట్టు కుంటామని అర్బన్ జిల్లా ఎస్పి కె.కె.ఎన్.అన్బురాజన్ తెలిపారు. కేసును వేగవంతం చేస్తామని అధికారులు చెబుతున్నా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కేసు పురోగతి సాధించలేదు. నిందితులు ఎవరన్న విషయాన్ని టిటిడి విజి లెన్స్, పోలీసులు గుర్తించడం కష్టంగా మారిందని తెలుస్తోంది. కిరీటాలు మాయమైన సందర్భంలో విధుల్లో ఉన్న టిటిడి సిబ్బంది, అర్చకున్ని పోలీసు లు పదేపదే విచారిస్తున్నారు. అయితే నిందితులు ఎవరన్న విషయాన్ని స్పష్టం చేయడం లేదు. సిసి కెమెరా చోరీ జరిగిన కళ్యాణ మండలం వద్ద లేక పోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. గోవిందరాజస్వామి ఆలయంలో కిరీటాలు ఎలా మాయమయ్యాయన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ధార్మిక సంస్థ టిటిడిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు చేపట్టారు. మాయమైన 3 స్వర్ణ కిరీటాల బరువు 1351 గ్రాములుగా అధికారులు నిర్ధారించారు. శ్రీనివాసుడికి అలంకరించే స్వర్ణ కిరీటం 528 గ్రాములు కాగా, లక్ష్మీదేవి స్వర్ణ కిరీటం 408గ్రాములు, 415 గ్రాముల భూదేవి బంగారు కిరీట మాయమైనట్లు అధికారులు ప్రకటించారు.

ఆరు బృందాలుగా విచారణ : నిందితుల కోసం ఆరు బృందాలు గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు.కిరీటాలు మాయమైన ఘటనపై తిరుపతి అర్బన్ పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. మొత్తం ఆరు బృందాలు విడివిడిగా ఆలయ సిబ్బంది, అర్చకులను ప్రశ్నించారు. సాయం త్రం 5.30గం.ల నుంచి 6 గం.ల మధ్యనే కిరీటాలు మాయమై ఉండవచ్చని పోలీసుల అంచనాకు వచ్చారు. శనివారం సాయంత్రం 5 గం.లకు విధులు మారే సమయంలో అంతా బాగానే ఉన్నాయని, తర్వాతే కనిపించకుండా పోయినట్లు తెలుస్తోంది. కిరీటాలు అదృశ్యమైన తర్వాత అర్చకుల హడావుడిని గమనించిన సూపరింటెండెంట్ విషయాన్ని తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదించారు. వెంటనే టిటిడి జెఈవో పోలా భాస్కర్‌తో పాటు సివిఎస్‌వో గోపినాథ్ జెట్టి, అర్బన్ ఎస్పి అన్బురాజన్ రంగంలోకి దిగారు. ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా సాయంత్రం భక్తులరద్దీ తగ్గిన తర్వాత ఆలయ తలుపులన్నీ మూసి రహస్య విచారణ ప్రారంభించారు. అర్చకులతో పాటు విజిలెన్స్, టిటిడి సిబ్బందిని ప్రశ్నించినా ఫలితం లేకపోయింది. ఆలయ పరిసరాల్లో మొత్తం వెతికారు. ఆదివారం తెల్లవారుజామున 3గం.ల వరకు విచారణ నిర్వహించిన తిరుపతి పోలీసులు, ఉదయం మరోసారి ఆలయానికి వచ్చి పరిశీలించారు. కాగా, ఈ నేపథ్యంలో సోమవారం అనుమానితుడి ఛాయా చిత్రాన్ని పోలీసులు విడుదల చేశారు. టిటిడి సిబ్బందిని విజిలెన్స్ అధికారులు విచారిస్తున్న తీరును ఈవో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన కిరీటాల మాయం కేసును పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

96 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం : మంత్రి పితాని



అవ్వను పలకరిస్తున్న మంత్రి పితాని

ఆచంట వేమవరం - ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో 96లక్షల మంది మహిళలకు పసుపు, కుంకమ కింద రూ. 20వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించిందని మూడు అంచెలుగా ఇచ్చే ఈ నిధుల వల్ల మహిళలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖామంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. జిల్లాలోని ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలకు అవకాశం ఇస్తే వారు రాణించలేని రంగం అంటూ ఏదీ ఉండదన్నారు. కష్టపడి పని చేసి మహిళా శక్తితో మంచి ఫలితాలు తెస్తారన్నారు. డ్వాక్రా గ్రూపుల ద్వారా అనేక వస్తువులను, ఆహార పదార్థాలను అంతర్జాతీయంగా ఎగుమతి చేసిన ఘనత డ్వాక్రా సంఘాలకు ఉందన్నారు. చిన్న పరిశ్రమ ద్వారా చిరు వ్యాపారుల నుంచి ఎంతో ఎత్తుకు ఎదిగిన సంఘాలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయన్నార. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ప్రాంతంలోనూ అన్న క్యాంటెన్ ఒక వరంగా నిలిచిందన్నారు. లైఫ్‌టాక్స్, ఆటో వాహనాలకు, లైఫ్‌టాక్స్‌ను రద్దు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆటో నడిపారు. పలువురు మహిళలు చంద్రబాబు చిత్ర పటానికి పాలాబిషేకం చేశారు. ఉప్పలపాటి సురేష్‌బాబు, రామారావు, మేకా పద్మకుమారి, ప్రత్యేకాధికారి పి. సీతారామారావు పాల్గొన్నారు.

టిటిడి కల్యాణ మండపాల బుకింగ్‌కు ఆన్‌లైన్ అప్లికేషన్

- భక్తులకు సౌకర్యవంతంగా షెల్టర్లు : టిటిడి ఇఒ ఎకె సింఘాల్


తిరుమల ,ఫిబ్రవరి4 ప్రభాతవార్త ప్రతినిధి: పలు ప్రాంతాల్లో వున్న టిటిడి కల్యాణమండపాలను బుక్ చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ అప్లికేషన్ రూపొందించాలని, కల్యాణమండపాలను అవసరమైన వారికి సౌకర్యంగా బుక్‌చేసుకునేలా వెసలుబాటు కల్పించాలని టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చిత్తూరుజిల్లాలో వున్న టిటిడి కల్యాణమండపాలను ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే సౌకర్యం కల్పించామని తెలిపారు. రానున్న వేసవికాలంలో ముందస్తుగా దేశ,విదేశాలనుంచి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో వుంచుకుని తిరుపతి అలిపిరి, శ్రీవారిమెట్లుమార్గం నడకదారుల్లో, వైకుంఠం క్యూకాంప్లెక్స్ వెలుపల వున్న మార్గాలలో షెల్టర్‌లను సౌకర్యవంతంగా ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండకు,వర్షానికి భక్తులకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలన్నారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనంలో సోమవారం తిరుమల, తిరుపతిలోని సీనియర్ అధికారులతో జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, పోలాభాస్కర్, సివిఎస్‌వో గోపీనాథ్ జెట్టీతో కలసి అభివృద్ధి పనులపై, ఇతరత్రా అంశాలపై సమీక్షాసమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇవో సింఘాల్ మాట్లాడుతూ తిరుమలలోని ఎస్వీ మ్యూజియంను దశలవారీగా అభివృద్ధి చేయాలని, తిరుపతిలోని మ్యూజియంను చారిత్రక సంపదగా తీర్చిదిద్దాలని సూచించారు. టిటిడి హిందూధర్మప్రచారపరిషత్ నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ధర్మప్రచార మండలి, భజనమండలి సభ్యులు తమపేర్లు, కార్యక్రమాలను నమోదు చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ అప్లికేషన్ రూపొందించాలని ఇవో సూచించారు. వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని, సర్వదర్శనం క్యూలైన్లలో ప్రవేశమార్గాలలో వారికి శ్రీవారి దర్శన సమయాన్ని తెలుసుకునేందుకు వీలుగా డిస్‌ప్లే బోర్డులు,ఎప్పటికప్పుడు ప్రకటనలద్వారా తెలియజేయాలని అధికారులకు సూచించారు. దీనివల్ల భక్తులు క్యూలైన్ ప్రవేశించేసమయంలోనే ఎన్నిగంటలలోపు దర్శనం అవుతుందనే ముందస్తుగానే తెలిసే అవకాశం వుంటుందని అన్నారు. ఈ సమావేశంలో తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, తిరుపతి జెఇవో పోలాభాస్కర్ సివిఎస్‌వో గోపినాథ్‌జెట్టి, ఛీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి,ఎస్‌ఎసిఎవో బాలాజీ, డిప్యూటీ ఇవో గౌతమి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వేషాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

- మహిళల తాలిబొట్లు తెంపేలా చంద్రబాబు పాలన సాగుతోంది: వైఎస్సార్సీ ఎంఎల్ఏ ఆర్.కె.రోజా

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేషాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, చంద్రబాబు తన ఇంట్లో ఆడపడుచులనే మోసం చేసిన వ్యక్తి చంద్ర బాబు నాయుడు అంటూ వైఎస్సార్సీ ఎంఎల్ఏ ఆర్.కె.రోజా ధ్వజ మెత్తారు. సోమవారం వైఎస్సార్సీ ఎంఎల్ఏ విలేకరుల సమావేశం లో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబును ఎవరూ నమ్మరన్నారు. అమ్మణ్ణమ్మ ఆస్తిని తన సోదరీమణులకు ఇవ్వకుండా లోకేష్ పేరుతో రాసుకున్నారని, ఆమ్మణ్ణమ్మ ఆస్తి నారా లోకేష్‌కు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మహిళల తాళిబొట్లు తెం పేసేలా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో మహిలలను మోసం చేశారన్నారు. 2014లో డ్వాక్రా మహిళలు రుణాలన్నింటిని మాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. రూ.14,200 కోట్లు ఉండే వారి రుణాలు రూ.22 కోట్లకు చేరుకున్నాయన్నారు. అంటే చంద్రబాబు చేసిన మోసంతో వడ్డీతో కలిసి డ్వాక్రా రుణాలు వేలకోట్లకు పెరిగిపోయాయన్నారు. డ్వాక్రా మహిళల రుణాలు మాఫీచేసి ఉంటే వారు అప్పుల పాలు అయ్యేవారు కాదన్నారు. చంద్రబాబు మళ్లీ ఓటువేస్తే మహిళలు కడపు మాడ్చుకోవాల్సిందేనన్నారు. డ్వాక్రా మహిళల విభాగానికి మంత్రి అయి ఉండి పోలీసులు లేకుండా వారి మద్యకు వెళ్లగలరా అంటూ ప్రశ్నించారు. బ్యాంకుల నుంచి బంగారం మీ ఇంటికి వచ్చే స్తుందటూ చెప్పి మోసం చేసింది నిజం కాదా? చంద్రబాబుతో చెప్పి డ్వాక్రా రుణాలు మాఫీ చేసయించే సత్తా ఉందా అంటూ పరిటాల సునీతను ప్రశ్నించారు. పరిటాల సునీత మంత్రిగా ఉండటం మహి ళలకు సిగ్గుచేటు అన్నారు. మహిళల తాళిబొట్లపై ఒట్లేయించుకుని టిడిపికే ఓటు వేయాలని సెంటిమెంట్ ప్రయోగిస్తున్నారన్నారు. ఈ విషయంపై మహిళలను చైతన్యం చేయాలని ప్రశ్నిస్తే ఎంఎల్ఏ చెవిరెడ్డిపై దాడిచేశారన్నారు. రెండు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాలు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఇన్ని రోజులు మీ కోసం కష్టపడ్డాను ఈ 75 రోజులు నా కోసం కష్టపడంటి అంటూ చంద్రబాబు అంటున్నారు. అసలు నీకు ఎందుకు ఓటు వేయాలని ఆమె ప్రశ్నించారు. కాల్ మనీ సెక్స్ రాకెట్‌లో నిందితులను కాపాడి నందుకు వనజాక్షిని జుట్టుపట్టుకుని కొడితే మీ ఎంఎల్ఏను కాపాడినందుకు, నారాయణ కళాశాలలో విద్యార్థులను ఆత్మహత్య లు చేసుకుంటుంటే కనీసం విచారణ చేయించకుండా నారాయణను కాపాడుతున్నందుకు ప్రతి ఊరికి ఓ బారు బెల్ట్ షాపులు పెట్టింనం దుకు ఓటు వేయాలా అంటూ ప్రశ్నించారు.

'అప్పుల ఆంధ్రగా అప్పగించారు...ఆర్థికంగా తీర్చి దిద్దారు'



శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో పసుపు కుంకుమ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : విభజనలో వివక్ష. ఎవరికి వారు పోటీలు పడి రాజకీయంగా లబ్దిపొందుటకు ఉమ్మడి రాష్ట్రాన్ని విభజనకు పాటు పడ్డారు.ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా రెండుగా విభజించారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పులతో అప్పగించారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంకృషితో ఎన్‌ఆర్‌ఐలను ఆకర్షించి'నేడు దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాల జాబితాలో చేర్చిన ఘనత చంద్రబాబునాయుడుదే అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ సిపియి సుబ్రమణ్యం అన్నారు.ఆదివారం పసుపు కుంకుమ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మొండి చేతులతో కేంద్రం రాష్ట్రాన్ని అప్పగిస్తే ఆ రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమం'పసుపు కుంకుమ' పంపిణి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. చివరి రోజు పానగల్ పరిసరాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతానుభవంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళికా బద్దంగా పథకాలు రూపొందించుకొని అమలు చేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఐదేళ్ళ పాలనలో 160 పథకాలు అమలు చేసింది ఉందా? అని ప్రశ్నించారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసే ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న పథకం'మహిళలకు పసుపు కుంకుమ' అన్నారు. ఆర్థికంగా మహిళల్ని ఉత్తేజ పరిస్తే రాష్ట్రంల సుభిక్షంగా ఉంటుందని మహిళలో జవాబుదారి తనం పారదర్శకత అధికమని వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించారన్నారు. ఏ బ్యాంకులో చూసినా నేడు మహిళలు కనబడుతున్నారన్నారు. ఇది మహిళా స్వేచ్ఛకు నిదర్శనం అన్నారు. అప్పుల ఆంధ్రాను ఆర్థిక ఆంధ్రాగా' తీర్చి దిద్దిన ఘనత చంద్రబాబునాయుడుదే అన్నారు.

చిత్తూరుజిల్లాకు నీరు,నిధులు : ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాదును ఓ మెగా సిటీగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దటమే కాకుండా చిత్తూరుజిల్లాలో పారిశ్రామికంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ధార్మిక కేంద్రాలుగా అభివృద్ధి పరచుటకు కృషి చేస్తున్నారని డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు ఇచ్చారు? నాలుగున్నర సంవత్సరంలో మున్సిపాలిటిలకు కోట్లు నిధులు కేటాయించారని వివరించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని లే అవుట్ కాలనీలో ఎన్ని సమస్యలున్నాయి? నేడు ఇక్కడ సిమెంటు రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, చక్కటి సిమెంటు రోడ్లు వేయటం ప్రభుత్వ ఘనత కాదా? అని జనాన్ని ప్రశ్నించారు. అభివృద్ధికి ఆహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అండగా నిలవాలని సిపాయి సుబ్రమణ్యం పిలుపు నిచ్చారు.

శ్రీకాళహస్తిలో రూ.5కోట్లు పంపిణీ : సభలకు హాజరైన శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో రికార్డు స్థాయిలో పసుపు కుంకుమ పెంచిన పెన్షన్లు పంపిణి చేశామని తెలిపారు. రికార్డు స్థాయిలో రూ.5కోట్లు పంపిణి చేశామని వివరించారు. మహిళలు ఆర్థికంగా అభవృద్ధి చెందినపుడే సమాజాభివృద్ధి అని ముఖ్యమంత్రి భావించి నిధులు, ఆర్థిక చేయూత ఇచ్చారన్నారు.ఈ సభల్లో శాప్ మాజీ ఛైర్మెన్ పిఆర్ మోహన్,మున్సిపల్ ఛైర్మెన్ ముత్యాల పార్థసారిధి,వైస్ ఛైర్మెన్ మిన్నల్ రవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు పాల్గొన్నారు.

నిర్భయ కేసులో ఏడేళ్ల జైలు శిక్ష

- రూ. 25వేలు జరిమానా

చిత్తూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త లీగల్ : నిర్భయ కేసులో ఓ నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 25వేలు జరిమానా విధిస్తూ జిల్లా మొదటి అదనపు సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వరరెడ్డి సోమవారం తీర్పు వెలువరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.ఎస్.జయరాం కథనం మేరకు వివరాలిలా వున్నాయి. చిత్తూరు జిల్లా యాదమరి మండలం, కాశిరాళ్లకు చెందిన బి.మస్తాన్‌బాషా వృత్తిరీత్యా విద్యుత్‌శాఖలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు. వీరిరువురు యాదమరిలో ఓ ప్రైవేట్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు చదువుతున్నారు. అదే ప్రాంతానికి చెందిన రామ్మూర్తి అలియాస్ మణి(67) మస్తాన్‌బాషా కుటుంబసభ్యులతో చనువుగా వుంటూ నేరుగా ఇంటిలోకి వెళ్లివస్తుండేవాడు. ఈ క్రమంలో 2013 నవంబర్ 12న సాయంత్రం 6.30గంటలకు మస్తాన్‌బాషా చిన్నకుమార్తె (14) స్కూల్ నుండి ఇంటికి వచ్చి పక్కనే వున్న అమ్మమ్మ ఇంటికి చదువుకోవడానికి వెళ్లింది. అప్పటికే రామ్మూర్తి మైనర్ బాలిక అమ్మమ్మకు చెందిన షాపులో ఆమెతో మాట్లాడుతూ వున్నాడు. మైనర్ బాలిక అమ్మమ్మ ఇంటికి చదువుకోవడానికి రావడం, ఒంటరిగా వుండడం గమనించిన రామ్మూర్తి ఇంటిలోకి ప్రవేశించాడు. మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ఆపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో మైనర్‌బాలికకు రక్తగాయాలయ్యాయి. అక్కడ నుండి రామ్మూర్తి ఏమితెలియనట్లు గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోయాడు. అనంతరం మైనర్ బాలిక అమ్మమ్మ ఇంటిలోకి రాగా జరిగిన సంఘటనను అమ్మమ్మ ఫాతిమాబీకి చెప్పింది, ఫాతిమాబీ వెంటనే చికిత్సనిమిత్తం చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి మైనర్‌బాలికను తీసుకెళ్లింది. అనంతరం యాదమరి పోలీసులకు జరిగిన అత్యాచార సంఘటనను వివరిస్తూ ఫిర్యాదు చేసింది. పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిపై కేసు నమోదు చేసి తమదైన శైలిలో విచారించారు. దీంతో మైనర్‌బాలికపై జరిగిన అత్యాచార ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ అత్యాచార ఘటనకు సంబంధించి నిందితుడిపై నిర్భయ కేసు నమోదు చేసి పోలీసులు కోర్టుకు హాజరుపరిచారు. కోర్టు 21మంది సాక్షుల విచారణతో పాటు సాంకేతిక అంశాలను, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనతో ఏకీభవిస్తూ రామ్మూర్తికి ఏడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ. 25వేలు జరిమానా చెల్లించాలని లేనిపక్షంలో అదనంగా మరో 3నెలలు జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కాగా రామ్మూర్తిని యాదమరి పోలీసులు కడప సెంట్రల్‌జైలుకు తరలించారు.

వైభవంగా గండికోట ఉత్సవాలు

- 6 నుంచి శోభయాత్రలు, మోటార్ సైకిల్ ర్యాలీలు
- చరిత్ర ఉట్టిపడేలా కార్యక్రమాలు
- 9, 10 తేదీల్లో ఉత్సవాలు

కడప ఫిబ్రవరి, 04ప్రభాతవార్త : చరిత్ర ఉట్టిపడేలా గండి ఉత్సవాలను ఈ నెల 9, 10 తేదీలలో ఘణంగా నిర్వహించనున్నారు. మూడేళ్లగా గండికోట ఉత్సవాలను నిర్వహిసక్తూ వస్తున్నారు. ఈ ఏడాది మరింతి ప్రతిష్టాత్మికంగా తీసుకొని నిర్వహించడానికి అదికారులు పెద్దఎత్తునా సన్నాహాలు చేస్తున్నారు. సంస్కృతి సాహసం అనే నినాదంతో రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్కృతిని చాటిచెప్పేలా కార్యక్రమాలు అడ్వేంచర్ స్పోర్ట్స్ కూడా నిర్వహిస్తున్నారు. ఎయిర్ బెలూన్ షో, బోటింగ్ పోటీలు, రాక్ క్లైయ్‌బింగ్ వంటి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల కోసం 180 మందికి ప్రతేక శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. పద కవితా పితామహులు అన్నామాచార్యులు, అల్లసా ని పెద్దనామత్యులు, పుట్టపర్తి నారాయణా చార్యులు, రామాయణ రచయిత్రి మొల్ల వంటి వారి చరిత్ర ప్రతిభవించేలా ఈ ఉత్సవాలను జరపనున్నారు.

గండికోట చరిత్ర : గండికోట భారత ద్వీపకల్పములోనే ప్రముఖమైన గిరి దుర్గం. దీని చరిత్ర 13వ శతాబ్ధంలో రెండవ అర్ధ బాగంలో మొదలౌవుతుంది. గండికోట కైఫియత్‌లో పశ్చిమ కళ్యాన చాలుక్య రాజైన అహవ మల్ల సోమేశ్వరచే ములికి నాడు సీమకు సంరక్షనుడిగా నియమించబడిన కాకరాజు 1044 శుభకృతు నామ సంవత్సరం మగశుద్ధ దశమి 1123 జనవరి 9తేదిన ఈ కోటను కట్టినట్లు చరిత్ర చెబుతుంది. విజయనగర సామ్రాజ్యంలో ఉదయగిరి మండలంలోనే సీమకు రాజదాని ప్రాంతంగా ఉండేది. 16వ శతాబ్దం రెండవ అర్ధబాగంలో గండికోటను పిమ్మసామి నాయుడు, తిమ్మనాయుడు, రామలింగనాయుడు విజయనగర రాజుల సామంతులుగా పాలించారు. విజయనాగర సామ్రాజ్యం విచ్చిన్నమైనప్పుడు 17వ శతాబ్దం మధ్య ప్రాంతంలో అబ్దుల్లా కుతుబ్‌ఫా సేనాని తిమ్మనాయకుని మంత్రి పుదిలి లింగన్న ద్వారా విషప్రయోగం చేయంచి కోటను స్వాదీనం చేసుకున్నారు. ఈ కోటలో అందమైన లోయలు, అబ్బురపరిచే కమనీయ దృష్యాలు కన్పిస్తాయి. ఎంతో ఘణ చరిత్ర ఈ కోట సొతం. ఎందరో రాజు వంశాల పరాక్రమానికి, రాజకీయ, సామాజిక పరిస్థితులకు నిలుపుడద్దం. ఈ కోటను సందర్శిస్తే ఆనాటి రాజుల పౌరుషాలు, యుద్దాలు, నాటు రాజ్యపరిపాలనలు గుర్తుకు వస్తాయి. పెన్నా నదీ వడ్డున వెలసిన గండికోట ప్రాంతాన్ని గిరి దుర్గం అని పిలిచేవారు. కీ.శ. 1123లో సోమేశ్వర మహారాజుకు సామంతారాజైన కాకరాజు గండికోటను నిర్మించారు. కోట పరిశీల ప్రాంతంలో 21 దేవాలయాలు, ఉత్తర దిక్కులో పెన్నానది ప్రవహిస్తుంది. కోట నుంచి చూస్తే దాదాపు 300 అడుగులో, 250 అడుగులతో పెన్నానది కన్పించడం విశేషం. ఇక్కడున్న జుమ్మామసీదు ఎంతో ప్రాముఖ్యత కల్గి ఉంది. మసీదు ప్రహరీ చుట్టూ లోపల 64 గదులు, బయట 32 గదులు ఉండి ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఇటు వంటి ఘణ చరిత్ర కల్గిన గండికోట ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని పెన్నానది ఒడ్డున ఎర్రమల్ల పర్వత శ్రేనుల్లో గండికోట ఉంది. దట్టమైన అడువులు, మనోహరంగా కన్పించే ప్రకృతి సౌందర్యం కల్గిఉంది. ఇక్కడి దృష్యాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచేకాక ఇతర రాష్ట్రాల నుంచి యాత్రికులు భారీ సంఖ్యలో గండికోటను దర్శింస్తుంటారు. ప్రత్యేకంగా విద్యార్థులు కోటను సందర్శించి చరిత్రను తెలుసుకుంటున్నారు. ఈ ఉత్సవాలు నిర్వహించడంతో కోట విషేశాలు నేటి తరానికి తెలిసేవిదంగా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరం.

మహిళా అభివృద్ధే ధ్యేయంగా.. పాలనలో కొత్త ఒరవడికి ప్రభుత్వం శ్రీకారం

- డ్వాక్రా, పింఛన్లు పంపిణీలో మంత్రులు అచ్చెన్న, అయ్యన్న

గొలుగొండ (విశాఖపట్నం), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : మహిళల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో వున్న ప్రతీ డ్వాక్రా అక్కా చెల్లెళ్లకు పసుపు కుంకుమ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. మంత్రి అయ్యన్నపాత్రుడు దత్తత గ్రామం ఎఎల్‌పురంలో అయ్యన్నతో కలిసి పర్యటించారు. కృష్ణాదేవిపేటలో 30 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన పశువైద్యశాల శంకుస్థాపన, 25 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న సామాజిక శిలాఫలకం ఆవిష్కరణ మంత్రి అయ్యన్నతో అచ్చెన్నాయుడు ప్రారంభించారు. అనంతరం హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన పసుపు కుంకుమ, పింఛన్ రెట్టింపు పంపిణీలో పాల్గొని ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతనిచ్ఛయంతో ముందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు. 2014 ఎన్నికల అనంతరం ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే జరగలేదని మంత్రి అన్నారు. పింఛన్ ఐదురెట్లు నుంచి పది రెట్లకు పెంచామని, డ్వాక్రా మహిళలకు రెండో విడత పసుపు కుంకుమ 10వేలు పంపిణీ ఎవ్వరు ఊహించని పరిణామమన్నారు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమం ద్వారా నేడు మిమ్మలను కలుసుకోవడం సంతృప్తిని ఇచ్చిందన్నారు.



సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు

ఆడపడుచులకు అన్నగా అవ్వకు పెద్దకొడుకుగా నేడు చంబ్రాబునాయుడు రెట్టింపు బరోసా కల్పించాలని తెలిపారు. అనంతరం మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడు తూ రాష్ట్రంలో 94 లక్షల అక్కా చెల్లిళ్లు కల్గిన ముఖ్యమంత్రి ఏవరైనా వున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుం దని అన్నారు. 54 లక్షలకు పైగా రెట్టింపు పింఛన్లు అందజేస్తున్నామని, రైతు రుణమాఫీ ఈ నెలలో రైతుల ఖాతాలకు జమచేసి ఆ హామీని కూడి ముఖ్యమంత్రి నెరవేర్తున్నారని అయ్యన్న తెలిపారు. అనంతరం డ్వాక్రా మహి ళలకు పసుపు కుంకుమ చెక్కులు, పింఛన్ రెట్టింపు సొమ్మును మంత్రులు అందజేశారు. ప్రత్యేంగా అయ్యన్న యువసేన సభ్యులు మం త్రి అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, జెడ్పిటీసి చిటికెల తారకవేణుగోపాల్, చింతల నారాయణ మూర్తినాయుడు, లగుడు దనాజీ, ఆర్డీఓ విశ్వేశ్వరరావు, తహాశీల్థార్ పి.అంబేడ్కర్, స్థానికి ఎంపిటీసిలు, చిటికెల సాంబ మూ ర్తి, స్థానిక పార్టీ నాయకులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కైలాసనాథుని బావి ఉత్సవం



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని లోబావి ఉత్సవం సోమవారం కన్నుల పండువగా జరిగింది.ఏడాదిలో ఒక్కసారి ఇక్కడకు తై అమావాస్య సందర్భంగా ఈ ఉత్సవాన్ని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించటం ఆనవాయితి. అరుదుగా వచ్చే సోమవారం తై అమావాస్యకు విశేష స్పందన వచిచంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను చక్కగా అలంకరిం చారు.మేళతాళాలు మంగళవాయిద్యాలతో భారీ ఎత్తున బాణ సంచాను కాలుస్తూ సన్నిధివీధి, శివయ్యసదన్‌ల మీదుగా స్వామి అమ్మవార్లను వేలాది మంది భక్తులు వెంటరాగా లోబావి (భరద్వాజ తీర్థం) వద్దకు చేర్చారు.అక్కడ భరద్వాజేశ్వరుని ఆలయం ఎదురుగా ఉత్సవర్లను ప్రతిష్టించి వేద పండితులు వేదమంత్రాల్ని ఘోషిస్తుండగా శాస్త్రోక్తంగా ఆలయ ఆర్చకులు షోడషాభిషేకాలు నిర్వహించారు.గతంలో గర్భగుడికి సమీపంలో ఏర్పాటు చేసి అభిషేకాలు నిర్వహించే వారు. సోమవారం భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో దర్శించుకోవటానికి వీలు లేనందువల్ల అందరికి సుదర్శనం కోసం ఇఒ శ్రీరామరామస్వామి ఆర్చకులకు ఆదేశించారు. మండపంలో ఏర్పాటు చేసి అభిషేకాలు జరిపారు. భక్తులు తనివి తీరా స్వామి అమ్మవార్ల షోడషాభిషేకాలు తిలకించారు.అనంతరం అక్కడ నుంచి స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాలంకారం జరిపి బ్రహ్మ గుడి వద్దకు తీసుకువచ్చారు. అక్కడ బూడిదమిట్ట వాసులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని హారతులిచ్చారు.అక్కడ నుంచి సాయంత్రం ఆలయానికి చేర్చారు.ఈ ఉత్సవంతో పాటు ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరి యాదవ్ వారి సహచరులు పాల్గొన్నారు.

భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మవార్ల ఊరేగింపు : పచ్చటి పచ్చికలు, చెట్లు మధ్య గల భరద్వాజ తీర్థంలో కైలాసనాధుడు విహరించారు.తై అమావాస్య సందర్భంగా ఇక్కడకు స్వామి అమ్మవార్లను తీసుకురావటానికి నాడు భరద్వాజ మహామునికి ఇచ్చిన వరం మేరకు ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారు. ఆలయం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా అలంకరించుకొని ఊరేగింపుగా సాగారు. ఏడాదిలో ఒకే ఒక రోజు వచ్చే ప్రాంతాల్లో భక్తులకు పండుగ వాతావరణం చోటు చేసుకుంది. ఈ ప్రాంతానికి చెందిన వారు స్వామి అమ్మవార్ల రాక సందర్భంగా చక్కగా కళ్ళాపులు చల్లి ముగ్గులతో ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు కట్టారు.ఉత్సవాల నిర్వహణలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీరామరామస్వామి ముందుజాగ్రత్తలు తీసుకున్నారు. సమయ పాలనతో నిర్వహించటంతో భక్తులకు ఎంతో సంబరంగా మారింది.

కులాల మధ్య చిచ్చుపెట్టేందుకే పది శాతం రిజర్వేషన్

- ఫిబ్రవరి 11న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్‌రావు పిలుపు

తిరుపతి (ఎస్వీవర్శిటీ), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని కులాల మధ్య చిచ్చుపెట్టేందుకే 48 గంటల్లో అగ్రకుల వర్ణాలకు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు తెలిపారు. తిరుపతి యూత్ హాస్టల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో 56 శాతం ఉన్న బీసీలకు కనీసం 27 శాతం కూడా రిజర్వేషన్ కూడా దక్కలేదన్నారు. ఎన్నికల లబ్ది కోసం దేశంలో 7 శాతం ఉన్న అగ్రకుల వర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం దారుణమన్నారు. దీని వలన అగ్రకుల వర్ణాల్లో ఉన్న సంపన్నులు మరింత సంపన్నులు అయ్యే అవకాశం ఉందన్నారు. అగ్రకుల వర్ణాల్లో ఉన్న పేదలకు ఈ 10శాతం రిజర్వేషన్ వర్తించే అవకాశం ఉండదని తెలిపారు. ఈ పది శాతంలో కూడా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాజకీయం చేస్తూ ఎన్నికల్లో ఓట్లు కోసం కాపులకు ఐదు శాతం, అగ్రకుల వర్గాలకు మరో 5 శాతం విభజించి ఇస్తామని చెప్పడం బాధాకరమన్నారు. దీని వలన ఏపీలోని అగ్రకుల వర్గాలు, కాపుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే అగ్రకుల వర్ణాలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ, ఏపీ హైకోర్టుల్లో కేసు వేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఫిబ్రవరి 11న ఛలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా బీసీల సత్తాఏమిటో తెలియజేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రఘుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత, యువత జిల్లా అధ్యక్షులు క్రాంతి రాణా, బీసీ సంక్షేమ సంఘం స్టూడెంట్స్ నేత నారాయణ మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో బీసీలు ఎంత జనాభా ఉన్నారో అంత శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు బీసీల లెక్కలను కూడా ఆయా ప్రభుత్వాలు లెక్కించక పోవడం వలన బీసీ పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. బీసీలంతా ఏకమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు మధు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌రావు

అమిత్‌షాది ఉడుకుమోతుదనం

- మంత్రి యనమల రామకృష్ణుడు ధ్వజం

విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిథి : శ్రీకాకుళంలో బిజెపి మీటింగ్ ఫెయిల్ కావడంతో అమిత్‌షా ఉడుకుమోతుతనంతో మాట్లాడారని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, అనా న్నరు. సోమవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా వుంటూ సిఎం చంద్రబాబు గురించి ఇష్టానుసారం మాట్లాడడం ఆయనకు సరికాదని హెచ్చరించారు. దేశంకోసం గాంధీ కుటుంబం ప్రాణాలరి ్పంచిందన్నారు. కుటుంబం వున్నవాళ్ళకంటే కుటుంబం లేనివాళ్ళతో చాలా డేంజర్ అంటూ మండిపడ్డారు. కుటుంబంలేని మోడీ చేతుల్లో పడి దేశం నలిగిపోతోందంటూ ఆరోపించారు. మోడీ, అమిత్‌షాలకు రాజకీయ నేపథ్యం లేదు, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కల్పించేలా కేంద్రం వ్యవహరిస్తుందనడానికి పశ్చిమ బంగాల్‌లో జరిగిన ఘటనే నిదర్శనమన్నారు. కేంద్ర- రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే పరిస్థితికి ఆఖరుకు కేంద్రం దిగజారిందని ఆరోపించారు. రాష్ట్రాలను ఇబ్బందిపెట్టి కేంద్ర ప్రభుత్వాలు తిరిగి అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవన్నారు. జాతీయ స్థాయిలో కీలకపాత్ర పోషించిన చరిత్ర టిడిపిది అన్నారు. ఏపికి ఎంతో చేశామని చెబుతున్న అమిత్‌షా, బిజెపి పాలిత రాష్ట్రాలకు ఎంతిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజన సమస్యలను కేంద్రం పరిష్కరించిందా?, టిడిపి తిరిగి బిజెపి చెంతకు చేరే అవకాశమే లేదన్నారు. ఎన్నికలయ్యాక బిజెపి ఎక్కడుంటుందో తెలియదన్నారు. విభజన హామీల అమలు విషయమై కేంద్రం బడ్జెట్లో ఎందుకు ప్రస్తావించలేదని నిగ్గదీశారు. జగన్ తన కుర్చీకోసం తప్ప ప్రజలగురించి మాట్లాడడం లేదన్నారు. ఓట్లు తొలగించే విధానం టిడిపి సంస్కృతి కాదన్నారు. కర్నాటకలో ముస్లింల ఓట్లను భారీఎత్తున తొలగించిన చరిత్ర బిజెపికే వుందని ఆరోపించారు. అధికారుల్లో ఒకే కులానికే అగ్రపీఠం వేస్తున్నామనే కామెంట్లు సరికాదన్నారు. ప్రభుత్వంలోనూ , పార్టీలోనూ అన్ని కులాల వారు వున్నారన్నారు. టిడిపికి పెరుగుతున్న ఆదరణ చూడలేక కులపరమైన కామెంట్లకు దిగడం శోచనీయమన్నారు. చెక్కులు చెల్లుతున్నాయో లేదో చెప్పాల్సింది బ్యాంకర్లు తప్ప ప్రతిపక్షాలు కాదని స్పష్టం చేశారు. కావాలి ్సన నిధులన్నీ బ్యాంకులకు పంపాం అన్నారు. ఇచ్చిన ప్రభుత్వానికి తీసుకున్న లబ్దిదారులకు లేని బాధ వైసిపి ఎందుకని ప్రశ్నించారు. అసలు కావాల్సినన్ని నిధులు బ్యాంకులకకు పంపాం, ఇచ్చిన ప్రభుత్వానికి, తీసుకున్న లబ్దిదారులకు లేని బాధ వైసిపికి ఎందుకని మండిపడ్డారు. జగన్ ఇంట్లో వున్న బంకర్లలోని డబ్బులు బయటకు తీస్తే మరిని ్న సంక్షేమమ కార్యక్రమాలు చేపట్టొచ్చన్నారు. పేదలకు డబ్బే ఇవ్వద్దన ్న రీతిలోజగన్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేదలకు డబి ్బస్తుంటే ఓర్వలేకపోతున్నారని జగన్‌ను తూర్పారబట్టారు.

కోల్‌కత్తా ఘటనపై ఖండన : కోల్‌కత్తాలో ఆదివారం జరిగిన సంఘటనలను మంత్రి ఖండించారు. ఇలాంటి సంఘటనలు దేశంలో ఎన్నడూ చూడలేదన్నారు. సిబిఐతో రాష్ట్ర ప్రభుత్వంపై దాడులు గర్హనీయమన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగ పరిరక్షణ దీక్ష చేసే దుస్తితి నెలకొందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ వైఫల్యానికి ఇది పరాకాష్ట అనా న్నరు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి సిబిఐ తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. కోఆపరేటివ్ ఫెడరలిజం మోదీ మాటలకే పరిమితమైందన్నారు. ఎలాగూ ఓడిపోతామనే స్పష్టమవడంతో మోదీ రాష్ట్రాలపై కక్షసాధింపు చర్యలు చేస్తున్నారన్నారు. కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. దక్షిణభారతంలో ఉద్రిక్తతలను పెంచారన్నారు. సిబిఐ, ఇడిని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. వ్యవసాయం, శాంతిభద్రతలు రాష్ట్ర పరిధిలోనివి. వాటిపై కేంద్రం జోక్యం చేసుకోవడమంటే సమాఖ్య స్ఫూర్తిని కాలరాయడమేనన్నారు.

అనంతపురం జిల్లా గొందిరెడ్డిపల్లిలో ఉద్రిక్తత

- రాళ్లు.. చెప్పులతో ఒకరిపై మరొకరు దాడి
- టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల మధ్య ఘర్షణ..8 మందికి గాయాలు
- గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు
- డ్వాక్రా మహిళలపై దాడితో ముదిరిన వివాదం



గ్రామంలో పహారా కాస్తున్న పోలీసులు



చికిత్స పొందుతున్న మహిళ



చికిత్స పొందుతున్న మహిళ

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి పరిటాల సునీత ప్రాతినిధ్యం వహిస్తున్న రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లిలో సోమవారం వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఒక వర్గంపై మరొక వర్గం వారు రాళ్లు.. చెప్పులు విసురుకున్నారు. ఈ సంఘటనలో ఇరు వర్గాలకు చెందిన వారు 8మందికిపైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో పద్మావతి, నాగేశ్వరమ్మ, నాగరత్నమ్మ, హనుమంతరెడ్డి తదితరులు వున్నారు. అందులో ఒక కానిస్టేబుల్ జయచంద్రారెడ్డి కూడా వున్నారు. చిన్నపాటి గొడవ ఉద్రిక్త పరిస్థితులకు దారితీయడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చుకోవడానికి పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాలి ్స వచ్చింది. పోలీసు అధికారులు నిక్కచిక్కగా వ్యవహరించి రాజకీయాలకు అతీతంగా గొడవలకు ఆస్కారం వున్న గ్రామాల్లో రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ఉక్కుపాదం మోపాలి ్సన అవసరం వుంది. వివరాలలోకి వెళితే.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అమలు చేస్తున్న పసుపు-కుంకుమ 2 కార్యక్రమంలో భాగంగా రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లిలో సోమవారం అధికారులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభకు డ్వాక్రా గ్రూపుల్లో వున్న మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆ గ్రూపుల్లో టీడీపీ సానుభూతిపరులతోపాటు వైసీపీ సానుభూతిపరులైన మహిళా సభ్యులు ఉన్నారు. గ్రామసభలో లబ్దిదారులకు చెక్కుల, పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభలోనే సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి డ్వాక్రా గ్రూపు సభ్యులు పాలాభిషేకం చేశారు. పాలాభిషేకం చేసే సమయంలో కొందరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సభలో లేచి ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన మహిళలు వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేస్తామని చెబుతూ పాలాభిషేకం చేయాలని ఒత్తిడి చేసి చెప్పినట్లు తెలిసింది. ఆ విధంగా ఎందుకు ప్రమాణం చేసి పాలా భిషేకం చేస్తామంటూ డ్వాక్రా మహిళలు ఎదురు తిరిగినట్లు సమాచారం. ఈ సమయంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య మాటామాటా పెరిగి ఉద్రిక్త పరిస్థితుల వరకు పోయింది. కొందరు టీడీపీ నాయకులు మహిళ లపై చేయిచేసుకోవడంతో ఆ ఉద్రిక్త పరిస్థితులు మరింత ఎక్కువయ్యాయి. పోలీసులు వారిని సర్ది చెప్పేందుకు యత్నించారు. డ్వాక్రా మహిళలపై దాడి చేసిన వారు క్షమాపణ చెప్పాలని మహిళలు ఆందోళన దిగారు. సభ సమీపంలోని సూలు ఆవరణంలో క్షమాపణ చెప్పేందుకు స్థానిక టీడీపీ నాయకులు ముందుకురాగా సభ ప్రాంగనంలో దాడిచేశారుకాబట్టి సభ ప్రాంతంలోనే అందరి సమక్షంలో క్షమాపణ చెప్పాలని డ్వాక్రా మహిళలు పట్టుబట్టినట్లు తెలియవచ్చింది. ఈ సమయంలో వైసీపీ వర్గీయులు దుబారాగా మాట్లాడారని టీడీపీ వర్గీయులు కూడా మాటకు ప్రతిమాట సాగినట్లు తెలిసింది. ఈ విధంగా నెలకొన్న ఘర్షణ ఉద్రిక్త పరిస్థితికి దారితీసి రాళ్లు, చెప్పులు విసురుకున్నారు. ఆ సమయంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి ఇరు వర్గాలను చెల్లాచెదురు చేసేందుకు యత్నించారు. ఇరు వర్గాల మధ్య జరిగిన రాళ్ల దాడిలో పలువురు గాయపడ్డారు. గాయపడినవారిని జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తర్వాత మంత్రి పరిటాల సునీత సోదరుడైన ధర్మవరపు మురళీ అనంతపురం నుంచి ఆ గ్రామానికి వచ్చినట్లు సమాచారం. మురళీ గొందిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చే సమయంలో బొమ్మేపర్తి, పుల్లలరేవు గ్రామాలకు చెందిన టీడీపీ వర్గీయులను వెంటేసుకుని వచ్చారని అలా రావడం వల్లే గొడవ మరింత పెరిగిందని వైసీపీ వర్గీయులు వాదిస్తున్నారు. సభలో టీడీపీ నేతల మాటలు విననందుకే డ్వాక్రా మహిళలపై విచక్షణా రహితంగా పరిటాల వర్గీయులు దాడులకు పాల్పడ్డారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. వైసీపీ నాయకులు మహిళలను పరోక్షంగా రెచ్చగొడుతుండటం వల్లే గ్రామాల్లో గొడవలు జరుగుతున్నాయని, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను మహిళలకు అందకుండా చేస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదిలా వుండగా రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లిలో ఇరు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని సర్దుమనిగే విధంగా చేసేందుకు డిఎస్పీ విఎన్.బాబు, సీఐ పిల్లయ్య, రాప్తాడు ఎస్ఐ రాంభూపాల్ తదితర పోలీసులు యత్నించారు. గ్రామంలో పోలీసుపికిటింగ్ ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నారు. కాగా మంత్రి పరిటాలసునీత కుమారుడు యువనేత పరిటాల శ్రీరామ్ కూడా గొందిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని సర్దుమనిగేవిధంగా చేసేందుకు డ్వాక్రా గ్రూపు సభ్యులు, స్థానిక నాయకులతో చర్చజరిపినట్లు ఇరు వర్గాలకు సర్దిచెప్పినట్లు సమాచారం. ఇదే సమయంలో జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో పోలీసు అధికారుల బృందం గొడవలు జరిగిన గొందిరెడ్డిపల్లి, తోపుదుర్తి గ్రామాలపై దృష్టి కేంద్రీ కరించినట్లు తెలిసింది. గొడవలు జరిగేందుకు ఆస్కారం వున్న మరికొన్ని గ్రామాలపై స్థానిక పోలీసు అధికారులు నిఘావేయాలని ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరిగినా చర్యలు తప్పవంటూ జిల్లా ఎస్పీ సంబంధిత కిందిస్థాయి అధికారులను హెచ్చరించినట్లు తెలిసింది.

విద్యార్థి దశ నుంచే మేధోసంపత్తి హక్కులు పొందాలి

నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిఎండి హెచ్.పురుషోత్తం

ప్రభాతవార్త, విశాఖపట్నం : మేధో సంపత్తి హక్కులు పొందే అవకాశాలను విద్యార్థి వయస్సు నుంచే అలవరచుకోవాలని నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్‌డీసీ) సీఎండీ హెచ్.పురుషోత్తం అన్నారు. సన్‌రైజ్ ఓపెన్ ఛాలెంజ్ హ్యాకథాన్ ముగింపు సదస్సు సోమవారం నోవాటెల్ హోటల్‌లో జరిగింది. ఈ సదస్సునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మేధోసంపత్తి హక్కులు కాపాడేందుకు భారత ప్రభుత్వం జీడీపీ నుంచి ఒక శాతం మొత్తాన్ని వెచ్చిస్తోందని చెప్పారు. కొత్తగా చేస్తున్న ఆవిష్కరణలన్నీ స్టార్ట్ అప్స్‌లో కాపాడుకోవాలని సూచించారు. కొత్త స్టార్ట్‌అప్‌ల కోసం విద్యార్థులు మరింత ఎక్కువగా కష్టపడాలన్నారు. భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు మంచి ప్రయోజనం ఉంటుందని తెలిపారు. నూతన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కల్పించేందుకు ఎన్ఆర్‌డీసీ కృషి చేస్తోందన్నారు. ప్రతీ ఆలోచనా ఒక పేటెంట్ అవుతోందన్నారు. ఎన్ఆర్‌డీసీలో రిజిస్టర్ అయితేనే వారి హక్కులు కాపాడబడతాయని గమనించాలని కోరారు. పేటెంట్ హక్కులు పొందడంలో చైనా ముందు వరసలో ఉండగా మన దేశంలో మాత్రం మహారాష్ట్ర ముందు ఉందన్నారు. రెండో స్థానంలో కర్ణాటక ఉంటే ఏపీ మాత్రం అయిదో స్థానంలో ఉందని వివరించారు. ఒక్కసారి పేటెంట్ పొందగలిగితే 20 ఏళ్ల వరకూ ఆ ఆలోచనతో కొత్త ఆవిష్కరణలను మీకు తెలియకుండా ఇతరులు వినియోగించే అవకాశం లేదన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆలోచనలను పేటెంట్ పొందితే ఎంతకైనా అమ్ముకుని లాభపడవచ్చని చెప్పారు. పేటెంట్ పొందేందుకు అవసరమైన సహకారాన్ని తాము ఉచితంగా అందజేస్తామని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు, స్టార్ట్‌అప్ ప్రతినిధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ స్టార్ట్‌అప్‌లు ప్రారంభించిన పలువురు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇన్నోవేటివ్ సొసైటీ అసోసియేట్ డైరెక్టర్ వినూత రాళ్లపల్లి, డీసీఎఫ్ వెంచర్స్ సీఈఓ లక్ష్మీ పొట్లూరి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎ.ఆర్.దామోదర్, వ్యవసాయ శాఖ టెక్నికల్ డైరెక్టర్ డి.రామప్రసాద్, ఏపీ ఇన్నోవేటివ్ సొసైటీ సీఈఓ విన్నీ పాత్రో తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిఎండి హెచ్.పురుషోత్తం


జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

ఒంగోలు సిటీ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : స్థానిక ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో 30వ జాతీయ భద్రతా వారోత ్సవాలను రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రమాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, రహదారి భద్రత-జీవితానికి రక్ష నినాదాన్ని వారోత్సవాల్లో అన్ని తావులా వినిపించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించి చైతన్యం తేవాలన్నారు. రహదారి భద్రతపై రవాణా శాఖ రూపొందించిన కరపత్రాలు, గోడపత్రికను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ సుబ్బారావు, అడిషనల్ ఎస్పీ లావణ్య లక్ష్మి, నగర డిఎస్పీ రాధేష్‌మురళి, ట్రాఫిక్ డిఎస్పీ వేణుగోపాల్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, గౌతమి ఫౌండేషన్ అంకయ్య, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ భద్రత వారోత్సవాలు ప్రారంభిస్తున్న మంత్రి శిద్ధా రాఘవరావు

అంకంపాలెంలో చిరుతపులి దాడి



చెట్టెక్కిన పులి

నలుగురికి గాయాలు - చెట్టుమీద నివాసం

ఆత్రేయపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో సోమవారం చిరుతపులి ఆకస్మికంగా దాడిచేసి నలుగుర్ని గాయపర్చడంతో ఆందోళన నెలకొంది. ప్రజలు చిరుతను పట్టుకోవడానికి నానా ఇబ్బందులు పడ్డారు. చిరుతపులి కొబ్బరి చెట్టుపైకి చేరింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిరుతపులి దాడిలో అంకంపాలెం గ్రామానికి చెందిన భీమిరెడ్డి తల్లి బాబు, యడ్ల చిట్టిబాబు, కరుటూరి నరేష్, వనచర్ల దుర్గాప్రసాద్ లు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డ మరో ఇద్దర్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అంకంపాలెంలో చిరుత వరి పొలంలో వ్యవసాయం చేసుకుంటున్న మెర్ల సూరిబాబుకు కనిపించిన అనంతరం, గ్రామంలో సంచలనం రేపింది. దీనిపై అమలాపురం డిఎస్పీ రమణ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకుని అప్రమత్తమై నష్ట నివారణకు చర్యలు చేపట్టారు. దీనిపై కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కాకినా డలో జిల్లా ఫారెస్టు అధికారి దృష్టికి చిరుతపులి దాడి గురించి తెలియపర్చి దాన్ని అదుపుచేడానికి తగు చర్యలు చేపట్టాలని అటవీ శాఖ అధికార్లను అప్రమత్తంచేశారు. కాగా గ్రామంలో చిరుతపులిని పట్టుకునేందుకు అటవీ శాఖ, నిపుణులైన సిబ్బంది కోసం ఎదురుచూస్తున్నారు.



గాయపడ్డ వ్యక్తి

ప్రజలంతా టిడిపి వైపే

- జగన్‌వి అన్నీ అసత్య ఆరోపణలు
- ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలంతా సిఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలుతో తెలుగుదేశం పార్టీ వైపే మొగ్గుచూపుతున్నారని, ప్రతిపక్షనేత ఇది చూసి తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారని, దీనితో ఆయన అన్నీ అసత్య ఆరోపణలు చేస్తున్నారని, జనం ఆయన మాటలు నమ్మే స్థితి లో లేరని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోమ్‌శాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. ఆయన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్అండ్‌బి అతిథి గృహంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోడి కత్తి అంశం పై రాష్ట్ర పోలీసులపై నమ్మకంలేదని చెబుతున్నారంటే రేపు రాష్ట్ర ప్రజలపై కూడా నాకు నమ్మకంలేదంటారని గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు. కేవలం జగన్ రాజకీయలబ్ధి కోసమే సజావుగా పనిచేస్తున్న ప్రభుత్వం పై అసత్య ఆరోపణలుకి తెగబడుతున్నారన్నారు. వాస్తవాలను పక్కదోవపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల కమీషన్ అధికారులను కలిసి జగన్‌చేసిన ఆరోపణలన్నీ వాస్తవ విరుద్ధమని ఆయన ఖండించారు. పోలీసు అధికారులు,సిబ్బంది పదోన్నతుల విషయంలో ఎటువంటి ఒత్తిడులు లేవని, అంతా పారదర్శకంగానే జరుగుతున్నాయన్నారు. సీనియారిటీ ప్రాతిపదికగానే పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల గురించి కానీ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కానీ జగన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేవలం ఆయన ముఖ్యమంత్రి సీటు కోసమే తాపత్రయం పడుతున్నార న్నారు. విభజన అనంతరం రావాల్సిన ప్రయోజనాలన్నీ అడ్డుకున్న పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జగన్ జతకట్టడం ఏమిటని తీవ్రంగా ఆక్షేపించారు. పులివెందుల కు నీరు ఇచ్చినా సహించలేకపోతున్నారన్నారు. పట్టిసీమ పూర్తయినా భరించలేకపోతున్నారని మరికొద్దిరోజులలో పోలవరం కూడా పూర్తి కానున్నదని అపుడు ఏమంటారో చూడాలన్నారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్షనేతను ప్రజలు కూడా పక్కన పెడతారన్నారు. ప్రజలంతా ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతున్నారన్నారు. ఈ సారి ప్రతిపక్ష హోదా కూడా జగన్‌కివచ్చే పరిస్థితి కానరావడం లేదన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు, ప్రజలంతా మా పార్టీ వైపే ఉన్నపుడు ఎన్నికల్లో ఇవిఎంలు ట్యాంపరింగ్ చేసే అవసరం మాకేమి ఉంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరిగిందన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. అందుకే ఇంతటి ప్రజాదరణ ను మా పార్టీ సొంతం చేసుకున్నదన్నారు.

అమెరికాలో అరెస్టైన విద్యార్థులందరూ క్షేమం...



'ఆటా' అధ్యక్షుడు పరమేశ్ భీంరెడ్డి

వాషింగ్టన్, ఫిబ్రవరి4 : అమెరికాలో అరెస్టైన తెలుగు విద్యార్థులు అందరూ క్షేమంగా ఉన్నట్లు ఆటా' అధ్యక్షుడు పరమేశ్ భీంరెడ్డి తెలిపారు. భారతీయ ఎంబసీ అధికారులు, హోంల్యాండ్ సెక్రటరీ అధికారులను కలిసి విద్యార్థులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నామని తెలిపారు. ఒకే సెల్‌లో ఎక్కువ మందిని ఉంచి వారిని హింసి స్తున్నట్లుగా వస్తున్న వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదన్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. అక్కడి పోలీస్ సిబ్బంది కూడా తమకు సహకరిస్తున్నారని ఆయన వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా అవసరం అయితే ఆటా హెల్ప్‌లైన్ నంబర్ 8442827382కు ఫోన్ చేయాల్సిందిగా ఆయన కోరారు. ఆటా, ఇతర సంఘాల తరుపున వివిధ ప్రాంతాల్లోని డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులను కలిసినట్లు ఆయన వెల్లడించారు. అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు వలపన్ని, నకిలీ వర్సిటీని ఏర్పాటు చేసి విద్యార్థి వీసాలను దుర్వినియోగం చేస్తున్న 130మంది విద్యార్థులతో పాటు ఎనిమిది మంది దళారులను గత బుధవారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టయిన విద్యార్థుల్లో ఒక్కరు మినహా అందరూ భారతీయులే. అరెస్టు చేసిన వారిని విచారణ చేసిన అనంతరం స్వదేశానికి పంపిస్తారని, ఎవరూ ఆందోళణ చెందకూడదనీ ఆటా' అధ్యక్షుడు తెలిపారు.

పేదలకు అండగా ఉండాలన్న కృతనిశ్చయంతోనే 12 రకాల పింఛన్లు

- మరోసారి చంద్రబాబు ఉంటేనే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథం
- గతానికి భిన్నంగా అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ స్థానం
- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో దివంగత మహానేత ఎన్‌టీఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీని స్థాపించారని.. నేడు సమాజంలోని పేదలకు ఉండాలన్న కృతనిశ్చయంతోనే సీఎం చంద్రబాబు నాయుడు 12 రకాల పింఛన్లు అందజేస్తూ అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని.. మరోసారి రాష్ట్రానికి సీఎం చంద్రబాబు ఉంటేనే కరువు జిల్లా పేరు ఉన్న అనంతపురం జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రసన్నాయపల్లిలో సోమవారం రెట్టింపు పింఛన్లు, పసుపు-కుంకుమ చెక్కులను పంపిణీ చేశారు. ఏ గ్రామానికి వెళ్లినా వృద్ధులు, డ్వాక్రా మహిళలు అప్యాయంగా పలకరిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి పెద్దన్నగా ఉండి మహిళలకు చంద్రన్న అండగా ఉన్నారన్నారు. మహిళలు పసుపు- కుంకుమ తీసుకోవడానికి వస్తుంటే వారిని రానివ్వకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు అడ్డుకుంటున్నారని.. పేద మహిళల గురించి అ నాయకులు ఎందుకు అలోచన చేయడం లేదని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వమూ డప్పు కళాకారులను గుర్తించలేదన్నారు. ప్రసన్నాయపల్లి పంచాయతీలో 1211 మంది సభ్యులకు రూ. 1 కోటి 21 లక్షల 10వేలు, పసుపు-కుంకుమ, 596 మందికి నెలకు రూ.రూ.18,97,500 పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఈ పంచాయతీలో రూ.1.40 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, 3 అంగన్‌వాడీ భవనాలు కట్టించామన్నారు. అయ్యవారిపల్లి వద్ద రూ.2 కోట్లతో నీటి నిల్వకు చెక్ డ్యాం నిర్మించామన్నారు. 150 మంది ఉప్పర కులస్తులకు ఒక్కొక్కరికి రూ.50వేలు ప్రకారం గ్రూపు లోన్లు, 30 మంది బోయ కులస్తులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు సబ్సిడీ రుణాలు ఇచ్చామన్నారు. ఎస్సీ,ఎస్టీ బీసీ, కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చామన్నారు. రూ.4 కోట్లతో జేఎన్‌టీయూ నుంచి రోడ్ల వెడల్పు చేస్తున్నామని.. రోడ్డు వెడల్పుతో నష్టపోయిన వారిని గుర్తించి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా శుద్ధ జల ప్లాంటును ఏర్పాటు చేశామన్నారు. రూ.5 లక్షలతో పైపులైను వేసి తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. జిల్లాకు కియా పరిశ్రమ తీసుకొచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. దీనిపై వైఎస్సార్‌సీపీ నాయకులు రాజకీయంగా చేయడం దారుణమన్నారు. ఎవరెన్ని రాజకీయాలు చేసినా మరోసారి సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపడతారని.. మూడోసారి రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామన్నారు. అసెంబ్లీలో తాను మాట్లాడిన మాటలను పూర్తిగా వినకుండా రాజకీయం చేయడం భావ్యం కాదన్నారు. అసెంబ్లీకి రాని వారి మాటలు నమ్మి మహిళలు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, ఎస్ఓ గురుమూర్తి, ఎంపీడీఓ జల్లా శ్రీనివాసులు, కన్వీనర్ నారాయణస్వామి, మండల ఇంఛార్జి ధర్మవరపు మురళీ, వైఎస్ ఎంపీపీ పరంధామ, యువనేత ప్రసన్నాయపల్లి శీనా, హబీబుల్లా, డీలర్లు శ్రీరాములు, శీనా, మల్లి, నాయకులు రామాంజినమ్మ, వెంకటేష్, వెంకటరాముడు, సాకే నారాయణస్వామి,దగ్గుపాటి శ్రీనివాసులు, మరూరు గోపాల్, మిడతల శీనయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సునీత



మంత్రి నుంచి చెక్కు తీసుకుంటున్న వృద్ధురాలు

ఇడికేసులో హైకోర్టును ఆశ్రయించిన మంత్రి శివకుమార్...

బెంగుళూరు : కర్ణాటకలో కాంగ్రెస్-జెడిఎస్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమయిన భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ట్రిబుల్ షూటర్ డికె.శివకుమార్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అరెస్టు భయంతో ఈడి అధికారులు జారీ చేసిన ఈసిఐఆర్‌ను రద్దు చెయ్యాలని మంత్రి డికె.శివకుమార్ హైకోర్టులో మనవి చేశారు. ఈడీ అధికారులు మంత్రి డికె.శివకుమర్‌కు విరుద్ధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఇఎస్ఐఆర్) జారీ చేశారు. ఫిబ్రవరి 8వ తేదీన విచారణకు కచ్చితంగా హాజరు కావాలని ఈడీ అధికారులు మంత్రి శివకుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. విచారణకు వెళితే ఎక్కడ అరెస్టు చేస్తారో అనే భయంతో మంత్రి డికె సోమవారం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఈడీ అధికారులు జారీ చేసిన ఈసిఐఆర్ రద్దు చెయ్యాలని మంత్రి శివకుమార్ తన ఆర్జీలో హైకోర్టును మనవి చేశారు. గుజరాత్ కాంగ్రెస్ శాసనసభ సభ్యులను డికె శివకుమార్ బెంగుళూరు రిసార్టులో పెట్టి బిజెపి నాయకులకు నిద్రలేకుండా చేశారు. కర్ణాటకలో బిజెపి అధిక శాసనసభ స్థానాల్లో విజయం సాధించినా ఆ పార్టీ అధికారంలోకి రాకుండా డికె.శివకుమార్ పావులు కదిపారు. ఇదే సమయంలో ఐటి శాఖ అధికారులు డికె శివకుమార్ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. ఆ సందర్భంలో లెక్కలోలేని నగదును అధికారులు గుర్తించి ఈడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఐటి శాఖ అధికారులు సమాచారంతో మంత్రి డికె.శివకుమార్‌కు ఈడి అధికారులు నోటీసులు జారీ చేశారు.

ధోని వికెట్ల వెనుక ఉంటే క్రీజు వదలొద్దు...

దుబాయ్: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని వికెట్ల వెనుకుంటే..క్రీజు వదిలి వెళ్లొద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) బ్యాట్స్‌మెన్‌కు సలహా ఇచ్చింది. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో వన్డేలో న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ జేమ్స్ నీషమ్‌ను ధోని తెలివిగా రనౌట్ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఐసిసి బ్యాట్స్‌మెన్‌ను హెచ్చరించింది.



253 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు 36.1ఓవర్లు ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. ఈ దశలో క్రీజులోని బ్యాట్స్‌మెన్ జేమ్స్ నీషమ్ (32బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సులతో 44) వరుస బౌండరీలతో దూకుడుగా ఆడుతున్నాడు. దీంతో కేదార్ జాదవ్‌ని బౌలింగ్‌కి పిలిపించిన ధోని, తెలివిగా నీషమ్‌ని ఔట్ చేసి మళ్లీ రేసులోకి మళ్లీ భారత్‌ను తీసుకొచ్చాడు. ఇన్నింగ్స్ 37వ ఓవర్ వేసిన కేదార్ జాదవ్ బౌలింగ్‌లో బంతిని స్వీప్ చేసేందుకు నీషమ్ ప్రయత్నించాడు. అయితే, అతడి శరీరాన్ని తాకిన బంతి ధోని పక్క నుంచి వికెట్లకి దూరంఆ వెళ్లింది. బంతి ఎక్కడికి వెళ్లిందోనని తెలుసుకునేంఉదకు కొన్ని క్షణాల సమయం తీసుకున్నాడు. అదే సమయంలో వికెట్ల వెనుకున్న బంతిని చూసి పరుగుకోసం సాహసోపేతంగా క్రీజులు వెలుపలికి వెళ్లాడు.అయితే, అప్పటికే బంతిని అందుకున్న ధోని రెప్పపాటులో దానిని వికెట్లపైకి విసిరాడు. ధోని త్రోని ఊహించలేకపోయిన నీషమ్ పేలవంగా రనౌటై నిరాశగా పెవిలియన్‌కు చేరాడు. ఇది ఆతిథ్య జట్టు విజయావకాశాలను దెబ్బతీసింది. ఇలా వికెట్ల వెనుక చాకచక్యంగా వ్యవహరించిన ధోనిపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురుస్తోంది. ధోని వెనుకాల ఉంటే బ్యాట్స్‌మెన్ క్రీజు వీడడమా...?అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ అబిమాని ధోని విషయంలో బ్యాట్స్‌మెన్‌కు సలహా ఇవ్వండని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)ని కోరాడు. దీనికి ఐసిసి తన ట్విట్టర్‌లో స్టంప్స్ వెనుక ధోని ఉన్నాడంటే ఎప్పుడూ క్రీజ్‌ను వీడొద్దని ట్వీ చేసింది. మరోవైపు రనౌట్ అయిన న్యూజిలాండ్ క్రికెటర్ జేమ్స్ నీషమ్ నిందిస్తూ సోషల్ మీడియాలో అభిమానులు కామెంట్స్ చేశారు. దీంతో అబిమానులకు నీషమ్ వివరణ ఇచ్చుకున్నారు. సలహాలిచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నేను బంతిని చూశాను. కెమెరాలు నా ఐబాల్‌ను కూడా క్యాచ్ చేశాయని ట్వీట్ చేశాడు.

క్రికెటర్లకు ఐసిసి సలహా...

visit: vaartha.com



అగ్రస్థానంలోనే కోహ్లీ, బుమ్రా

మరింత మెరుగైన ధోని ర్యాంకు..

దుబాయి: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ గడ్డపై చారిత్రక విజయాలను నమోదు చేసిన టీమిండియా ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో దూసుకుపోతుంది. సోమవారం ఐసిసి ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా రెండో స్థానంలో నిలిచింది. తాజా ర్యాంకింగ్స్‌లో 126 పాయింట్లతో ఇంగ్లాండ్ అగ్రస్థానంలో ఉండగా...భారత్ 122 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు రెండో స్థానంలో ఉన్న టీమిండియా ఆసిరీస్‌ను 4-1తేడాతో గెలుచుకున్నప్పటికీ రెండో స్థానంతోనే సరిపెట్టుకుంది. అగ్రస్థానంలో నిలిచిన ఇంగ్లాండ్‌కు టీమిండియాకు మధ్య వ్యత్యాసం కేవలం నాలుగు పాయింట్లే. భారత్‌తో సిరస్‌లో ఘోర ఓటమి పాలైన న్యూజిలాండ్ నాలుగో స్థానానికి పడిపోయింది. మరోవైపు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, బౌలర్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. బ్యాటింగ్ విభాగంలో కోహ్లీ 887రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాని న పదిలం చేసుకోగా, బౌలింగ్ విభాగంలో బుమ్రా 808 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో మూడు వరుస అర్ధసెంచరీలతో జట్టు విజయాల్లో కీలకాపాత్ర పోషించిన ధోని మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 17వ స్థానానికి చేరాడు. బౌలర్ల జాబితాలో టీమిండియా చైనామన్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్ 4,5స్థానాల్లో నిలిచారు.

జట్టు ర్యాంకింగ్‌లు...

1.ఇంగ్లాండ్ (126 పాయింట్లు), 2. ఇండియా (122), 3. సౌతాఫ్రికా (111), 4.న్యూజిలాండ్ (111-1), 5.పాకిస్తాన్ (102), 6.ఆస్ట్రేలియా (100), 7.బంగ్లాదేశ్ (93), 8.శ్రీలంక (78), 9.వెస్టిండీస్ (72), 10.ఆఫ్ఘనిస్తాన్ (67)

బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్‌లు...

1. విరాట్ కోహ్లీ, ఇండియా (887పాయింట్లు), 2.రోహిత్ శర్మ,ఇండియా (854), 3.రాస్ టేలర్, న్యూజిలాండ్ (821), 4.జోయ్ రూట్, ఇంగ్లాండ్ (807పాయింట్లు), 5.బాబర్ అజామ్, పాకిస్తాన్ (801), డుప్లెసిస్, సౌతాఫ్రికా (791), 7.షాయ్ హప్,వెస్టిండీస్ (780), 8.డికాక్, సౌతాఫ్రికా (758), 9.ఫకార్ జమాన్, పాకిస్తాన్ (755), 10.శిఖర్ ధావన్(744).

బౌలర్ల ర్యాంకింగ్‌లు...

1.జస్ప్రీత్ బుమ్రా, ఇండియా (808పాయింట్లు), 2.రషీద్ ఖాన్,ఆఫ్గనిస్తాన్ (788),3.ట్రెంట్ బౌల్ట్, న్యూజిలాండ్ (732), 4.కుల్దీప్ యాదవ్,ఇండియా (719), 5.యజువేంద్ర చాహల్, ఇండియా (709), 6.ముస్తాఫిజుల్ రెహ్మాన్, బంగ్లాదేశ్ (695), 7.కసిగో రబాడ, సౌతాఫ్రికా (688), 8.ఆడిల్ రషీద్,ఇంగ్లాండ్ (683), 9.ముజీబ్ జర్దాన్, ఆఫ్గనిస్తాన్ (679), 10.జోష్ హేజిల్‌వుడ్, ఆస్ట్రేలియా (665).

2019 ప్రపంచకప్ టీమిండియాదే..

న్యూఢిల్లీ: ఇంగ్లాండ్ వేదికగా ఈ ఏడాది మేలో జరిగే వన్డే ప్రపంచకప్‌లో టీమిండియానే ఫేవరెట్ అనడంలో తనకి ఎలాంటి సందేహమేమి లేదని క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ అన్నారు. కోల్‌కతాలో ఫుల్ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం సచిన్ మీడియాతో మాట్లాడాడు. కివీస్ గడ్డపై ద్వైపాక్షిక సిరీస్ సాధించిన టీమిండియాపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఈ సందర్భంగా టీమిండియాకు ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏపిచ్‌పై అయినా పోటీపడే సామర్థ్యం ఉందని సచిన్ చెప్పుక చ్చారు. వన్డేల్లో వరుసగా దక్షిణాఫ్రికా (5-1), ఆస్ట్రేలియా (2-1), న్యూజిలాండ్ (4-1)పై టీమిండియా విజయాలను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు.వరుస విజ యాల రికార్డు పరిగణనలోకి తీసుకుని నేను చెప్పడం లేదు. ప్రస్తుతం టీమిండియా జట్టు అద్భుతంగా ఉంది. ఈ కూర్పు ఈ జట్టు ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఎక్కడైనా పోటీపడగలదు. ప్రస్తుతం టీమిండియా ప్రదర్శనలు చూస్తుంటే ఇంగ్లాండ్‌లో జరగనున్న ప్రపంచకప్ టోర్నీకి టీమ్ ఇండియా హాట్ ఫేవరెట్ అని చెబుతున్నానని సచిన్ అన్నాడు.వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట సిరీస్‌లో ఇంగ్లాండ్ ఓడిపోయినా వన్డేల్లో ఆజట్టు భీకరంగా కనిపిస్తుందన్నారు. ఇంగ్లాండ్ గడ్డపై త్వరగా జోరందుకోవడం ముఖ్యం. ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్ కఠిన పోటీదారు. సొంతగడ్డపై ఇంగ్లాండ్ కఠిన ప్రత్యర్థి అనడం వాస్తవం. న్యూజిలాండ్ సైతం అలాగే కనిపిస్తోందని సచిన్ తెలిపాడు. ప్రస్తుత సిరీస్‌లో కివీస్ ఇబ్బంది పడ్డా సరే ఆజట్టు చాలా బాగుంది. ఎవరో ఒకరు నిలబడితే చాలు. స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్‌లు జట్టులోకి వస్తే ఆసీస్ బలపడుతుంది. కానీ వన్డేల్లో కొన్ని ఓవర్లలో మ్యాచ్‌లు మలుపు తిరుగుతాయి. వారి బౌలర్ల జోరు చూపగలిగితే ఆసీస్ కూడా పోటీదారుగా మారుతుందని సచిన్ తెలిపారు. ఇటీవలి కాలంలో క్రీడల్లో మహిళలు దేశానికి పేరు తీసుకొస్తున్నారని కొనియాడారు. హిమదాస్, ద్యుతీచంద్, స్వప్నబర్మన్ లాంటి యువ అథ్లెట్లను సచిన్ ప్రశంసించారు. అంతేకాదు 2016రియో ఒలింపిక్స్‌లో రెండు శతకాలు నెగ్గింది కూడా మహిళలేనని గుర్తు చేశాడు. బ్యాడ్మింటన్‌లో సింధు (రజతం), కుస్తీలో సాక్షిమాలిక్ (కాంస్యం) పతకం నెగ్గిన సంగతి తెలిసిందే.



న్యూజిలాండ్ గడ్డపై సిరీస్ విజయం
మరపురానిది: రోహిత్ శర్మ

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: న్యూజిలాండ్ గడ్డపై విజయం మరపురానిదని టీమిండియా తాత్కాలిక కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. న్యూజిలాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను టీమిండియా ఘనంగా ముగించిన సంగతి తెలిసిందే. ఐదు వన్డేల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకుని కివీస్ గడ్డపై టీమిండయా చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. 1967నుంచి కివీస్ పర్యటనకు వెళ్తున్న టీమిండియా ఇప్పటిరవరకు ఒక్కసారి మాత్రమే 3-1తేడాతో సిరీస్ విజయాన్ని (2008-09 పర్యటనలో)అందుకుంది. తాజా విజయంతో ఐదు వన్డేల సిరీస్‌ని 4-1త టీమిండియా కైవసం చేసుకుంది. దీనిపై రోహిత్ వర్మ మాట్లాడుతూ ఆఖరి వన్డేలో భారత జట్టు సమిష్టిగా రాణించందన్నారు. టాస్ వేసే ముందే పరిశీలించాను. పిచ్‌పై కాస్త తేమ ఉన న్నట్లు అనిపించింది. ప్రపంచకప్ ముందున్న నేపథ్యంలో ఇలాంటి పిచ్‌లపై ఆరంభంలో బ్యాటింగ్ చేస్తే ఆ సవాల్‌ను ఎలా ఎదుర్కోగలం అనే ఉద్దేశ్యంతోనే టాస్ గెలిచినా బ్యాటింగ్ ఎంచుకున్నామని వెల్లడించారు. నాలుగో వన్డేలో చెత్త ప్రదర్శన తర్వాత ఈసారి కలిసికట్టుగా రాణిద్దామని సహచరులకు చెప్పా. అయితే ఆరంభంలోనే 4వికెట్లు పడ్డాక ఎవరో ఒకరు నిలవాల్సిన అవసరం ఏర్పడింది. ఆ బాధ్యతలను రాయుడు, విజయ్ శంకర్ అద్భుతంగా నిర్వర్తించారు. తొలి 30ఓవర్లలో రన్‌రేట్ గొప్పగా ఏమి రాలేదు. కానీ చివరికి 250పైన స్కోరు చేయగలిగామని రోహిత్ శర్మ అన్నాడు. చివర్లో జాదవ్, హార్దిక్ ఆడిన తీరు మమ్మల్ని నిలబెట్టింది. మా బౌలర్లు కూడా ప్రతిభ కనబరిచారు. ఛేదన సులువే అనిపించినా న్యూజిలాండ్‌ను నిలువరించారు. ఈ సిరీస్ విజయం మరపురానిదని రోహిత్ శర్మ వెల్లడించారు.



ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్...

కాన్‌బెర్రా: శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్ చేసింది. రెండో టెస్టులో ఆస్ట్రేలియా 366పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. ఫలితంగా సిరీస్‌ను 2-0తో వైట్‌వాష్ చేసింది. ఆసీస్ నిర్దేశించిన 516పరుగుల లక్ష్యఛేదనలో శ్రీలంక 149 పరుగులకే కుప్పకూలింది.17/0ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన



శ్రీలంక...ఆసీస్ బౌలర్ మిచెల్ స్టార్క్ దెబ్బకు చేతులెత్తేసింది. స్టార్క్ ఐదు వికెట్ల తేడాతో చెలరేగి లంకేయులు పతనాన్ని శాసించాడు. అతనికి జతగా ప్యాట్ కమిన్స్ మూడు వికెట్లతో మెరిశాడు కుశాల్ మెండిస్ (42), లహిరు తిరుమన్నే (30)లు మాత్రమే మోస్తారుగా రాణించడంతో శ్రీలంక ఘోర ఓటమి తప్పలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సైతం స్టార్క్ ఐదు వికెట్లతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లను స్టార్క్ తన ఖాతాలో వేసుకున్నాడు.

చాహల్‌పై భారత్ ఆర్మీ పాట...

న్యూఢిల్లీ: టీమిండియా ఎక్కడ ఉంటే భారత్ ఆర్మీ అక్కడ వాలిపోతుంది. 20ఏళ్ల క్రితం యూకెలో ప్రారంభమైన ఈ ఆర్మీ టీమిండియా వెన్నంటే నడుస్తోంది. ఆస్ట్రేలియా పర్యటనలో, ఇప్పుడు న్యూజిలాండ్ పర్యటనలో భారత జట్టును ప్రోత్సహిస్తూ కనిపించింది. మ్యాచ్‌లో బాగా రాణించినన వారి పేరు మీద పాట పాడటం భారత్ ఆర్మీ ప్రత్యేకత. ఇంతకు ముందు ఆసీస్ పర్యటనలో యువ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ మీద పాట పాడిన వీళ్లు ఇప్పుడు యుజువేంద్ర చాహల్‌మీదా ఓ పాట పాడారు. టీమిండి యా- న్యూజిలాండ్‌తో ఆదివారం



జరిగిన ఐదో వన్డే మ్యాచ్ పూర్తయిన అనంతరం భారత్ ఆర్మీ వేడుకల్లో మునిగిపోయింది. ఆఖరి వన్డేలో ఆతిథ్య జట్టుపై రోహిత్ జట్టు గెలవడంతో భారత్ ఆర్మీ ఆనందానికి అవధుల్లేవు. టీమిండియా జట్టులో తాము కూడా భాగమని జట్టులో తాము 12వ ఆటగాడితో సమానమని భారత్ ఆర్మీలోని ఓ వ్యక్తి చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన చాహల్ మీద ఓ పాటేసుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోను బిసిసిఐ తన ట్విట్టర్ లో పోస్ట్ చేసింది.


గోపిచంద్ ఫౌండేషన్‌తో కోటక్ మహీంద్ర జట్టు

హైదరాబాద్: కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా క్రీడారంగం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ నిర్ణయించింది. దీనికోసం తెలంగాణలోని గచ్చిబౌలీలో ఉన్న పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ ఫౌండేషన్‌తో జతకట్టింది. గోపిచంద్ అకాడమీలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణా సదుపాయం కల్పించడానికి, అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను తయారు చేయడానికి బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్‌తో కలిపి కోటక్ పనిచేయనుంది. సిఎస్ఆర్ ప్రో గ్రామ్‌లో భాగంగా తాము గోపిచంద్ ఫౌండేషన్‌తో జతకట్టినట్లు మహీంద్ర సోమవారం



ప్రకటించింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా దేశంలో ఏఒక్కరూ నాణ్యతతో కూడిన విద్య, వైద్యం, క్రీడలు, జీవనోపాధి సౌకర్యాలకు దూరం కాకూడదని తాము బలంగా నమ్ముతున్నామని కోటక్ మహీంద్ర బ్యాంక్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ గుప్తా చెప్పారు. ఈవిషయాలను దృష్టిలో పెట్టుకునే కోటక్ తమ సిఎస్ఆర్‌లో భాగంగా విద్య, వైద్యం, క్రీడలు, జీవనోపాధిపైనే దృష్టి పెట్టిందని వెల్లడించారు. పుల్లెల గోపిచంద్ నిబద్ధత, ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారుచేయాలనే లక్ష్యంతో బ్యాడ్మింటన్‌పై ఆయన పెడుతున్న ఫోకస్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో క్రీడల్లో సిఎస్ఆర్ ప్రోగ్రామ్‌ను ప్రకటిస్తున్నామని అన్నారు. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ ఫౌండేషన్‌తో కలిసి ఈ ప్రోగ్రామ్‌ను ఆచరణలో పెడతామని వివరించారు. ఇక బ్యాడ్మింటన్ జాతీయ కోచ్ పుల్లెల గోపిచంద్ మాట్లాడుతూ...అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్స్‌ను తయారుచేయడంలో భాగంగా ప్రతిభావంతులైన యువతకు శిక్షణ అందించడం, వారికి ప్రోత్సాహాన్ని ఇవ్వడమే పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రపంచస్థాయి అథ్లెట్లను తయారు చేయడానికి నాణ్యమైన మౌలిక సదుపాయాలు అవసరం కచ్చితంగా ఉంటుందని చెప్పారు. కోటక్ సిఎస్ఆర్ ప్రోగ్రామ్ ద్వారా అద్భుతమైన అథ్లెట్లను, కోచ్‌లను తయారు చేయడానికి కృషి చేస్తామని గోపీచంద్ వెల్లడించారు. ఈ సిఎస్ఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఆరు ఎయిర్ కండిషన్డ్ బ్యాడ్మింటన్ కోర్టులతో కూడిన అత్యుత్తమ శిక్షణ కేంద్రాన్ని నిర్మించనున్నారు.

ఐసిసిపై షేన్ వార్న్ మండిపాటు



నార్త్‌సౌండ్: ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా వెస్టిండీస్ కెప్టెన్ జాసన్ హోల్డర్‌పై ఐసిసి ఒక మ్యాచ్ నిషేధం విధించడాన్ని ఆసీస్ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ తీవ్రంగా తప్పుబట్టారు. అసలు హోల్డర్‌పై నిషేధం విధించేముందు ఐసిసి కనీసం కామన్‌సెన్స్ లేకుండా వ్యవహరించిందంటూ మండిపడ్డారు. ఈ విషయంలో ఐసిసి నిర్ణయాన్ని సవాల్ చేయాల్సిందిగా హోల్డర్‌కు సూచించాడు. ఇంగ్లాండ్-వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన రెండో టెస్టు మూడు రోజులు మించి జరగలేదు. అటువంటప్పుడు స్లో ఓవర్ రేట్ అంటూ హోల్డర్‌పై మ్యాచ్ నిషేధం విధించడం నిజంగానే చెత్త నిర్ణయం. ఇక్కడ ఐసిసి కనీసం ఇంగితం కూడా లేకుండా వ్యవహరించింది. హోల్డర్...ఐసిసి నిర్ణయంపై అప్పీల్‌కు వెళ్లు అని వార్న్ పేర్కొన్నారు. అదే సమయంలో ఇంగ్లాండ్‌పై 10వికెట్లతో రెండో టెస్టులో విజయం సాధించి సిరీస్‌ను ఇంకో మ్యాచ్ ఉండగానే కైవసం చేసుకున్న విండీస్‌ను వార్న్ అభినందించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వెస్టిండీస్ ఎంత బలమైందో మరోసారి నిరూపించిందన్న వార్న్...ఇదే విజయ పరంపరను భవిష్యత్తులో కూడా కొనసాగించాలన్నారు.

రెండు ఇన్నింగ్స్‌లోనూ ద్విశతకాలు

కొలంబో: శ్రీలంక క్రికెటర్ ఏంజెలో పెరీరా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే మ్యాచ్‌లో రెండు డబుల్ సెంచరీలు సాధించిన రెండో క్రికెటర్‌గా నిలిచాడు. శ్రీలంక దేశవాళీ క్రికెట్‌లో భాగంగా నాండేస్క్రిప్ట్‌కు సారథిగా వ్యవహరిస్తున్న పెరీరా...అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులు చేఇన పెరీరా...రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగుల వ్యక్తిగత స్కోరు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 203 బంతులను ఎదుర్కొని 20ఫోరు ్లు, ఒక సిక్సర్ సాయంతో డబుల్ సెంచరీ సాధించాడు. ఇక్కడి అతని స్ట్రైక్‌రేట్ దాదాపు వంద ఉండటం విశేషం. ఆపై రెండో ఇని న్గ్స్‌లో 268బంతుల్లో 20ఫోర్లు, 3సిక్సర్లతో 231 పరుగుల్ని నమోదు చేశాడు. ఫలితంగా ఒకే మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ద్విశతకాలు సాధించిన రెండో క్రికెటర్‌గా పెరీరా గుర్తింపు సాధించాడు. 1938లో ఇంగ్లీష్ క్రికెటర్ ఆర్థర్ ఫాగ్ ఒకే మ్యాచ్‌లో రెండు ద్విశతకాలు సాధించాడు. ఆ తర్వాత ఇంతకాలానికి ఆ ఫీట్‌ను పెరీరా అందుకున్నాడు. 2013లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ ద్వారా వన్డేల్లో అరంగేట్రం చేసిన పెరీరా....ఇప్పటివరకు కేవలం నాలుగు వన్డేలు, రెండు టీ20లు మాత్రమే ఆడాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.